# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*





పాఠకులకు దసరా పండుగ శుభాకాంక్షలు

Wishing the readers Happy Dasara festivities

[redacted]

Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
PAID
Permit # 55
Somerset, NJ

**Address Correction Requested**

October 1994

Save at least $1000 per person

Earn CME and tax credit

# SHANTHI TRAVEL - American Express®

presents

## VOYAGE TO ALASKA & JOURNEY BY MIDNIGHT SUN EXPRESS

1. Thirteen day trip for $2815* including airfare, Hotel accommodations, Transportation, Sightseeing, tips at hotels, and most meals.
2. Tour starts from Vancouver on Saturday August 19, 1995 at 4pm and ends in Seattle/Anchorage on Thursday August 31, 1995.
3. Earn 20 - 40 CME category I credits for $399.00 and **get tax credit for the entire trip (consult your tax consultant).**

## Tour Itinerary

**1st Day 8/19/95** *Sail from Vancouver at 4pm* Your Alaska adventure begins aboard your gleaming **Crown Princess** cruise ship.

**2nd Day** *Inside Passage (Cruising)* During your first full day at sea, enjoy the luxurious surroundings of your ship and breathtaking scenery.

**3rd Day** *Ketichikan (Port of Call)* Our first stop is at the Salmon - and Totempole - Capitol of the World. An optional tour can show you native carvers at work.

**4th Day** *Juneau (Port of Call)* Stroll past the Governor's Mansion in Alaska's capitol or embark on an optional excursion. You can visit Mendenhall Glacier or enjoy an Alaskan salmon bake.

**5th Day** *Skagway or Sitka (Port of Call)* The day is yours to explore the gold-rush history of Skagway. Or, if you port of call if Stika, visit the Russian Orthodox St. Michael's Cathedral.

**6th Day** *Glacier Bay or Hubbard Glacier (Cruising)* Today's highlight is glacier viewing as your ship explores Glacier Bay National Park or sail to Yakutat and Hubbard Glacier.

**7th Day** *College Fjord (Cruising)* Enjoy a full day of scenic crossing as you sail across Prince William Sound to College Fjord. This is home to 16 sparkling glaciers and plenty of wildlife.

**8th Day** *Arrive Seward/Anchorage* Your arrival in Seward marks the end of your Princess cruise - but its only the beginning of your Alaska land journey. Sightseeing at Seward.

We'll transfer you to Anchorage later and fly to Fairbanks.

**9th Day** *Fairbanks* We'll take you on a cruise aboard the sternwheel riverboat Discovery today. You'll also enjoy a city tour visiting the Little El Dorado Gold Camp. Here you'll take a fascinating excursion to a working gold-mining camp and travel by rail through its permafrost tunnel.

**10th Day** *Fairbanks/Denali* Today you will embark on the journey of a lifetime as you board ULTRADOME rail cars of our own Midnight Sun Express for Denali National Park. At the park, we welcome you at our Denali Princess Lodge, where the hotel staff will make you at home. Evening Denali Park tour.

**11th Day** *Denali/Anchorage* Reboard the Midnight Sun Express for Anchorage, your destination for two nights. Capt. Cook Hotel.

**12th Day** *Anchorage* This morning we'll take you on a city tour. You will visit Lake Hood, the Anchorage Fine Arts Museum. The rest of the day is at your leisure.

**13th Day Thursday 8/31/95** *Anchorage to Seattle;* we'll transfer you to the airport for your flight to Seattle and your connections back home.

### What is Included

Fly round trip free from NYC, Newark, Philadelphia, Chicago, Detroit, MSP, Boston at no extra cost.
Save up to a $100 on each fully paying passenger: the shipping company is going to pay up to $100 towards your purchases and casino bills on ship for those who book early.

### What is not included

1. Port and Alaska taxes; about $200.
2. Optional tours cost.
3. CME course cost.
4. Some meals in Alaska.

* Per person, 2 in cabin/hotel room. Rates for 3rd & 4th person separate.

**Let Us Make Our Own Tour**

*As per the published rates for 1995 the actual cost is $ 4019.00, occupying the 6th or 7th floors (from the bottom of the ship) of guest staterooms. Better cabins are slightly higher. The earlier you book, the better your chances of getting what you want.
PRICES INCREASE AS THE SAILING DATE APPROACHES.

For Reservations Please Contact Shanthi Travel - American Express, 201-423-4444, 1-800-SHANTHI
For CME Credit For Medical Personnel Contact: Dr. K. V. Rao, 718-886-4647 (9 - 11 p.m. EST, Mon - Thur)
For Tax information contact: Mr. Dama 718 762 - 7173 ( After 5 p.m. EST Mon - Fri )

YOU CAN END YOUR TOUR ON THE 11TH OR 12TH DAY, HOWEVER THE PRICES REMAINS THE SAME.

From The President...

October 1994

Dear Member & Guests:

On September 11, our Tenth Anniversary celebration was held at Edison High School. The program was started a little later than scheduled due to a small audience, but as the day progressed many more guests arrived. There were a number of other functions in both New York and New Jersey on the same day which resulted in less than the expected attendance. For the first time we hired professional audio personnel and equipment. Those who attended the event were happy with this arrangement as there were no problems encountered throughout the program.

On behalf of all the trustees of TFAS, I would like to thank our two distinguished guests, Mr. P.V. Ramanaiah Raja and Mr. M. Chittaranjan, who came from India especially for this function. We are also grateful to the Raja Lakshmi Foundation for the beautiful momentos presented to us by Mr. Ramanaiah Raja. In addition, I would like to personally thank him for obtaining the plaques for the Presidents and trustees. He along with his two sons, Venkata Rao and Krishna, spent a considerable amount of time getting these plaques ready within four days of sending them a fax in India. Once again we appreciate their generosity and helpfulness in making this function a success.

We would also like to thank all the members and trustees who contributed their time toward the success of this function. Our thanks to both Ponnaluri Parvathi and Kocherlakota Janani. We hope that other members can help us in planning for upcoming functions.

We are now planning for our next function, Deepavali to be celebrated in November. We need your help to make this a successful event. If you are interested in contributing in any way, Please contact Kalasapudi Srinivasa Rao or Manohar Rao or any of the other trustees.

Our magazine Editor, Kidambi Raghunath and his wife Prabha Raghunath were surprised with a Silver Jubilee Anniversary given by their daughter, Usha, on September 17. On behalf of all of us, we congratulate them and wish them a long and happy married life.

— Satyam Srikonda



Mr. P.V. Ramanaiah Raja (Third from left) of Raja Lakshmi Foundation is presenting a memento to TFAS during the 10th Anniversary Celebrations on September 17, 1994. **From left to right:** Dr. Murty Bhavaraju (Pres. 90-93), Mr. Ramakrishna Chalikonda (88-89), Dr. K.V. Rao (Trustee, 84-87,89-93) Dr. (Mrs.) Jyothi Rao, Mr. Satyam Srikonda (94 - ), Dr. Kidambi Raghunath (Editor, Telugu Jyothi), Mr. P.V. Ramanaiah Raja, Mr. M. Chittaranjan (ITC Bhadrachalam Paper Boards), Mrs. Savitri Jonnada (representing Dr. Ramakrishna Jonnada(Pres. 84-87).

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

*************************
సంపుటి:11 అక్టోబరు 1994 సంచిక: 10
*************************

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

*Special Programs*

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
(718) 886-4647

*Editor, Telugu Jyothi*
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

శ్రీ దుర్గాభవానీ

## మామాట

మన సమితి దశమ వార్షికోత్సవం బాగా జరిగింది. అయితే ఎక్కువమంది జనాభా రాక అందరికీ నిరుత్సాహం కలిగించింది. రాను రానూ మన కార్యకలాపాలకు హాజరయ్యే వాళ్లు సన్నగిల్లుతున్నారు. మొదట్లో పిక్నిక్ లకు కూడా చాలామంది వచ్చేవారు. ఈ మధ్య ఎన్నో సంఘాలు, ఉపసంఘాలు, రాజకీయ సంఘాలు, ఉబుసుపోకసంఘాలు, గుళ్ళూ, రకరకాల జన్మదినోత్సవాలు, వివాహ రజతోత్సవాలు, వివాహాలు ఎక్కువై, వాటికి ప్రాధాన్యత యిస్తూ సమితి కార్యక్రమాలకు ప్రాముఖ్యం యివ్వడంలేదని తోస్తోంది. అయితే మన సమితి ముఖ్యంగా సంవత్సరానికి రెండు పండుగలు, రెండు మూడు యితర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తోంది. అయితే ప్రతి ఒక్కరూ తమ స్వాతిశయానికి సంఘాలను ఏర్పాటు చేస్తూవుంటే అన్నిటికి జనం, ధనం రెండూ తగ్గుతాయి. కొన్నిరోజులకు అసలేవీ వుండవు. కొందరంటారు, మంచి కార్యక్రమాలకు జనం వస్తారని. మంచి కార్యక్రమాలంటే డబ్బు ఎక్కువవుతుంది. ఇంతమంది ఖరారుగా వస్తారని తెలుస్తే వాటినేర్పాటుచేయవచ్చును. సంఘం అందరిదీను. అన్నిరకాల ఆలోచనలకు, సలహాలకు తావివ్వాలి. అయినా ఓ నాలుగు గంటలపాటు కాలక్షేపం చేయడానికి, మంచి భోజనం తినడానికి, ఎన్నడూ కలవని స్నేహితులను కలుసుకోవడానికి, పిల్లలకు మన పండుగలను గురించి చెప్పడానికి, సాంస్కృతిక కార్యక్రమాలను చూడడానికి సంవత్సరంలో నాలుగు రోజులు కేటాయిస్తే లాభమేగాని, నష్టం లేదుగా!

ఈ మధ్య చాలామంది స్వంతవ్యాపారాలు పెట్టుకోవడం చేస్తున్నారు. ముఖ్యంగా యువ తరంవారు. వ్యాపారం పెట్టడంతో సరికాదు. దానికి పెట్టుబడుదారులు, వినియోగదారులు, కొనేవారు అందరూ ఉండాలి. అమెరికాలో వ్యాపారం మొదలెట్టడం చాలా సులువు, కానీ నిభాయించోకోవడం కష్టం. సర్విసెస్ వ్యాపారాలు సులువుగా ఉంటాయికానీ, ఏ సమయంలోనైనా ఉద్వాసన రావచ్చును. వీటిలో మాట, తీరు, నడవడిక అన్నీ ముఖ్యం. అన్ని విషయాలను క్షుణ్ణంగా చర్చించి ఏదైనా మొదలెట్టాలి. వీటిలోని సాధక బాధకాలు మన దృక్పథంతో చర్చించుకుంటే బాగుంటుందేమో! మీరేమంటారు? ఎవరైనా ముందంజవేసి మొదలడ్తే ఎంతమంది రాగలరో? అదీ అనుమానాస్పదమే! ...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ............ 4
2. From the President ............ 3
3. హైదరాబాదు లేఖ..ముదిగొండ శివప్రసాద్ ............ 5
4. నకిలీ....బహుమతి కథ..బగాది వెంకట్రావు ............ 6,7
5. అమెరికావనిత..వంటావార్పూ..పరిణం లక్ష్మీనరావు ............ 7
6. 20 qns. of the month....Bharati Kalasapudi ............ 9
7. చీకటిదారిలో....కథ...కుసుమకుమారి ............ 11
8. ఓన్లీ సన్...కథ..కోరుకొండ సత్యానంద్ ............ 12,13
9. జాతకం కుదిరింది..కథ...రాజ్యలక్ష్మి రంగారావు ............ 15
10. Matrimonials....... ............ 17
11. రవికిరణాలు..గేయం...రాజ్యలక్ష్మి రంగారావు ............ 17
12. Step in right direction...Murty Bhavaraju ............ 19
13. The Love Bug...D. Sreenivasa Rao ............ 20
14. ప్రేమపిచ్చి.. దేవరకొండ శ్రీనివాసరావు ............ 21
15. Report...Dr. Krishna Dronamraju ............ 22
16. వాలుకుర్చీ...కథ...స్వరాజ్యం రామకృష్ణ ............ 23–25
17. నీకుతోడూ,నాకునీడా..కథ..సత్యవాడ ఇందిరాదేవి ............ 26–29
18. Application Form ............ 29
19. కొసమెరుపులు...గేయం..ధనికొండ వెంకటేశ్వరి ............ 31
20. ఎవరివో నీవెవరివో..కథ..శశి ............ 32,33
21. శ్రీ దుర్గాభవానీ దండకం..సుప్రసన్నాచార్యులు ............ 33
22. కథ...వడ్లమాని పద్మావతి ............ 34.35
23. జీవనవాహిని...కథ..నాదెళ్ళ అనూరాధ ............ 36,37
24. కాలం...గేయం..జగన్మోహనాచార్య ............ 37
25. Answers to 20 Questions ............ 39


***దీపావళి సంరంభం – ఎడిసన్‌లో – నవంబరు 12, 1994***

**Deepavali Celebrations in Edison, Nov. 12, 1994**


Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


****************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


########################################


***Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.***

రష్యానుండి అణు ఇంధనం, ప్లుటోనియం, యురేనియంను పాకిస్తాన్ దొంగచాటుగా స్మగ్లింగ్ చేసిన విషయం ఈ నెలలో ప్రముఖవార్త అయింది. కాశ్మీర్‌నుండి అమర్‌నాథ్ హిమజ్యోతిర్లింగం దర్శనానికి వెళ్ళే యాత్రికులపై మిలిటెంట్లు కాల్పులు జరుపుతున్నారు. 'కాశ్మీర్ సమస్య అంటే పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను భారత్‌లో విలీనంచేయడమే సమస్య' అని ప్రధాని ఆగష్టు 15న ఎర్రకోట ప్రసంగంలో పేర్కొనటం గమనార్హం. ఇటీవల న్యూయార్క్‌కు చెందిన చెరుకుపల్లి నెహ్రూ హైదరాబాదుకు వచ్చారు. తానా కార్యకలాపాలవివరాలు వారివల్ల తెలిశాయి. అక్కినేని నాగేశ్వరరావుపై ఒక డాక్యుమెంటరీ నిర్మాణం జరుగుతున్నది. ఈ లేఖ మీరు చదివేనాటికి ఆయన లండన్, న్యూయార్క్‌లు పర్యటించి వుండవచ్చు. ఎన్.టి. రామారావుగారు హైదరాబాదు నల్లకుంట శంకరమఠంలో లక్ష్మీపార్వతితో కలిసిచేసిన పూజలను పుత్రకామేష్టియాగంగా పత్రికలు అభివర్ణించాయి. రాజాలక్ష్మీ ఫౌండేషన్‌వారి అవార్డు ఈసారి యు.జి.సి. చైర్మెన్ శ్రీ జి.రామిరెడ్డిగారికి, ప్రముఖ విద్వాంసులు డా॥ పి.ఎస్.ఆర్. అప్పారావుగారికి రావడం ముదావహం. అప్పారావుగారు భరతుని నాట్యశాస్త్రానికి వ్రాసిన తెలుగువ్యాఖ్యానం చిరస్మరణీయమైనది. అప్పారావుగారి కుమార్తె లక్ష్మీగారు, అల్లుడు శ్రీ మూర్తిగారు చికాగోలో మేము తానాసభలకు వెళ్ళినప్పుడు చక్కని ఆతిథ్యం ఇచ్చారు. వారుకూడా కళాకారులే.

ఎన్నో చిత్రాలకు పాటలు మాటలు వ్రాసిన సినీరచయిత రాజశ్రీ మద్రాసులో కన్నుమూశారు. రావుగోపాలరావు కీర్తిశేషులైనతరువాత ఆయన అభిమానులు 'రావూ! ఆరోజులు మళ్ళీరావూ!' అంటూ ముత్యాలముగ్గును గుర్తుచేసుకుంటున్నారు. ఆయన సంస్మరణార్థం ఆగష్టు 21వతేదీ హైదరాబాదు దూరదర్శన్ 'ముత్యాలముగ్గు' ను ప్రసారంచేసింది. ప్రముఖ చలనచిత్రదర్శకుడూ నందనరావు, ప్రముఖ ఫిలిం జర్నలిష్టు పి.ఎస్.ఆర్. ఆంజనేయశాస్త్రి గుండెపోటులతో పరమపదించారు.

బొంబాయి బి.జె.పి అధినేత రామదాసునాయక్ టెర్రరిస్టులచేత కాల్చి చంపబడ్డారు. బొంబాయి ప్రేలుడు సంఘటనవల్ల నిందితులైన మెమన్‌కుటుంబ సభ్యులు ఆరుగురు ఢిల్లీలో పట్టుపడ్డారు. ముస్లిములు, కాపులు మొదలైన పదహేనుకులాలు బి.సి. జాబితాలో రాష్ట్రప్రభుత్వం చేర్చింది. దీనిని ఎలెక్షన్ స్టంట్స్ అని ప్రతిపక్షాలు అభివర్ణించాయి. రామారావుగారునవంబరులో మళ్ళీ అధికారంలోకి రావచ్చునని కొందరు రాజకీయజోస్యం చెపుతున్నారు. శ్రీమతి రేణుకాచౌదరి కొత్తపార్టీ పెట్టింది. హైదరాబాదులోని,కూచిపూడి నర్తకి కుమారి యం.వి. శ్రీలేఖను జవహర్‌లాల్‌మెమోరియల్ స్కాలర్‌షిప్‌తోబాటు, కేంద్ర విద్యాశాఖ వారి స్కాలర్‌షిప్ 25వేల రూపాయలు ఇచ్చి సత్కరించారు. ఈ అమ్మాయి ప్రముఖ నాట్యగురు ఉమారామారావుగారి శిష్యురాలు. తాండూరులో శ్రావణమాసం మొత్తం నెలరోజులూ వైభవోపేతంగా ఉత్సవాలు నిర్వహించారు. నగరంలో ఆషాఢమాసం కాగానే బోనాలు మొదలౌతాయి. స్వామి చిన్మయానంది శిష్యులు పురుషోత్తమానంద హైదరాబాదులో తమగురువుగారివలెనే 'గీత విజ్ఞాన యజ్ఞం' నిర్వహించారు. జన్మాష్టమి వేడుకలు చాలా బాగా జరిగాయి. అనూప్‌జలోటా హిందీభక్తి భజన సంగీత కార్యక్రమం బాగుంది. శ్రీమతి శోభారాజు హరేకృష్ణమందిరంలో సంకీర్తన నిర్వహించారు. నేను వ్యాఖ్యానం చేశాను.

పాకిస్తాన్ మాజీప్రధానమంత్రి నవాజ్‌షరీఫ్ ఒక పత్రికాప్రకటన చేస్తూ తమవద్ద అణుబాంబువున్నదనీ, కాశ్మీర్‌లోకి మిలిటెంట్లను పంపడానికి తానే కోట్లకొలదిరూపాయలు ఇచ్చానని వెల్లడించారు. ఆగష్టు 15నాడు హుబ్లీలో రాణిచెన్నమ్మమైదానంలో బి.జె.పి జాతీయజెండాను ఎగురవేసింది. అది వివాదాస్పదప్రాంతమని ప్రకటించి పోలీసులు కాల్పులు జరుపగా ఐదుగురు మరణించారు. నవంబరులో ఆంధ్ర, కర్ణాటక, గోవా, సిక్కింలలో ఎన్నికలు జరుగుతున్న దృష్ట్యా ఆందోళనలు ఎక్కువైనాయి. మహారాష్ట్రముఖ్యమంత్రి శరత్‌పవార్‌కుస్మగ్లింగ్‌కింగ్ దావూద్ ఇబ్రహీంతో ప్రత్యక్షసంబంధాలున్నాయని ఆ రాష్ట్రంలోని డి.ఐ.జి. ప్రకటించడం సంచలనాన్ని సృష్టించింది. రాజీవ్‌గాంధీ 50 జన్మదినోత్సవం దేశమంతాజరిపారు. సోనియాగాంధీ ప్రత్యక్షరాజకీయాల్లోకి ప్రవేశింపగలదని కొందరు పరిశీలకులు ఊహిస్తున్నారు. ఈ లేఖముగించే సమయానికి తెలుగుదేశం పార్టీ శాసనసభ ఉపనాయకుడు రఘురామారెడ్డి కాంగ్రెసు పార్టీలో చేరారు. వానలు కురిసి వాతావరణం చల్లబడ్డా ఎన్నికల వాతావరణం బాగా వేడెక్కుతున్నది. వివరాలు మళ్ళీ వ్రాస్తాను. వచ్చేనెల కలుద్దాం. అందాకా శలవు

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి, 15 సెప్టెంబరు, 1994.

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

---


## Send Flowers to Hyderabad in India

**Do you want to express your Love, Well wishes, etc., to your dear ones in Hyderabad?**

**We are glad to offer this service starting at just $19.99. You can send Flower bouquets, Cakes, Fruit baskets, etc through us.**

**The Service Include:**

* **Delivery of fresh flowers bouquet, etc to your dear ones on date specified by you.**
* **Discount rates for occasions like New Year, Deewali, Dushera, etc .....**
* **100% customer satisfaction guarenteed. Complete refund if you are not satisfied.**

**How To Order:**

* **To place an order, please call us at (317)453–3872. If no answer, leave a message.**
* **Make sure that your order reaches us atleast 4 days in advance.**
* **Payment is in the form of personal checks made out to "Mahesh Bagade".**
* **If you have access to email, you can send queries to "bz340@po.cwru.edu".**

**Our Address:**


* **Heart To Heart Services :: 420, Rainbow Circle :: Kokomo, IN 46902 :: (317)453–3872**

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)వారి కథల పోటీలో రూ. 500/- బహుమతి పొందిన కథ

# నకిలీ

- బగాది వెంకట్రావ్

జాతర జరుగుతూంది. ఇసుక పోస్తే రాలని జనం! ఆ ప్రాంతమంతా నేల యీనినట్లుంది. జనం పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. విన్నవే ప్రారంభమైనా ఒక్కరోజులో సాధువు సంగతి చుట్టు పట్ల అందరికీ తెలిసిపోయినట్టుంది. ఏ నోట విన్నా సాధువు మాటే. ఎవరో సాధువు కొండ మీద యోగనిష్ఠలో వున్నాడట. సంగమేశ్వరుడే అలా అవతరించాడట. ఈ పండగ మూడు దినాలే కనిపిస్తాడట. నమ్మికతో సేవిస్తే కష్టాలు తీరుతాయట. ఇష్టఫల సిద్ధిరస్తట. ఇదీ వార్త. అందుకే ఈ జనం నేనూ ఆ సాధువుని చూడాలనే బయలు దేరాను.



అక్కడ పండుగ మూడు రోజు లూ యాత్ర సాగుతుంది. కొండ మీద స్వామివారి ఆలయం. అదో గుహాలయం. ఇరుకుగా, చీకటిగా వుంటుంది. బాగా వంగి వెళ్ళాలి. ఆదామగా తేడా లేకుండా పోటీ పడ తారు దర్శనానికి. కొందరు పోకిరీలైతే ఆ గుహలో నుంచి బయటికి రారు. పొద్దంతా అందులోనే వుంటారు. చేతి సరసాలు బాగా సాగుతాయక్కడ. భక్తులది భక్తి సందడి. పీరిది చిలిపి సందడి. అసలు కొండెక్కడమే ఒక థ్రిల్. మెట్ల మీదుగా కాలినడకన నిటారుగా కొండెక్కాలి. ఆ ఓపిక లేనివారు క్రింద నుంచే సరి పెట్టు కుంటారు. ఇదీ స్థూలంగా ఆ దేవుని గురించి, ఆ కొండ గురించీ వున్న కథ. అక్కడే ఈ యాత్ర.

మాది విశాఖ జిల్లా. బ్రతుకు తెరువు కోసం ఈ ప్రాంతం వచ్చేశాం. పదేళ్ళ క్రిందటి మాటిది. ఇన్నేళ్ళలోనూ పిల్లలు పోరుపెడితే ఒక్కసారి మాత్రం యాత్ర చూపించాను. అంతే. మళ్ళీ ఇప్పుడు ఈ సాధువు మూలాన చూడ బోతున్నాను.

మెట్లమీద జనం తోసుకుంటు న్నారు. "మందగించక ముందుకడు గెయ్" అన్న గురజాడ మాట గుర్తు కొచ్చింది. నిజమే, వెనుకబడితే వెనుకే. సాహసమే లక్ష్మి అన్నారు. సాహసిం చాను. ఎలాగైతేనేం అందర్నీ నెట్టుకొని ముందు వరుసలో చేరాను. అక్కడ వరుసొకటి ఏడిస్తేకదా! 'దుర్బలస్య బలం రాజా' అదే చెల్లుబడి అవు తూందక్కడ. సాధువు ముందు చిల్లర పోగు పడుంది. అడపాదడపా పడు తున్న నోట్లను ఎవరో కుర్రాడు ఏరుతు న్నారు. నిజమే సాధువుగారు యోగని ష్ఠలో వున్నారు. నిమీలిత నేత్రులై, ప్రస న్నవదనం అనలేం గానీ, అర్ధ ప్రసన్న వదనంతో వున్నారు. కొందరాడవాళ్ళ యితే సాధువు కాళ్ళకు తల అనించి నమస్కరిస్తున్నారు. కొందరైతే టెంకా యలు గూడా కొట్టేస్తున్నారు. నేనూ వంగి నమస్కరించబోయాను. అంత మాసిన తల, జేబురు గడ్డంతో నున్నా ఈజీగా పోల్చగలిగాను. పోల్చి విస్తుపో యాను. సాధువు ఎవరో కాదు. మా వూరి 'జంగాల ఈరిగాడు' అసలు పేరు వీరాస్వామి.

సరిగ్గా పదేళ్ళ క్రిందట మేం వూరు విడిచి పెట్టడానికి కొద్ది నెలల ముందే వీడూ వూరొదిలిపెట్టి పోయాడు. కుటుంబాన్ని పోషించలేక, పోషించడా నికివొళ్ళు వంచక. పెళ్ళాంతో తగవు పడి, పది మందిని కన్న తరువాత సంసారం మీద విరక్తి కలిగి, చెప్పా పెట్టకుండా పెళ్ళాం, పిల్లల్ని వదిలేసి ఏకంగా సన్నాసుల్లో కలిసిపోయాడు. అప్పుడెప్పుడో ఒకసారి అన్నవరంలో కనబ డ్డాడు. పోల్చి "రావురా ఈరేసో" అంటే "అది రంకు మరిగి నన్ను ఇల్లొదల గొట్టింది. ఇంక దాని ముఖం చూడ నన్నాడు. పెళ్ళాన్నుద్దేశించి. "పాపం పది మంది పిల్లల తల్లి. దాన్నాడిపో సుకుంటా వేంటిరా" అని మందలిం చాను. మగాడు తన చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆడదాని మీద అలాంటి నేరాన్ని తోసేస్తాడు. వీడూ అదే చేశాడు.

# అమెరికా వనిత – వంటా వార్పూ (1)

పరిణం లక్ష్మి ఎస్. రావు, West Nyack, NY

**1. తెలుగు రవలడ్డు:**
మన వంటలు అందరికీ తెలిసినవే కదా, మళ్ళీ వేరే వ్రాయాలా అన్నారు మా ఆయన. కానీ వచ్చే ఫోన్‌కాల్స్ బట్టీ, పదే పదే రెసిపీ అడిగే పి.టి.ఏ నేటివ్ తెల్లవాళ్ళు, పార్టీలలో ఎంతో మెచ్చుకుని తినేవారి అభిరుచులు చూచి, కొన్ని ప్రత్యేకమైన వంటలగురించి వ్రాస్తే బాగుండుననిపించింది. మొదటిది రవలడ్డు – తెలుగుకి ప్రాధాన్యం ఎందుకంటే ఇది రకరకాలుగా చేసుకుంటారు. నార్త్ యిండియాలో సెమొలీనాతో మరికొందరు గోధుమరవతో.

**20 లడ్డులకు కొలతలు:** ఒక కప్పు క్రీమ్ ఆఫ్ వీట్ (అమెరికాది), ఒక కప్పు కోరిన కొబ్బరి, ఒక కప్పు పంచదార, 5–6 యాలక్కాయలు పొడిచేసి కొన్ని జీడిపప్పు, బాదం, రైజిన్స్, మూడున్నర టేబుల్ స్పూన్స్ క్రిస్కో తీసుకోవాలి. అరకాల్ కప్పు పాలు.

1. క్రీమ్ ఆఫ్ వీట్ ఒకటిన్నర టేబిల్‌స్పూన్స్ క్రిస్కోలో దోరగా వేయించాలి.
2. కోరిన కొబ్బరిని కూడా ఒక టేబిల్‌స్పూను క్రిస్కోలో వేయించాలి.
3. నట్సును కూడా ఒక టేబిల్‌స్పూన్ క్రిస్కోలో వేయించాలి.
4. పైవాటినన్నింటినీ ఒక పెద్ద బౌల్‌లో పోసి, ఒక కప్పు పంచదారతో కలిపి, మళ్ళీ అరకాల్‌కప్పు పాలుపోసి మరింత బాగా కలపాలి.
5. వెంటనే గుండ్రంగా వున్న వుండలు అరచేతితో – చూడముచ్చటగా వుండేటట్లు చేయాలి. బాల్స్ బాగారాక చితికిపోతే మరికొన్ని పాలుపోసి కలపాలి. వాసనకి కుంకుమపువ్వు, ఎసెన్సు వేసుకుంటే మరింత బాగుంటుంది.

ఇవి చెయ్యడం సులువు.

**వంటింటి చిట్కాలు:**
మా అత్తగారు నా పెళ్ళయిన క్రొత్తల్లో చుట్టుప్రక్కలవున్న గుజరాతీవాళ్ళను చూసి నేర్చుకున్న, వంటింట్లో పనిచేసే చిట్కాల గురించి చెప్తూంటే అప్పుడు గుర్తించలేదు కానీ, అవన్నీ నిజమేనేమోననిపిస్తుంది. అమెరికాలో వీటి అవసరం ఉందికూడా!

1. మనం వాడే వెజిటేరియన్ ఫుడ్‌లో పురుగులు రాకుండా ఉండాలంటే, మన పిండి, సిరియల్స్, పప్పులు, బియ్యం, స్పైస్ డబ్బాలు గాలిరాకుండా పూర్తిగానింపి, ఓ నాలుగు బే లీవ్స్ పైన వుంచి, గట్టిగా మూతపెడితే ఏ పురుగులూ, పుట్రలూ ఉండవు. అలాగే కిచెన్ కప్‌బోర్డుమీద కూడా బే లీవ్స్ బ్రహ్మాండంగా పనిచేస్తాయి.
2. నిలువపోయిన బంగాళాదుంపలు వండుతున్నప్పుడు, నీళ్ళల్లో కొద్దిగా పాలుపోసి వాటితోపాటు మరగిస్తే, నల్లబడవు, నవనవలాడుతూవుంటాయి.
3. కాఫీపాట్‌లో ఒక టేబుల్‌స్పూన్ వెనిగర్, ఆరు కప్పులు నీళ్ళుపోసి మరగించితే ఓ పదినిముషాలలో కాఫీ వాసనపోతుంది.
4. అన్నం ముద్దకట్టకుండా వుండాలంటే, (మేకరోనీ, స్పగేటీ కూడా!) రెండు టేబుల్‌స్పూన్స్ కుకింగ్ ఆయిల్ నీళ్ళల్లో వేసి మరీ వండండి. సన్‌ఫ్లవర్ ఆయిల్ ( ఆలివ్ అయినా) అదోరకం మంచి స్మెల్, వంటికి మంచిది కూడా!
5. అలాగే పాట్స్, పాన్స్ అడుగులు నల్లబడి కాలిపోతే, రెండు టేబుల్‌స్పూన్స్ డిషెవాషింగ్ డిటెర్జెంటు, 2–3 కప్పులు నీళ్ల ఆ ప్యాన్‌లో పోసి 5–10 నిముషాలు మరగనిస్తే, అడుగంతా మళ్ళీ తెల్లగా మామూలయిపోతుంది. అయితే మళ్ళీ వండడానికి ముందు బాగా శుభ్రం చేయాలి.
6. వెనిగర్‌తో రెఫ్రిజరేటర్ గేస్కెట్స్ లోపల తుడుస్తే, మిల్ల్యూ, ఫంగస్ పోతాయి.
7. కొద్దిగా వెనిల్లా ఎసెన్స్ ఓ చిన్న కాటన్‌పీస్ మీదపోసి, రెఫ్రిజరేటర్‌లో వుంచుతే, వాసనలు పోవడమేకాక సువాసనలు వస్తాయి. వెనిల్లా అలర్జీ ఉన్నవాళ్ళుమాత్రం వాడకండి.
8. అన్నం తెల్లగా చూడముచ్చటగా కనిపించాలంటే నాలుగు లెమన్ జ్యూస్ డ్రాప్స్ నీళ్ళల్లో పోసి ఉడికించండి.
9. పచ్చి బనానాను ఓ రోజులో పండుచేయాలంటే – ఇంకో పండును ప్రక్కనపెట్టండి. పండు బనానాలను రెఫ్రిజరేటర్‌లో పెట్టండి. స్కిన డార్క్‌బ్రౌన్ అయినా లోపల మాత్రం రైపెన్ అయి తినడానికి రుచికరంగా ఉంటాయి.

మరోసారి పండ్లు ఫలాలగురించి.

మళ్ళీ ఇక్కడ, ఇలా ప్రత్యక్షమయ్యాడు! వేపీ కథేమిటో తెలుసుకోవాలనుకున్నాను. కానీ అది సమయం కాదు. అందుకని బాగా పొద్దుపోయేదాకా అక్కడే దూరాన ఒక రాతి మీద కూర్చున్నాను. బాగా చీకటి పడింది. దుకాణాల వాళ్ళు తప్ప ఎవరూ లేరు. ఇందాకా నోట్లు ఏరిపెట్టిన కుర్రాడు గూడా లేడు. సమయం చూసుకొని వీరయ్య దగ్గర కెళ్ళాను. నన్ను గమనించినట్టే వున్నాడు. చూస్తున్న వాడల్లా కళ్ళు మూసేశాడు. నేనది గమనించక పోలేదు. దగ్గిరకెళ్ళి "ఈరేశా" అన్నాను. వాడు రెప్పలెత్తలేదు. "ఎవ్వరూ లేరు గానీ ఆ నటనాపి చూద్దూ" కాకపోతే నీ గుట్టు రట్టు చేస్తానన్న ధ్వనుంది నా మాటలో. చూసి తలదించుకున్నాడు. "గొప్పగా నటిస్తున్నావురా. ఆ డబ్బు లేరుకోవా?" ముందున్న చిల్లర్ని చూపిస్తూ అడిగాను. వాడొక కథ చెప్పాడు. పెద్దకథే.

ఈ ఆలయ పూజారికి వీడు దూరపు బంధువట. మొన్నీ మధ్య సింహాచలంలో కలిశాడట. ఇక్కడి యాత్ర గురించి చెప్పాడట. రమ్మన్నాడట. వచ్చిన తరువాత పూజారి రామలింగం, నాయుడు జగ్గారావు కలిసి వీడిచేత ఈ అవతారాన్ని ఎత్తించారట. ధనాపేక్షతో వారే ఈ ప్రచారమంతా సాగించారట. సంగమేశ్వర స్వామే అవతరించినట్లు ప్రచారం కావించారట. కొద్ది రోజులు పోయాక ఒక ఆశ్రమాన్ని కట్టించి ట్రస్టీగా ఏర్పడాలనుకున్నారట. విన్న తరువాత అంతా ప్లాన్ ప్రకారం నాయుడూ, పూజారీ కలిసి నాటకమాడించినట్లు అర్థమయింది. "ఓర్నీ..." అంటూ ముక్కు మీద వేలేసుకున్నాను. "జనాలకి తెలిస్తే బాదగర్రలు" భయపెట్టాను. నా గడ్డాం పట్టుకున్నాడు. "మిమ్మల్ని అనడానికి పని లేదు. జనాలవెర్రి అలాంటిది. ఎక్కడ ఏ సందు దొరికినా ఆ వెర్రిని సొమ్ము చేసుకొనే వెధవాయిల వల్లన నిజమైన సాధువులక్కూడా నింద తప్పడం లేదు." నేను ఈ రహస్యాన్ని బయట పెట్టేస్తాననుకున్నాడు. గావాలి మర్నాడు సాధువు కాదు, ఈరేశం మాయమైపోయాడు.

◆

"[illegible] నా ఆస్తి అంతా ఇన్సూర్ చేసి [illegible]. ఏవేళ అగ్నిప్రమాదం జరిగితే నాకేం లభిస్తుంది?" అంటూ ఇన్సూరెన్స్ ఏజెంట్ నడిగాడు అప్పారావు.
"ఏడేళ్ళ జైలుశిక్ష" చెప్పాడు ఏజెంట్.

★ ★ ★

"ఆమె షష్టిపూర్తినాడే విడాకులు కోరుకుంటున్నారు. విచిత్రంగా వుందే?"
"అవును– ఇన్నాళ్లు అనుభవించిన కష్టాలు ఇక జీవితాంతం అనుభవించదల్చుకోలేదు!"
–శర్మ సిహెచ్.

# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**


**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

- Bharati Kalasapudi, Bronx, NY 

## Telugu Jyothi's 20 Questions of the Month

**(In each month 20 interesting questions on several subjects are included in this forum and the answers are given somewhere in the book. Readers can also send contributions to this column. Your comments are also welcome.)**

1.Who discovered America?
2.What did Columbs believe he discovered?
3.Who was the inspiration for Colubus?
4.Which ruler supported Colubus?
5.What was the name of Atlantic Ocean then ?
6.What is the name of his home town?
7.How many ships he used for Voyages ?
8.What are the names of his ships?
9.When did he start his famous voyage?
10.When did he reach land ?
11.What did he discover ?
12.How many voyages he made?
13.How much food he carried on his first voyage ?
14.How many people die on his voyage?
15.What Portugese navigator finally reached India via Africa?
16.What was the reason for his voyage?
17.what was the main cause of death for native Americans?
18.When did he die?
19.Who wrote the first bigraphy of Columbus?
20.What is his Spanish name? (Answers on P. 39)


# Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**


*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# ARCHANA DANCE ACADEMY

Director: SMT. UMA BHARATHI • 713-484-6087

ADDING A NEW DIMENSION TO THE FIELD OF CLASSICAL AND VISUAL ARTS



ఆలయ నాదాలు


INDO-U.S. PROJECT • TELEFILM

ARTS • CULTURE
HERITAGE • RELIGION

**A MOVIE MADE FOR, OF & BY N.R.I.s**

HEARTWARMING STORY
LILTING MUSIC

DIRECTOR: A.V.N. PRASAD
LYRICS: C. NARAYANA REDDY
$18.95 PLUS S&H
CALL 713-484-6087



*Priya Productions*

# BHOJA RAJU KATHALU

Bethala Vikramarka Stories

Superhit Teleseries - 16 Episodes - 4 Volumes

**Call 713-484-6087 for Your Copies**

## ABOUT OUR DANCE WORKSHOPS - TRADITIONAL KUCHIPUDI EXCELLENCE

- Archana is the finest school of classical dancing in North America and has in the recent years become a major force in adding a new dimension to the field of classical and visual arts.
- Archana is dedicated to propagating our arts and culture as it is to promoting youngsters in this field.
- Students train under the tutelage and guidance of Smt. Uma Bharathi, a world renowned Kuchipudi and Bharatanatyam exponent
- Archana conducts workshops during Summer and December months.

**For those parents who wish to educate their children in the art of kuchipudi and create in them an interest in our arts and for those parents who wish to see their children pursue their talents and interests in this field - this is a fine opportunity. Avail this opportunity. Let your Kids improve their dancing capabilities at Archana's workshops.**

DANCE CONCERTS • DANCE CONCERTS • DANCE CONCERTS • DANCE CONCERTS

## AN EVENING OF RHYTHMS AND MELODIES

by Natyabharathi Uma Bharathi
with
Students and Youth of
'Alaya Naadaalu' – Temple Bells
(a theme dance concert)
Story of Enchanted Land of Bilvapuram

- **IN NEW YORK**
  Sunday, 2nd October 1994
  at 3:30 P.M.
  Presented by T.L.C.A.
- **IN NEW JERSEY**
  Saturday, 1st October 1994
  at 6:00 P.M.
  Presented by S.V. Temple
  (Bridgewater)

SUPPORT ARTS CULTURE • PROMOTE YOUTH HERITAGE

# చీకటిదారిలో వెన్నెలల అడుగుజాడలు

పి. కుసుమకుమారి, **Hyderabad, India**

భవ్య ఉలిక్కి పడింది. పొద్దుటినుండీ ఆమె మనసు అదీ ఇదీ అని చెప్పలేని దిగులు, విప్పి చెప్పలేని గుబులు, ఒక రూపు కట్టని చిత్రంలా, ఆమె ఆలోచనలు కేవలం వర్ణ సమ్మేళన చాలనంలా మిగిలిపోతూ, ఆ ఆలోచనల ఉరవడిల సుడిగుండంలో చిక్కుకు పోయి ఒంటరిగా సతమత మవుతూంది......!

కిటికీ దగ్గర కూర్చున్న భవ్యకు పక్కింటి అమ్మాయి జనని ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నది. జనని, ఆమె భర్త ప్రసన్నకుమార్‌లకు తమ ఇంట్లో ముందు గది అద్దెకిచ్చి ఏడాది అవస్తున్నది. జనని ప్రవర్తన నడవడికలు 'క్రమశిక్షణ అనే తరాజు'కు రెండు తూకపు సిబ్బెలుగా ఉంటాయి. వాస్తవానికి ఆమె వచ్చాక, తమ ఇంట్లోకి జీవ చైతన్య కిరణం ఒకటి దారి తప్పి ప్రవేశించిందేమో అనిపిస్తుంది. తమ వాకిట్లో, పెరట్లో, గడ్డిగాదంతో అడ్డుగోడలుగా పెరిగిన చెత్తనంతా శుభ్రం చేసి, చిన్న సైజు బృందావనంలా తన కళాభిరుచికి అద్దం పట్టినట్లు తీర్చిదిద్దింది. అప్పటిదాకా ప్రశాంతంగా ఉన్న ఉదయరాగంలో అకస్మాత్తుగా ఒక తెగిన తంత్రి ధ్వని దూకింది. నిన్ననే, జనని తల్లితండ్రులు వచ్చారు. ఎవరి ఇంటికైనా తల్లితండ్రులు రావడంలో వింత ఏమున్నది? జనని, ప్రసన్న కుమార్‌ల తరఫున ఎప్పుడూ బంధువులు ఎవరూ వచ్చినట్లు కనబడలేదు. ప్రప్రథమంగా నిన్ననే వచ్చిన వారి జన్మదాతలు రావడమే తుఫానులా విరుచుకు పడ్డారు.

అప్పుడు తెలిసింది వీధి అందరికీ, 'జనని లేచిపోయి వచ్చిన అమాంబాపతు సరుకు' అని. వాడకట్టు, చీరకట్టులను సవరించుకుని నడుం కట్టుకు వచ్చి, చోద్యమంతా చూసి, మరీ మరీ నోళ్ళు నొక్కుకున్నారు. ఎలాగో ఆచూకీ కనుక్కుని వచ్చి, ఆ భార్యాభర్తల రక్తసంబంధీకులు వాకిట్లో బీభత్సంగా అరిచారు. కానీ, స్థిర నిశ్చయంతో జననీ, ప్రసన్న కుమార్‌లు తొణకకుండా, ఒక్కటే చెప్పారు. 'మేమిద్దరమూ భార్యాభర్తలుగానే జీవిస్తాము, మమ్మల్ని ఎవరూ విడదీయలేరు.' అని ఓడిపోయిన వారి చుట్టపక్కాలు వాడిపోయిన మోములతో ధుమధుమలాడ్తూ వెనక్కి మళ్ళక తప్పలేదు.

నిన్న సాయంత్రంనుండీ భవ్య యోచనాసాగరంలో మునిగి పోయింది. ఆమె బూజుపట్టి, దుమ్ము పట్టిన తన ముప్పై ఒక్క ఏళ్ళ 'బ్రతుకు పుస్తకాన్ని' తిరగేసుకోసాగింది. భవ్య ముగ్గురు చెల్లెళ్ళు, ముగ్గురు తమ్ముళ్ళతో పుట్టింది. కాదు కాదు, మధ్య తరగతి కుటుంబంలో మొదటి కూతురుగా పుట్టించబడింది. ఇవి చాలదన్నట్లు మంచంలో తాతయ్య, మంచానికి అనుకుని నీరసంతో జేరగిలబడి, విటమిన్లూ, పోషక పదార్థాలూ లేని శుష్క దేహానికి ఆనవాలుగా రోగిష్టి తల్లి, ఆమె ఒళ్ళో పాలకై ఏడ్చే ఒక చంటి బిడ్డ, సగటు జీవితపుభిత్తికపై 'మరకలే' 'నైరూప్య చిత్రంగా' మిగిలిపోయిన దృశ్యంగా భవ్య ఇల్లు.

మితి మీరిన అప్పులు తీర్చే మార్గం లేక తండ్రి ఆఫీసులో డబ్బు తీసుకున్నాడు. 'దొంగతనం నేరమే' కాబట్టి సస్పెండై శిక్షకు గురి అయ్యాడు. ఫలితంగా కుటుంబ భారం భవ్య భుజాలపై పడింది. కళ్యాణ మండపంలో కూర్చోవలసిన లేత వయసులో ఆమె ఆఫీసులో కూర్చున్నది. పర్మనెంటు అవని ప్రైవేటు ఉద్యోగాలు, ఏడాదికి రెండు మూడు మారేది. నాలుగేళ్ళ తర్వాత, ఎలాగో ఒక ఉద్యోగంలో కుదురుగాసెటిల్ అయింది.

ఆమె తాతయ్య పోయాడు, ఆ స్థానంలో మేనత్త తన ముగ్గురు పిల్లలతో దిగి భర్తీ చేసింది. మేనత్త భర్త పేకాటరాయుడు. దొరికినంతమేరా అప్పులు చేసి, ఇక అప్పులు దొరకవనే సంగతిని తేల్చుకుని, కనుచూపు మేరలో అగుపించకుండా, సింపుల్‌గా పారిపోయాడు. కనుకనే మేనత్త అన్నగారి పంచను చేరింది. కాని ఆ ఇల్లు ఆకులు రాలిన శిశిర వృక్షమనీ, ఆ చిటారు కొమ్మని ఒక పచ్చని ఆకు తరువుకు చిగురులు వేయించాలని చూస్తూ, నిస్సహాయతతో కూరుకు పోయినదనీ, మురిగి పోయే ఆచారాలకు అవగాహన కాదు తరచిచూస్తూ, పుండును కెలికే లోకం ఆ ఆర్తిని అర్థం చేసుకోదు, పట్టించుకునే అవసరం జగతికి లేనే లేదు కదా

భవ్యకు వయసు వచ్చిందనీ, వివాహం చేయాలనీ తెలిసినా తల్లితండ్రులు ఉదాసీనంగా ఊరుకున్నారు. ఆర్థిక అవసరాలు 'తమ కుమార్తె భవ్యది కూడా ఒక జీవితమేనని, అది కళకళలాడాలనీ' వారిని గుర్తించకుండా చేశాయి.

మీదుమిక్కిలి, పెద్ద చెల్లెలు 'నీ వలనే నేనిలా మోడులా ఉండిపోవాల్సి వచ్చింది' అనీ రెండవ చెల్లెలు, ' నువ్వు పెళ్ళీపెటాకులూ లేకుండా మాకు అడ్డుగా ఉన్నావు' అనీ నిందలు గుప్పించారు. సినిమాలకు చిల్లర ఖర్చులకు అడిగినంత డబ్బు భవ్య ఇవ్వలేకపోయేది. ఇంట్లో చిల్లర డబ్బు దొంగతనాలు మొదలయ్యాయి. చిన్న చెల్లెళ్ళనీ, మేనత్త పిల్లలనీ పల్లెత్తు మాట అనలేని దౌర్భాగ్యస్థితిలో భవ్య మానసికంగా కుంగి పోయేది.

భవ్య ఇద్దరు చెల్లెళ్ళపెళ్ళిని తనచేతుల మీదుగానే చేయకతప్పలేదు. వాళ్ళిద్దరూ ప్రేమ వ్యవహారాలు నడిపి, నెత్తిమీదకు సమస్యను తీసుకువచ్చిన ఘటికులు బతక నేర్చినవాళ్ళు. శృతిమించిన వ్యవహారాలను 'సమాజ పాత్రలో' ఇమడ్చడానికి భవ్య తన జీవితాన్నే ఫణంగా పెట్టింది. చిన్నపిల్లల చదువులు హైస్కూలుమెట్లను ఎక్కి కాలేజీగడపలోకి అడుగుపెట్టాయి.

ఈలోపల మేనత్త పెద్దకుమార్తె కొత్తసినిమాకు తను అడగగానే పంపించలేదని, మందు మింగి ప్రాణంమీదకు తెచ్చుకుంటే, హాస్పటల్లోచేర్చి నయంచేయించడానికి భవ్య తలప్రాణం తోకకొచ్చింది.

పెళ్ళిఖర్చులు పద్దులు రాసినసిరా తడి ఆరకముందే, చెల్లెళ్ళ పురుటిఖర్చులు, బారసాలలూ తరుముకువచ్చాయి. ఎలాగో పూర్తిచేసినా మూతిముడుపులూ, ముక్కువిరుపులూ తప్పలేదు.

కాలేజీలోచేరిన తర్వాత తోటివారికి మల్లే ఖరీదైన బట్టలులేవని చెల్లెళ్ళు, తమ్ముళ్ళు నసగ సాగారు. వారి గొంతెమ్మకోరికలు తీర్చడానికి సతమతమవుతుండగానే, ముప్పై వసంతాలు జరిగి పోయాయి. భవ్యను ఇరుగుపొరుగువారు 'ముదిమోహం పడిపోయింది.' అని కామెంట్ చేయడాన్ని భరించలేక పోతున్నది.

చిన్ననాటి క్లాసుమేట్సు, స్నేహితురాళ్ళు, స్నేహితులు చక్కనికాపురాలతో కలకలలాడుతున్నారు. దారిలో షాపింగులో, పెళ్ళి పేరంటంలో నేస్తురాళ్ళు తమ పిల్లాపాపలతో చంకన కొడుకులు, కూతుళ్ళను ఎత్తుకుని ఎదురై, పలకరించేవారు. వారు మనస్ఫూర్తిగానే పలకరించినా కూడా భవ్య ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సుతో ముడుచుకుపోతూ, దూరదూరంగా జరిగిపోయేది.

భవ్య వరద వలయంలో ఒంటరిగా మిగిలిపోయింది. తమ ఇంట్లో జరిగిన జననీ, ప్రసన్న కుమార్‌ల సంఘటన ఆమె మనోద్వారపు వాడి తోరణాలను రెపరెపలాడించసాగింది.

లేచిపోవడం తప్పుగా భావించింది తాను ఇన్నాళ్ళూ! వివాహాలు కూడా భగ్నం అవుతున్నాయి కదా! ఫెయిల్ అవడానికి ఆస్కారం ఉన్నప్పుడూ, నిష్ఫలం అయినప్పుడు 'లేచిపోవడం' అనేది ఎంత తప్పో, 'పెళ్ళి'కూడా అంతే తప్పు అవుతుంది. (కాకపోతే కళ్యాణ విషయంలో సంఘం బాసటగా కాస్త నిలుస్తుందేమో! అదీ అనుమానమే! మాటలవరకే గానీ, చేతల వరకూ వచ్చే సరికి, బంధు మిత్రుల సాయం అనుమానాస్పదమే!)

సక్సెస్ అయిన 'జననీ కళ్యాణం' విజయంపొందుతూన్న కాలపరిణామానికి ప్రతీకగా నిలబడ్తున్నది. ఆమెలో ఆలోచనా కెరటాలు ఉవ్వెత్తున లేస్తున్నాయి.

వివాహపు దృష్టిని సారించనీయక ఇన్నాళ్ళూ భవ్య నయనద్వయికి అడ్డుగా నిలచిన సంప్రదాయ పంజరపు అభేద్యకుడ్యాలు బీటలు ఇస్తున్నాయి. ఆ పగుళ్ళ సందులగుండా చల్లనైన కొత్త వెలుతురులు ప్రసరిస్తూ వచ్చి భవ్య పెదవులపై వెలస్తూన్న దరహాసాల వేదికపై నర్తించసాగాయి......


# ఓన్లీసన్

– కోరుకొండ సత్యానంద్

ఆఫీసులో బిజీగా పనిచేసుకుంటుంటే ఫోన్ వచ్చింది. రోజుకి ఒకటి రెండు ఫోన్లు రావడం సహజం నాకు. అందుకే కాజువల్‌గా రిసీవర్ ఎత్తాను. కానీ విషయం విని కంగారుపడిపోయాను.

వెంటనే పర్మిషన్ తీసుకుని బయల్దేరాను.

స్కూటర్ స్టాండు దగ్గరకు ఎలా వెళ్ళానో, స్కూటర్ని ఎలా స్టార్ట్ చేసానో, అంత వేగంగా ఎలా డ్రైవ్ చేయగలిగానోగానీ ... ఫోన్లో కమల చెప్పిన నర్సింగ్ హోమ్‌కి వెళ్ళి, రూమ్‌ని వెతుక్కుని, బాబుని చూసేంతవరకూ నా గుండె వేగం తగ్గింది కాదు.



బెడ్ మీద బాబుని చూసాక తల్లడిల్లిపోయాను.

"ఏమైంది కమలా?" అని అక్కడే బెడ్ ప్రక్కన వున్న కమలను ఆదుర్దాగా అడిగాను.

"మీరు ఆఫీసుకి వెళ్ళిన అరగంట వరకూ బాగానే వున్నాడండి. అప్పటికప్పుడే వాంతులొచ్చి ఒళ్ళు చల్లబడిపోయింది. ఒక్కసారిగా నీరసపడిపోయాడు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా ఇక్కడికి తీసుకొచ్చి మీకు ఫోన్ చేసాను" చిగురుటాకులా వణికిపోతూనే చెప్పింది కమల.

నేనొచ్చేలోగా కమల ఎంత బెంబేలు పడిపోయిందో తెలుస్తూనే వుంది.

"డాక్టరుగారు ఏమన్నారు?"

"తీసుకొచ్చిన వెంటనే రెండు ఇంజక్షన్లు చేసారు. ఆలస్యం చేసివుంటే ప్రమాదమే జరిగేదట. హాస్పిటల్లో రెండ్రోజులుంచాలట."

బాబుకి సెలైన్ ఎక్కిస్తున్న సిస్టర్‌ని అడిగితే చెప్పింది. వాడికి డీహైడ్రేషనట.

"ఫర్వాలేదు కదూ సిస్టర్?"

"ఏం ఫర్వాలేదండి. రెండ్రోజుల్లో మామూలైపోతాడు బాబు."

ఆ రెండ్రోజులూ నాకూ, కమలకూ నిద్రలేదు. వాడు ఒక్కగానొక్కడు మాకు. వాడికి ఏమైనా అయితే, మేం భరించగలమా? బ్రతగ్గలమా?

కమలతో ఎన్నోసార్లు అన్నాను – "నువ్వు నా కోసం చూడకుండా వెంటనే తీసుకురావడం వల్లనే బాబు మనకు దక్కాడు" అని.

రెండ్రోజుల్లో బాబు మామూలు పరిస్థితికి వచ్చాడు.

బాబుని డిశ్చార్జి చేసారు. వాడు మా కళ్ళ ముందు ఎప్పటిలాగా కలకల్లాడుతూ తిరుగుతుంటే మా కెంతో ఆనందంగా వుందిప్పుడు.

* * *

ఆ రోజు...

వరండాలో కూర్చొని పేపరు చదువుతున్నాను. గదిలో కమల బాబుని స్కూలుకి తయారుచేస్తూ వాడితో మాట్లాడుతూంది. ఆ మాటలు నాకు స్పష్టంగా వినిపిస్తున్నాయి.

"మొన్న మమ్మల్ని ఎంత కంగారు పెట్టేశావురా? నీ గురించి ఎంత బెంబేలెత్తిపోయాంరా? మీ నాన్నైతే మరీను. నేను తేలిగ్గానే ఏడ్చేసాను. కన్నీళ్ళాపుకోడానికి నాన్నెంత కష్టపడ్డారో తెలుసా?... నిన్నింత ప్రాణంగా చూసుకునే మమ్మల్ని పెద్దయ్యాక ప్రేమగా చూస్తావురా కన్నా?"

ఆ మాటల్ని కమల మామూలుగానే అని వుంటుంది.

ఏ విషయాన్నీ మనసులో పెట్టుకోకుండానే అని వుంటుంది.

కానీ ఆ మాటలు నా మనసుకి తగిలాయి. నా గుండెకు గుచ్చుకున్నాయి. పావుగంట వరకూ అలాగే కుర్చీలో కూలబడిపోయి ఆలోచనల్లో పడిపోయాను.

... కడుపు నిండా తిండిని మరచిపోయారు. కంటి నిండా నిద్రని దూరం చేసుకున్నారు. సుఖాల సంగతి సరేసరి. సర్వస్వం నేనే అనుకున్నారు. నా సుఖమే వాళ్ళదనుకున్నారు. నా చదువుకి, భవిష్యత్తుకి తమ వర్తమానాన్ని వదులుకున్నారు. భవిష్యత్తుని కాలదన్నుకున్నారు. వాళ్ళనుకున్న ఎత్తులో నన్ను నిలబెట్టేరు.

కానీ నేనే... పొలం పాడైపోతుందని, ఆదాయం పడిపోతుందని ఆలోచించాను. అవసరం అయ్యే సమయంలో నా బ్రతుకు నేను చూసుకుంటున్నాను. వాళ్ళ బ్రతుకుని అలాగే వుంచేశాను. అదే జీవితంలో వాళ్ళింకా అలాగే కాలాన్ని దొర్లిస్తున్నారు...

ఎన్నో ఆలోచనల తర్వాత వాచీ చూసుకున్నాను.

ఇంకా టైముంది.

వెంటనే లేచి కమల దగ్గరకు వెళ్ళాను.

"కమలా. నేను ఊరెళ్తున్నాను"

"ఏ ఊరండీ...?"

"మా ఊరు..."

"ఇంత అర్జెంటుగానా?"

"అవును. వెళ్ళాలి. ట్రైన్ టైమవుతోంది. సూట్‌కేస్ సర్దు"

"ఎందుకండీ?"

"వెళ్ళాలి. కన్నకొడుకుని ఒకడ్ని వున్నా దిక్కు దిక్కుమంటూ ఒంటరిగా వున్న అమ్మానాన్నల్ని తీసుకురావాలి!" అన్నాను.

"పండక్కా?"

"కాదు. ఎప్పటికీ"

"మరి... పొలం అదీ..."


"తర్వాత చెప్తాను. నువ్వెళ్ళి సూట్‌కేస్ సర్దు ముందు"

కమల సూట్‌కేస్ సర్దడానికి లేచింది.

ముస్తాబై ముద్దుగా వున్న బాబు నా వైపు చూసి నవ్వుతున్నాడు అందంగా. ఇప్పుడెందుకో నాకు సంతృప్తిగా వుంది!

★

---




- [illegible], మాణిక్యారం

"చూశావట్రా ... మన పేటలో ఊరికే తిరుగుతున్నాయన ఇవాళ ఎంత రాజకీయ నాయకుడైపోయి పెద్ద పదవిలో వున్నారో. నువ్వూ వున్నావు ఎందుకూ?"

"ఏదీ ... నువ్వసలు నన్ను రౌడీలా తిరగనిస్తేగా."


**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna
Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# జాతకం కుదిరింది

రాజ్యలక్ష్మి రంగారావు, Madras, India

చాలా రోజులకు స్నేహితురాలి ఇంటికి వెళ్ళి తలుపు తట్టగానే తలుపు తీసి అతి సంతోషంగా 'రా! రాధా! ఎప్పుడు వస్తావని నిన్నటినుంచి ఎదురు చూస్తున్నాను. ముందు మంచి నీళ్ళు తాగు చాలా ఎండగా ఉంది అని చల్లని నీళ్ళు తెచ్చి ఇచ్చింది.

'ఏమిటి కల్యాణి అంత ఆనందంగా ఉన్నావు? విశేషమేమిటి' అని నేను అడగగానే

'మా బాబు పెళ్ళి కుదిరింది రాధ. వచ్చే నెల పెళ్ళి. ఎన్ని పనులున్నా తప్పకుండా మాతో నువ్వు రావాలి'

'ఏ ఊరు? ఏం చదివింది అమ్మాయి?' అని అడగగానే

'నెల్లూరు. పిల్ల ఒక మాదిరిగా ఉంటుంది. B.A. ప్యాసు అయింది. ఇద్దరి జాతకం బాగా కుదిరింది. మా ఆయనకి జాతకాల పిచ్చి కదా! దానితో ఎన్ని సంబంధాలు పోయినాయి మంచి మంచివి. వాడికి 32 సంవత్సరాలు వచ్చినాయి. ఏదో ఒకటి పెళ్ళి అవుతే చాలు అని అనుకున్నాను. అందం, చదువు ఉండి మనం కావాలి అని వచ్చిన వాళ్ళతో జాతకం కుదరక, జాతకం బాగుంటే అందం, చదువు అంతంత మాత్రంతో ఇన్ని రోజులు అయింది. ఒక మాదిరి అందమే.' అని కల్యాణి అనగానే

'అన్నిటికి డీలా పడకు, చాలా రోజులకి కుదిరింది. అందం కన్నా గుణం ముఖ్యం. అది ఆ అమ్మాయిలో ఉందేమో.' అన్నాను.

'అ! అదే అనుకున్నాను నేను కూడా, పిల్ల బుద్ధిమంతురాలిలా ఉంది. చూచిన మరునాడే నిశ్చితార్థం చేసుకు వచ్చాము రాధ.'

'తప్పక నేను పెళ్ళికి వస్తానుగా' అని ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్పుకుని ఇంటికి వచ్చాను.

* * * * * * * * * * *

కాలింగ్ బెల్ మోగగానే గబగబ వెళ్ళి తలుపు తీస్తే బేల మొహంతో ఉన్న కల్యాణి. 'ఏమిటి అలా నీరసంగా ఉన్నావు? వంట్లో ఏమన్నా బాగా లేదా! పెళ్ళి పనుల అలసటనా! శుభలేఖతో వచ్చావా?' అనగానే

'నా మొహానికి అది కూడానా! సంతోషం మా ఇంటికి రానని దూరంగా పోతున్నది.' అతి విచారంగా అనే కల్యాణిని చూచి

'ఎందుకే అంత బాధ పడుతున్నావు. ముందు కూర్చో కాస్త కాఫీ తీసుకు వస్తాను.' అని మాట్లాడుదామని లోపలికి వెళ్ళి కాఫీ కలిపి తెచ్చి ఇచ్చి

'ఇప్పుడు చెప్పమ్మా' అనగానే

'అన్నీ బాగున్నాయి అని నిశ్చితార్థం చేసుకు వచ్చామా, మళ్ళా ఏమయినదో మా ఆయన, మహాను భావుడు ఎవరికి చూపించారో, ఏమని చెప్పారో ఢీలా పడిన మొహంతో ఇంటికి వచ్చి వాళ్ళ రెండు జాతకాలు కొంచెం కూడా పొంతడం లేదు. పులి మేకలా ఉంటారు పెళ్ళి జరిగితే, ముందు ఈ పెళ్ళి ఆపు చెయ్యమన్నారు. వాళ్ళకి టెలిగ్రాం ఇచ్చి వస్తున్నాను.' అని చెప్పగానే కుప్పకూలిపోయాను మిన్ను విరిగి మీద పడినట్లు. వాడు ఆయనకి ఏం చెప్పలేక నిరాశగా బయటికి వెళ్ళిపోయాడు. అదేం ఖర్మమో రాధ వంశము, ఆస్తి, అందం, అంతస్తు, ఉద్యోగం అన్నీ ఉండి ఒక్కగానొక్క పిల్లవాడి పెళ్ళి చెయ్యలేక పోతున్నాము.' అని విపరీతంగా బాధ పడింది.

'ఆయన చెప్పిన మాటకి ఎదురు లేదు, ఇంకోళ్ళ మాట వినరు ఏమన్నా అంటే 'శివతాండవం' చెయ్యడం తప్ప ముందు వెనక ఆలోచించరు ఏం చెయ్యాలో అర్థం అవటం లేదు నా తలరాత ఏం చెయ్యను చెప్ప రాధ' అని అనగానే

'తప్పక చెపుతాను కల్యాణి బాధపడకు. జాతకాలు చూడవలసినదే కాని మరీ అంత పిచ్చి ఉండకూడదు. మా ఇద్దరికి జాతకం చూడలేదు. మేము ముందుగా ఈడు జోడు బాగుందా, చదువు సంస్కారం ఉందా, మన భావాలు వాళ్ళ భావాలు ఒకటేనా అని చూచాము. అందరం హాయిగా అన్యోన్యంగా ఉండటం లేదా? నువ్వు చూస్తున్నావుగా మమ్మల్ని. అన్నిటికన్నా ముందు ఆత్మ విశ్వాసం ఉండాలి ప్రతి దాంట్లోను. 'అతి' ఉండకూడదు అతిగా పోతే మతి తప్పుతుంది. ఏం చెయ్యాలో అర్థం అవదు. నువ్వు మనస్సులో ఆదే పెట్టుకుని బాధ పడకు' అని దాన్ని ఓదార్చి పంపించాను.

* * * * * * * * * * * * *

'శుభవార్తతో వచ్చానే' అని 'అందులో నీకు మొదటిగా ఎవ్వరికి చెప్ప కుండా నీకే చెప్పాలని వచ్చాను' అని కల్యాణి అనగానే

'అబ్బాయి పెళ్ళి కుదిరింది' అని నేను నవ్వుతూ అనగానే

'నీకు ఎలా తెలుసు?' అంది ఆశ్చర్యంగా

'నీ ఆనందం చూచి'

'వాడితో పని చేసే అమ్మాయిట, వాడికి నచ్చింది ఆ అమ్మాయికి వీడు నచ్చాడు. ఆ అమ్మాయి తల్లి తండ్రులు రావటం ఈయనతో మాట్లాడటం, జాతకాలు కుదరటం, ఆ జోతిష్కుడు ఈ ఇద్దరు తారా చంద్రులలో ఉంటారని చెప్పటం. వచ్చే నెలలోనే పెళ్ళి రాధ!' అని కల్యాణి అనగానే

'చాలా చాలా సంతోషం కల్యాణి. ప్రతి దానికి మన మనసే కారణం. ఇలా ఉంటే అలా అవుతుందని, అలా ఇంటే ఇలా అవుతుందని తెగ ఆలోచిస్తాము. అది ప్రింటు అవుతుంది. ఏది అయినా అదేనని అనుకుంటాము, అన్నిటికన్నా ముందు ధైర్యం వుండాలి' అని అన్నాను.

ఆ అమ్మాయి నా స్నేహితురాలి కూతురేనని, ఆ అబ్బాయి జాతకానికి సరిగ్గా ఆ అమ్మాయి జాతకం మారిందని, ఆ మార్పు వల్ల ఈ పెళ్ళి స్థిరపడిందని.

పెళ్ళి బ్రహ్మాండంగా జరిగి ఇద్దరూ చిలకా గోరింకలలాగ ఉన్నారని మీకే చెప్పుతున్నాను. ఇంత వరకు ఎవరికి చెప్పలేదు.


Full Color • High Quality • Budget Based

Arangetram

Invitations & Programs

*Each Uniquely Designed in consultations with the Guru, Parents and Disciple.*




ACCU-PRINTS, Inc.

(609) 627-2228

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.




NRI deposits in India touched US $8.5 billion.

## THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.




US $4200 million raised from Indian Capital Market in '91- '92.




Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.




State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________________

Address: ______________________________

______________________________

Tel: ______________ Fax: ______________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

**MATRIMONIALS...OCTOBER 1994**

**F94086703:** Parents invite correspondence for their daughter 5'5", 24 yrs, MD doiing residency in NY, US raised, very fair, beautiful from Telugu Brahmin, tall, 24-30 yrs, nonsomoker, with bio-data and returnable photo or contact 513-984-6572.

**M94084803:** Correspondence invitef for Arya Vysya, 29, 5'10", Ph.D. Electrical Engineer from educated Telugu girls. No bars (802) 879-4154 .

**M94084903:** Andhra Brahmin Medical Graduate, working as Army Medical Officer in India, 27 yrs, 5'5", invites alliance from a graduate brahmin girl, 20-25 yrs, US Cit. Contact (601) 992-0484(CST) after 6 PM.

**M94105001:** Andhra Vaidiki Brah. Engr.,39yrs, 5'5" at USA seeks non-Harithasa fair, good looking, postgrad. brah. girls, Green Card/Student/Working. w.r.t Seetha Devi, 10-3-294/1,Humayun Nagar, Hyderabad - 500 028,A.P

*******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent to be sent to the advertiser. **Please note that TFAS, TJ or its members are not responsible for any consequences arising out of this column.**


*******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made to avoid repetitions. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

*******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Mon. in which the ad appeared first. Next two : Serial No, Next one: No. of times appeared.**

*******************************




## నిద్రపట్టడం లేదు

"రామూ! వెనక బెంచీలో కూర్చుని నిద్రపోతున్నావు కదూ" గద్దించింది టీచరు.

"నిద్రపోవట్లేదు టీచర్"

"అబద్ధాలు చెప్పకు"

"నిజం టీచర్. మీరలా గట్టిగా అరుస్తుంటే నాకు నిద్రపట్టడం లేదు"

## రవికిరణాలు

ఎక్కడినుంచి వస్తున్నావు?
ఎటువైపు వెళ్ళుతున్నావు?
ఏదేశమేకుతున్నావు?
ఎనలేని వెలుగులు చిమ్మే,
ఓ, సూర్యభగవాన్!
నీవులేనిచో, నీవురానిచో
నింగి, నేల, సర్వం
నిస్సత్తువైపోయి
నిర్జీవమైపోతాయి
ఓ, సూర్యభగవాన్!
మంచిచెడులు
బీదగొప్పలు చూడకుండా
నీ నా అనే బేధంలేకుండా
నిముషమైనా విశ్రాంతి లేకుండా
జీవరాసులన్నిటికి
జనని ప్రేమకు మించిన ప్రేమతో
జీవంపోసి బలధైర్యాలనిచ్చి
జగమంతా నవ్వులపువ్వులు
పూయిస్తున్నావు, ప్రభూ!

— పి.రాజ్యలక్ష్మి & రంగారావు
*Madras, TN, India*

Reddy Marriage Bureau

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**

**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# CALL INDIA NOW !0.59¢/MINUTE TO ANY NUMBER

**0.59¢/MINUTE (WEEKENDS) 0.59¢/MINUTE**

- Do you call India mostly weekends ?
- Do you pay more than $125.00 more or less/month on India calls ?
- Are you paying more than 0.59¢/Minute to India ?

Hai! No Need to change your current carrier!
Hai! No telephone required and 6 second billing

>>>>>>>>>If the answer is **YES !** <<<<<<<

This is the right time for you to call us and learn how you can save money on India calls with our **SURESAVER** Pre paid calling card. For More details,

PLEASE CALL: **Srinivas Polavarapu at : 201-882-9083**

# MEDICAL COLLEGE SEATS

## ADMISSIONS ARE OPEN !!!!!

Admissions are open for the 6 (SIX) year BS/MD program in KHATMANDU/NEPAL

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY, NEPAL on successful completion of the program.)

**ACADEMIC CRITERIA:** In India : 10+2(Intermediate) In USA : High School

Please call : **Srinivas Polavarapu at : 201-882-9083**

# OWN YOUR OWN BUSINESS

**If you have the interest in business and money to invest, at the same time when you don't have the time to look after or experience to run, our expertise will help you manage your business. Please give us a call to find out more details about lines available with us and about our "CONTRACT CAPITAL MANAGEMENT SERVICES". If you are not ready to invest, you can give us dollars againest our Indian Rupees or Properties in India.**

**Estd.1988**

**PACIFIC CONTRACTS, INC.**

Manufacturers, Importers/Exporters, Wholesale Distributors

434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA

PHONE: 201-882-9083 FAX: 201-882-4286

# A STEP IN THE RIGHT DIRECTION

## A STEP IN THE RIGHT DIRECTION

- Murty P. Bhavaraju
Parsippany, NJ

This was a clever title chosen by the founders of the youth section. I propose that we expand the scope of this section to everybody and make it a community section. This should be a forum for both the first and second generations to express views on various issues related to our lives in the U.S. - - education, job, marriage, retirement, health, emergencies, and even dealing with death in the family.

Last year, TFAS sent a questionnaire to the members several times looking for Area Volunteers who can provide physical help or advice to those who need it in the community. The response was zero. The Trustees could not figure out the reason, which certainly was not the lack of need. I suppose it was some kind of indifference primarily due to our busy lives. Anyway, I hope this section would partially fill the need. Hope many of our members read this section, send their discussions on various issues or articles of value to the readers with information on health, financial security, retirement planning, and even job tips. This last item may become a major issue as the US corporations continue downsizing. Perhaps an unfortunate member who is terminated from his or her job can include a "job-wanted" note in this section and receive a tip from one of so many professional members we have.

* * *

I don't know where to start. I will probably ramble a little which may trigger some thoughts in your mind for your next article. What is common among three Presidents and a Vice President? This has nothing to do with the White House or potato (or potatoe?). The year 1994 became the wedding year for the daughters of all the past three Presidents (Ramakrishna Chalikonda, Ramakrishna Jonnada, and myself) and the son of one Vice President (Nirmala Kocherlakota) of TFAS. In all the cases, the marriage alliances were chosen from families in India. Let me make some bold comments on the issue of our children's marriages (no, I will not discuss the arranged vs. dating).

A number of youth told me that once we started bringing them up here, the parents should be able to accept their marriage with any one they like even if the person is not a Telugu or an Indian. Yes, it would be difficult to tell our children to be open-minded towards all races and religions, except when it comes to marriage. Obviously there are good people among all ethnic groups (and there are bad apples too), so the point is **not** that one can find good husband or wife only among Indians, and others are no good. The theory is that marrying someone with the same ethnic background should enhance the happiness in the long-term because of the common cultural background. My not-so-sophisticated statistical sampling showed that most Indian parents wish their children marry someone with Indian background. Most of them also realize that in this society, it would be possible for our children the meet and consider marrying a non-Indian. The parents understand the importance of respecting their children's wishes and accept, no doubt with some difficulty, their decision. Now the $64M question: Is there a sociologist among the readers who may be able to explain what environment parents can create at home so that their children would consider their wishes regarding marriage? We would like to here from you!

* * *

Another topic: Can anyone send a note how people who retired and returned to India doing? This may be a pretty good option for those retiring at the right age or early, or even for someone who lost his job and can't find another. Could these people who returned to India make use of their expertise to help technology transfer? If you know someone, we would like to here from them.

* * *

Well, I have many more thoughts to share, but so much for now. I look forward to hearing from you in the future issues.

The greatest mistake you can make in life is to be continually fearing you will make one.

For some reason, the most disappointed people are those who get what's coming to them.

# The Love Bug

D. Sreenivasa Rao Wappingers Falls, NY.

Subbarao is a good friend of mine. (You should note here that the name Subbarao is a generic telugu name, and I am using it simply to protect the identity of my friend). I must also emphasize that we are not just friends; we are the kind of friends who remained that way despite the best of my efforts to get rid of him. It seems a gentleman once approached Bernard Shaw, and offering his condolences on the death of one of Shaw's friends, said, "it must be tough losing a friend like that," to which Shaw replied, in his characteristic satirical tone, "Oh trust me, it is almost impossible!" That is how strong our friendship is. Right from the time I entered school as a first grader, Subbarao and I have been class mates until recently, when we chose to go to different Universities here in the US. Albeit grudgingly, I must admit that Subbarao is quite a smart chap; he was a diligent, and therefore a ranking, student all through his school and University days. To top this, he was a very active and suave person, and was involved in everything ranging from school politics to classical music, and religious debates to rotary club.

But there was another side to Subbarao that was the root of some of my troubles with him. Subbarao was, and is, an incorrigible romantic at heart– a seemingly innocuous trait, until it manifested itself in rather embarassing and funny ways. Anything from a full moon to the sensuous strut of a woman was enough to put him in that mood. And whenever this mood hit him, he would lapse into a barrage of home-grown poetry. Now, there are two distinct schools of thought about his poetic abilities. Subbarao thinks he is quite good, everybody else thinks he is unspeakable. Added to this was his penchant for rhyme. He would compose lyrics on everything, but what was most outrageous about his romantic swings of mood was that he would "fall in love" with any reasonably pleasing member of the opposite sex. He could do so at the drop of a hat, and since he was well-read, was able to justify himself by quoting from poems like Thomas Campion's *There is a Garden in Her Face* or Robert Herrick's *Delight in Disorder*. It used to be beyond my comprehension how he could observe a woman, identify and analyze very quickly what exactly he liked in her, and then, as if singing the American National Anthem, would put his hand on his heart and roll out a couple of lyrics on that aspect of the woman's personality (or atleast compare her to an appropriate Claude Monet or August Renoir painting). Everything from a woman's teeth, which *"when her lovely laughter shows, look like rosebuds filled with snow"* (Campion) to a casual *"shawl about the shoulders thrown, into a fine distraction"* (Herrick) was worth a lyric to two from him.

I wouldn't have made an issue out of it if it were a one-time display of youthful indiscretion, or even of adolescent prurience. But Subbarao was a quick study. I think it was in our third grade that he first came to me and said he was in love with Lalita, a classmate of ours. I remember vaguely nodding my head, since I had no notion of love or anything similar at that time. Of course, a couple of months later, he came back to me, with a very loaded set of sentences that essentially implied that he was out of the mood swing, and was accusing God for giving man a heart with which he could love and like. With that start, Subbarao's love story unfolded: every year in school, he would deeply fall in love with yet another of our classmates – it was Rajeswari in the fourth grade, Kamala in the fifth, Padma in the sixth, Sujata in the seventh, Sridevi in the eigth, Lakshmi in the ninth, Rani in the tenth, and Radha, Savitri and Sridevi through his junior and senior years. He would compose a lyric or two in praise of a distinct feature of each of these young women as long as he was in love with them, although I doubt if any of these women ever realized they had a secret admirer in Subbarao. Some of his verses were certainly romantic (like his "A Summer Solstice"). Very soon, I came to the conclusion that Subbarao is a kind of mono maniacal person - he could not, and would not, think of anything but one important issue at a time. Being the philosophical sort of guy, Subbarao, I think, never really took any of this very seriously, notwithstanding his veneer of involvement. Nevertheless, since he was the kind of person who knew exactly what he wanted in life, and had definitive opinions on every tiny facet of it, he was able to recover quickly from each of these infatuations, and filter out things that would not fit in his general scheme of life – a process that would invariably lead to another round of poetry (like his "Solstice of Sorrow", that he wrote as a sequel to the above mentioned "A Summer Solstice").

At this time, Subbarao is in a high-paying job, having done some excellent work for his Ph.D. During his days in graduate school on the west coast, he used to tell me about yet another person he fell in love with. One time, it was a German woman, and since he knew some German, even made me listen to one of his German limericks. An important twist to the story is that recently, Subbarao got married. I have no doubt Subbarao will make an exemplary husband, a loving and caring one; I have my doubts, however, if marriage would cure his preoccupation with love. He is the kind of person who could walk through his door one evening, and say, "Honey, I am home....oh, by the way, I fell in love with this mexican janitor when she was vacuuming our hallways at work..." As if to prove me right, I have heard from reliable sources around his place that once in a while, Subbarao would run for his car and speed away, while a barrage of kitchen utensils come flying behind him from inside his house.....

*[Any resemblance of you or anybody you know to Subbarao or any other names mentioned in this piece is purely a coincidence.]*

---

"మీ ఆయన చొక్కా జేబులు వెతికినందుకే నిన్ను అంతగా కొట్టాడా? ఇంతకీ ఎంత డబ్బు దొరికింది?"

"డబ్బు కాదు– ఆయన గర్ల్ ఫ్రెండ్ ఫోటో దొరికింది!"

---

# ప్రేమ పిచ్చి

దేవరకొండ శ్రీనివాస రావు Wappingers Falls, NY.

సుబ్బారావు నాకు మంచి స్నేహితుడు. (ఇక్కడ సుబ్బారావనేది జెనెరిక్ తెలుగు పేరనీ, మావాడి ఐడెంటిటి కాపాడ్డం కోసం నేను ఆ పేరు వాడుతున్నాననీ మీరు గమనించాలి.) స్నేహం అంటే మాది అల్లాటప్పా స్నేహం కాదు. అంబాజీపేట ఆముదంలా ఎంత వదుల్చుకుందామని నేను ప్రయత్నించినా వదలని స్నేహం. వెనకటికి బెర్నార్డ్ షా స్నేహితుడు ఒకతను చనిపోతే తెలిసిన ఒక పెద్దమనిషి పరామర్శిస్తూ, "it must be tough losing a friend like that" అంటే, జవాబుగా బెర్నార్డ్ షా "Oh trust me, it is almost impossible!" అన్నాట్ట. అలాంటి స్నేహం మాది. దాదాపు నేను ఒకటో తరగతిలో వున్నప్పుడినించి మొన్న మొన్న నాలుగేళ్ళ క్రితం నేను ఈ దేశం వచ్చే దాకా మేమిద్దరం క్లాస్ మేట్స్‌గా కలిసి చదువుకున్నాం. సుబ్బారావు చాలా తెలివైన వాడు, కష్టపడి చదివేవాడు. క్లాసులో ఎప్పుడూ ఒకటి రెండు ర్యాంకుల్లో వుండేవాడు. పైగా చాలా టేలెంట్ వున్న వాడు కూడా! శాస్త్రీయ సంగీతం నుంచి స్కూల్లో పాలిటిక్స్ దాకా, రిగ్వేదం నుంచి రోటరి క్లబ్ దాకా అన్నింట్లో వాడికి ప్రవేశం వుంది.

అయితే సుబ్బారావుతో ఒక చిన్న చిక్కుండేది. సుబ్బారావు చాలా సరసుడు. పున్నమి రాత్రి చంద్రుడి దగ్గరనించి క్లాసులో అమ్మాయిల దాకా ప్రతీదాంట్లోనూ అందాన్ని ఆస్వాదించే వాడు. ఆ భావంతో ఉబ్బితబ్బిబ్బైనప్పుడల్లా తనకు తెలిసిన సాహిత్యంతో సొంత కవిత్వాలల్లి మాకు వినిపించేవాడు. పైగా ఆ కవిత్వాల్లో ఏ లాటానుప్రాసమో, అంత్యను ప్రాసమో వాడి ప్రాణాలు తీసేవాడు. ఏదో పువ్వుల్నీ, పక్షుల్నీ చూసి కవిత్వాలు చెప్తే నాకు గొడవుండేది కాదు. వయసులో వుండి, అందంగా వున్న అమ్మాయి కనిపిస్తే చాలు, ముందూ వెనకా చూడకుండా ప్రేమలో పడిపోయేవాడు. అన్నీ తెలిసినవాడవడంచేత ఏ Thomas Campion రాసిన *There is a Garden in Her Face* పద్యమో, లేకపోతే Robert Herrick రాసిన *Delight in Disorder* పద్యమో quote చేసి తన ప్రేమని సమర్ధించు కునేవాడు. అసలు ఒక అమ్మాయిని చూసి, అంత తొందరగా ఆ అమ్మాయిలో తనకి నచ్చిన అంశం ఏమిటి అని అనలైజ్ చేసి, అమెరికన్ జాతీయ గీతం పాడుతున్నట్టు గుండె మీద చేయి పెట్టుకుని ఆ స్పెసిఫిక్ అంశం మీద కవిత్వం ఎలా చెప్పగలిగే వాడో మాకు అర్ధమయ్యేది కాదు. కొన్ని సందర్భాలలో ఇది కొంచెం ఇబ్బందిగానే వుండేది. ఇంజినీరింగ్ చదువుతున్నప్పుడు వర్క్‌షాప్‌లో చెమటోడ్చి పనిచేస్తున్న ఒక అమ్మాయిని చూసి, "ఆహా! ఆ కులుకు చూస్తే నోట పలుకు రావట్లేదు కదా!" అని మావాడు గట్టిగా అంటే ఆ అమ్మాయి బిత్తరపోయిందనడంలో సందేహం లేదు. అమ్మాయిల పలువరస దగ్గరనించి వాళ్ళు కాజువల్‌గా కప్పుకున్న 'షాల్' దాకా ప్రతి విషయం మావాడికి కవితా యోగ్యంగా కనపడేది.

ఏదో కుర్రతనంలో ఇలా చేశాడనుకుంటే నేను పెద్దగా పట్టించుకునే వాడిని కాదు. కాని సుబ్బారావు పిన్న వయసులోనే మచ్యూర్ అయిపోయాడు. మేము మూడో క్లాసులో వుండంగా అనుకుంటాను, ఒకనాడు నా దగ్గరకొచ్చి మా క్లాస్‌మేట్ లలితని ప్రేమించానన్నాడు. ఏమంటున్నాడో అర్ధంకాక నేను వెర్రిగా తలూపేశాననుకోండి. కానీ రెండునెలలు తిరక్కుండానే మళ్ళీ నా దగ్గరికి వచ్చి "మనిషికి మనసే తీరని శిక్ష– దేముడిలా తీర్చుకున్నాడు కక్ష" అని విషాదంగా పాట పాడుతుంటే నాకేమనాలో తోచలేదు. మామిడిపళ్ళు తినడమే తప్ప మనసనేది ఒకటుంటుందని అప్పట్లో తెలిసిందికాదు. అలా మొదలుపెట్టి, నాలుగో క్లాసులో రాజేశ్వరినీ, అయిదులో కమలనీ, ఆరులో పద్మనీ, ఏడులో సుజాతనీ, ఎనిమిదిలో శ్రీదేవినీ, తొమ్మిదిలో లక్ష్మినీ, పదిలో రాణినీ, ఇంటర్లో రాధనీ, సావిత్రినీ, మళ్ళీ శ్రీదేవినీ సుబ్బారావు ఎడా పెడా ప్రేమించిపడేశాడు. ఎవరిని ప్రేమించినా వాళ్ళమీద కవితలు మాత్రం తప్పకుండా అల్లేవాడు. ఉదాహరణకి పద్మతో ప్రేమలో వున్నప్పుడు, ఆ అమ్మాయి పాదాలు తీర్చి దిద్దినట్టు వుంటాయనీ, అసలు అవి "పద్మ పాదాలా, పాదపద్మాలా" అని తనకి అనుమానం వస్తోందంటూ ఒక చిన్న పద్యం చెప్పాడు. అలాగే రాణిని ప్రేమించినప్పుడు "నా రాణి - కాళ్ళ పారాణి" చూడాలని సంబరపడిపోతూ చెప్పిన కవిత్వం నేను వినాల్సొచ్చింది. ఇంజినీరింగ్ చదువుతున్న నాలుగేళ్ళూ కూడా ఇదే పరిస్థితి. సుబ్బారావు ఇలా పరితపించిపోతున్నాడని ఈ అమ్మాయిలెవరికీ పెద్దగా తెలిసి వుంటుందని నేను అనుకోను. తామరాకుమీద నీటి బిందువులాంటి సుబ్బారావు కూడా పైకి కనపడినంతగా ఈ విషయాలు పట్టించుకునేవాడు కాదని నా నమ్మకం. అసలు వీటన్నిటికీ కారణం మావాడిది కొంగలాంటి మనస్తత్వం అనీ, 'మోనో మేనియా' వున్నవాడని నా అభిప్రాయం. కానీ జీవితంలో తన ధ్యేయం ఏమిటో నిర్దుష్టంగా తెలిసివుండడంవల్లా, చాలా ప్రాక్టికల్ మనిషి అవడం వల్లా తొందరగానే ఇటువంటి ప్రతీ 'ఇన్‌ఫాట్యుయేషన్' నుంచీ తేరుకునేవాడు.

ఇప్పుడు సుబ్బారావు చాలా పెద్ద పొజిషన్‌లో వున్నాడు. పి.హెచ్.డి. చేసే రోజుల్లో ఇలాగే ముగ్గురు-నలుగుర్ని ప్రేమించానని నాతో చెప్పేవాడు. జర్మన్ భాష బాగా తెలిసివుండడంచేత ఒక జర్మన్ అమ్మాయిని ప్రేమించానని నాతో చెప్పి చిన్న జర్మన్ పద్యం వినిపించాడు. ముఖ్యమైన విషయ మేమిటంటే ఈ మధ్యే మావాడు పెళ్ళి చేసుకున్నాడు. పెళ్ళిలో పంతులుగారు అరుంధతి నక్షత్రం చూపించబోతే, "పక్కనున్న ఈ చక్కని చుక్కకన్నా, ఎక్కడో వున్న చేముక్క నాకెక్కువా" అని ఓ చెణుకు విసిరేటప్పటికి, అతని సొంత భాగ్యా, వియ్యాల వారు, ఆ పంతులుగారు అందరూ తలలు పట్టుకు కూర్చున్నారని పెళ్ళికెళ్ళిన ఇంకో మిత్రుడు నాతో చెప్పాడు. సుబ్బారావు ఆదర్శ భర్తలా చక్కగా కాపురం చేసుకుంటాడని నాకే అనుమానం లేదు కానీ, పెళ్ళితో వాడి ప్రేమపిచ్చి వదిలినట్టు నాకు నమ్మకం లేదు. ఇంట్లో అడుగుపెట్టి "హనీ! ఐ అమ్ హోమ్.... ఈ రోజు మా కాఫెటేరియాలో అమ్మాయిని ప్రేమించేశాను" అని అన్నా అనగలడు సుబ్బారావు. ఇందుకు తార్కాణంగా అప్పుడప్పుడు వాళ్ళఇంట్లోంచి గరిటలు, గిన్నెలు వెనకాల ఎగిరి వస్తుంటే, సుబ్బారావు పరిగెత్తుకుంటూ కారెక్కి పారిపోతుంటాడని అభిజ్ఞ వర్గాల భోగట్టా.......

*[సుబ్బారావుతోగానీ, పైన చెప్పిన ఇతర పేర్లతోగానీ, మీకూ లేక మీకు తెలిసిన వారికి పోలికలు వుంటే అది కేవలం యాధృచ్ఛికం.]*

**FOUNDATION FOR GENETIC RESEARCH**

Krishna R. Dronamraju, Ph.D.
President

Arlene Hoffman, M.D., M.P.H.
Research Associate

Ph (713) 961-0415
Fax (713) 961-4212
Mailing Address:
P.O. Box 27701-497
Houston, TX 77227

*Dr. Krishna R. Dronamraju as the special invitee to TFAS 10th Anniversary Celebrations on September, 17, 1994 addressed the gathering. TFAS congratulates him for his remarkable achievements of Dr. Dronamraju and thanks him for his participation in the celebrations.*

## IMPRESSIONS OF ANDHRA PRADESH AND INDO-U.S. RELATIONS

I have just returned from a visit to Andhra Pradesh. My visit was partly to promote Indo-U.S. cooperation in science and technology. But I performed many other tasks while I was there. I gave several lectures on Indo-U.S. relations, cooperation in science and technology, and also on research progress in my own field - genetic engineering and gene therapy. I also attended a meeting of the planning committee of the proposed National Science University as an observer at their request. I was also there to start an Institute for Technology Transfer in Hyderabad.

One of the delicate missions, which I undertook at the request of the U.S. State Department, was to mediate in drafting a Science and Technology Pact between the Governments of the U.S.A. and India. The U.S. Ambassador Frank G. Wisner said he was both personally and officially grateful for my services.

I have only visited Hyderabad and Vijayawada. Although the economy is vibrant and people appear to be well fed and quite healthy, I have also noted certain obvious problems such as a high degree of environmental pollution, traffic congestion and poor public sanitation. But I believe that the State of Andhra Pradesh is making rapid progress in industrialization and energy production. Over the last five years, I have noticed a significant improvement in the economy and foreign investment, mainly because of the liberalization of the Indian economy by the Prime Minister Mr. P.V. Narasimha Rao. I have met both the Prime Minister and the Chief Minister Mr. K. Vijayabhaskara Reddy in Hyderabad.

I have visited a high school, an exceptional school (I was told) which was managed by the Bharatiya Vigya Bhawan, outside Hyderabad. I have visited the science exhibition in the school and talked with several students. I have found them all to be very well informed, bright and studious. In intellectual standards and scientific knowledge, they are probably far superior to the American students of comparable age and grades, but they lack facilities and adequate funds for purchasing scientific equipment. My late mentor Prof. J.B.S. Haldane once wrote that the Telugu language is the most suited of all Indian languages for teaching science.

Our dilemma as Indo-Americans and Telugu-speaking people is to maintain our culture and traditions (by teaching these to our children) on the one hand but also to integrate into the main stream as much as possible. This can be best achieved by total political and social participation in the main stream of the American society while retaining our cultural identity.

# వాలుకుర్చీ

స్వరాజ్యం రామకృష్ణ, Visakhapatnam, AP

రెండు గదుల ఆ చిన్న పెంకుటింట్లో ఆ రాత్రి ఏఒక్కరూ సరిగా నిద్రపోలేదు. దూలానికి వ్రేలాడుతూన్న ఫేను తిరుగుతున్నా, సమృద్ధిగా గాలిని అందివ్వలేక పోతోంది. జీవిత పయనంలో అలసిపోయిన బాటసారిలా, అలసటను ఆవలికి ఉంచే ప్రయత్నం చేస్తూ అతి కష్టంమీద కదలుతూ ఆ చూరుక్రింద తలదాచుకున్న పిల్లలందరిని తృప్తి పరచాలని కలవర పడుతోందా...అనిపిస్తోంది. తనకంటూ ఆర్జన ప్రారంభం అయితే, ముందుగా చేయవలసిన పనుల్లో ఈ పాత పంఖాను మరమ్మతు చేయించటం ఒకటి. తాతగారు తన మొట్టమొదటి జీతంతో కొన్నారట దీన్ని. ఇన్నాళ్ళవరకు ఒక్కసారైనా పాడవకుండా తిరుగుతోందని దాన్నెలాగైనా బాగు చేయించాలని, ప్రతి నెలా ఆలోచించే నాన్నగారి ఊహకు రూపం కల్పించాలి.

ఆలోచనలతో అర్ధరాత్రి దాటుతున్నా, నిద్రాదేవి వరించని చంద్రం నిట్టూర్పుతూ ప్రక్కకు ఒత్తిగిల్లాడు.

'అన్నయ్యా! నీకూ నిద్ర రావటంలేదా?' నెమ్మదిగా అడిగింది శశి.

'లేదే, ఎప్పుడు తెల్లవారుతుందా అని ఉంది. శశీ! నీకో సంగతి చెప్పనా! నా స్నేహితుడు రఘురాం లేడూ వాడితో కలసి ఒక మిల్క్ బూత్ ప్రారంభించాలని ఒప్పందం కుదుర్చుకున్నాను. మొదట్లో మదుపు వాడే పెడ్తాడు. కమిషన్ నాకిస్తాడు. అక్కయ్యకు చెప్పనని మాటిస్తే ఇంకో విషయం చెప్తా నీకు.' అన్నాడు చంద్రం.

'అలాగే! నువ్వు చెప్పమనేదాకా చెప్పన్లే అన్నయ్యా! ఏమిటట రహస్యం?' తిరిగి ప్రశ్నేసింది శశి.

'రఘురాం పెద్దన్న జయరాం మన జయంతి అక్కయ్యని పెళ్ళాడా లనుకొంటున్నాడట. మన నాన్నగారితో చెప్పి, వాళ్ళ పెద్దవాళ్ళతో మాట్లాడమని చెప్పాడు.'

'అన్నయ్యా ! మరి ఇంత మంచి సంగతి చెప్పకుడా దాచటమెందుకు? అమ్మ, నాన్నగారు కూడా ఎంతో సంతోషించే వారు కదా?'

'వారం రోజులనుండి నాన్నగారితో చెప్పాలనే చూస్తున్నాను కాని ఏం చేయను? ఆయనీ మధ్య చాలా ముభావంగాను, గాంభీర్యంగాను ఉంటున్నారు. రేపే రిటైర్ అయిపోతున్నారు కదా! డ్యూటీ నుంచి రేపు సాయంత్రం వచ్చి రాగానే ఈ రెండు శుభ వార్తలతో ఆయన్ని ఆనంద పడేలా చేయాలి.'

'అబ్బా! ఎంతాశ! అయితే నేనూ మరో సీక్రెట్ చెప్పేస్తా విను. మనూర్లో కొత్తగా పెట్టిన ' కిడ్స్‌వేర్' షాపులో సేల్స్ గర్ల్‌గా చేరుతున్నా నేను. మళ్ళీ నెల ఒకటో తేదీ నుంచి చేరాలి. నువ్వన్నట్టు నాన్నగార్తో చెప్పాలంటే ధైర్యం చాల్లేదు. ఇంటర్వ్యూకి వెళ్ళిన రోజు అమ్మతో చెప్తే – 'నీకెందుకే తల్లీ అమ్ముకొనే పన్లు! పెళ్ళి కావలసిన పిల్లవి. ఆడ పిల్లల్నే అయ్య చేతిలో పెట్టలేక పోగా ఇదొహటా, మన ఇంటా వంటా లేదు.' అంటూ తెగ బాధ పడిపోయింది. నువ్వు చెప్పన్నయ్యా, నా నిర్ణయం తప్పంటావా?'

'లేదు చెల్లీ! మారుతున్న కాలంలో మనమూ మారక తప్పదు. ఇన్నాళ్ళు ఏదో పెద్ద ఉద్యోగాల మీద ఆశలు పెంచుకొని, చదివిన చదువుకు తగిన ఉద్యోగం అందలేదని, కాళ్ళ ముందుకొచ్చిన అవకాశాన్ని కాలదన్నుకున్నాను. అలా వృధా చేసుకున్న సమయాన్ని తలుచుకుంటేనే బాధనిపిస్తుంది. నాన్నగారి రిటైర్‌మెంట్ తర్వాత కూడా ఆయన మనకోసం బాధ పడకుండా, మన కాళ్ళమీద నిలబడి ఆయన్ని సంతోష పెట్టాలి. అందుకే రేపు సాయంత్రం నాన్నగారి చేతుల మీదుగా మా పాల సరఫరా కేంద్రాన్ని ప్రారంభిద్దామని పథకం వేశాం.'

'చంద్రం అయితే మనం అనుకున్న ప్రెజెంటేషన్ కొన లేదట్రా?' ఉన్నట్టుండి జయంతి అనడంతో శశి, చంద్రం ఒకేసారి అవాక్కయ్యారు.

'అమ్మ దొంగా! నువ్వూ నిద్ర పోలేదా? అన్నీ వినేశావన్నమాట.' అంది శశి

జయంతి పెదవుల పైన విరిసిన చిర్నవ్వు బెడ్ లైట్ మసక వెలుగు సిగ్గులు విరజిమ్మటం ఆ అన్నా చెల్లెళ్ళిద్దరూ ఇట్టే పట్టేశారు.

'ఇవాళే కొని రఘురాం ఇంట్లో దాచి ఉంచాను. బహుమతి చాలా బాగుందని వాళ్ళింట్లో అందరూ అన్నారు. తెలుపు, ఆకుపచ్చని రంగుల్లో చారల ప్లాస్టిక్ గుడ్డతో ఆ ఈజీ ఛైర్ చాలా బాగుందిలే. రేపు ఉదయం నాన్నగారు ఆఫీసుకు వెళ్ళగానే దాన్ని ఇంటికి తెచ్చి ముందుగా అమ్మకు చూపిద్దాం. నాన్నగార్ని సడన్ సర్ప్రైజ్ చేయాలి. ఆయన ముఖంలో సంతోషం తాండవించాలి.

ఉద్యోగపర్వం లోని చివరి రోజు పదవీ విరమణ చేయించే రోజు ఈ ఒక్క రాత్రి గడిస్తే చాలు, ఆ రోజు రానే వచ్చేస్తుంది.' కంటి మీదకి కునుకు రాని నారాయణ మూర్తి పిడికెడంత గుండెలో పర్వతాలు బ్రద్దలౌతున్నాయి. ఆ నిశీధిలో నిలువెల్లా ఒణికించి, ఒడలెల్లా ముచ్చెమటలు పట్టించే భయంకర శబ్దాన్ని నారాయణ మూర్తి శ్రవణేంద్రియాలు మాత్రమే మౌనంగా అనుభవిస్తున్నాయి. ఎన్ని ఇబ్బందులనైనా ఇన్నేళ్ళు ఆశతో జయించుకు వచ్చాడు. ఎన్ని కష్టాల్నైనా ధైర్యంతో ఎదుర్కొన్నాడు.

కార్మిక నాయకునిగా ఉండి ఎందరి ఆపదలనో ఆదుకున్నాడు. ఎందరి దుఃఖాల్లోనో పాలు పంచుకున్నాడు. వీటన్నింటిని ప్రతిఫలం ఆశించాలని అనుకోని నారాయణ మూర్తి కేవలం ' మంచివాడు'గా మిగిలి పోయాడు.

తెల్లవారితే ఇన్నేళ్ళ పదవీ భాధ్యతలను ఇంకొకరికి అప్పగించి వేయటమంటే కష్టంగానే ఉన్నా అది తన కర్తవ్యం కనుక తృప్తిని మిగుల్చుకోగలడు. కాని తన వారికి తాను చేయగలిగిందేమిటి? ఇక చేయగలిగేదేమిటి?

ఐదేళ్ళ క్రితం పెద్ద కూతురి పెళ్ళి చేసే సరికి నింగిలో చుక్కలు లెక్కెట్టినంత పనయింది. పెళ్ళికెదిగిన ఇద్దరి కూతుళ్ళను ఇల్లాళ్ళను చేసే ప్రయత్నంలో ఉండగానే రిటైరవుతున్నాడు. ఒక్కగానొక్క కొడుకును పెద్ద చదువులు చదివించు కోవాలనే కలను కడుపు కట్టుకొని నిజం చేసుకోగలిగాడు, కాని ఇంత చదువూ చదివి, కూలి పని చేయలేనని చదువుకు తగిన ఉద్యోగం దొరకటం లేదని ఉద్యోగం వేటలో తలక్రిందులౌతున్న కొడుక్కి ఏవిధంగాను ఉపయోగ పడలేక పోతున్నాడు. ఒక్క రోజులో ఏం సాధించగలడు?

'ఇంకా నిద్ర పోలేఏదుటండీ? ఎక్కువగా ఆలోచించి మనసు పాడు చేసుకోకండి. నారు పోసినవాడు నీరు పొయ్యడా.' తల మీద నుంచి కప్పుకొన్న దుప్పటి తొలగించుకొని అంది పార్వతమ్మ. ఆ గొంతులో గాఢ నిద్ర చెడిన బాధ ఏమాత్రం ధ్వనించలేదు.

'నువ్వింకా నిద్ర పోలేదా పార్వతీ?' భార్య పట్ల ఆప్యాయత అంతా ఆ ప్రశ్నలో ఆదుర్దాగా మారింది.

'అబ్బే మీరు దగ్గితేనూ.....' నసిగింది పార్వతి

భార్య వేళకు పడుకోలేదని తెలిస్తే బాధపడ్తాడు నారాయణ మూర్తి. నెల రోజుల క్రితమే జబ్బు పడి లేచింది పార్వతి. ఆమెకు పూర్తి విశ్రాంతి కావాలి. పోషకాహారాలు పూర్తిగా తినిపించలేక పోయినా, మందులన్నీ కొనిపెడ్తున్నాడు.

అందుకే పార్వతి నిద్ర నటిస్తుంది. కడుపు నిండినట్టే త్రేన్పుతుంది. ప్రతి చిన్న విషయానికి ఎంతో తృప్తి కనబరుస్తుంది. సర్దు కోవటంలో సంతోషం పొందటం ఎన్నాళ్ళగానో అలవాటు చేసుకున్నదాయె మరి.

ఏదో సర్ది చెప్తోంది గాని, పార్వతికీ బాధగానే ఉంది. బెంగానూ ఉంది. రేపటి నుంచి ఇల్లు గడిచేదెలా? ఈ ఇంట్లో శుభకార్యాలు జరిగేదెన్నటికి? అనే ప్రశ్నలు ఆమె గుండెను బరువెక్కిస్తూనే ఉన్నాయి. భర్త

రిటైరైన తర్వాత కర్మాగారం వారిచ్చే డబ్బు ఎన్నింటికని సరిపెట్ట గలదు? తెల్లవారి ఏడింటి నుంచి హడావిడి పడి బస్సుల్లో వెళ్ళి ఏరాత్రికో ఇల్లు చేరే భర్తను రేపటినుండి విశ్రాంతి లభిస్తోందంటే మనసు లోపలి పొరల్లో ఏ మూలో సన్నగా సంతోషం మూల్గుతున్నా, కలికాలం కరువు ధర్మమా అని, దిగని భాధ్యతల బరువు బెంగను మిగుల్చుతోందామెకు. ఆర్జించలేక పోయినా, ఉన్న దానిలో ఊర్జించి, గుట్టుగా సంసారాన్నీదు కొచ్చిన ఆ యిల్లాలికి.....పెళ్ళి కెదిగిన అమ్మాయిలూ, పెద్ద చదువు చదివినా, పైసా సంపాదన లేని అబ్బాయి కూడా గుండెల మీది కుంపట్లే!

* * * * * * * * * * * *

రేడియోలో వేంకటేశ్వర సుప్రభాతం లయబద్ధంగా వినిపిస్తోంది. పూజ పూర్తి చేసుకొని, వడ్డీ కాసులవాని ఫొటోకు కుంకుమ బొట్లు అద్ది, మంగళారతి అందించాడు నారాయణ మూర్తి. పక్కనే ఉన్న అలమేలు మంగమ్మ నొసట అద్దిన కుంకుమ క్రిందకి జారిపోయింది. నిత్యం అద్దే చందనపు రేఖను మరిపించినందుకు నాలిక్కరుచుకున్నాడు.

'స్వామి! ఈ ఇంటికి, నా బిడ్డలకు నీవే రక్ష, భారమంతా నీదే.' మన సారా స్తోత్రాలు చదవటం, పూజించటం పరులకు చాతనైనంత సహాయం చేయటం తప్పితే, ఆ భగవంతుణ్ణైనా ఏదీ కోరని భర్త — ఆ రోజు దండం పెట్టుకుంటూ అలా అనడం విన్న పార్వతి నిర్ఘాంత పోయింది.

'పార్వతీ! ఇవాళ ఆఖరి రోజు. కేరియర్ సర్దకు. నీ చేత్తో వడ్డించి పంపించు' గోడకానుకొని ఇన్న పీటను వేసుకొని కూచుంటూ అన్నాడు నారాయణ మూర్తి.

'అదేమిటండీ! అలా మాట్లాడుతారు? ఇప్పుడేమై పోయిందని? ఉద్యోగంలో చేరిన ప్రతివాడు రిటైరవక తప్పదు కదా! అదే జీవితమను కోవటం వట్టి భ్రమ. మన ప్రయత్నాలకు భగవంతుని సహాయం తోడైతే సాధించలేనిది ఉండదు. ఇయినా ఇంత పొద్దున్నే మీరు భోజనం చేసి వెళ్ళడ మేమిటండీ! తిండేం సంపాదిస్తుందని. వేడి వేడిగా ఇడ్లీలు తిని వెళ్ళండి.'

'పార్వతీ! నేను చేసిందేమి పెద్ద ఉద్యోగం కాకపోయినా, అక్కడ పన్జేసే వాళ్ళంతా కలసి వీడ్కోలు వద్దన్నా చేస్తారు. అందుకే ఈ శనివారం ఉదయాన్నే నీ చేతి భోజనం, సాయంత్రం వీడ్కోలూనూ. కానీ మరి.' లేచి కంచం కూడ ముందేసుక్కూచున్న భర్త వైపు వెర్రి చూపులు చూస్తూ కంగారుగా గ్లాసు నిండా మంచి నీరు తెచ్చి పక్కనుంచిందామె.

వేడి వేడి అన్నం వడ్డిస్తున్న పార్వతి ఒక్కసారిగా జలజల రాలిన కన్నీటిని ఆపుకో లేక పోయింది.

'ఏడవకు పార్వతీ! ఇన్నేళ్ళ కాపురంలో ఏం సుఖ పడ్డావని ఇప్పుడు ఏడుస్తావు చెప్పు? ఇక ముందరి జీవితమే బాగుంటుందేమో! ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకొంటూ విశ్రాంతి తీసుకోవాలి. ఎక్కువగా ఆలోచించి మనసు పాడు చేసుకోకూడదు.'

తను భర్తకు చెప్పాలని మనసులో నెమరేసుకొంటున్న మాటలన్నీ అతని నోట వినే సరికి పార్వతి కెందుకో ఊరట కలిగింది. ఉద్యోగం లేకపో యినా, తిండి లేకపోయినా, అతని అనురాగం కలకాలం ఇలా ఉంటే కొండంత ధైర్యం తనకి. పమిట చెంగు ఇట్టే కన్నీటిని చప్పరించేసింది.

నిద్ర లేవగానే ఆ దృశ్యం చూసిన పిల్లలు ముగ్గురూ నిశ్చేష్టులయ్యారు.

'బాబూ చంద్రం వెళ్తున్నానురా. నా తర్వాత నీకు మంచి ఉద్యోగం వస్తే, ఈ ఇంటి భారం నీ భుజాన వేసు కోవాలి అంతే. కొడుకును దగ్గరగా తీసుకొని గుండెలకు హత్తుకొని, వీపు నిమురుతూ అన్నాడు. తండ్రి కళ్ళలో ఎఱ్ఱ జీరలు, ఉబ్బిన కను రెప్పలు. కళ్ళ కింద భాగమంతా పొంగి గులాబి రంగుకి చేరింది. రాత్రంతా ఆయన నిద్ర పోయినట్టు లేదు.

'మీకా భయమేం అక్కర్లేదు నాన్నారూ! ధైర్యంగా వెళ్ళి రండి. సాయంత్రం మీరొచ్చే సరికి మీకు ఘన స్వాగతం ఏర్పాటు చేస్తాం.' అన్నాడు చంద్రం.

ఒక్క సారి పేరు పేరునా చెప్పి, పన్లోకి బయల్దేరాడు నారాయణ మూర్తి.

భోజనం ముగించి వసారాలో కూచున్న పార్వతమ్మ అకస్మాత్తుగా 'అమ్మమ్మా!' అంటూ ఒళ్ళో వాలిన మూడేళ్ళ మనుమరాలిని చూసి ఆశ్చర్యపోయింది.

'నువ్వెలా వచ్చేవే?' అంటూ కంగారుగా చూసిన ఆమెకు చంటి వాడి నెత్తుకొని పెద్ద కూతురు శైలజ, సూట్ కేస్ పట్టుకొని అల్లుడు ఎదురుగా కనిపించారు. ఆమె ఆశ్చర్యం నుంచి తేరుకొనే లోపలే

'ఇవాళ నాన్నగారు రిటైరై పోతున్నారు కదమ్మా. ఎలాగైనా నిన్నటికే మమ్మల్ని రమ్మని వారంకిందటే ఉత్తరం వ్రాశారు. ఏం చెయ్యం? రాత్రి పదింటికి రావల్సిన రైలు, ఇదిగో పన్నెండు గంటలు లేటుగా వచ్చింది. పాపం! మాకోసం రాత్రంతా ఎదురు చూసి ఉంటారు.'

అసలాయన కూతురికి, అల్లుడికి ఉత్తరం వ్రాసినట్టే తెలియని పార్వతి అల్లుని ఎదురుగా ఏమని పెదవి విప్పగలదు?

'అంతా ప్రాప్తాలే తల్లీ! ఆయన రాత్రంతా నిద్రపోలేదనుకో. ఇవాళ డ్యూటీకి ఆఖరి రోజని తెగ ఇదయిపోయారు. ఏడు గంటలన్నా కాకుం డానే నాలుగు మెతుకులు కెతికి వెళ్ళి పోయారు. మనసు మనసులో లేదనుకో.' చెప్తున్న తల్లి కళ్ళంట నీళ్ళు.

'ఛ ఛ, ఏంటమ్మా నువ్వు మరీనూ. ఇవాళ మనకందరికి పండగ రోజు. మీ రిద్దరూ ప్రశాంత జీవితం ప్రారంభించే మహత్తరమైన రోజు.'

'హలో బావగారూ! ఏమిటిలా' ఇంట్లో అడుగు పెడ్తూనే పలుకరిం చాడు చంద్రం.

'హాయ్ అక్కా!'.....'ఏరా బుజ్జీ!' చెల్లెళ్ళ పలకరింపులు. శైలజ చెప్పిన మాట నిజమేనేమో అనిపించింది పార్వతమ్మకి. ఇల్లంతా ఒకటే సందడి.

'అమ్మా ఇలారా! ఈ కుర్చీ విప్పు. చేతిలోని క్రొత్త ఈజీఛైర్‌కున్న సెలోఫేన్ కవర్ ఊడదీస్తూ పిలిచాడు చంద్రం. ముద్దాడుతున్న మనుమడిని క్రిందికి దింపి, సంబరంగా వచ్చి నెమ్మదిగా ఆ కుర్చీ విప్పింది పార్వతమ్మ.

పిల్లలందరూ ఒకేసారి గుమిగూడి చప్పట్లు కొట్టడం ఎందుకో సిగ్గ నిపించి 'రోజా నువ్వీ ఈజీఛైర్‌ని వాకిట్లో వేసి, అందులో నాన్నార్ని కూచో పెట్టాలి.' అన్నారు చంద్రం. శశి. జయంతులు ఒకేసారిగా. శైలజ తన సూట్ కేస్‌లోనుంచి ఓ పేకెట్ తీసి తెచ్చింది వెంటనే.

'ఇది కూడా విప్పమ్మా.' అంటూ అందించింది. అందరూ మరీ ఆశ్చర్యంగా చూడసాగారు.

భగవద్గీత, భాగవతం, రామాయణ పుస్తకాలు మూడు. 'మామగారు మీకు చదివి వినిపిస్తుండాలని' వెనకనుంచి అల్లుడు అనడంతో మరోసారి హాయిగా నవ్వుకుందామె. అందరి మొఖాల్లోనూ నవ్వుల సెలయేర్లు.

వీధి తలుపులు మూసి నవ్వుల సెలయేటిని గదిలోకి మళ్ళించారంతా కలసి.

గంట గడిచిందో లేదో ఎవరో వీధి తలుపులు తట్టిన శబ్దం అయింది. తలుపులు తీసిన శైలజ కెవ్వుమంది. ఆ కేకకు పెంకులు రాలి పడతాయా అనిపించింది. అసలేం జరిగిందోనని కంగారుగా ఒకరి వెనుక ఒకరు వీధి గుమ్మం దగ్గరకు చేరారు.

ఎదురుగా నున్న దృశ్యాన్ని చూసి గొల్లుమన్నారు.

'సాయంత్రం పార్టీకని తెచ్చిన పూలదండలు ఇలా వాడాల్సి వస్తుందని అనుకో లేదమ్మా'

'పొరపాటెక్కడ జరిగిందో తెలియదు కాని, చూస్తుండగానే మిషన్లో పడి క్షణంలో ఘోరం జరిగి పోయింది.'

'మా కంపెనీలో నమ్మకస్తుడు మాకందరికి అపర భీష్మునిలా ఉండే ఈయనకు ఈ కంపెనీలోని లాస్ట్ వర్కింగ్‌డే అతని జీవితానికే చివరి రోజవటం చాలా విచారకరం.'

'కార్ఖానాలో పన్జేస్తూ ప్రమాదంలో మరణించినందుగ్గాను యభైవేలు మంజూరు చేశారు.'

వచ్చినవారంతా ఒక్కకరూ ఒక్కొక్క మాట చెప్తున్నారు.

'చంద్రానికి క్లాస్ త్రీ ఎంప్లాయ్‌గా తీసుకోవటానికి అరేంజ్‌మెంట్ చేయాల్సార్.' ఒక ఉద్యోగి ఆ కంపెని అధికారిని రిక్వెస్ట్ చేస్తున్నాడు.

కట్టలు తెగిన దుఃఖంతో విలపిస్తున్న తల్లీ పిల్లలకు అస్పష్టంగా ఆ మాటలన్నీ వినిపిస్తూనే ఉన్నా, ఎదురుగా నారాయణ మూర్తి మృతదేహం

తనవారికోసం ఆశా కిరణాన్ని ప్రసరిస్తూ, చిర్నవ్వుతో పలుకరిస్తున్నట్టే ఉంది.

తండ్రి చేతుల మీదుగా పాలసరఫరా కేంద్రాన్ని ప్రారంభించాలని సన్నాహాలు చేస్తున్న చంద్రం తండ్రి మరణ వార్త విని అవాక్కయి పోయాడు.

అచేతనంగా పడి వున్న తండ్రి కళేబరం దగ్గర గీతా పారాయం చేస్తూ నన్న బ్రాహ్మణుని చేతిలో తను తెచ్చిన గీతా మకరందాన్ని ఉంచుతూ వెక్కి వెక్కి ఏడ్చింది శైలజ.

ప్రాణ స్నేహితుని కోసం ఆ సాయంత్రం వచ్చిన అవతారం మాత్రం ఆరోజు ఉదయం నారాయణ మూర్తి తన ఇంటికి వచ్చి అన్న మాటలను పదే పదే గుర్తుకు తెచ్చుకొని దుఃఖ పడుతున్నాడు.

'నేను బ్రతికుండగా నావాళ్ళకేమి చేయలేక పోయానురా అవతారం. డ్యూటీలో ఉండగా చచ్చిపోతే, కొడుక్కో ఉద్యోగం, కుటుంబానుకింత డబ్బు అయినా వచ్చి ఉండేవి. ఇక ఆ ఛాన్సు కూడా లేదురా.' అన్న నారాయణమూర్తిని వారిస్తూ.

'నీకేం మతి పోయిందా నారాయణా! పరిస్థితులవే సర్దుకుంటాయి. నీ కేమొచ్చిందని బాధ పడ్తావు? చదువుకున్న కొడుకు అసమర్ధుడనుకొంటున్నావా? బుద్ధి మంతుడు, అర్థం చేసుకో గలిగే వాడునూరా. ఇక కూతుళ్ళంటావా, చక్కని చుక్కలే కదరా. వాళ్ళకేం కళ్యాణ ఘడియ రావాలి గాని, ఎగరేసుకు పోతారు చూడు. పదరా, పదవీ విరమణ చేసి, హాయిగా కాలు మీద కాలేసుక్కూచొని మరీ కార్యాలు జరిపుస్తావురా.' అని సర్ది చెప్పాడు.

'ఏదో మాటవరసకన్నానురా అవతారం. సాయంత్రం అలా మా ఇంటివేపోసారిరా. మా వాడు నాకేవో స్వాగతం ఏర్పాట్లు చేస్తాడట. వాడికి కాస్త తోడు నిలబడుదువుగాని.'

అదే కంపెనిలో నాల్గేళ్ళ క్రితం పదవీ విరమణ చేసిన అవతారానికి స్నేహితుని మాటలు చెవుల్లో మార్మోగుతూంటే గుండె బ్రద్దలవుతున్నట్టనిపిస్తోంది.

* * * * * * * * * *

నారాయణ మూర్తి మరణానంతరం కొద్ది రోజుల్లోనే అతని కుటుంబానికి యాభైవేలు అందించారు కంపెనీ వారు. చంద్రానికి క్లాస్ త్రీ ఎంప్లాయ్‌గా ఉద్యోగం వచ్చింది.

అందిన డబ్బు, అందుకున్న ఉద్యోగం తండ్రికి సాటికాక పోవటంతో, అదే తీరని లోటుగా మిగిలిపోయింది.

ఆశలన్నిటిని కలబోసి పిల్లలు కొన్న వాలుకుర్చిలో దర్జాగా కూచొని శేష జీవితాన్ని గడిపే ప్రాప్తి నారాయణ మూర్తికి దక్కనే లేదు.

కాని, పార్వతమ్మ ఆ విషయాన్ని అంగీకరిస్తే కద! ఆమె ప్రతి రోజు వాకిట్లో వాలుకుర్చి వాలుస్తుంది. అందులో కూతురు కొనిచ్చిన మూడు పుస్తకాలూ పెడ్తుంది. కుర్చి ప్రక్కనే చాపేసుక్కూచొని, బుగ్గమీద చెయ్యేసుకొని, ఏదో వింటూనే ఉంటుంది. ఎటో చూస్తుంది. ముసి ముసి నవ్వులు నవ్వుతూ, గట్టిగా చదవమనీ భర్తతో ఏదో ఒకటి మాట్లాడుతూనే ఉంటుంది.

డ్యూటీలనుంచి వచ్చిన శశి, చంద్రంలు తల్లిని మాటల్లో పెట్టి లోపలకు తీసుకు వెళ్తారు. ఆవిడే కుర్చిని స్వయంగా మడిచి ఇంట్లోకి తీసుకు వెళ్తుంది. తన మంచం ఎదురుగా గోడకు ఆ కుర్చిని ఆన్చి ఉంచి అటే చూస్తూ తనలో తనే మాట్లాడుకుంటూ నిద్రలోకి జారుకుంటుంది.

ఆ వాలు కుర్చిని తల్లికి కనబడకుండా దాచేద్దామని ఎవరికైనా ఇచ్చేద్దామని ఎన్నో సార్లు చేసిన శశి, చంద్రాల ప్రయత్నాలన్నీ విఫలమైనాయి. ఆ కుర్చి ఎదురుగా లేకపోతే క్షణం మనఃశాంతిగా ఉండలేదావిడ. పార్వతమ్మకు ఇప్పుడు వాలుకుర్చితో మాత్రమే పని. రెండో కూతురు జయంతి పెళ్ళి నాడైనా ఆ కుర్చిని ఆమె వదిలింది కాదు. గీతా సారం, సంపూర్ణ రామాయణం, భాగవతం, అన్నీ ఆ వాలు కుర్చిలోంచి వినిపిస్తుంటాయి ఆ ఇల్లాలికి. పాపం! కన్న తల్లిని ఈ లోకంలోకి తేవాలని ఆ పిల్లల తాపత్రయం. ●


Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**



**Excel Photography**

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

# నీకు తోడూ, నాకు నీడా

సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, Hyderabad, AP

'స్వప్నా, స్వప్న సుందరీ! తొందరగా రా – నీకో గుడ్ న్యూస్, ఏమిటో చెప్పుకో.' రవిచంద్ర గొంతులో ఉత్సాహం పొంగిపొర్లింది.

ఆహ్లాదకరమైన సాయం సమయమది. అప్పుడే ఆఫీసునుండి వచ్చింది స్వప్న. కాళ్ళూ, చేతులూ కడుక్కుని, చీర మార్చుకుని అత్తగారికి వంటలో సహాయం చేస్తున్నది. సేమ్యా పాయసం, పకోడీలు, గులాబ్ జామ్, గుత్తి వంకాయకూర, కొబ్బరి పెరుగు పచ్చడి, సాంబారు చాలా వంటకాలు చేస్తున్నారు ఆ పూట ఎందుకంటే ఆరోజు రవిచంద్ర పుట్టిన రోజు. పొద్దున్న తలంటి, గుళ్ళో పూజ వగైరాలతో స్వప్నకి ఆఫీసు టైం అయిపోయింది.

అత్తగారు వడ్డించిన పులిహోరని ఆదరాబాదరాగా తింటూ 'అత్తయ్యా' నేను ఆఫీస్‌నుండి వచ్చాక ఇద్దరం కలిసి వంట చేద్దాం ఒక్కరే శ్రమ పడుతూ చెయ్యకండి' అన్నది స్వప్న.

'అట్లా చెప్పకపోతే మా ఆయనకి నా చేతులతోనే వండి పెడతానన రాదూ' అంటూ నవ్విందావిడ.

'పొండత్తయ్యా.' సిగ్గుపడింది స్వప్న.

'పోనీ స్వీటైనా చెయ్యనిస్తావా నన్ను?'

'చేసెయ్యండి, సెలవు పెడదామంటే లీవ్ అంతా అయిపోయింది. వీలైతే మేనేజర్‌గార్ని పర్మిషన్ అడిగి ముందర వస్తాను' అంటూ చెయ్యి కడిగేసుకుని గదిలోకెళ్ళి మోండికెత్తుతున్న ఆర్గండీ చీర సర్దుకుంటుంటే' ఉండుండు కొత్త ఆర్గండీ చీర నీకేం లొంగుతుంది, నేను సరిచేస్తా కుచ్చిళ్ళు' అంటూ రవిచంద్ర మోకాళ్ళమీద వంగాడు.

'ఆ ఇట్లాంటి పనులకి తయారు పేరుకేమో యం.బి.బి.యస్. డాక్టరు. అబ్బ ఉండండి, మీ కుచ్చిళ్ళు సరి చేయ్యడం చల్లగావుండా. ఇంక వదలండి, అత్తగారు చూస్తే బావుండదు. ఆలస్యమైతే ఆఫీసరుగారి మంగళాశీర్వచనం మరీ బావుండదు అయినా ఎన్నేళ్ళు మీకీ సరసాలు.' అంటూ గారంగా గునుస్తూ ముద్దు ముద్దుగా విడిపించుకోబోయింది స్వప్న.

'ఏయ్ ఒక్క నిమిషం వుండు' ఆమె బుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరకు లాక్కోబోయాడతను.

'అబ్బ ఉండమంటూంటే, అయ్యో! చీర నలిగి పోతున్నది స్వామి. ఆఫీస్ టైం హోగయా సారూ!' పరవసిస్తూనే మొత్తుకుందామె.

'పోవోయ్! కట్టుకున్న వాడి కౌగిట కూడా ఆ వెధవ ఆఫీసు ధ్యాసేనా?'

'మరి ఏం చెయ్యమంటారండీ?' జాలిగా చూసింది.

'ఏమి చెయ్యమంటావా? ఇవాళో రేపో నా ఎమ్.డి. రిజల్టు వచ్చేస్తే రిజల్టు రావడం తరువాయి నాకు మంచి ఉద్యోగం రెడీగా వున్నది. తమర్ని వెంటనే ఉద్యోగం మానెయ్యమని బై ఆర్డర్ పోస్ట్ చేస్తున్నారు, మీ ఇంటి ఆఫీసరుగారు. ఆ పైన ఆఫీసర్నే మొగుడుగారిగా.....ఛీ...ఛీ..... మొగుడుగార్నే ఆఫీసరుగా, ఇల్లే ఆఫీసుగా.....అతని మాట పూర్తి కాలేదు, బుగ్గ సాగదీసి ' పాపం ఆశ , మీ ఉపన్యాసానికి కంటిన్యుయేషన్ సాయంత్రం టా...టా...బై...బై' అంటూ వెళ్ళిపోయింది స్వప్న.

సాయంకాలం వస్తూనే వంటలో జొరబడింది. భర్త సడన్ న్యూస్ అంటూ వచ్చే సరికి ఉత్సాహంగా ఇవతలికి వచ్చింది.

'తెలిసింది లెండి మీ ఎం.డి. రిజల్టు వచ్చినై కదూ? ఫస్ట్ ఛాన్సులో పాసైనారు కదూ? ఆహ్లాదం చిందులాడిందామెలో.

రవిచంద్ర మోహంలో కొండంత ఆనందం.

'ఔనుగానీ, ఇంకా పేపర్లో రాలేదు. అనఫీషియల్‌గా తెలిసింది మై స్వీట్ స్వప్నా! ఇక నించి నేనేనోయ్ నీ ఆఫీసర్ని ఇక అమ్మాయిగారికి రెస్టు.'అంటూ.

'అమ్మా! అమ్మా! నేను ఎం.డి. ప్యాసైనానమ్మా'

'అట్లాగా నాయనా! అంతా ఆ ఏడు కొండలవాడి దయ. ఎంత మంచి మాట చెప్పావు.' అంటూ మెటికలు విరవబోయి ఆశ్చర్యంగా

'అదేమిట్రా, బుగ్గమీద శనగపిండి అంటుకుందేమిటీ' అన్నది.

మరుక్షణం సంగతి అర్థమై ముసి ముసిగా నవ్వుకుంటూ కూర తరగటానికి కత్తిపీట ముందు కూర్చుందావిడ.

పకోడీలు వండుతున్న స్వప్న చటుక్కున నాలిక కొరుక్కుంది. ఎఱ్ఱబడ్డ బుగ్గలు కనబడకుండా తలొంచేసుకుని పనిలో మునిగిపోయింది. అత్తా కోడళ్ళిద్దరూ సీరియస్‌గా పనుల్లో మునిగిపోవటంతో ముందుగదిలో కొచ్చి కూర్చున్నాడు రవి.

వెనకనించి తండ్రి కళ్ళు మూసాడు అనిల్.

'అబ్బో ఎవరో దొంగ కళ్ళు మూశాడు ఎట్లా?' అని భయం నటించాడు రవి.

'దొంగ కాను నాన్నా, ఎప్పుడూ అమ్మ కళ్ళు నువ్విలాగే మూస్తావుగా. అప్పుడు అమ్మ ' దొరగారు' అంటుంది గదా. నువ్వు దొంగ అంటావేమిటీ? కళ్ళు చక్రాల్లా తిప్పుతూ గొప్ప అభాండం వేశాడు పిల్లవాడు.

'ఏమిటో పొరపాటై పోయింది లేవోయ్' అంటూ వాడి లేత బుగ్గల్ని ముద్దాడాడు రవి. మనసులో వాడి అబ్జర్వేషన్‌కి మురుసుకుంటూ 'బాబూ! నువ్వెళ్ళి నాయనమ్మ వినకుండా అమ్మని సినిమాకి తయారు కమ్మనమని చెప్పిరా' అంటూ పంపించాడు కొడుకుని.

'అమ్మా! అమ్మా! నాయనమ్మ వినకుండా సినిమాకి తయారవమని చెప్పారే నాన్న.' అరుస్తూ వెళ్ళి చెప్పాడు.

మళ్ళీ పరస్పరం చూసుకోవడానికి అత్తా కోడళ్ళిద్దరూ సిగ్గు పడి పోయినారు. ముందు ముసలావిడే తేరుకుంది.

'భడవకానా! ' అంటూ మనవణ్ణి ముద్దులాడింది.

' పదవే స్వప్నా! ఇంకా ఇక్కడే వున్నావేమిటి? తొందరగా పద.' అన్నది ఆప్యాయంగా. ఆవిడ కూడా చేతులు కడుక్కుని వచ్చి అనిల్‌ని తయారు చేసింది గబ గబా.

గద్వాల చీర కట్టుకుని మ్యాచింగ్ జేకెట్ వేసుకుని అందమైన లాకెట్‌గల నల్లపూసల గొలుసు పవిటపైన వేసుకుని, అత్తగారు కట్టి వుంచిన జాజి పూల మాల తల్లో తురుముకుని వచ్చిన స్వప్నని చూసి ముగ్ధుడై పోయినాడు రవిచంద్ర.

తొందర్లోనే స్వప్న చేత ఉద్యోగం మాన్పించెయ్యాలి. అప్పుడు స్కూటర్ మీద ప్రతిరోజూ విహార యాత్ర, ప్రతి రాత్రి వసంత రాత్రి అనుకున్నాడు.

'చాల్లే పదండి' అని చూపులతోనే మందలించింది స్వప్న. కొడుకు నెత్తుకుని బయటకు నడిచి ' ఒరే మీ నాన్నగారు ఎమ్.డి. రా ఇక నించి' అన్నది.

రాణీగారూ యువరాజావారు త్వరగా రావాలి. ఔనూ నాకంటే మురిసి పోతున్నట్లున్నారు అమ్మాయిగారు' అంటూ స్కూటర్ స్టార్ట్ చేశాడు రవిచంద్ర.

'మరి తనకంటే తన భర్త అన్ని విధాలా గొప్పగా వుండాలని కోరుకుంటుంది స్త్రీ.'

'ఓహోహో కవిత్వం కూడా...కాదా మరి? నా రాజు పదహారు కళలతో పట్టాభిషిక్తుడౌతుంటే...' ఆమె కళ్ళలో శతకోటి తారలు అతని కళ్ళలో అనురాగ మధు ధారలు.

అట్లా వెడుతున్న ముగ్గుర్నీ తనివి తీరా చూసుకుని లోపలికి నడిచింది రవి తల్లి సీతమ్మ. ' ఆఘమేఘాల మీదా...' అని సన్నగా పాడుతూ స్పీడుగా స్కూటర్ నడుపుతున్నాడు రవి.

'మెల్లిగా పోనిద్దురూ స్వామి! మీకు పుణ్యముంటుంది' అని స్వప్న మొత్తుకుంది.

'నీ ప్రాణానికి నా ప్రాణం అడ్డు సరేనా?'

'ఛా ఛా ఏం మాటలండీ అవి, శుభమా అంటూ'

'అబ్బ! నీ సెంటిమెంట్స్‌తో చచ్చిపోతున్నానోయ్'

'మళ్ళీ అదే మాట, రామ రామ'

భార్య భయం చూసి చిన్నగా నవ్వాడతను. 'నిజంగా చచ్చిపోతాననే, మరీ ఛాదస్తం' అంటూ వెనక్కి చూడబోయాడతను.

'చాల్లెండి, అటు తిరిగి నడపండి నడిరోడ్డు స్కూటరూను ఈ కొంటె చేష్టలు మానండి కాసేపు.'

'జీ హుజూర్'

అన్నాడే కాని మనసంతా దూది పింజలా తేలిపోతోంది. ఎన్నేళ్ళు స్థిరమైన జీవితం లేక నికరమైన ఆదాయం లేక కష్ట పడ్డారు తాము. ఇక నుంచి హాయిగా వుండొచ్చు. ప్రొఫెసర్ చెప్పిన మంచి ఉద్యోగమే మనస్సులో మెదులుతుందతనికి. అదీ వస్తే స్వర్గంలో ఉన్నట్లే......'అమ్మమ్మో ట్రక్కు అంటూ కెవ్వుమని అరిచింది.' స్వప్న.

ఏం జరిగిందో తెలిసే లోపల రవిచంద్ర రక్తం మడుగులో వున్నాడు. నెల రోజుల తరువాత......... మొహాన బొట్టు లేకుండా మనసు నిండా ఆర్తితో కళ్ళనిండా ఆవేదనతో ఆఫీసులో అడుగు పెట్టింది స్వప్న, ఆమెకి తోడుగా ఎదురింటి వసుధ వచ్చింది. ఓదార్చటం మాట సరే సరి ఆమెని పలకరించాలంటేనే భయం వేసింది కొలీగ్స్‌కి, గుండె తరుక్కుపోయే దుర్భర స్థితి అది. అపురూపమైన అందగాడు, ఆరడుగుల పొడవువాడు, ప్రేమించి పెళ్ళాడినవాడు, ఫస్ట్ ఛాన్సులో ఎం.డి. పాసైనవాడు అయిన రవిచంద్ర ఇట్లా అన్యాయంగా అర్ధంతరంగా దుర్మరణం పాలవటమేమిటి, సిద్ధాన్నం మట్టి పాలవటమంటే ఇదే కాబోలు ఎంత ఖర్మ అయితే మటుకు దేవుడు ఇట్లా చేస్తాడా? ఎప్పుడూ నవ్వుతూ నవ్విస్తూ తుళ్ళింతలాడే స్వప్న అట్లా మోడులా నిస్తేజంగా ఉంటే ఆఫీస్ చిన్నబోయినట్లనిపించింది.

* * * * * * * * * *

ఆరోజు ఆఫీసులో ఫంక్షన్, మానేజరిగారి రిటైరి అయిన సందర్భంగా చిన్న మీటింగ్ జరిగింది. స్వప్న బయట పడేసరికి ఆలస్యమైపోయింది. పైగా ఆరోజే జీతం కూడా రావటంతో పర్సులో డబ్బుంది. చీకటి పడేసరికి ఆమె భయపడింది. మనసునిండా గగ్గోలు పెట్టే గతం. రోజూ స్కూటర్ మీద వచ్చి తనని ఇంటికి తీసుకెళ్ళే చెలికాని మనోహర రూపమే మనసునిండా.

'పొద్దుపోయింది. ఒక్కరూ ఏం వెళ్తారు? నేను తోడు వస్తా పదండి.' అంటూ సానుభూతిగా సంభాషణ ప్రారంభించాడు.

ఆమె కళ్ళవెంట నీళ్ళు తిరిగినై.

'ప్చ్ పాపం, బాధ పడకండి మిమ్మల్ని చూస్తే మాత్రం గుండె చెరువై పోతున్నదీ అంటే నమ్మండి.'

ఆమె బాధను తగ్గించటం పోయి దుఃఖపు సమిధలు ఎగదోస్తున్నాడు. 'కన్నె పిల్లలాగే వున్నారిప్పుడు. మెళ్ళో ఆ మంగళసూత్రం కూడా లేదేమో.' రాజు మాటలకి ఆమె మ్రాన్పడిపోయింది. ఏకవచనంలోకి దిగాడతను.

'నీకేదైనా సాయం చెయ్యాలని నా మనసు ఆరాటపడుతోందెంతో తెలుసా? మన సూర్యారావుకి కూడా అంటే మాది మరీ జాలి గుండె సుమా, ఏం కావాలన్నా ఎలాంటి సాయమైనా మమ్మల్ని అడుగు స్వప్నా! మొహమాట పడకు' అన్నాడు రాజు. ఏం కావాలన్నా అన్నదాక అదోరకంగా.

'తప్పకుండానండి, అవసరం వచ్చినప్పుడు అలాగే అడుగుతానులెండి. మీ సహృదయతకు ధన్యవాదాలు. మీలాంటి, సూర్యారావుగారు లాంటి అన్నగార్లు నాకు అండగా వుండగా ఇంకేమి భయం? వస్తానండీ ఇంక.' అంటూ నల్లగా మాడిపోయిన అతని మొహం చూడకుండా ఎదురుగా కన్పించిన రిక్షా ఎక్కి కూలబడింది.

రాజు మాటలు చూపులు తలుచుకుంటే ఒళ్ళంతా కంపరమెత్తి పోతున్నది. తన దీనస్థితికి దుఃఖం పొంగి వస్తున్నది.

రిక్షా ఆగేవరకూ ఆలోచనలతో మునిగిపోయిన ఆమె ఒక్కసారి ఉలిక్కి పడింది. ఇల్లు రావటం లేదు సరికదా అదొక మారుమూల నిర్జన ప్రదేశం. రిక్షా అబ్బాయ్ ఇక్కడికి తీసుకొచ్చాడేమిటి? అని వణికి పోయింది. ఇంతలో నలుగురు ధృడకాయులు ఆ రిక్షాని సమీపించారు.

కెవ్వున కేక వేసింది స్వప్న.

'ఆగండి' అన్న గొంతు విని అదిరి పడ్డారు. నలుగురు ఆగంతకులూ. కాస్తదూరం నుండి వస్తున్న ఇద్దరూ యువకులు వాళ్ళ మీద విరుచుకు పడ్డారు. కాసేపటికి నలుగురూ కాలికి బుద్ధి చెప్పారు.

చూస్తే స్వప్న రిక్షాలో స్పృహ తప్పి వుంది. వాళ్ళు త్వరత్వరగా స్వప్నని ఇంటికి తీసుకెళ్ళి సపర్యలు చేసారు.

స్పృహ వచ్చి కళ్ళు విప్పుతూనే మళ్ళీ అరిచిందామె. 'భయం లేదండి, వాళ్ళు పారిపోయారు. మీకేం పర్వాలేదు'. అంటూ ఆప్యాయంగా మాట్లాడాడు సత్యం. ఆ ఇద్దరిలో ఒకరు సత్యం, ఇంకొకరు ప్రకాశం.

'మీరెవరో మనషులు కాదు, నా పాలిట దేవతలు. నా బిడ్డకు తండ్రి ఎలాగూ లేడు. తల్లిని మీరు బ్రతికించారు.' అంటూ రెండు చేతులూ జోడించింది స్వప్న. గట్లు తెగిన గోదావరిలా ఆమె కళ్ళ వెంట నీళ్ళు ధారలు కట్టాయి. కృతజ్ఞతతో ఆమె గొంతు పూడుకు పోయింది.

'ఇందులో మేము చేసింది ఏమి వుందండి, ఆ సమయానికి అటు నించి వస్తున్నాం కనుక ఆదుకోగలిగాం.' అది కనీస మానవ ధర్మం, పదండి మేము తోడొస్తాం.' అన్నాడు ప్రకాశం.

క్రమేపీ వారి మధ్య పరిచయం పెరగటం మొదలు పెట్టింది. సత్యం, ప్రకాశం ఇద్దరూ జిల్లా పరిషత్ హైస్కూల్లో టీచర్లు. సత్యానికింకా పెళ్ళి కాలేదు. ప్రకాశం భార్య పురుటికి వెళ్ళింది.

చెట్టంత కొడుకు హఠాన్మరణంతో కుమిలి పోతున్న ఆ ముసిలి అత్తగారిని, 'అమ్మా, నాన్న వూరెల్లారన్నావు ఇంకా రాలేదేం, ఎప్పలొత్తాలమ్మా' అని వేధించే చిన్నారి కొడుకుని ఒక్కలా సాకుతూ మగ దిక్కు లేని ఆ ఇంటికి తనే అన్నీ అయి బ్రతుకు నీడ్చుకొస్తున్నది స్వప్న. ఆ మాత్రం అక్షరం ముక్కలైనా రాకపోతే ఇంకా దిగజారి పోయేది. ఈ మాత్రం భాగ్యానికైనా నోచుకున్నది. అంటే మహానుభావులైన వీరేశలింగం, గురజాడగార్ల కృషి ఫలితమే. పగలు తన బాధను కడుపులో దాచుకుంటూ, రాత్రిళ్ళు కన్నీళ్ళలో కరుగుతూ జీవచ్ఛవంలో బ్రతుకునీడ్చుకొస్తున్నది స్వప్న.

ఎదురింటి వసుధకు మాత్రం స్వప్న అంటే కొండంత సానుభూతి. అమె బి.య్యే. చదువుతోంది. అప్పుడప్పుడూ స్వప్న యింటికి వస్తుంటుంది. సత్యం, ప్రకాశం కూడా అప్పుడప్పుడూ వచ్చి పోతుంటారు. వాళ్ళు తప్ప ఇంకెవరూ రారనే చెప్పాలి. ఈ రోజు సాయంత్రం ఆమె ఆఫీసు నుండి వచ్చే సరికి సత్యం బాబుతో ఆడుకొంటున్నాడు. వసుధ కూడా అక్కడే వుంది.

స్వప్నకి కాస్త రిలీఫ్ అనిపించింది అతన్ని చూడగానే.

'ఏమిటి ఒక్కరే వచ్చారా? కులాసానా? చాలా రోజులయింది కనిపించి. మీరేదో మరో ఉద్యోగం ఇంటర్వ్యూకి వెళ్తున్నానన్నారు. ఆ సంగతి ఏమయింది' అంటూ స్నేహంగా పలకరించింది.

స్వప్న మొహం అలసటగా ఉంది. కళ్ళు లోతుకుపోయి గుంటలు పడ్డాయి. కళా విహీనమైన శరీరం. సత్యం మనస్సు జాలి పడింది. వసుధ మనస్సు నిండా చెప్పరాని సాను భూతి.

'ఏమిటి మహానుభావా, అలా చూస్తుండి పోయారు? మాట్లాడరా?' ఆమె హెచ్చరికతో ఈ లోకంలో పడ్డాడు సత్యం.

'ఆహా, ఏం లేదండి అన్ని ప్రశ్నలూ ఒకే సారి వేశారు. ఏ ప్రశ్నకి ముందు జవాబు చెప్పటమా అనీ.'

'భలే సందేహమండీ మీకు అని నవ్వబోయింది స్వప్న. కాని ఆ నవ్వు పెదవులు దాటి బయటకు రాలేక పోయింది. ఆమె మొహంలో ఆ మాత్రం హాసరేఖలనైనా సృష్టించ గలిగినందుకు తనకు తాను అభినందించుకున్నాడు సత్యం.

'మీ ఫ్రెండ్ ప్రకాశంగారు రాలేదేమిటని అడుగుతోంది అక్క.' అన్నది వసుధ. ప్రకాశం అత్తవారింటికి వెళ్ళాడు. భార్యని చూసి రావటానికి,

డెలివరీ డేటు దగ్గర పడిపోయిందని హడావుడి పడిపోతున్నాడు పాపం, భార్యంటే చాలా ప్రేమ లెండి ప్రకాశానికి.' అన్నాడు సత్యం.

'ఎవరికి వుండదులెండి భార్యంటే ప్రేమ? అని నవ్వబోయింది, కాని స్వప్న గుండె గొంతుకలోన కొట్లాడి పోయింది.

బాబు ప్రసవానికి తను పుట్టింటికి వెళ్ళి నప్పుడు రవిచంద్ర పడిన ఆదుర్దా గుర్తుకొచ్చి గుండె కలుక్కుమంది. మాటి మాటికి తనని చూడాలని వచ్చేవాడు.

మళ్ళీ ఆమె మొహం మ్లానమవటం చూసి నొచ్చుకున్నాడు సత్యం.

'వస్తా అక్కా, అమ్మ పిలుస్తోంది' అంటూ వెళ్ళిపోయింది వసుధ.

'అమ్మా ఆకలి.' అన్నాడు అనిల్ తల్లి చంకనెక్కి. 'పద బాబూ, అన్నం పెడతాను అంటూ వంటింట్లోకి తీసుకెళ్ళింది స్వప్న.. చిన్న పీట పక్కనే పెద్ద పీట వెల వెలబోతూ కనిపించింది. అక్కడే కూర్చుని రవి కొడుక్కి ముద్దలు తినిపిస్తూ తను తినేవాడు. ఒక్క క్షణం నిశ్శబ్దంగా వుండేవాడు కాదు కదా, గల గల మంటూ మాట్లాడుతూ నవ్వుతూనే ఉండేవాడు.

'ప్చ్ ఈ జీవితం దీపం లేని ఇల్లై పోయింది. చంద్రుడు లేని రాత్రై పోయింది. బ్రతుకంతా సర్వనాశనం అయిపోయింది. ఆడవికాసిన వెన్నెలై పోయింది.'

ఆమెకి ఉవ్వెత్తున దుఃఖం పొంగి వచ్చింది.

ఎప్పుడొచ్చాడో వంటింటి గుమ్మంలో నుంచున్నాడు సత్యం.

'చూడండి స్వప్నగారూ! అనిల్ కోసమైనా ధైర్యంగా వుండాలి మీరు.' అన్నాడు. 'సరేగాని బాగా ఆకలిగా వుంది. ఇప్పుడు హోటల్‌కి వెళ్ళి భోజనం చెయ్యబుద్ధి పుట్టటం లేదు. కాస్త అన్న దానం చేస్తారా?' అంటూనే వెళ్ళి ఖాళీగా ఉన్న పెద్ద పీట మీద కూర్చున్నాడు.

'అయ్యో, ఎంత మాట సారీ మీరడిగే దాకా ఊరుకున్నాను అని నొచ్చుకుంటూ అతనికి వడ్డించింది స్వప్న.

అనిల్ పక్కన సత్యం కూర్చుని భోజనం చేస్తుంటే నిండుగా అనిపించింది

అన్నం తినగానే నిద్రకి జోగటం మొదలు పెట్టాడు అనిల్. వాడిని ఎత్తుకుని తీసుకెళ్ళి గదిలో మంచం మీద పడుకో బెట్టింది. రవిచంద్ర సరదా పడి కొన్న మంచం అది. అతని కొంటె చూపులతో సరసోక్తులతో శోభిల్లే విశాలమైన మంచం వెలవెల బోతూ కనిపించింది.

'అబ్బా! ఈ గుండె కోత భరించలేను ఈ లోటు జీవితమంతయూ తప్పదా, ఈ బ్రతుకునిక మోయలేను దేవుడా' అని గిలగిలలాడుపోయింది స్వప్న. ఆ వేళ ఎందుకనో అంత బాధగా వుందామెకి. కన్నీళ్ళు గుండెలోనే దాచుకుని బయటకు వచ్చింది.

'ఇవాళ ఏమిటో ఇంతసేపు ఉండిపోయినాను మీ యింట్లో, ఇక వెడతానండి' అన్నాడు సత్యం.

'మంచిదండీ, ప్రకాశంగారికి ఏ బిడ్డ పుట్టింది తెలియచేస్తారుగా.' అంది స్వప్న.

'తప్పకుండా చెపుతాను.' అంటూ నాలుగడుగులు వేసి తటపటాయిస్తూ మళ్ళీ వెనక్కి వచ్చి ' స్వప్నగారూ! మిమ్మల్ని నా జీవితంలోకి మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాను. మీ అంగీకారం కోసం ఎదురు చూస్తుంటాను, అనిల్ గురించి దిగులు పడకండి, నా దగ్గర బాగానే చేరికైనాడు, ఆ పసివాడిని తేడా చూసేటంత హీనుణ్ణి కాను. నిదానంగా ఆలోచించుకుని చెప్పండి. అయినా కాకపోయినా మన స్నేహం మటుకు కొనసాగనివ్వండి. ఇది నా అభ్యర్థన.' అని గబ గబ చెప్పేసి తలొంచుకుని వెళ్ళిపోయినాడు సత్యం.

స్వప్న కొయ్యబారిపోయింది. 'అమ్మా! స్వప్నా! నేను అంతా విన్నాను. ఒప్పుకో తల్లీ, నా కన్న తండ్రి పోయినా నువ్వయినా పచ్చగా ఉంటే కొంత తృప్తి నాకు' రుద్ధ స్వరంతో చెప్పింది అత్తగారు.

'అత్తయ్యా!' అంటూ బావురు మన్నది స్వప్న. ఎమ్.డి. అయ్యాక తల్లిని పువ్వుల్లో పెట్టి చూసుకోవాలనుకునేవాడు రవి.

'నా సంగతి ఆలోచించకమ్మా. మా బావగారి కొడుకు లేడూ, సుందరం. వాడు ఎప్పట్నించో నన్ను వచ్చి దగ్గిర వుండమంటున్నాడు. భార్య కూడా ఉద్యోగస్థురాలు కదా. పిల్లల్ని చూసే దిక్కు లేదుట.' అంది సీతమ్మ.

స్వప్న కడుపు తరుక్కుపోయింది. 'రవీ! రవీ! ఎక్కడికి వెళ్ళిపోయావు? మమ్మల్నీ కష్టాల మధ్య వదిలేశావా?' అని గిల గిలలాడిపోయింది.

మూడు నాలుగు రోజులు గడిచినై. స్వప్న ఆఫీసు నుంచి వస్తుంటే ఆదుర్దాగా ఎదురు వచ్చింది వసుధ.

'అక్కా! ప్రకాశంగారి మిసెస్ చనిపోయినారుట. అమ్మాయి పుట్టిందిట. కులాసాగానే ఉందిట. టెలిగ్రాం వచ్చిందని సత్యంగారు చెప్పి ప్రకాశంగారి ఊరు వెళ్ళారు.' అని చెప్పింది.

'ప్చ్ హాయిగా ఉంటే ఆ జంటను కూడా విడదీశావా భగవంతుడా?' అనుకుంది స్వప్న.

తరువాత పదిహేను రోజులు గడిచి పోయినై. స్వప్న ఆ రోజు ఆఫీసునించి ఇంటికి వెళ్ళేటప్పటికి వసుధ ఇంట్లోనే వుండి అనిల్‌తో, సీతమ్మతో మాట్లాడుతున్నది.

'వచ్చావా, ప్రకాశంగారు పిల్లని తీసుకుని వచ్చేశారుట. పాపం పెంచే వాళ్ళు లేరుట. అత్తగారు నాలాగానే ముసలావిడట.' అన్నది సీతమ్మ.

'అలాగా! మీకెలా తెలుసు?' అని అంది స్వప్న.

'నువ్వున్నావేమోనని సత్యంగారు ఇందాక వచ్చి వెళ్ళారు. పాపం మంచివాళ్ళకే కష్టాలన్నీను.' అంది సీతమ్మగారు నిట్టూరుస్తూ.

'ఎలా వస్తే ఏంలెండి వచ్చారుగా' అంటూ వసుధ వేపు చూసి చిన్నగా నవ్వింది స్వప్న.

వసుధ తడబడటం చూసి 'సత్యంగారు చాలా మంచివారు కదూ వసుధా?' అని అడిగింది సాలోచనగా.

'ఔనక్కా, చాలా మంచివారు.' అని ఏదో స్ఫురించగా, బుగ్గలు ఎఱ్ఱబడి, 'ఏమోనబ్బా మీ ఫ్రెండు గురించి నాకేం తెలుసు?' అన్నది వసుధ.

'పిచ్చిపిల్లా! నాకు తెలీదనుకున్నావా?' అని మనసులో అనుకుని 'ప్రకాశంగార్ని ఒకసారి చూసి రాకపోతే బాగుండదు. వెళ్దామా?' అని అడిగింది స్వప్న.

'అట్లాగే. ఇవాళ నా ఫ్రెండు రాణి పుట్టినరోజు. తనని విష్ చేసి వచ్చేస్తాను. నువ్వీలోపల కాస్త రిలాక్స్ అయివుండు. ఇప్పుడే ఆఫీసునించి వచ్చావు గదా' అన్నది వసుధ.

అన్నదేగాని తొందరగా రాలేకపోయింది వసుధ. పొద్దు పోతోంది, చివరికి అత్తగార్ని తోడు రమ్మని అడిగింది స్వప్న.

' నేను రాలేనే తల్లీ! కీళ్ళ నొప్పులు ఎక్కువైనై ఇవాళ. నువ్వెళ్ళి చూసిరా పాపం ఆడదిక్కు లేని ఇంట్లో ఆ పిల్లతో ఏం అవస్థ పడుతున్నాడో ఆయన ప్చ్.' అన్నదావిడ.

అంతలో వసుధ తల్లి శాంతమ్మ వచ్చింది.

'స్వప్నా! సత్యంగారు నీకు తెలుసుగదా. పిల్లాడు బుద్ధిమంతుడే నంటావా? వసుధకి ఈడూజోడూగా ఉన్నాడు. అతని తల్లితండ్రుల్ని అడుగుదామనుకుంటున్నాం.' అన్నది.

స్వప్న కళ్ళ ముందు వసుధా సత్యమూ పక్కపక్కన కనపడ్డారు. చక్కటి జంట అవుతారు నిజమే అనుకుంది.

'తప్పకుండా సత్యంగారి పెద్దవాళ్ళతో సంప్రదించండి.' అన్నది శాంతమ్మతో.

కొడుకుని తీసుకుని ప్రకాశంగారింటికి వెళ్ళింది. అక్కడ పదహేను రోజుల పసి గుడ్డు ఉయ్యాల్లో వుంది. ఆకలితో కక్కటిల్లి పోతోంది. వంటింట్లో ప్రకాశం ఖంగారుగా పాలు కలుపుతున్నాడు. సగం పాలు కింద పడిపోయినై. మళ్ళీ డబ్బాలోనించి పాలపొడి గ్లాసులో వేశాడు. సగం పొడి కింద పడిపోయింది. ప్రకాశం అవతారం అయోమయంగా వుంది. ఇంట్లో వస్తువులు చిందర వందరగా పడివున్నై. ముందు పాపాయి పక్క మార్చాలి. గబుక్కున వెళ్ళి పాపాయినెత్తుకుని బట్టతో తుడిచింది స్వప్న.

హఠాత్తుగా పసిపిల్ల ఏడుపు ఆపటంతో తల తిప్పి చూశాడు ప్రకాశం. నీళ్ళు నిండిన అతని కళ్ళకి మసక మసగ్గా భార్య రాజేశ్వరి పిల్లనెత్తుకుని నుంచున్నట్లు కన్పించింది, కాదు అనిపించింది.

పాపాయి కళ్ళు చికిలించి స్వప్న వేపు చూసింది. ఎందుకో నవ్వింది బోసి నోటితో.

స్పృహలోకొచ్చిన ప్రకాశం 'స్వప్నా! మీరా!' అన్నాడు. ముందర పాప నెత్తుకోండి, పాలు నేను కలుపుకొస్తాను' అంటూ వంటింట్లోకి వెళ్ళింది స్వప్న.

తర్వాత వచ్చి పడిన కష్టానికి క్రిగ్గుళ్ళి పోతున్న ప్రకాశానికి ధైర్యంగా వుండమని, కనీసం అందుకు ప్రయత్నించమని చెప్పింది స్వప్న.

'మీకు అభ్యంతరం లేకపోతే పాపాయిని నేను పెంచుతాను.' కన్న తల్లినే గదండి నేనూను. కన్నె పిల్లను కాదు గదా.' అన్నది.

ప్రకాశం ఆశ్చర్యంగా చూశాడు.

'కానండీ, నాకు మగ దక్షత కావాలిఇ, మీకు ఆడ దిక్కు కావాలి. మన పిల్లలిద్దరికి తల్లి తండ్రుల ప్రేమ కావాలి. వాళ్ళ భవిష్యత్తు పాడవకూడదు. మన పిల్లలు హాయిగా ఉండాలి. తల్లినై మీ పాపను కళ్ళలో పెట్టుకుని పెంచుతాను. మీరు.....మీరు నా బాబు కింత తండ్రి ప్రేమ పంచి ఇవ్వగలరా? మీకు కన్న మమకారం తెలుసుకదా అని అడుగుతున్నాను.' ఆర్తిగా అని తల వంచేసుకుందామె.

ప్రకాశం తేరుకునేటప్పటికి పది నిముషాలు పట్టింది. తర్వాత తేట పడిన మొహంతో కుంకుమ భరిణ తెచ్చి స్వప్న చేతికిచ్చాడు. కుంకుమ దిద్దుకుంటున్న స్వప్న కళ్ళలో నీళ్ళు మొహంలో అలజడి, గాభరా శరీర మంతా వణుకు. ఆమె బెదురు పోగొట్టలని 'స్వప్నగారూ' ఇవాల్టి నుండి మనకిద్దరు పిల్లలు సరేనా?' అన్నాడు ప్రకాశం.

కాదు అన్నట్లుగా తల తిప్పిందామె.

'మరి?'

'ఇద్దరు పిల్లలే కాదు ఒక తల్లి కూడా. రవిగారి తల్లి ఒక్కత్తే అక్కడెట్లా వుంటుంది? చెట్టంత కొడుకు పోయి కుమిలి పోతున్నదావిడ.'

'ఆవిడకు ఇకనుండి మీరే కొడుకు సరేనా?' అని అడిగింది స్వప్న.

'సరే' అన్నాడు ప్రకాశం మనస్ఫూర్తిగా.

అప్పుడే లోపలికి రాబోతున్న వసుధా, సత్యమూ ఆనందపడ్డారు. తనను ఇష్టపడకుండా ఎంతో ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుని జీవితాన్ని సెటిల్ చేసుకుంది స్వప్న. తనకది సంతోషమే అనుకున్నాడు సత్యం.

'అట్నించటు పురోహితుడు – పురోహితుడు అంటూ పరిగెత్తాడు. పసుపుతాడూ అంటూ వసుధ వంటింట్లోకి జొరబడింది.

'ఏమిటీ మీ గోల? పురోహితుడు – పురోహితుడూ అని' పెళ్ళి తొందరనా? చిన్నగా నవ్వుతూ అడిగింది స్వప్న.

' అదే అదే అర్జెంట్ పెళ్ళికి హడావుడి ఏర్పాటన్నమాట ఈ సారి అంత కొంటెగానూ జవాబిచ్చింది వసుధ. 'మా అక్క మంచి నిర్ణయం తీసుకుంటే చాలు ఆలస్యం చెయ్యకూడదు.' అన్నది.

'నిన్నూ.....నిన్నసలు.....లేడికి లేచిందే పరుగనీ.'స్వప్న మాటలు పూర్తి కానే లేదు. నిద్రలో ఉలిక్కి పడింది పాప. గబుక్కున పాపనెత్తుకుంది స్వప్న. అప్పటి దాకా బొమ్మలతో ఆడుకుంటున్న అనిల్ ఏడుపు లంకించుకున్నాడు. వెంటనే బాబు నెత్తుకున్నాడు ప్రకాశం.

సరిగ్గా అప్పుడే సత్యమూ, పురోహితుడూ లోపలికి వచ్చారు. 'టట్ట టాయ్' ఇదిగో పసుపు తాడు రెడీ అంటూ వంటింట్లోనించి వచ్చింది వసుధ.

---

**గో టు హెల్**

ఆఫీసు నుంచి పెందరాళే వచ్చిన భర్తను చూసి "ఏవండీ యివాళ ఆఫీసు నుంచి ముందుగానే వచ్చారే?" ప్రశ్నించింది భార్య.

"ఆ! ఏముంది? మా బాస్‌కి నా మీద కోపమొచ్చి 'గో టు హెల్' అన్నాడు. నేను వెంటనే మనింటికొచ్చేశాను.

– ఈదుపల్లి వెంకటేశ్వరరావు

---

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19____(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ______________________ Last ______ First

______________________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ______________________

______________________

ADDRESS: ______________________ No. ______ Street

______________________ City ______ State/Zip Code

PHONE: ______________________ Home ______ Office

OCCUPATION: ______________________ Member's ______ Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:__________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

---

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*********************************************

Change in Address:
Name:______________________
Address:______________________


City/State/Zip Code______________________

______________________

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______

Address ______

City ______ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855


# Versatility won him admirers

HYDERABAD

Think of Ravu Gopala Rao and his voice booms in your ears. Ravu Gopala Rao's voice culture was extraordinary and his modulation, typical. And this basic forte in histrionics won him millions of admirers.

His death last week, would have made an impact on every film goer in the State.

Ravu Gopala Rao graduated from the theatre and his entering the stage was an accident. When he was a college student, "Dhanya Jeevulu" a play was staged by Abhyudaya Arts Association at Mandalapaka in East Godavari district.. Gopala Rao was forced by a couple of his friends to take up a role in the play and it was an instant success. This encouraged him to take stage seriously. Further, he was inspired by a play "Palle Paduchu" produced by the Andhra Nataka Kala Parishad. He launched the Associated Amateur Association and practised the play "Aadadi" which he staged in almost all 'parishad' competitions. He also took up plays written by Bhamidipati Radhakrishna, Pinisetty, Dr. Korrapati Gangadhara Rao and others. His portrayal of "Murari" in "Keertiseshulu" of Bhamidipati paved the way for him into filmdom. Murari made a lot of satirical comments on society. Gopala Rao's portrayal of that role was so impressive that theatre artistes, even today, recall his performance that won him laurels and many a prize in the parishad competitions.



Gopala Rao's theatre unit enacted the play in Madras, in aid of Kasturi Siva Rao and K. V. S. Sarma, both well-known film artistes, and costume designer Achyutam. Many film personalities including Sivaji Ganesan, N. T. Rama Rao, A. Nageswara Rao and M. G. Ramachandran witnessed the play and praised Gopala Rao for his brilliant performance. K. Raghava of Pratap Art Productions, known for introducing new faces, offered Ravu a role in "Jagat Kiladeelu," with a cast led by S. V. Ranga Rao Then came another film "Gandara Gndadu" produced by actor T. L. Kantha Rao, who also played the lead.

G. Ramineedu, director, not only featured Gopala Rao in the role of Singanamatya, in his film "Bhakta Pothana," but also asked him to be his assistant director. Gopala Rao's experience as theatre director helped him in the film field. He was Ramineedu's associate for the films "Bangaru Sankellu" and "Mooga Prema.

The turning point came after "Muthyala Muggu," directed by Bapu. The film featured Gopala Rao as a typical contractor crude, scheming and loud. The dialogue written by Mullapoodi Venkata Ramana and Gopala Rao's delivery in typical Godavari accent, made the film a box office hit and brought Rao fame. His dialogue delivery and the satirical lines were so powerful that there was a demand for an audio cassette. After "Manohara," (with Jaggaiah's voice for "Sivaji" Ganesan), this is one film whose sound-track was made available. Ravu Gopala Rao became a mimic's delight. There is no mimicri artiste in Andhra Pradesh who does not imitate Ravu Gopala Rao.This was also the beginning of comedy villainy. Though there were films with artistes playing the villain in a light vein, with the advent of Ravu Gopala Rao the form became authentic and lines were written exclusively for him, to suit his tenor.

"Vetagadu," "Yamagola," "Manavoori Pandavulu" "Anugraham" and so on maintained the same vein. Gopala Rao played a variety of roles in as many as 300 films. His performances in historical and mythological films also are of significance. His role in 'Bhakta Kannappa' and 'Thyagayya', both directed by Bapu, are typical examples of the artiste's ability to play relief villainy. In most of the films he teamed with Allu Ramalingaiah, a well-known comedian, also adept at comedy. "Allari Priyudu" that completed 100 days recently was Gopala Rao's last film appearance. Andhra University conferred on him the title "Kalaprapoorna" in 1990. His association with N. T. Rama Rao as an actor with whom he agreed on political principles took Ravu Gopala Rao close to the Telugu Desam Party. He was made a Rajya Sabha Member from 1986 to 1992.

Ravu Gopala Rao was born on January 14, 1937 in Ganganapalli, near Kakinada. He was known to be friendly with everyone in the industry. Mr. V. Madhusudhana Rao, director, and secretary of A. P. Film Chamber of Commerce, says Gopala Rao gave new orientation to villainy. His versatility could be seen in the roles he played ranging from pure humour to total cruelty.

The film industry has lost a great personality, says Mr. Madhusudana Rao. A view shared by Mr. D. V. S. Raju, producer and former Chairman of the National Film Development Corporation. The film industry condoled his demise at a special meeting held in Hyderabad. Mr. N. T. Rama Rao, Mr. Chandrababu Naidu, and Dr. C. Narayana Reddi, were among those who offered tributes.

G. SRIHARI

భావవీచిక *26*

## కొసమెరుపులు

కట్నం:

కట్నకానుకలతో పనిలేదు మాకు
బ్రతుకుతెరువుకు సర్కారు కొలువు చాలు
సరదాలకు బుల్లి చెక్‌బుక్ చాలు
రాకపోకలకు వెస్పా,టి.వి.ఎస్
సర్దుకుపోతాం....
అప్పుడప్పుడు వచ్చే మీ పిల్లకు
అడిగినది యివ్వకుంటే...
అది అవకుంటే ఒట్టు అగ్గిపాలు..

సకలగుణాభారాముడు:

అశ్వమేధయాగం గెలిచిన
ఆనందంలో ధూమపానం
చతుర్ముఖపారాయణానికి ప్రాణం
తాంబూలసేవనం అగ్రస్థానం
మధువుగ్రోలే వేళ – కనిపించేది స్వర్గం
ఆ స్వర్గానికి కావాలోరంభ
ఆరునెలలకొకమారేకదా –
ఈ సరసాలబేరం
మావాడు సకలగుణాభిరాముడండీ!..
వెతకండీ ఓ వైదేహిని మరి..

లంచం:

సుగ్రీవునకు దాస్యవిమోచనం
అంగదునకు పట్టం – సీతా అన్వేషణం
...ఓ త్రేతాయుగం
కన్నయ్యకు అటుకుల లంచం
కుచేలునకు కుబేరస్థానం
....అది ద్వాపరం
కడుపున బిడ్డపడిన క్షణం
కట్టెలనడుమ తనువుతరలేవరకూ...
మానవాళి మనుగడకు జీవనాడి
మురిగిపొంగే లంచపు డ్రైనేజి
.....ఇదీ కలియుగం


—ధనికొండ వెంకటేశ్వరి

*Hyderabad, AP*


**BURGDORFF**
**REALTORS**

**TRIVENI GURIKAR, CRS, GRI**
**SALES ASSOCIATE**
**NJAR MILLION DOLLAR SALES CLUB 1990**
**EVENINGS: (201) 335-0118**

**176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834**
**(201) 625-9300** **Fax: (201) 625-8255**

# ఎవరివో నీవెవరివో...

— శశి, Fairlawn, NJ

రోమియో, జూలియట్, యూనీసెక్స్ బ్యూటీపార్లర్ ముందు స్కూటర్ పార్కుచేసి లోపలికి నడిచాడు శ్యామ్‌సుందర్. 'ఎస్, కెన్ ఐ హెల్ప్ యూ?' మృదువుగా అడిగింది మనీషా కోయిరాల హొయలుతో రిసెప్షనిష్టు. 'యా, నాకు మేకోవర్ కావాలి ఈ రోజు నా పెళ్ళిచూపులు' కొంచెం సిగ్గుపడుతూ చెప్పాడు.

'అచ్చా! మీకు అప్పాయింట్‌మెంట్ ఉందా? బికాస్ వుయ్ ఆర్ సో బిజీ. యిది పెళ్ళిళ్ళ సీజన్ గదా'

'ఆ! వుంది. కానీ నేను హాఫవర్ లేటు'

'ఇటీజ్ ఓకే. కొంచెం వెయిట్ చేయండి'. వెయిటింగ్ ఏరియా చూపించి వెళ్ళింది.

లోపలికి వెళ్ళి మదన్‌కి చెప్పింది శ్యామ్‌సుందర్ వచ్చాడని. కొంచెం వుండమను. యిది పూర్తిచేసివస్తాను. ఓకే సర్ అని వస్తుంటే సునీత చెప్పింది. 'హేమా! ఈ రోజు రామా థియేటర్ వాళ్ళమ్మాయి వస్తుంది. పెళ్ళిచూపుల గెటప్‌రూమ్ రెడీచేయాలి.' 'అలాగే మేడమ్!' ఫ్రంట్‌రూమ్‌నుండి సుందర్‌ని దాటి వెళ్తూ చిరునవ్వు నవ్వింది. అక్కడే పడివున్న సినీవారమాసపత్రికలు చూస్తూ పెళ్ళిచూపులగురించి ఊహాలోకాల్లో తేలుతున్న సుందర్ గుండె ఝల్లుమంది ఆ నవ్వుచూసి. సంటర్‌పేజీలో వున్న దివ్యభారతి ఫోటో చూస్తూ అనుకున్నాడు, తను చూడబోయే అమ్మాయి పెద్దపెద్ద కళ్ళతో మంచిరంగుతో, ఎప్పుడూ చిలిపిగా నవ్వుతో దివ్యభారతిలా బేబీఫేసుతో వుండాలని.

ఎవరో లోపలికి వచ్చి బెల్‌రింగ్ చేయటం వినిపించింది. హేమ వెళ్లి వివరాలు తీసుకొని వెయిట్ చేయమంది.తనకు రెండు చైర్స్ అవతలగా వెళ్లికూర్చుంది ఆమె. క్రీగంట ఆమెచీర, పాదాలవైపు చూచాడు. ఆడవాళ్ళపాదాలనుచూసి చెప్పవచ్చునట ఆమె ఏజాతికి చెందిన స్త్రీ అని. నల్లగా మోటుగావున్న ఆమె పాదాలు చూస్తూ అనుకున్నాడు. ఆడవాళ్ళపాదాలు చిన్నవిగా మృదువుగా వుండాలని. అందుకే సత్యభామ తన్నినా శ్రీకృష్ణుడికి సరసంగానే అనిపించింది. అమ్మో ఈవిడగారు ఎవరోకాని తన్నిందంటే మొగుడికి ఎముకలు విరగడం ఖాయం అని. తనజోక్‌కి తానే నవ్వుకున్నాడు. అంతలోనే తన ఊహాసుందరి చిన్నిచిన్నిపాదాలతో కాలియందియలతో ఘల్లుఘల్లుమని యింటిలో తిరుగుతున్నట్లు ఊహల్లోకి వెళ్ళిపోయాడు ఇంకో పాయింట్ దొరకటంతో.

ఇంతలో మదన్ వచ్చి లోపలికి రండి అనిపిలిచాడు. వెళ్తూ ఒక్క సెకండ్ ప్రక్కకుచూసి వెంటనే, నేనయితే కోటిరూపాయలు కట్నం యిచ్చినా యిటువంటి అమ్మాయిని చేసుకోను. చీపికళ్ళు, మోటుపెదవులు, బండముక్కు. భార్య అంటే కోరికపుట్టించేలా వుండాలి. శయనేషు రంభ అని వూరికే అన్నారా పెద్దలు అనుకున్నాడు.

అదేటైములో యదాలాపంగా అటుచూచిన ఆమె అనుకుంది ఎవరీ దంతసుందరుడు అని కొంచెం ఎత్తుగా కనిపిస్తున్న పళ్ళను చూచి.

లోపలకు వెళ్ళిన సుందర్‌ను అడిగాడు మదన్ చెప్పండిఅంటూ. 'ఈరోజు పెళ్ళిచూపులకు వెళ్తున్నాను. మీరు ఏమైనా అడ్వైజ్ చేస్తారేమోనని. అదే నా పళ్లూ అదీ..' అంటూ నసిగాడు ప్రక్కచూపులు చూస్తూ. 'మీరు మీసం పెంచలేదు ఎందుకు. దానివల్ల కొంచెం కవర్ చేయొచ్చుకదా.' సుందర్ ముఖం డిఫరెంట్ అంగిల్స్‌లో చూస్తూ. ' అదా, కొంచెం యంగ్‌గా కనిపించాలని ఈ మధ్యనే తీసేశాను. ఇప్పుడు ఎలా? ' డిసప్పాయింట్‌మెంట్ కనిపించింది సుందర్ ముఖంలో. 'నో, నో, మీరు అనుకున్నది తప్పు. అయినా యిప్పుడే పరవాలేదు. వుయ్ కెన్ గెట్ యిట్ బాక్.' ఎలా అనడిగాడు సుందర్ ఆశ్చర్యంగా. 'ఏముంది? ఆర్టిఫిషియల్ ముస్టాష్ పెడదాము చెప్పండి. మీకు సుమన్, రాజశేఖర్ ఎవరిది కావాలి?' అంటూనే 'ఐ థింక్ రాజశేఖర్‌ది బాగా సూటవుతుంది అనుకుంటాను' అంటూ అదితీసి ప్రక్కన పెట్టాడు. రిసీడ్ అయిన హెయిర్‌లైనుకి చిరంజీవివిగ్ తీసాడు. మొత్తానికి రెండుగంటల టైము స్పెండ్‌చేసి కిలుం వదిలించుకుని (చేతి కిలుం కూడా), రమణారెడ్డి, అమితాబ్ బచ్చన్‌లోకి పరకాయప్రవేశం చేసినట్లు వేషంమార్చి బయటపడ్డాడు శ్యామ్‌సుందర్.

స్టార్‌డస్ట్ తిరగేస్తూ అనిల్‌కపూర్‌లో తనకు నచ్చేవి ఏవేవి పెళ్ళికొడుకులో వుండాలో ఊహిస్తున్న ఆమెకు పదినిముషాల తరువాత పిలుపు వచ్చింది. 'హాయ్! అజంత ఈరోజు కొంచెం ఎక్కువ టైము తీసుకుంటుంది ఎన్నింటికి పెళ్ళిచూపులు?' 4.15కి ఆంటీ అంది. అక్కడకు రెగ్యులర్ కస్టమర్ అయిన అజంత. 'ఓ పర్వాలేదు. అప్పటికి అంతా పూర్తవుతుంది. ముందు త్రెడ్డింగుచేసి ఫేషియల్ చేద్దాం.' దట్టంగా రెండుకనుల మధ్య కలసిపోయివున్న కనుబొమ్మల్ని త్రెడ్డింగ్‌తో సన్నని నెలవంకల్లా తీర్చిదిద్దింది. చెంపలదగ్గర, పైపెదవి మీద వాక్సింగ్‌చేసింది. మొహం కాస్త నునుపుగా కనిపించింది. 'ఇపుడు ఫేషియల్ చేస్తాను. నువ్వు రిలాక్స్ అవుతన్నంతలో మేనిక్యూరు, పెడిక్యూరు చేయవచ్చు' అంటూ బ్లీచింగ్ మొదలుపెట్టింది. మొహానికి క్రీములు, మాస్కులు పట్టించుకుని ఆలోచనల్లోపడింది అజంత. ప్యూమిస్‌స్టోనుతో కాళ్ళు శుభ్రంచేసి, సొల్యూషన్‌వేసిన గోరువెచ్చనీటిలో కొంచెంసేపు వుంచమంది. కాళ్లకు చేతులకు క్రీము పట్టించి మసాజ్ చేసింది. అసలే వూహల్లో తేలుతున్న అజంతకు హాయిగావుంది. ఆర్టిఫిషియల్ నెయిల్స్‌పెట్టి వేళ్ళు, గోళ్ళు సన్నగా, పొడవుగా కనిపించేటట్లు చేసింది. గంట తరువాత ఫేస్ వాష్ చేసుకుంటుంటే తనచేతులు తనకే మృదువుగా ముద్దుగా అనిపించాయి.

రొటేటింగ్ చెయిర్‌లో కూర్చోబెట్టి ఎత్తుగావున్న నుదుటిమీదకి కొంచెం జుట్టుతీసి దాన్ని కవర్ చేసేట్టు కట్‌చేసింది. జుట్టు పాయలు పాయలుగా తీసి ఫ్రెంచ్ బ్రెయిడ్ అల్లింది. ఫౌండేషన్‌వేసి మాయిశ్చరైజర్ రాసి ముఖానికి ఫేస్‌పౌడర్ అద్దింది. ఐ షాడోవేసి ఐ లైనర్‌తో కళ్ళు వెడల్పుగా దిద్దింది.

కాళ్ళకు చేతులకు నెయిల్‌పాలిష్‌చేసి ఆ కలర్‌కు మాచ్ అయ్యేటట్లు లిప్‌స్టిక్‌వేసి పెదవులు సన్నగా కనిపించేటట్టు లిప్‌లైనర్‌తో దిద్దింది.

'ఒక్కసారి అద్దంలో చూసుకో ఏమైనా చేంజెస్ కావాలంటే చేద్దాం.' అంది. అద్దంలో చూచుకుని 'ఆంటీ!' అంది అజంత. 'యూ హేవ్ రియల్లీ మ్యాజిక్ హాండ్స్. కిస్ చేద్దామనివుంది కానీ నా లిప్‌స్టిక్‌పోతుంది. అందువలన ఫ్లయింగ్ కిస్ యిస్తాను.' ' సరేలే, ఐ యామ్ గ్లాడ్ యూ లైకిట్. బ్లౌజ్ వేసుకుని నన్నుపిలు. సారీ కడతాను' అని బయటకువచ్చింది. ముందుగానే చెప్పింది అజంతకు మోచేతులకు క్రిందుగావుండే బ్లౌజు తెచ్చుకోమని. అందువలన కొంతవరకు కలర్ కవర్ చేయవచ్చు. సారీ కట్టి ఎక్కడికక్కడ పిన్నులుపెట్టింది, ఒగ్గులతో మరీలావుగా కనిపించకుండా. 'యూ ఆర్ ఆల్మోస్ట్ డన్. నించునేటప్పుడు కాస్త ప్రక్కకుతిరిగి కాళ్ళు క్రాస్ చేసి నిలబడు. అందువలన అంతలావుగా కనబడవు' అంది. అదే సునీత బిజి

నెస్ ట్రిక్. ఏదో డబ్బులు తీసుకున్నందుకు ముక్కుతుడుచుకున్నట్లు కాక ప్రతి కస్టమర్‌విషయంలో పర్సనల్ కేర్ తీసుకున్నట్లు ప్రత్యేకత కనబరుస్తుంది. 'అలాగే ఆంటీ థ్యాంక్స్' అని బిల్ పేచేసి కారులో కూర్చుంది.

**********

అన్నిమాటలు ముందేజరిగిపోయి లాంఛనాలు, కట్నకానుకలు ముందే నిర్ణయించుకొని, పిల్ల మంచిది, కులమింటి కోతిపిల్లను అయినా చేసుకోవాలి అన్న అమ్మ మాటలకు నిజంగానే హోదాకు తగినవాళ్ళకి అమ్మ ఎక్కడ కోతిపిల్లను అంటగడుతుందో అని బెదరిపోయి పిల్లను చూడాలని సుందర్ పట్టుబట్టటం వలన లాంఛనప్రాయంగా ఏర్పాటైన పెళ్ళిచూపులవి.

చీరకుచ్చెళ్ళు చివర్లనుండి లేతగులాబిరంగులో మెరుస్తున్న గోళ్ళను చూస్తూ, 'మీ పేరు' అనడిగాడు. 'అజంత' కనులు సగం మాత్రం ఎత్తిచెప్పింది. శ్యామ్‌సుందర్ క్రాపు మాత్రం చూసింది. అబ్బ ఎంత అందమైన జుట్టో అనుకుంది. ఇంతలో ఖంగుమంది పురోహితుని గొంతు. 'అమ్మా, వర్షం వచ్చేస్తుంది. అమ్మాయిని లోపలికి తీసుకవెళ్ళండి' అని అజంత లోపలికి వెళ్ళిపోయింది. శ్యామ్‌సుందర్‌కి చచ్చేంత కోపం వచ్చింది. పురోహితుడిమీద, ఆపాదమస్తకం తనవితీరా చూడనివ్వనందుకు. మొత్తానికి అన్నీ జయప్రదంగా జరిగి తాంబూలాలు తీసుకోవటం జరిగిపోయింది.

**********

'హలో ఆంటీ, నేను అజంతను. ఆ మాచ్ సెటిల్ అయింది. ముహూర్తాలుకూడా త్వరలోనే. వెడ్డింగ్ డేకి. ఆ తరువాత అప్పాయింట్‌మెంట్ తీసుకుందామని కాల్ చేస్తున్నాను.' ఆ తరువాత అన్నమాట అర్థం అయి ముసిముసిగా నవ్వుకుంది సునీత. 'కంగ్రాచ్యులేషన్స్ అజంత. ముహూర్తానికి మూడుగంటల ముందుగా అప్పాయింట్‌మెంట్ తీసుకో. ఆ తరువాతకి మటుకు నేనే మీ యింటికివచ్చి మేకప్ చేస్తాను. అది నా మేరేజ్ గిఫ్టు నీకు' అంది. పో ఆంటీ అంటూ ఫోనుపెట్టేసింది.

రెండువైపుల డబ్బుకి, పదవులక లోటులేదు కాబట్టి పెళ్ళి వైభవంగా ఏ గొడవలూ లేకుండా జరిగిపోయింది.

తెల్లచీరలో, పాలగ్లాసుతో గదిలోకి వచ్చిన అజంత నిజంగానే అజంతా శిల్పంలా అనిపించింది శ్యామ్‌సుందర్‌కి – ఆ లేత నీలిరంగు బెడ్‌లైట్ వెలుగులో. ప్రొద్దుటినుండి పెళ్లితంతులో అలసిపోయివున్నారేమో ఎక్కువమాటలతో టైము వృథాచేయకుండా తొందరగానే మంచం మీదకు వాలిపోయారు.

*********

రాత్రిమత్తు యింకా వదలక బద్ధకంగా కళ్ళుతెరచిన అజంత ప్రక్కకు తిరిగి చూసి వులిక్కిపడి లేచికూర్చుంది. ప్రక్కనే మారిపోయిన మనిషిని చూచి కెవ్వుమని అరవబోయి, అంతలోనే ప్రక్కనపడివున్న విగ్గూ, మీసం చూసి వస్తున్న అరుపులు గొంతులోనే అణుచుకుంది. అలికిడికి మెలుకువ వచ్చిన సుందర్ ఎదురుగా చెదరిన జుట్టు, కరగిన ఐ మేకప్‌తో రంగులు వెలిసిన బొమ్మలా వున్న అజంతను చూసి ఎక్కడో చూచాను యింతకుముందు, నా అజంతాసుందరి ఎక్కడ? అనుకుంటూ చుట్టూ కలయజూశాడు.

ఇంతలో ఇద్దరికీ ఒక్కసారిగా ఫ్లాష్‌లైటు వెలిగి 'ఆ! ......రోమియో జూలియెట్ అన్నమాటలు వెలువడ్డాయి యిద్దరి నోటినుండి ఒకేసారి.

## శ్రీ దుర్గాభవానీ దండకం

శ్రీమజ్జగన్మాత! శ్రీ దుర్గాభవానీ!సుధామూర్తి!శ్రీగౌరి!శ్రీకాళికామూర్తి!శ్రీమన్మహాశక్తి! సత్కీర్తి!హృద్దీప్తి!విశ్వంబునన్ దారుణంబుల్ బడంద్రోచి అన్యాయముల్ బాపి, ఆర్భాటముల్‌మాపి స్వార్థంబనర్థంబు వ్యర్థంబుగాజేసి, ఈ రేడులోకాలలో నిన్ను పూజింప, విశ్వాసమున్ పెంచి, విజ్ఞానమున్ పంచి, విద్యావికాసోద్భవంబుల్ సదాకూర్చి, నారీమణుల్ నిన్ను కీర్తింప, నీ గీతముల్‌పాడ, నీ యర్చనల్‌సేయ, నీ ధ్యానమున్‌సల్పి, నిన్ మానసంబున్ సదానిల్పివేడంగ, నీ నామముల్ కంఠమందోలలాడింప, నీ నోములన్‌నోచి నిష్ఠాగరిష్ఠాత్మతో నిన్ను గొల్వన్ మహా భాగ్యముల్ పంచి, సౌభాగ్యముల్ నింపి సచ్ఛీలతన్ ఆయురారోగ్య ఐశ్వర్య, సంతాన, సద్భాగ్యముల్ సాగిలంజేయుమో తల్లి, సౌభాగ్యవల్లీల సన్మూర్తి కన్యామణుల్ నిన్ను కీర్తింప నిన్‌భక్తి ఆరాధనల్ సేయుచున్ అశ్రునేత్రాలతో, రిక్తహస్తాలతో,భారమైనట్టి స్వాంతమ్ముతో, ఒంటిగా వేదనల్ నీ సమక్షంబునందుంచుచున్ మొకరిల్లన్ వ్యథల్ బాపగాబూని కట్నంబులున్, లాంఛనంబుల్ దురాచార, దుర్భేద్య దుష్కర్మ, దుర్వార, దుశ్చేష్ట, దుర్నీతులన్ బాపి సద్భర్తనందించి, కళ్యాణమున్ వైభవోపేతరీతిన్ బడన్ జేసి, ఆశీస్సులందించవమ్మా! జగశ్శక్తి! దీవించవోమూర్తి! ఇద్ధాత్రిలో శ్రామికుల్, కార్మికుల్, కర్షకుల్ హర్షమై నిన్ను పూజింపగా శక్తియుక్తుల్, సదా ధాన్యరాసుల్ గృహం బాడగా జేయుమోతల్లి! ధాత్రీధరామూర్తి! విద్వన్మణీ! విశ్వసంధాత్రి! సౌదామినీ! భాసురానంద బృందారక శ్రీమహాగౌరి! విద్యుల్లతాతుల్యసంభూత, సంకాశ, సంభావనోద్ధామినీ! శాంభవీదేవి! అజ్ఞానమున్‌ద్రుంచి ప్రజ్ఞాపవిత్రాత్మ విద్వత్తు నందించవమ్మా జగద్వంద్యమూర్తీ! యిలన్ శిష్టులన్ దాచుచున్ దుష్ట, దుర్మార్గ, దుశ్శీల, దుర్వీర, దుర్వారులన్, దుర్మదోద్ధాములన్, దుర్మదాశీలురన్ చీల్చి చెండాడి శిక్షింపవే శ్యామలాగౌరి! శ్రీ శారదాదేవి! వాగ్వైభవంబున్ సుధాభావనోద్ధామ సంగీత, సాహిత్య, మీమాంస, తర్కంబులన్ సర్వవేదంబులన్, సర్వవాదంబులన్, సర్వశాస్త్రేతిహాసంబులన్ స్మృతిజ్ఞానశీలమ్ము గల్గించుమోతల్లి, కళ్యాణవల్లీ, సుధాకల్పవల్లీ! సుహృద్దీపికారూపిణీ! సర్వణంత్రాదియంత్రంబులన్, వేదనాదంబులన్, సర్వవాదంబులన్, సర్వకావ్యమ్ములన్, సర్వభావమ్ములన్, సర్వసూక్ష్మాదిరూపంబులందాదిగా శైలక్షేత్రంబులన్, వృక్షరాజంబులన్, శిష్టభావమ్ములన్ నిండియున్నట్టి సత్యస్వరూపంబు నీవంచు, ధర్మమ్ము నీవంచు, సందీప్తతేజోవిశేషాదిరూపమ్ము నీవంచు, ధ్యానింపగా అంబికా! పార్వతీ! శైలజా! గౌరి! దుర్గాభవానీ! ఉమాదేవి! సర్వేశ్వరీ! లోకరక్షాకరీ! కాళి! కాత్యాయనీ! చండికా! రుద్రమాంబా! మహాకాళి! విశ్వమ్ము రక్షింపవే శాంతిదూతా! భవద్భక్తి పెంపొందగా సుప్రసన్నార్యుడీ దండకంబున్ రచించెన్ యిలన్ దీన్ని నిత్యంబు స్తోత్రంబుగా సేయువారెల్లరన్ కామ్యముల్ దీర్చుమోయమ్మ దుర్గాభవానీ! ననున్ బ్రోచుచున్ ఆయురారోగ్య, ఐశ్వర్య, వాగ్వైభవోపేత, సత్కావ్య నిర్మాణ విద్యాసమున్మేష, ధీశక్తి వాచాలతన్, కీర్తియున్, భాసురంబున్ ప్రసాదించుమో లోకమాతా! నమోకీర్తిదాతా! నమో ఆదిశక్తీ! నమో దివ్యమూర్తీ! నమో దుర్గమాంబా! నమస్తే! నమస్తే! నమస్తే! నమః!

— శేషం సుప్రసన్నాచార్యులు

*Husnabad, AP*

# నమ్మలేని నిజం

## సాయికార్తిక్

రామనాథం గారికీ పార్వతమ్మగారికీ పెండ్లిచేసి వదిలేశాడు విధాత. అయితే పార్వతమ్మగారి మెడలో రామనాథం గారే ముహూర్తాన మూడుముళ్లూ వేశారో గాని, వాళ్లిద్దరికీ అన్నింటా చుక్కెదురే. రామనాథం గారు ఆరడుగుల మనిషి. లావుగా హుందాగా పచ్చగా వుంటారు. అరవై ఏళ్లు వచ్చినా చెదరని క్రాపు, చిందులుతొక్కే చిరునవ్వుతో వెలిగిపోతూంటారు రామనాథం గారు.

పార్వతమ్మగారి తత్వంలానే, ఆమె రూపు పొడుగూ అన్నీ కుంచించుకుపోయి మూడున్న అడుగుల పొడవులో పొట్టిగా రామనాథంగారి కాలంత ఉంటుంది.

వాళ్లజంటని చూస్తే బ్రహ్మదేవుడంత బుద్ధి తక్కువ వాడుంటాడా అనిపిస్తుంది. వాళ్ల స్వభావాల్లోనూ మాటతీరులోనూ అనుక్షణం ఆయింట చుక్కెదురే.

రామనాథంగారి తల్లికి పార్వతమ్మ స్వయానా మేనగోడలు. తమ్ముడికి ఏకైక సంతానం, పొలం పుట్రా ఇల్లు వాకిలీ అన్నింటికి వారసురాలు అవుతుందనీ, కాలు చేయికి ఆసరాగా ఉంటుందని ఆ మూడుముళ్లూ వేయించేసింది తల్లి కొడుకు చేత పార్వతమ్మ మెడలో.

పార్వతమ్మ పెండ్లి అవంగానే, అమెతండ్రి శంకరశాస్త్రులు ''పుత్రుడు లేనిదే పున్నామ నరకం పోదు'' అని అన్నగారి ఆఖరిబిడ్డణ్ణి దత్తతచేసుకుని ఆస్తి అంత దత్తకొడుక్కి తదనంతరం రాసి పడేశాడు. చరాస్తిగా ఉన్న పదివేలు కూతురు పార్వతి పేర రాసిపెట్టేనని చెల్లెలు పేరిందేవి చెవిలో జేరవేశాడు. అంతటితో కోడలు పార్వతమ్మ బాధలు ప్రారంభమయినయ్యి. రూపురేఖలు లేని దాన్నితెచ్చానంది. గుమ్మంలో కాలూనే సరికి మామగారు హరీ అన్నారనేది. పార్వతి వచ్చిన పదేండ్లకుపోయిన మామగారిని తలుచుకుని ఈడుపుకాళ్ల పెద్దమ్మ ఇంట ప్రవేశించింది అనేది.

పాపం పార్వతమ్మ మేనత్త చూడకుండా భర్త దగ్గర వెళ్లబోసుకునేది. ''అమ్మ ఆశ బాగా తీరిందిలే, నీలాటి చదువులేని మొద్దును కట్టింది.'' అనేవాడు రామనాథం.

''అయితే నీ ఆశ ఏంటి బావా! ''అనేది పార్వతి.

''అంతేలే కొందరి రాత'' అనేవాడు అతను.

''అయితే ఆ రాత తన తలరాతా! '' అనుకునేది పార్వతమ్మ.

కాస్తా కూస్తాఇంగిత జ్ఞానం ఉన్న పార్వతమ్మ ఇంటా బయటా కూడా భద్రంగా ఉండేది. ''మహా దొడ్డ యిల్లాలు'', అనే వాళ్లు చాకలి, మంగలీను. కాస్తంత ఊరట చెందేది పార్వతమ్మ.

కాలం కలిసి వచ్చి పార్వతమ్మ కడుపున ఆరుకాయలు కాసేయి. మరో నాలుగు కాసి రాలి పోయాయి. అత్తగారి అరళ్లు, పతిదేవుడి తిరుగుళ్లు భరించి బిడ్డల పెండ్లిండ్లు పేరంటాలు చేసేసింది పార్వతమ్మ. తన అత్తగారి నోటిచలవగా బయటి ప్రపంచం బ్రహ్మరాక్షసి బిరుదు అంట గట్టింది బలవంతంగా పార్వతమ్మకు. ''బిడ్డల పెండ్లిండ్లు అయినయ్యి ఇక మనశ్శాంతి'' అన్నట్లుగా అత్తగారూ తరలిపోయింది. కొడుకులూ, కోడళ్లతో శాంతిగా హాయిగా కాలం గడుపుకుందాంఅనుకుంది పార్వతమ్మ.

పెద్దకోడలు శాంత ముక్కోపి. ముఖంముందే అత్తగారిని ఆడిపోసుకునేది. ''మీ అత్తగారు మీ బాధలు భరించలేకనే పోయిందటగా పాపం'' అని అడిగినపుడు పార్వతమ్మకి హార్ట్ యటాక్ వచ్చినంత పని అయింది.

ఇక చిన్నకోడలు చంప, '' అత్తగారూ, అసలు అందంలేని మిమ్మలిని మామయ్యారెట్లా పెండ్లి చేసుకోగలిగారూ'' అని అడిగింది. ''తల్లీ నువ్వేం లావణ్య లతవా?'' అని అడగాలనిపించింది కాని అప్పటికే వచ్చిన రాక్షసి పట్టా చూసి నోరు మెదపలేక పోయింది.

మూడో కోడలు మాధవి ఈ అమ్మాయికన్న కాస్త కలుపుగోలు తనంతో ఉంటుందేమో ననుకుని కొత్తకోడలని ఆ కొడుకింటికి పోయింది.

''అమ్మా! అత్తగారినన్న అధికారం మాధవిపైన చూపించకేం. వదినలిద్దరూ మొండాళ్లు కనుక నీ భాధలు భరిస్తున్నారు. మాధవి ఒక్కగానొక్క అమ్మాయి'' అన్నాడు మూడోకొడుకు ముకుందం అమ్మ రాగానే. మరుచటి రోజే వచ్చేసింది.

''అదేం ఆరునెలలు ఉంటానంటివిగా! అప్పుతే తయారయ్యావేం ''అని అడిగాడు రామనాథం పార్వతమ్మని.

''ఇదుగో పార్వతమ్మా ఒక్క ఆడపిల్ల అయినా కన్నావు కావు'' అంటుంది ఎదురింటి అనసూయమ్మ. పార్వతమ్మగారి ప్రాణం సంసార సాగరంలో విసిగి వేసారి పోయిందేమో! ''రామా, కోదండరామా, పట్టాభిరామా, కారుణ్యధామా, నీవే శరణు '' అనుకుంది. రామకోటి రాయాలని సంకల్పించి మొదలుపెట్టింది. పదివేలు రాసే సరికి, ఇరుగూ, పొరుగూ, '' అయ్యో, పార్వతమ్మగారూ, ఆడాళ్లు రామకోటి రాయకూడదు'' అనో, '' రామకోటి రాస్తే కష్టాలు కాపురం చేస్తాయి'' అనో వల్లె వేసేవారు.

''ఎప్పుడు లేవా కన్నీళ్లు! ఆ కన్నీళ్లు తుడిచేందుకేగా ఈ రామనామం. అందుకనేనేమో ఆ సీతమ్మ తల్లి కన్నీళ్లూ కష్టాలు అనుభవించింది'' అని అనుకునేది.

పట్టువదలని భట్టీ విక్రమార్కునిలా, ''శ్రీరామ రామ రామేతి, రమే రామ మనోరమే, సహస్రనామ తత్తుల్యం, రామనామ వరాననే'' అని తండ్రి శంకర శాస్త్రులు వల్లె వేసే పదం తననాలుక పైనే నిలవడం --- మొండి ధైర్యంతో ముందుకు సాగింది పార్వతమ్మ. పది సంవత్సరాలకాలంలో రామకోటి పూర్తిచేసేసింది. అమ్మయ్య అనుకుంది. తేలికగా ఊపిరి తీసింది. ఆ రాత్రా నిజంగానే రాముణ్ణి ఏడుకొండల వాడిగా చూసింది కలలో.

ముగ్గురు కొడుకుల్ని భద్రాచలం వెళ్లి రామకోటికాగితాలు ఇచ్చెయ్యాలి తీసుకెళ్లమని అడిగింది. మొదలు, ఆఖరి వాళ్లదగ్గిరనుంచి సమాధానం రాలేదు. మధ్యవాడు సర్లే అమ్మా అన్నాడు. సంబరంగా మూటముల్లె సర్దుకుంది పార్వతమ్మ. మనుమడి బాలసారెకు రెండోకొడుకు అత్తారింటికి వచ్చినప్పుడు తనని భద్రాచలం తీసుకు పోతాడనుకుంది. పదిరోజులు ముందుగా వచ్చిన కొడుకు బాలసారె అవంగానే ఒక్క అరగంట వచ్చి కండ్లబడి సెలవులేదంటూ వెళ్లిపోయాడు. ఇక తనేం అడగనూ అనుకుంది పాపం పార్వతి.

శంకరశాస్త్రులు పోతూ పోతూ పార్వతి పేరన పదివేలు రాసిపడేసి మరీ పోయాడు. ఆ సొమ్ముమట్టుకు, ఎన్ని అవాంతరాలు వచ్చినా కదపలేని కట్టుదిట్టం మరీచేసి, వడ్డీ డబ్బులు మాత్రం పార్వతి కండ్లబడేలా కట్టుదిట్టం చేశాడుశంకరశాస్త్రులు.

ఇకనాకు నేనే పోవాలి అనుకున్న పార్వతమ్మ ఆరోగ్యం అంతబాగాలేని భర్తని అడగలేకపోయింది. పక్కింటి పంకజమ్మని బ్రతిమిలాడింది భద్రాచలం తీసుకు వెళ్తాను తోడురమ్మని.

'' అయ్యో వదినా! చేతిలో చిల్లి గవ్వలేదే '' అంది భర్తా, బిడ్డలూ లేని ఆ పంకజం.

టిక్కట్లు నేనే పెట్టదలుచుకున్నానంది పార్వతమ్మ. పంకజం పంజరం వదిలిన చిలకలా సంబరపడిపోయింది. వారంరోజులకల్లా ప్రయాణం సిద్ధ పరచుకుని ఇద్దరూ బస్సెక్కి పోయారు.

పార్వతమ్మ ఊరునుండి ఇరవై గంటల ప్రయాణం భద్రాచలం. ఘాట్‌రోడ్. బౌద్ధమతం అవలంబించా నన్నట్లుగా చిన్న చీమనైనా చావనీయక, అర్ధరాత్రి ఒంటిగంటకి దింపాడు డ్రైవర్ పదిగంటలకి చేరవలసిన బస్సుని.పార్వతమ్మగారూ, పంకజమ్మగారూ బస్సుదిగి నడుస్తున్నారు. ఒక చేత్తో చెంబూ, చేతి సంచి. రెండవచేతిలో పది పదిహేను కిలోల బరువుగల రామకోటి కాగితాల గోతంసంచి. కాస్త పంకజం ఏమైనా సంచి అంది పుచ్చు కుంటుందేమో ననుకుందికి, అసలే అరిగి పోయిన గంధపు సానకి మల్లె, గడకర్రలాగుండే పంకజం తన సంచీ ఏమ్మోయగలదూ.

సత్రపు మెట్లెక్కి తలుపుకొట్టారు ఇద్దరూ. మార్గశిరమాసపు చలిమంచు కురిసి ఎముకులు కొరికేస్తోంది గోదావరిపై వచ్చే చల్లటి నాటుగాలి. చలికి ముడుచుకు పడుకున్న సత్రపు గుమాస్తా వినిపించే పలకలేదేమో అనుకున్నారు.

ఇంతలో తమకంటేముందు మెట్లు దిగుతున్న పాతిక సంవత్సరాల యువకుడు బూడిదరంగు ఫేంట్ నీలంరంగు గళ్లషర్ట్ వేసుకున్న అబ్బాయి పార్వతమ్మ కండ్లబడ్డాడు.

''ఏం బాబూ తలుపుతియ్యరా ఎవరూ'' అంది.

''గదులు ఖాళీ లేవంటున్నాడమ్మా'' అన్నాడు జవాబుగా.

''ముసలాళ్లం చలి కొరికేస్తోంది. రామకోటి కాగితాలు మోయలేకుండా ఉన్నాను. రిక్షా కాస్త చూసి, గది ఒకటి చూసిపెట్టు బాబూ'' అంది పార్వతమ్మ. ''రండమ్మా'' అంటూ తలవంచుకుని పార్వతమ్మ చేతిలోని కాగితాలు చటుక్కున తీసుకుని నడవడం మొదలెట్టాడు. పరాయి మనిషిచేత అంతటి భారం మోయించడమా అనుకున్న పార్వతమ్మ ఒకటి రెండు రిక్షాలలో గోనె పట్టాలు కప్పుకున్న అబ్బాయిలని కేకేసింది. ఏ ఒక్కరూ సమాధానం ఇవ్వలేదు.

''బాబూ ఏవూరు మనది'' అంది.

''ఖరగ్‌పూర్ అమ్మా'' అన్నాడు.

''కుటుంబంతో వచ్చావా?'' పార్వతమ్మ ప్రశ్న.

''బేచ్‌లర్ని''

''ఏంచదువుతున్నావ్''

'' ఎమ్.ఎస్.సి ఖరగ్‌పూర్ ఐ.ఐ.టి.''

ఖరగ్‌పూర్ అనంగానే తనకొడుకూ అక్కడే చదివేడు, కాస్తంత తెలుసునేమో అనుకున్న పార్వతమ్మ, వెంటనే తనబిడ్డలు అప్పుడే ఐదారేళ్లయి చదువు ముగించేశారు, ఇతగాడికేంతెలుస్తుందని, ఊరుకుంది.

''నీ పేరేంటి బాబూ'' అంది.

''ఆంజనేయమూర్తి'' అనంగానే రామకోటికాగితాలు ఆంజనేయుడిలా ఆదుకుని మోస్తున్నాడా అనుకున్న పార్వతమ్మ వడివడిగా అడుగులు వేసింది . అల్లా మైలుపైగా నడిచారు ముగ్గురూ.

ఈలోగా అతగాడు ఒకసత్రపు వీధివసారాకెళ్లిపోయి, మూట పక్కన పెట్టేసి, రెండుగదులు బుక్ చేశాడు.

''ఎంతబాబూ రూమ్‌రెంటు'' అంది ఇరవై రూపాయలనోటు అందిస్తూ.

''ఉంచండమ్మా, గుమస్తా వద్ద చిల్లరలేదు. ఉదయానే తీసుకుంటా నన్నాడు అతగాడు''

''మళ్లీ మీరు మేము కలుస్తామో లేదో'' అంది పార్వతమ్మ.

''ఉదయాన్నే మార్చి ఇచ్చెయ్యండి'' అన్నాడు.

''మీ రూమ్ ఎన్నోనంబరు?''

''మేడపైన ఇరవై ఆరో గది'' అన్నాడు మేడమెట్లు ఎక్కుతూ.

ఉదయానే నాల్గింటికి లేచి గోదావరికి పోయి, స్నానం చేసి గుడికి పోయి రాములవారి దర్శనం చేసుకుంది. సీతమ్మవారికి పసుపు కుంకుమ లర్పించింది. లక్ష్మణస్వామికి అన్నగారి యందుండే భక్తి ప్రపత్తులకు పొంగిపోయింది. ఆంజనేయుడిని అడుగడుగునా కాపాడమన్నది.

ఇదర్దూ ఉదయం ఎనిమిది గంటలకి తిరిగి సత్రం చేరుకున్నారు. త్రోవలో పండ్లదుకాణం దగ్గర ఇరవైరూపాయల నోటు మార్చింది. మేడపైకి పోయి ఇరవై ఆరవనెంబర్ కోసం వరండాలన్నీ వెదికింది. పైన ఇరవై నెంబర్ వరకే గదులున్నాయి. క్రిందకు సత్రపుగుమాస్తా దగ్గరకిపోయి, ఆంజనేయమూర్తి రూమ్‌నెంబరడిగింది. ఆయన కిందా పైనా చూసి ''ఆపేరుగలవాళ్లెవరూ రాత్రి దిగలేదు'' అని కసిరి పొమ్మన్నాడు మొదట పార్వతమ్మని. తిరిగి రిజిష్టర్ చూస్తూ,

'' అమ్మా క్రింద పన్నెండవగదిలో ఉన్నాడు ఆంజనేయమూర్తి '' అన్నాడు.

'' పన్నెండో గదిలోఉన్నది మేమేనయ్యా'' అంది పార్వతమ్మ.

''అయితే మీతో లేడా?'' అన్నాడు గుమాస్తా.

''రామా! ఆంజనేయుడిని పంపి రూమ్‌కి అద్దెకూడా నీవే చెల్లించినావా? కాగితాలు కూడా మొయటానికి పంపావా స్వామీ.'' అంటూ నిర్ఘాంతపోయింది. తనతో ఉన్న పంకజం కూడా ఆశ్చర్యపోయింది. ఇంటికి వచ్చి ఈ విషయం రెండోకోడలు రేవతితో చెప్పి కావాలంటె పంకజాన్ని అడిగిచూడు అంది పార్వతమ్మ.

''అవునూ! మీ అమ్మగారు బస్సు టిక్కట్టు హోటల్ భోజనాలు పెట్టి ఇల్లుగుల్ల చేసేస్తూంటే ఆమె అన్నదానికి హు కొట్టరూ ఈ భజన బృందం'' -- కోడలు కొడుకుతో అన్న మాటలు పార్వతమ్మ చెవుల్లో ములుకుల్లా సొచ్చుకు వచ్చాయి.

అయితే అప్పటికీ, యిప్పటికీ ఆ ఆంజనేయమూర్తి మాత్రం పార్వతమ్మ కండ్లముందు కదలాడుతూనే **ఉంటాడు.**

*************




**"సీతా! సీతా!" అన్న పిలుపులో అంతవరకూ క్షణమొక యుగంలా ఎదురుచూసిన నిరీక్షణ తాలూకు ఆరాటం వుంది. అంతకు మించి ఆనందం పొంగులెత్తుతున్న ఉద్వేగం వుంది.**

కొత్తగా పెళ్ళై కాపురానికెళ్ళిన ఉష ఉత్తరం కోసం నాలుగు రోజులుగా ఎదురుచూస్తున్న ఆ జంట, వాళ్ళ తోపాటు శాంతమ్మగారు భౌతికావసరాలు తీర్చుకుందుకు మినహా వాకిటి గుమ్మాల్ని వదిలిపెట్టడం లేదు. ముఖ్యంగా ఈ నాలుగు పగళ్ళూ వాళ్ళకి అక్కడే గడిచాయి. రాత్రిళ్ళు నిద్రరానితనం, తెల్లవారి ఆ బడలిక తాలూకు నీరసం వాళ్ళని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

మూడు రోజులు నిరాశ, నిస్సత్తువలతో అలసిన వాళ్ళ మనసులకి ఆ పూట మనసు ఆనందంతో ఊయలలూగింది. చేతిలో పట్టుకున్న ఆ కవరు కొన్ని క్షణాల వరకు తెరవలేకపోయారు రామచంద్రంగారు.

"ఎవరూ, మన ఉషలేనా?" వత్తులు చేసుకుంటున్న శాంతమ్మగారు బోసి నవ్వుతో అడిగారు.

భర్త పిలుపుతో వాకిట్లోకి పరుగున వచ్చిన సీత కూడా అక్కడే చతికిలబడిపోయింది. ముగ్గురి కళ్ళలోనూ నీటి తెరలు కమ్ముకొచ్చాయి. వారి మౌనంలో ఓ భాష వుంది. అది వాళ్ళ మనసులకి అర్థం అవుతుంది. ఈ మధ్య తరచుగా వాళ్ళ భాష అదే.

దీర్ఘంగా నిట్టూర్చి ఆయన కవరు అంచు జాగ్రత్తగా చింపారు. తెల్లటి పొడవాటి కాగితం మడతలు విప్పి ఆత్రంగా అక్షరాల వెంట చూడబోయి ఓ క్షణం నిరుత్సాహపడ్డారాయన. ఓ పది పన్నెండు పంక్తులు మాత్రం వున్నాయందులో.

"ప్రియమైన అమ్మకు, నాన్నకు" అంటూ మొదలైన ఉత్తరం అంతలోనే చదవడం పూర్తయిపోయింది. మళ్ళీ మొదటి పంక్తిని, మళ్ళీ మళ్ళీ ఎన్నిసార్లుచదివారో!

"ఏం ' ంది చిట్టితల్లి?" ఆవిడ ఆత్రాన్ని అర్థం చేసుకున్నట్లు అప్పడం దించారాయన ఉత్తరాన్ని.

ఆయన లేచి పెరటి వైపు వెళ్ళిపోయారు. ఆయన వెనకే 'మున్ని' లేచి పరుగందుకుంది.

అయిదారు సంవత్సరాల క్రితం ఆ పెరటి నిండా ఎన్ని మొక్కలు! అన్నీ పూల మొక్కలు. సాయంకాలం స్కూలు, కాలేజీల నుండి వస్తూనే శారద, రజని, ఉష ముగ్గురూ ఆ మొక్కల చుట్టే ప్రదక్షిణాలు చేస్తూండే

రోజుకో కొత్త మొక్క తెచ్చి తోట నిండా నాటుతుండేది ఉష. 'నా గులాబీ మొక్క ఎన్ని పూలు పూసిందో చూడు' అని ఒకరంటే 'నా సన్నజాజి తీగ ఎంచక్కా రోజూ పూస్తుంది' అంటూ ఇంకొకరు. ఆ మొక్కల్ని చంటిపిల్లల్ని సంరక్షించినట్లు సంరక్షించేవారు.

అంతలో శారద పెళ్ళి నిశ్చయం అయింది. అమ్మ, నాన్న, నానమ్మలకి దూరంగా వెళ్ళాలన్న బాధ ఓ వైపు అయితే, పెరట్లో పూల మొక్కల్తో అల్లుకున్న ఆత్మీయతనీ దూరం చేసుకోవాలన్న వ్యథ మరోవైపు.

తిరిగి తిరిగి చూస్తూ కన్నులద్దుకుంటూనే భర్త చెయ్యి పుచ్చుకు వెళ్ళిపోయింది శారద.

క్రమేపీ చైతన్యం మళ్ళీ వచ్చిందా ఇంట్లో. సాయంకాలాలు పెరడంతా వినవచ్చే చిట్టిపొట్టి తగాదాలు, చిలిపి అల్లర్లతో జీవం పోసుకుంది.

ఆఫీసు నుండి వచ్చి వాళ్ళ అల్లరిని హాయిగా భరిస్తూ కూర్చునేవారురామచంద్రం. ఆయన్నంటే అర్ధాంగీను. ఆ దృశ్యంలో పెద్ద కూతురు కూడా కనపడుతూనే వుండేది వాళ్ళ మనోనేత్రాలకి.

ఇంతలోనే రజని పెళ్ళి కుదిరింది. మిగతా ఇద్దరికంటే అల్లరి. కబుర్లు తక్కువే అయినా తల్లీ తండ్రీ వెనుక అనుక్షణం నీడలా తిరుగుతూ పసితనం వీడని తత్త్వంలో ఆమె వుండేది.

ఆమె కూడా వెళ్ళాల్సిన రోజొచ్చింది. భర్త అడుగులు ముందుకు వేస్తూంటే, చేతిని తప్పించుకుని అమ్మానాన్నల్నల్లుకుపోయి బావురుమంది.

* * *

ఇంట్లో చడీచప్పుడూ లేదు. అంత అల్లరిచేసే ఉష కూడా అక్కలిద్దరూ వెళ్ళిపోవడంతో ఒంటరిదై కొన్నాళ్ళు మూగనోము పట్టినట్లుండేది. కాలేజీ నుండి వచ్చాక ఒక గదిలోంచి ఇంకో గదిలోకి ఊర్కే తిరుగుతుంటే కాలికున్న మువ్వలు ఘల్లుమంటూ ప్రతిధ్వనిస్తూండేవి గదులన్నీ.

పెరట్లో ఒక్కతీ తిరుగుతూంటే మనసులో ఏవేవో జ్ఞాపకాలు కదిలేవి.

తల్లిదండ్రుల గాంభీర్యాన్ని చూసి వాళ్ళ మనసుల్ని చదివినట్లే దూరంగా మసిలేది. నానమ్మని ఆటలు పట్టించడం మానేసింది. ఆవిడ గదిలోకెళ్ళి "నానమ్మా, నీకేదైనా చదివిపెట్టనా?" అంటూ అడుగుతూంటే ఆవిడ ప్రాణం ఉసూరుమనేది.

"ఎంత అల్లరిపిల్ల ఎంత పెద్దరికాన్ని తెచ్చిపెట్టుకుంది" అని. ఏవో కబుర్లలోకి దించే వారావిడ.

ఆ రోజు కాలేజీ నుండి వస్తూనే బుజ్జి కుక్కపిల్లని తెచ్చింది ఉష. 'మున్ని' అని పేరు పెట్టి ఇల్లంతా తిప్పి ఆడించేది. ఇంట్లో కదలిక వచ్చింది. పగలంతా చేతులకి, కాళ్ళకి అడ్డం పడుతూండే ఆ చిన్న ప్రాణి పట్ల అందరికీ ఇష్టం ఏర్పడింది.

శాంతమ్మగారి పూజా పునస్కారాలకి కాస్త భంగం కలిగిస్తున్నా ఆవిడ దాని అల్లరిని ముద్దుగానే విసుక్కుంటూండేవారు.

శారద, రజని పండుగలని, పురుళ్ళని వస్తూ వెళ్తూ ఆ ఇల్లంతా వెలుగులతో నింపి వెళ్తూండేవాళ్ళు.

రోజులు గడుస్తున్నకొద్దీ సీత, రామచంద్రంల మనసుల్లో ఓ కొత్త దిగులు మొదలైంది. ఇంకెన్నాళ్ళు, ఉష కూడా ఈవేళో రేపో అత్తవారింటికి వెళ్ళే ఘడియ వస్తుంది కదూ.

యాంత్రికంగా గడుస్తున్న రోజులు ఉష పెళ్ళితో కాస్త హడావుడిని పుంజుకున్నాయి. ఉష అమ్మానాన్నల సామీప్యాన్ని తప్పించుకుని తిరుగుతోంది. "గుండె గొంతుకలో" అన్న భావన అప్పటికి అనుభవంలోకి వచ్చింది. ఏం మాట్లాడబోయినా నోరు పెగలదు. కళ్ళు చెమరుస్తాయి.

పిల్లలు ముగ్గురూ కబుర్లతో, కేరిం

థలతో పెళ్ళిసంబరాన్ని, కొత్త కళని ఇంటికి తెచ్చారు. అనుకున్నంతసేపు పట్టలేదు. ఇట్టే పెళ్ళయిపోయింది. శేఖర్ వెంట పెళ్ళిబట్టలతో వెళ్ళిపోయింది ఆ ఇంటి చంటిపిల్ల ఉష.

పెళ్ళికి వచ్చిన శారద కూడా నెమ్మదిగా ప్రయాణం కట్టేసింది– "అప్పడే మీ అల్లుడు వెళ్ళి వారం అయింది. భోజనాని కెంత ఇబ్బంది పడుతున్నారో. వీడికీ స్కూలు చాలారోజులు పోయింది" అంటూ.

"రజనీ! నువ్వింకో నాలుగు రోజులుండవే. నీ కూతురింకా పసిపిల్లే. స్కూలు పోతుందన్న దిగులు లేదు కదా" అంటూ చెల్లెలికి, అమ్మానాన్నల్ని, నానమ్మని, ఇంటిని అప్పగించి వెళ్ళిపోయింది.

మరో నాలుగు రోజులుంది రజని. ఆమె మనసుకు తోస్తోంది అక్కడ, ఆ వాతావరణంలో కమ్ముకొస్తున్న శూన్యం. అమ్మానాన్నలు పెద్దవాళ్ళయిపోతున్నారు. ఒంటరిగా ఆ ఇంటికి ఇద్దరూ మిగిలారు. నానమ్మ అసలే పెద్దదైపోయింది. తను వీళ్ళ కోసం ఏంచెయ్యగలదు? పోనీ కాస్త మార్పుగా వుంటుంది తనతో ప్రయాణం అవమంటే,

"ఎటూ మేం ఇలా అలవాటుపడాలి కదమ్మా. ఎప్పుడో వస్తాంలే మీ ఇళ్ళకి. మీరు ఎలా ఉంటున్నారో చూడొద్దూ" అంటూ నవ్వేశారాయన. ఆ నవ్వులో వ్యధే వుంది.

ఆమె గమ్యం వైపుగా ఆమె వెళ్ళిపోయింది.

ఉత్తరాలే వాళ్ళకిప్పుడు జీవనాధారాలు.

రామచంద్రం శెలవు పొడిగించి, పొడిగించి వాలంటరీ రిటైర్మెంటుకు నిశ్చయించుకున్నారు.

పొద్దుగడవదు. ఆ మూగ బాధ తీరేది కాదు. ఆడపిల్లలతో నిత్యం కళకళలాడుతూ, కేరింతలతో, శుభకార్యాలతో హోరెత్తిపోయిన ఆ పరిసరాల్లో ఒక్కసారి స్తబ్ధత ఆవరించింది.

వాళ్ళు ఒకరినొకరు పలకరించుకుందుక్కూడా సాహసించడంలేదు. ఎక్కడ కన్నీళ్ళతో బయటపడిపోతామో అన్న భయం.

గదుల్లో ఊపిరాడనట్లై పెరట్లోకి వెళ్తారు. అక్కడ, ఆ పూల మొక్కల్ని చూస్తుంటే అదో గుండెకోత. ఇటు వసారా వైపుగా వస్తే... ఏముంది? ఎటు చూసినా ఖాళీతనం వెక్కిరిస్తూంది.

* * *

"సీతా! మనం కాసిని రోజులు ఎటైనా వెళ్ళొద్దాం. ఇక్కడ మరీ తోచకుండా వుంది. అమ్మకి, నీకూ కాస్త మార్పుగా వుంటుంది. ఎటు వెళ్దాం?" లాలనగా అడిగారాయన.

ఆవిడ కళ్ళెత్తింది. ఆ కళ్ళలో ఒక ఆశ రెపరెపలాడుతోంది.

ఏదో ఆలోచిస్తున్నట్లు అంతలోనే కళ్ళు వాల్చుకుందావిడ.

"సీతా! నీ మనసులో ఏముందో చెప్పవూ?"

"రావులపాలెం వెళ్దామా? నాన్న ఒంటరిగా వున్నారు..."

కూతుళ్లను అత్తవారింటికి పంపిన అనుభవం ఆయనదిప్పుడు. పుష్కరం నాడు మామగారితో పంతానికి పోయి సీతని పుట్టింటికే వెళ్ళనీయక కట్టడిచేసిన తన కాఠిన్యం తల్చుకుంటే మనస్సు చివుక్కుమంది.

"తప్పకుండా వెళ్దాం సీతా" అన్నారాయన ఉత్సాహంగా.

ఆవిడ కళ్ళు తళుక్కున మెరిశాయి. ఆవిడ లేచి అత్తగారి గదిలోకి వెళ్ళింది.

"అత్తయ్యా! మనం రావులపాలెం వెళ్తున్నాం."

కోడలి మనసు తెలిసిన ఆ వృద్ధురాలు–

"శుభం! ప్రొద్దున్నే బయల్దేరండర్రా. ఏకంగా ఆయన్నిక్కడికి తీసుకొచ్చేయండి. ఈ రెండ్రోజులూ ఇల్లు నేను చూసుకుంటాను" అంటూ మనసారా పలికారు. ●

## కాలం

నీతి అనే పాప  
నూతిలోంచి అరుస్తుంది.  
నాతి మాన ప్రాణ రక్షణ  
నేతిబీరకాయలా వుంది.  
కాలం....  
ఖాకీ, ఖద్దరు  
చేతుల్లో ఉంది  
పాపం బాబుల  
చేతుల్లో ఉంది.  
చట్టం....  
చిట్టా పద్దులు  
తిరగేస్తుంటే  
పట్టం కట్టుకుంది  
పైకం....

— కొదుమగుళ్ళ  
జగన్మోహనాచార్య  
*Sarapaka, India*





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**

(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**

(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**

(201) 777-9595


1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



VAIKUNTA MURTY GULIVINDALA
VICE PRESIDENT
WESTMINSTER SECURITIES CORPORATION
MEMBER
NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC
19 Rector Street 11th floor
New York, NY 10006
1(800) 553-6428
1(212) 480-2503
Fax: (212) 480-2549

SERVICES INCLUDE:


* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

Answers:

1.Nomadic people who crossed the Bearing Staight about 20,000 years back. 2.A new Route to India. 3.Marco Polo. 4.Spanish ruler, Ferdinand and Isabella. 5.Ocean Sea. 6.Genoa,Italy. 7.Three. 8.Three ships Nina, Pinta and Santa Maria. 9. He started on August 3rd 1492. 10. October 12th 1492. 11.Though he did not discover America but he discovered that there was still a whole lot more in the world to discover. 12.Four. 13. for 91 people. 14. None. He is a very skilled sailor. 15.Vaso da Gama 16. To promote Christianity. 17.Small Pox and such infections. 18.He died in 1506 in spain.19. His son Fernando. 20.His spanish name is Chribal Colon.




**నీదే తప్పు!**

"చూశావట్రా ... మన పేటలో ఊరికే తిరుగుతున్నాయన ఇవాళ ఎంత రాజకీయ నాయకుడైపోయి పెద్ద పదవిలో వున్నారో. నువ్వూ వున్నావు ఎందుకూ?"

"ఏదీ ... నువ్వసలు నన్ను రౌడీలా తిరగనిస్తేగా."

– పద్మశ్రీ, మాణిక్యారం


# For Financial Planning

## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

**Mon. – Fri.** : 10 am - 6 pm
**Saturday** : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*

భావ దీపావళి శుభాకాంక్షలతో




*Telugu Fine Arts Society*
**C/O Dr. Murthy P. Bhavaraju**
**1061 Vail Road**
**Parsippany, NJ 07054**
**USA**



Non-Profit
Organiziation
Bulk Rate
U.S. POSTAGE
PAID
Permit # 55
Somerset, NJ


**Address Correction Requested**

**NOVEMBER 1994**

# తెలుగు జ్యోతి

***************************

సంపుటి:11 నవంబరు 1994 సంచిక:11

***************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

President
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

Vice President
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

Secretary
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

Treasurer
Mr. Seshu Tatikola
(908) 238-1681

Committees

Annual Events
Mr. Manohar N. Rao
(908) 382-8481

Membership Services
Mr. Vaikunta M. Gulivindala
(718) 956-5973

Special Programs

Community Affairs
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

Youth Activities
Ms. Lakshmi Rao
(718) 886-4647

Editor, Telugu Jyothi
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908) 463-0876
F: (908) 463-1221


అట్టమీదిబొమ్మ:

మోము చిన్నబోయె

చిత్రకారుడు:

టి.సాయికృష్ణ
Hyderabad, AP

## మామాట

మరో దీపావళి వచ్చింది. వెళ్ళింది. దీపావళి రోజున పాతనంతా తగులబెట్టి క్రొత్తకు స్వాగతం పలుకడమన్నమాట. ఈ దేశంలో ఎన్నికలు జరిగాయి. క్రొత్తకు అంతా స్వాగతం పలికారు. ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా ఎన్నికలు జరుగబోతున్నాయి. అక్కడ కూడా క్రొత్త వస్తుందని వినికిడి. ఇది మంచిదేనని కొన్నిరోజులన్నా ఊహ ఉండడం ఆరోగ్యకరం. తానా ఎన్నికలు కూడా జరుగబోతున్నాయి. వాటివల్ల మనకు ఒరిగిందేమిటి? ఈ దేశంలో రాను రానూ రేస్ వ్యవహారాలు విషమిస్తున్నాయి. మనదేశంలో కులాల పట్టింపులాగా. అంతా కూడగట్టుకొని ఉండకపోతే మన ఉనికికే ప్రమాదం రావచ్చు. ముఖ్యంగా ఆర్థికపరిస్థితి మందంగా నడుస్తున్నప్పుడు ఇవి అభివృద్ధి చెందుతాయి. ప్రజాతంత్రంలో కలిసికట్టుగా పనిచేస్తే చాలావాటిని సాధించవచ్చును. స్థానిక రాజకీయాలలోను, ప్రభుత్వవ్యవహారములలోను పాల్గొనాలి. మన చుట్టూ ఏమి జరుగుతున్నదో చూడగలగాలి. మన పిల్లల భవిష్యత్తుకు నష్టం వాటిల్లకుండా చూసుకోవాలి. మనలో మనం పోటీపడుతూంటే లాభంలేదు.

ఈ మధ్య పెళ్ళిళ్ళ హడావిడి ఎక్కువయింది. ఇరవై ముప్పై సంవత్సరాలక్రితం వచ్చినవారందరి పిల్లలకు వివాహాలు జరుగుతున్నాయి. ఆదర్శవివాహాలు, ప్రేమవివాహాలు, వరకట్న వివాహాలు, లాభసాటి వివాహాలు, గ్రీన్‌కార్డ్ వివాహాలు, పెద్దలు కూర్చిన వివాహాలు, వర్ణాంతర వివాహాలు అన్నీ జరుగుతూనే వున్నాయి. ఏ విధమైన వివాహమన్నా కలకాలం కలిసి ఉండాలనుకుంటే పరస్పర అభిప్రాయాలను, విధానాలను గౌరవించడం అవసరం.

మన జ్యోతిలో 'సహజీవనానికి కాసిన్ని సలహాలు' అనే శీర్షిక మొదలౌతున్నది. మీ ప్రశ్నలు, మీ అనుభవాలు తెలియజేయండి. సంపాదకుల చిరునామాకు పంపించండి.

డిసెంబరు సంచిక చలంగారి ప్రత్యేక సంచిక. మీ రచనలను పంపుతారుగా.

ఈసారికింతే.... మళ్ళీ వచ్చే సంచికలో....

ఇట్లు,.... మీ నేస్తం...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........................................ 2
2. From the President ........................................ 3
3. విశాఖ వీచిక −3 ... దూసి ధర్మారావు........................................ 3
4. Deepavali Program........................................ 5
5. 20 qns. of the month....Bharati Kalasapudi ........ 7
6. ది బోల్డ్ ఆ ది బ్యూటీ....కథ...సి. రామేశ్వర్ .......... 8,9
7. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్................11
8. మెఱపులు...వేమూరి వేంకట రామనాధము............12,13
9. నా నెంబరు.....స్కెచ్...వెంకట్రావ్ పెంట..............13
10. మనో ప్రాశస్త్యం....గేయం...శేషం సుప్రసన్నాచార్యులు......13
11. అందం....కథ...జి. శ్రీదేవి ..........................15
12. మామ్మ గారంటే....కథ...భైరవయ్య................16,17
13. జీవనది....గేయం...నందిని సిధారెడ్డి..................17
14. హరవిలాసము...పిల్లలమఱ్ఱి రామకృష్ణ..................20
15. సాహిత్యము...సంగీతము..పిల్లలమఱ్ఱి రామకృష్ణ..............21
16. Kuchipudi....Essay...Kalpalathika ................ 22
17. Matrimonials.......................................23
18. Mountain Stream....Poem...Seshu Sarma ........... 23
19. కళ్యాణ కింకిణి....స్కెచ్..పురాణం సీత...................25
20. అభ్యుదయం....గేయం...దూసి ధర్మారావు ...............25
21. కర్కాటాలు...కథ..రావి కొండలరావు................26,27
22. ప్రహ్వ మానసము...గేయం...తూములూరి ప్రసాద్ ........29
23. కడుపుతీపి...కథ..అద్దేపల్లి సుమిత్రాదేవి ..............30,31
24. Application Form.....................................32
25. తారుమారు...కథ...కాసల నాగభూషణం ....................34
26. Answers to 20 Questions.............................35



Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.


===========================================


*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


******************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#\#

***Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated.***

**FROM THE PRESIDENT....** **November 1994**

**Dear Members/Guests:**

On behalf of all the Trustees I would like to extend a hearty and prosperous Deepavali to all our members, guests and advertisers.

The Deepavali festivities will be celebrated at New Brunswick High School, NJ on November 13, 1994 starting at 12.00 Noon. I would like to thank our trustees, K. Srinivasa Rao, Manohar Rao, Seshu Tatikola and Dr. K.V. Rao for arranging this program in my absence. As we come to celebrate each program it is becoming extremely difficult to find a suitable venue for our functions even though we start looking two to three months in advance. For the Deepavali function, all of the trustees have undertaken the task of making telephone calls to our members and friends to request them to attend the event. We felt that some of you might not have received our Deepavali flyers on time and the telephone calls may result in bringing more attendance to the function.

The financial position of the Society is in the process of being prepared and as soon as the year ends in December 1994, it will be published in Telugu Jyothi. As I mentioned in the previous issues of this magazine, all our costs including the publishing of Telugu Jyothi are increasing due to various reasons. We need your help either in sponsoring a page or an annual event. This way, we can reduce our annual expenditure and utilize it for a worthwhile cause. Please contact any one of our trustees and help the organization. Please remember that TFAS is a tax exempt and not for profit corporation. As such any contributions made before the end of the year are tax-deductible.

In the October issue of Telugu Jyothi, the comments made in "A Step in the Right Direction" column by our past president Murty Bhavaraju are very thought-provoking and responses from our membership will very much be welcome. We need guidance and direction from all of you for continuing our goals. While we are on this subject, two of our trustees were unable to be on the board due to personal reasons. We found D. Srinivasa Rao to fill one post and we are still looking for one more person to fill the other position. If you are interested or if you can recommend a friend, please call me.

**Satyam Srikonda, President - TFAS**

# విశాఖ వీచిక –3

– దూసి ధర్మారావు

**Visakhapatnam, AP**

అమెరికా చూడని ఆంధ్రులకు, అక్కడొక మినీ ఆంధ్రప్రపంచం ఉందనీ, అక్కడి మనవాళ్లు ఆంధ్రసంస్కృతికి కళ్యాణమంటపాలు కట్టించి, మన సాహిత్యాన్ని ' తెలుగు జ్యోతులు' గా ఉద్దీపనం చేస్తున్నారనీ ఎవరైనా వచ్చిచెబుతే అది ఊహలకందని నిజం అవుతుంది.

అమెరికా తెలుగు కళా సమితి అధ్యక్షులు శ్రీ సత్యం శ్రీకొండగారు, ఇటీవల విశాఖ వచ్చి, కళా సాంస్కృతికరంగాల విస్తృతికోసం అక్కడి ఆంధ్రులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు వివరించినప్పుడు, అట్లాంటిక్ సాగరానికి ఆవైపు పరిఢవిల్లుతున్న ఆంధ్రసాహితీ సాంస్కృతిక వైభోగం గురించి విశాఖవాసులు చాలా కుతూహలంతో తెలుసుకున్నారు.


అనంతపురం జిల్లాకు చెందిన శ్రీ సత్యంగారు అమెరికాలో ట్రావెల్ ఏజన్సీ అధినేత. ప్రపంచదేశాలలో తెలుగువాణిని వినిపించే సాంస్కృతిక దూత.

800 మంది సభ్యులతో న్యూజెర్సీలో నిర్వహించబడుతున్న తమ తె.క.స. కార్యకలాపాల గురించి వివరించారు. డా. కిడాంబి రఘునాథ్ గారు సంపాదకులుగా వెలువడుతున్న సాహిత్యమాసపత్రిక 'తెలుగు జ్యోతి', ఖండాంతరాలలోని తెలుగువారి సమైక్యతావేదికగా, తెలుగు సాహిత్య సౌరభాలను ప్రపంచమంతటా పంచిపెడుతున్నదని సంతోషంగా తెలియజేశారు.

ఈ సభకు అధ్యక్షత వహించిన విశాఖ పూర్వమేయరు శ్రీ డి.వి. సుబ్బారావుగారు మాట్లాడుతూ, పాశ్చాత్యులు మన కళలపట్ల, సంస్కృతి పట్ల శ్రద్ధాసక్తులు చూపిస్తున్నారనీ, మనం మాత్రం దూరమైపోతున్నామని అంటూ, అమెరికాలోని తె.క.స. వారు కళాసాహిత్య సాంస్కృతిరంగాలలో చేస్తున్న కృషిని ప్రశంసించారు. శ్రీ సత్యంగారిలాంటి కళాభిమానులు కాలం,దూరం వంటి పరిమితులను అధిగమిస్తూ ' తెలుగు' సంస్కృతీ ప్రాభవాలతో ఖండాంతరాలను 'జ్యోతి'ర్మయం చేస్తున్నారని మనసారా అభినందించారు.

అంతర్జాతీయ తెలుగుప్రముఖులకు సాదరమైన ఆతిథ్యం యిచ్చి, వారిని విశాఖకు పరిచయంచేసి, విశాఖ కళారంగానికి కొత్త అందాలు సంతరింపచేయడం ' కళాసాంస్కృతిక రంగాల రాజా' శ్రీ రమణయ్యరాజాగారికి ఒక వేడుక. ఇదివరలో డా. కే.వి. రావుగారి రాకనూ, నిన్న మొన్నటి ప్రపంచతెలుగుసమాఖ్య నాయకుల రాకనూ, ఈనాటి సత్యం శ్రీకొండగారి రాకనూ, విశాఖకు 'వెన్నెల రాక'గా మార్చిన శ్రీ రాజాగారు, గతనెలలో అమెరికాలో జరిగిన తె.క.స. దశాబ్ది ఉత్సవాలలో అతిథిగా పాల్గొని రావడం, వారి కళాభిమానానికి ప్రతీక.

'సౌరభములేల చిమ్ము పుష్పవ్రజమ్ము?' కృష్ణశాస్త్రి.



# Dr. Nirmala Akkapeddi

## Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

| TRI/STAR PHYSICAL THERAPY CENTER | MAIN MEDICAL IMAGING CENTER | CLIFTON MEDICAL CENTER |
|---|---|---|
| (201) 777-9595 | (201) 777-6661 | (201) 777-9595 |

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases


- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine

- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

INVESTMENT SERVICES

## DISCOUNT COMMISSIONS ON STOCKS AND BONDS



**VAIKUNTA MURTY GULIVINDALA**
**VICE PRESIDENT**
**WESTMINSTER SECURITIES CORPORATION**
**MEMBER**
**NEW YORK STOCK EXCHANGE, INC. & SIPC**
**19 Rector Street 11th floor**
**New York, NY 10006**
**1(800) 553-6428**
**1(212) 480-2503**
**Fax: (212) 480-2549**

**SERVICES INCLUDE:**

* Stocks and Bonds
* Bonds for Children
* Mutual Funds
* Treasuries and Tax Exempt Bonds
* IRA and Pension Plans
* Portfolio Management

* Accounts insured up to 10 million dollars.
* Commissions less than Schwab and Fidelity.
* The growth of your money is our primary interest.

* Clearing agent: Pershing/DLJ Securities

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పించు

భావ దీపావళి రసావళి

ఆదివారం, నవంబరు 13, 1994
మధ్యాహ్నం 12:30 గంటలకు
న్యూ బ్రన్స్విక్ హైస్కూల్, న్యూజెర్సీ

—కార్యక్రమం—

12:30 దీపావళి విందు
2:00 ఆహ్వానం —శ్రీ శ్రీకొండ సత్యం
2:15 సాంస్కృతిక కార్యక్రమం
సంధాతలు —శ్రీమతి కాశీనాథుని రత్న, శ్రీ చిట్టి శర్మ

1. ప్రార్థన—వందేమాతరం
2. పుష్పాంజలి – నృత్యం
   నిర్వహణ:శ్రీమతి దేవులపల్లి సుధ
   – చిరంజీవులు కోమల, సుమిత్ర, రేణుక, లీనా
3. కర్ణాటక, లలిత సంగీతం:
   వర్మ కుటుంబసభ్యులు
4. కేవిరావు, జ్యోతి రావు బహుమానం:
   శ్రీ పాలగుమ్మి సాయినాథ్
   – 1993 రాజాలక్ష్మి అవార్డు గ్రహీత
5. తెలంగాణా రామాయణం:శ్రీ కొండిపర్తి దిలీప్
6. కూచిపూడి నృత్యం:చిరంజీవి నోరి ప్రియ
7. వ్యంగ్యమాటలు, అనుకరణ: – చి. కలశపూడి భారతి
8. తె.క.స. వీడ్కోలు ముచ్చట్లు:
   – శ్రీమతి శారద, శ్రీ వి.వి. సుబ్బారావు గారలకు
9. జానపదనృత్యం:చి. మానికొండ కారుణ్య
10. జానపద పాటలు: శ్రీ గొల్లపూడి శ్రీనివాస్
11. మా సీతారాం తాతయ్య – నాటిక
    నటీనటులు—శ్రీయుతులు మల్లెల రమణమూర్తి
    వాజిపెయాజుల శ్రీనివాస్, యేమాని సారథి,
    దుర్గాప్రసాద్ ఎనమండ్ర, శ్రీమతి పద్మ ఇంగువ
    రచన: శ్రీ నండూరి సుబ్బారావు
12. వందన సమర్పణ
13. అమెరికా, ఇండియా జాతీయగీతాలు

ఆహ్వానసమితి:శ్రీయుతులు శ్రీకొండ సత్యం, దేవరకొండ శ్రీనివాసరావు,
వర్ధ శ్రీశైలం, శ్రీమతి నిర్మల కొచ్చెర్లకోట
కార్యక్రమ రూపకల్పన: మనోహరరావు, కలశపూడి శ్రీనివాసరావు
తాటికొల శేషు, కే.వి.రావు

# Telugu Fine Arts Society

**proudly presents**

**Bhava Deepavali Celebrations**

**Sunday, November 13, 1994**
**at 12.30 P.M.**
**New Brunswick High School, NJ**

## -Program-

**12:30 Deepavali Lunch**
**2:00 Welcome:** Satyam Srikonda
**2:15 Cultural Program**
MCs -Ratna Kasinathuni, Sarma Chitti

1. **Prayer:**Vandemataram
2. **Pushpanjali** -Dance
   **Choreography:**Sudha Devulapalli
   Dancers: Komala, Sumithra, Renuka, Leena
3. **Carnatic & Light Music:**Verma Family
4. **Presentation of K.V. Rao & Jyothi Rao**
   **Award to:** Sainath Palagummi
   - 1993 Raja Lakshmi Award Winner
5. **Telengana Ramayanam:**Dilip Kondiparthi
6. **Kuchipudi Dance:**Priya Nori
7. **Jokes, Mimicry** -Bharati Kalasapudi
8. **TFAS Farewell to:**
   Sarada & V.V. Subba Rao
9. **Folk Dance-**
   Karunya Manikonda
10. **Folk Songs** -Srinivas Gollapudi
11. **Ma Sitaram Tataiah - Play**
    **Cast** -Ramanamurthy Mallela
    Srinivas Vajipiyajula, Saradhi Yemani
    Durgaprasad Yenamandra, Padma Inguva
    **Written by:**Nanduri Subba Rao
12. **Vote of Thanks**
13. **American & Indian National Anthems**

**Reception:**Sathyam Srikonda, Srinivasa Rao Devarakonda,
Srisailam Vardha, Nirmala Kocherlakota
**Program Coordination:**Manohar Rao, Srinivasa Rao
Kalasapudi, Seshu Tatikola, K.V. Rao

# Individual Asset Planning Corporation (IAPC)

**IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.**

**IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.**

**IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.**

**Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.**

**We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.**

**IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.**

**You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.**

**Ram Kolluri, Principal**
**Individual Asset Planning Corporation**
**Investment Management Advisors**
**103 Carnegie Center, Ste. 100**
**Princeton, NJ 08540**
**(609) 452-2929 - (800) 637-9955**

- Bharati Kalasapudi, Bronx, NY

Telugu Jyothi's 20 Questions of the Month

(In each month 20 interesting questions on several subjects are included in this forum and the answers are given somewhere in the book. Readers can also send contributions to this column. Your comments are also welcome.)

**Television**

1. When was the first regularly operated television started ? 2. Who are considered as fathers of television?
3. Who is the first president to appear on Television? 4. When was the first color telecast begun ?
5. When did the cable television started?6. Who invented the remote control?
7.When was telephone invented ? 8. How many television sets are made every day?
9. How many television station were there by early 1940s? 10. How many networks were there in early 1950s?
11. Which company developed Vedio tape recorder ? 12. who is considered as the person invented video tape?
13. What made trans Atlantic transmission possible? 14. What is a High Definition T.V.?
15. What was the average screen size of the old black and white T.V. ?
16. How many people who watched' moon Landing ' in 1969? 17. Name the most popular sitcom in 1950s?
18. What was the oldest talk show? 19.Where is the museum of television and radio? 20. When was it opened?

(ANSWERS: P: 36)





• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
• Precious & Semi Precious Stones
• Ear Rings, Rings, Bangles,
• Bracelets, Pendants, etc.
• Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

# ది బోల్డ్ & ది బ్యూటీ

— సి. రామేశ్వర్




Illustration: Chidambaram

సాయంత్రం ఆరు గంటలు.

హైదరాబాద్ పట్టణం తన సంధ్య సమస్యల్ని ముగించుకుంది.

ఏ సినిమాకు వెళ్దామా అనుకుంటూ, తర్జన చేసి ఏదో ఒక హాలులోకి వెళ్ళి ఆసీనులయిన విద్యార్థులూ– ఏం తిందామా అనుకుంటూ, ఏదో ఒకటి ఆర్డరిచ్చి తింటున్నవారూ, ఏ పార్కులో షికార్లు చేద్దామా అని ఏదో ఒక పార్కు కెళ్ళి షికార్లకు పోతున్నవారూ

అలా రకరకాల సంధ్యాసమస్యలు ముడి నీడి ఒక కొలిక్కి చేరే సమయంలో–

తన జీవన సమస్యల చిక్కుముడులు ఎప్పటికీ ఊడని నిరాశగా, నిస్పృహగా సామ్యుడు సతమత మవుతున్నప్పుడు–

సిటీ మధ్యలో

కోఠీ సెంటర్లో

మోడరన్ గార్‌మెంట్స్ షాపులో–

ముప్పై సంవత్సరాల నారాయణకు ఎప్పటి నుంచో ఓ సమస్య పట్టుకు వేధిస్తోంది. నారాయణ షాపు యజమాని పది మంది అమ్మాయిలతో ఇద్దరు మేల్ గుమాస్తాలతో మూడు పూటలా ఆరు లాభాల్తో నడుపుతున్నాడు. ఏపూట చూసినా అన్ని ఖర్చులూ పోను వేయి రూపాయలతో ఇంటికి చేర్తాడు.

బంగారం బరువు మోయలేక కొంత బ్యాంకు లాకర్లలో వేసుకున్న భార్య–కాన్వెంట్‌లో ఏం చదువుతున్నాడో తెలీని కొడుకూ, ఖరీదయిన ఇల్లూ, ఓ కారూ, బ్రతుకంతా హుషారుగా ఉన్నా– సమస్య మాత్రం చావటం లేదు. అది పెరిగిన కొద్దీ మరింత జటిలం అవుతోంది.

నిప్పు బయట నుండి కాలుస్తుంది.

నారాయణ్ణి మాత్రం సమస్య లోపల నుండి కాలుస్తోంది. కన్యాశుల్కంలో గిరీశం అన్నట్టు "పాయిజన్‌లో ముంచిన పదునయిన డైమండ్ లాగి వదిలితే గుండెల్లో దిగబడి అదో రకంగా అయిపోతున్నట్టు" – ఆ సమస్య అలా రోజు రోజుకీ పెద్దదయిపోతుంది.

షాపులో పనిచేస్తున్న ఇరవయ్యేళ్ళ 'అరుణ' ఏకంగా ఆ సమస్యకు మూలమైకూర్చుంది.

అరుణ–

అందంగా ఉంటుంది. మనిషి అంత ఎత్తూ అంత పొట్టీ కాకుండా మధ్యస్థంగా ఉంటుంది. మరీ లావూ కాకుండా సన్నమూ కాకుండా ఉంటుంది. అంత తెలుపూ కాకుండా నలుపూ కాకుండా ఉంటుంది. ముక్కు ముఖానికి అందంగా వుండి కళ్ళు కలువ రేకుల్లా ఉంటాయి. పలు వరుస ముత్యాల్ని వరుసగా పేర్చినట్టు నవ్వితే నవరత్నాలన్నట్లు ఉంటాయి.

ఆడవాళ్ళ గురించి అందమయిన వర్ణన ఎక్కడెక్కడ తను ఇదివరలో చదివాడో అంతా ఈ అరుణ . అనే అమ్మడిలో ఉంది.

తను ఈ మధ్య "చిన్నిల్లూ–పెద్దిల్లూ" సినిమా చూశాడు. "శ్రీనివాస కల్యాణం" చూశాడు.

"సిరిగలవానికి చెల్లును–తరుణులు పదియారువేలు" శ్రీనాథుని పద్యం చదివాడు.

తనకు 'సిరి' ఉంది.

తరుణి మాత్రం ఒకటే ఉంది.

ఇంకో ఇల్లు ఎంచక్కా పోషించగల సత్తా ఉంది. అవకాశ వస్తే ఇంకో ఇల్లు నయినా నందికి తెలీకుండా అందంగా లాగగల అవకాశం ఉంది.

అయితే అరుణ అంగీకరించటం లేదు.

తను అలాంటిదాన్ని కాదు సార్ అంది. తల్లీ, తండ్రీ, చదువుకొనే తమ్ముడూ, అనిటిదయిన చెల్లీ ఉందనీ, తమ్ముణ్ణి చదివించాలనీ, అనిటి చెల్లికి ఆసరాగా ఉండాలనీ చెప్పింది.

అన్నీ తను చూసుకుంటానని చెప్పాడు.

అలా తను ఎప్పటికీ అంగీకరించనంది.

"మనసుపడి అడిగాను, కవీసం కోర్కైన యినా తీర్చు. అవసరాలకు సరిపడా అంతో ఇంతో ఇస్తుంటాను" అన్నాడతను. ఆమె అందుకూ అంగీకరించలేదు.

"తమరు పెద్దవారు. అలా అవసరాల విషవలయాల్లో చిక్కిన అమ్మాయిల మీద మనసు పడి, వారి జీవితాలకు మురికినీ, చీకాకుని అంటించడం అంత మంచిది కాదు" అంది.

అదిగో...అప్పటి నుంచే నారాయణకు సమస్య మొదలయింది. కన్ను మూసినా, తెరిచినా అతనికి అరుణ కనిపిస్తోంది.

చిన్న ఇంటికి రానంది.

పోనీ ఉన్న షాపులోనే కాస్తంత ఆలస్యంగా బయలుదేరి చాటుమాటు శృంగారమనే ఓటి చేసి అవసరాలకు సరిపడా మనీ పట్టుకెళ్ళ

మంటే అదే రకంగా, అసహ్యంగా చూసింది.

తను కోపగించి వెళ్ళిపోమంటే ఆమె వెళ్తుంది. కానీ ఆమె వెళ్ళకూడదు. అవ కాశం రాకపోదు. బలవంతంగా నయినా సరే ఆమెతో తను... తనతో ఆమె...

అరుణ అవసరాల్లో ఉంది. పేదరికంలో ఉంది.

తనకు తెలుసు

పేదరికం ఓ నిప్పు లాంటిదని, ఆమెను నిత్యం కాల్చివేస్తుందని ఆ నిప్పును ఆర్పేసే నీరు తన దగ్గరుంది. ఆ నీరు తనిస్తానం టున్నాడు. తను అదీ చెప్పి చూశాడు. ఆమె అంగీకరించలేదు.

"చూడండి సార్ నా పేదరికం నిప్పులాం టిదే! కాని మీ దగ్గరున్న 'నీరు' ఆ నిప్పునే కాదు ఆర్పేది. ముందుగా నిప్పు లాంటి నా పవిత్రతను ఆర్పుతుంది. ఈ సమాజంలో తలె త్తుకు తిరిగే ఓ మర్యాదనీ, ఓ డిగ్నిటీని ఆర్పుతుంది, దయచేసి అలాటి ప్రపోజల్ నా ముందుకు తేకండి సర్! నేను నమ్మిన బాటలో నన్ను పోనివ్వండి" అంది.

అక్కడ నుండే నారాయణ సమస్య మరింత జటిలమయింది. అరుణ తనకు కావాలి. ఒక్క గంట- లేదా అరగంట- లేదా అర గంటలో అరోవంతు- ఆమెను తను దగ్గరగా మరింత దగ్గరగా- ఆమెతో తను...తనతో ఆమె...

నారాయణలో ఇప్పుడు నిప్పులా సమస్య కాలటం మొదలయింది. ఆమెలో పేదరికం నిప్పు తనలో పరితాపం నిప్పు.

ఒకరికొకరు అలా క్షణకాలం దగ్గరయితే రెండు నిప్పులు తాత్కాలికంగా ఆరిపోతాయి. కానీ ఆమె ఆ క్షణకాలం కూడా రావటంలేదు.

ఈ నిప్పులిలాగే కొనసాగాలా?

ఆమెను కాల్చే నిప్పెంతంటే దేముడెరుగు. ఆమెను చూసిన మొదటి క్షణమే తనలో నిప్పు రాజుకుంది. అది నుండి నుండి మాటలకం దని వేడిగా మారి తనను దహిస్తోంది.

సరిగా అప్పుడే ....

ఆ హైదరాబాద్ నగరంలో-

కోటీ సెంటర్‌లో-

సాయంత్రం ఏడు గంటలకు ఓ నిప్పు మొద లయింది. ఆ నిప్పుకు బస్సులు తగలడు తున్నాయి. ఖరీదయిన షాపుల అద్దాలు పగిలి పోతున్నాయి. జనం కకావికలై, ఎవరికి వారు ఎటు పడితే అటు పరుగెడుతున్నారు.

ఆ విషయం నారాయణకి తెలిసింది. ఆ షాపులో అమ్మాలకీ తెలిసింది. అరుణకీ తెలి సింది.

క్షణాల్లో పోలీసులు మైకులో అరవటం మొదలెట్టారు.

"ఈ సాయంత్రం ఎనిమిది గంటల నుండి ఈ కోటీ సెంటర్ మొత్తం కర్ఫ్యూ విధించట మయింది. వెంటనే ఎవరికి వారు తమ తమ సురక్షిత స్థావరాలను చేరవలసిందిగా పోలీసు కమీషనర్‌గారి హెచ్చరిక-"

వాహనం వెళ్ళిపోయింది.

మరలా ఏదో కోలాహలం.

నారాయణ షాపులోని ఆడవాళ్ళంతా బయ టకొచ్చారు. అరుణా బయట కొచ్చింది.

ఏవో కొన్ని సిటీ బస్సులు వచ్చాయి.

అందరూ ఎక్కారు. అరుణ ఎక్కాల్సిన బస్సు రాలేదు. ఆమెలో టెన్షన్ ... అసలా బస్సు వస్తుందో .. తను చేరవలసిన గమ్యం మూడు గంట ప్రయాణం. సిటీ సబర్బన్ ... ఫ్రీక్వెన్సీ తక్కువ.

అయ్యో - ఇప్పుడెలా ... పోనీ అంచెలం చెలుగా ప్రయాణం చేస్తే - ఎస్. అలాగే చేయాలి. ముందుగా స్టేషన్‌కు చేరాలి. అక్కడ నుండీ తనుండే చోటుకు బస్సులనేకం వున్నాయి.

అరుణ నిర్ణయించుకుంది.

సరిగ్గా అప్పుడు-

మరో కోలాహలం - ఎవరో పరుగెత్తుతు న్నారు. మరెవరో వారి వెంట పరుగెడుతున్నారు. ఆమె చూస్తుండగానే - ఓ నియాన్ లైట్ క్రింద రెండు హత్యలు. మరి కాస్తముందు మరో హత్య.. వాలుగో హత్య ... అరుణకు కాళ్లు వణికాయి. ఆ బస్‌స్టాప్ దగ్గర ఎదురు చూసే జనం కూడా పారిపోయారు.

తను ఒక్కర్తే ...

వెనుక తను షాపు ... ఇంకా షట్టర్ మూయకుండా ఇది సిటీకి మామూలే అను కుంటూ నారాయణ గబగబా మనీ లెక్కిస్తూ ... క్యాష్ బాగులో సర్దుకుంటున్నాడు.

వాళ్ళు దగ్గరకొస్తున్నారు

అరుణ భయంగా వెనక్కి పరిగెత్తింది- తను వర్క్ చేసే షాపులోకి.

పరిస్థితి విషమించిన వంగతి నారాయణ కనిపెట్టాడు. అరుణలోనికి రాగానే షట్టర్ క్రిందకు లాగాడు ...

బయట అదే కోలాహలం!

"అరుణా ఈ రాత్రి మనం ఇక్కడ నుండి కదలడం కష్టం అవుతుంది"

అరుణ మాట్లాడ లేదు.

అతనికి రెండు దాహాలున్నాయని ఆమెకు తెలుసు! ఒకటి మంచినీళ్ల దాహం. మంచినీళ్లు తెచ్చిన మగువ మధువు దాహం.

ఇప్పుడు నారాయణే ఆమెకు మంచి నీళ్ళి చ్చాడు.

"... అరుణా! నీ దాహం తీర్చాను. నీవు నా దాహం తీర్చవా?"

అరుణ అతని వంక అసహ్యంగా చూసింది. లోపలికంటే తనకు బయటే భద్రత వుంటుం దేమో.

ఆమె వెళ్ళటానికి లేచింది.

బయట అంతా సద్దుమణిగిన వాతావరణం. క్షణాల్లో ఆ స్ట్రీట్ మొత్తం పోలీసుల మయ మయింది. వారి బూట్ల చప్పుడూ - మైకుల్లో హెచ్చరికలు మాత్రమే వినిపిస్తున్నాయి.

అప్పుడన్నాడు నారాయణ ....

"అరుణా ఇప్పుడు నీవు నా దాహం తీర్చక పోతే ... చాలా ప్రమాదంలో పడతావ్ .. మర్యాదగా లొంగిపో ... లేకుంటే ... నీవు అభ్యంతర పెట్టినా ... అనుభవిస్తాను"

"అదే జరిగితే బయటికెళ్ళి పోలీసు రిపోర్టి స్తాను"

"అసలు నిన్ను బయటకు పోనిస్తేగా ... చంపేస్తాను. షట్టర్ లాగి క్రిందకి దొర్లిస్తాను. 'మత కల్లోలాల హత్యల్లో' నీదీ ఒక పేరుగా పోలీసులు నమోదు చేసుకుంటారు. నిన్ను ఎవరు చంపింది తెలీదు"

ఆ మాటలంటూ అతడు ముందుకొస్తు న్నాడు.

అరుణ వణికి పోయింది. వీడు అన్నంత పని చేస్తాడు. ఆమె అటూ ఇటూ చూసింది. అక్కడే లూజ్ క్లాత్ కట్ చేసే ఓ కత్తెర!

వేగంగా కత్తెరందుకుంది.

అతని కంటే వేగంగా ముందుకురికింది. అతడు చేస్తానన్న పని ఆమె ముగించింది

షట్టర్ లాగి ... మెట్ల మీదుగా అతన్ని దొర్లించింది,

అక్కడ అలుముకున్న చీకటిలో

అతని షాపు ముందే అతడు శవంగా మారాడు.

స్టేషన్ కెళ్ళే చివరి బస్!

బ్రతుకు జీవుడా అనుకుంటూ ఎక్కింది. ఎర్ర చీరమీది రక్తం మరకలు ఎవరూ పట్టించు కోలేదు. మరు దినం డెత్‌రోల్‌లో నారాయణ శరం తన వంతు అంకెకు చేర్చింది.

"మత కల్లోలాల్లో ... కోటి సెంటర్లో పది మంది అమాయకులు దారుణ హత్యకు గుర య్యారు. ఆ ఏరియాతో బాటు మరి కొన్ని సెంటర్లలో కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూ విధిం చిన వివరాలిలా వున్నాయి". దాని క్రింద వరుసాగ్గా సెంటర్ల పేర్లు!

## హాస్యోక్తులు

* "రాయబార్లు గౌరవప్రదమైన వారు. వారు తమ దేశానికి మంచి చేసే నిమిత్తం ఇతర దేశాలకెళ్ళి అబద్ధాలు చెపుతుంటారు"

— ఓటెన్

* "'ప్రతీకారం' అంటే మనల్ని కరచిన కుక్కని తిరిగి మనం కర వటం"

— ఏ.ఓ. మల్లే

* "శ్మశానం చుట్టూ కంచె కట్టటం తెలివితక్కువ పనియని నా వుద్దేశం. ఎందుకంటే, బయ టివారు లోనికి పోవాలని ఎప్పుడూ అనుకోరు, లోనివారు బయటికె లాను రాలేరు"

— త్రిప్‌బేన్

* "నాకు రాసే సామర్థ్యం లేదని తెలుసుకునేందుకు పది హేను సంవత్సరాలు పట్టింది. అయితే ఎవరి వద్దా ఈ విషయం బయటపెట్టలేదు. ఎందుకంటే, అప్పటికే రచయితగా నాకు గొప్ప పేరు వచ్చేసి వుంది"

— బెంక్లీ

* "తిరిగి ఇచ్చే అలవాటు లేని వారికి పుస్తకాలు ఇవ్వకు. నా లైబ్రరీలో పుస్తకాలన్నీ నీలాంటి వారి వద్ద తెచ్చినవే"

— ఫ్రాన్స్

* "స్వాతంత్ర్యం గురించో, సత్యం గురించో ఉపన్యాసం ఇచ్చేందుకు వెళ్ళేప్పుడు నీకు ఇష్టమైన బట్టలు వేసుకెళ్ళకు"

— ఇబ్సన్

* "అందరూ నిద్రపోతున్నప్పుడు మాట్లాడేవాడు ప్రొఫెసర్"

— ఆడెన్

సేకరణ: వై. శరత్‌చంద్రశేఖర్,

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES


**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384


Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | **1** |
| **1943** | **Northwestern Mutual** | **1** |
| **1944** | **Northwestern Mutual** | **1** |
| **1945** | **Northwestern Mutual** | **1** |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | **1** |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | **1** |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | **1** |
| **1963** | **Northwestern Mutual** | **1** |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | **1** |
| **1971** | **Northwestern Mutual** | **1** |
| **1972** | **Northwestern Mutual** | **1** |
| **1973** | **Northwestern Mutual** | **1** |
| **1974** | **Northwestern Mutual** | **1** |
| **1975** | **Northwestern Mutual** | **1** |
| **1976** | **Northwestern Mutual** | **1** |
| **1977** | **Northwestern Mutual** | **1** |
| **1978** | **Northwestern Mutual** | **1** |
| **1979** | **Northwestern Mutual** | **1** |
| **1980** | **Northwestern Mutual** | **1** |
| **1981** | **Northwestern Mutual** | **1** |
| **1982** | **Northwestern Mutual** | **1** |
| **1983** | **Northwestern Mutual** | **1** |
| **1984** | **Northwestern Mutual** | **1** |
| **1985** | **Northwestern Mutual** | **1** |
| **1986** | **Northwestern Mutual** | **1** |
| **1987** | **Northwestern Mutual** | **1** |
| **1988** | **Northwestern Mutual** | **1** |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | **1** |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# హైదరాబాదు లేఖ – నవంబరు 1994

గుజరాతులోని సూరత్, మహారాష్ట్రలోని బొంబాయివంటి ప్రాంతాలలో ప్లేగువ్యాధి వ్యాపించి దేశప్రజలను భయభీతులను చేసింది. చాలా దేశాలు తమ విమానసర్వీసులను తాత్కాలికంగా రద్దుచేసి, తర్వాత పునరుద్ధించాయి. ఐతే మృతులసంఖ్య 200 దాటలేదు. దసరాల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో తుఫానువచ్చి విపరీతందా వర్షాలు కురిశాయి. ఆస్తినష్టం, ప్రాణనష్టం కూడా జరిగింది. డిసెంబరు 1,5 తేదీలలో రాష్ట్రప్రభుత్వానికై ఎన్నికలు జరుగబోతున్నాయి. డిసెంబరు 9వ తేదీ నూతన ముఖ్యమంత్రి పదవీస్వీకారం చేస్తారు. తెలుగుదేశం లెఫ్టుపార్టీలతో ఎన్నికల పొత్తుపెట్టుకుంది. ఈ ఎన్నికలలో కాంగ్రెసు ఓడిపోతే దేశరాజకీయాలపై ( ముఖ్యంగా పి.వి.పై) దీని ప్రభావం తీవ్రంగా వుంటుందనే వుద్దేశ్యంతో విజయానికై కాంగ్రెసు విశ్వప్రయత్నాలు చేస్తున్నది. రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మజ్జి తులసీదాస్ కన్నుమూశారు. తమిళనాడు ప్రముఖహాస్యనటుడు తంగవేలు స్వర్గస్థుడైనాడు. గాంధీజయంతినాడు హైదరాబాదులో మద్యనిషేధప్రచారం చేస్తున్న స్త్రీలపై పోలీసులు గాంధీబొమ్మ సాక్షిగా లాఠీచార్జీలు చేశారు. విజయవాడలో కూడా యిలాగే జరిగింది. విజయవాడలో విశ్వనాథ శతజయంతి ఉత్సవాలు చాలా ఘనంగా జరిగాయి. విద్యాశాఖామాత్యులు పి.వి.రంగారావు ప్రభృతులు అందులో పాల్గొని విశ్వనాథ సత్యనారాయణగారి రచనలను భారతీయభాషలన్నింటిలోకి అనువదించాలని సూచించారు. ముగింపు సమావేశంలో నేను 'విశ్వనాథ – భారతీయ సంస్కృతి' అనే అంశంపై మాట్లాడాను. మూడు బహిరంగసభలు మూడు సాహితీసదస్సులు, ముగ్గురు సాహితీవేత్తలకు సత్కారాలు జరిగాయి. తెలుగువిశ్వవిద్యాలయంవారు తిరుమల రామచంద్రగారికి యాభైవేలు నగదు బహుమతినిచ్చి విశిష్టసత్కారం చేయడం ముదావహం. నగరంలో శ్రీమతి రాజేశ్వరి సాయినాథ్ 'భజరే గోపాలం' అనే నృత్యనాటిక తన శిష్యబృందంతో ప్రదర్శించింది. శరన్నవరాత్రులు, పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు చాలా వైభవోపేతంగా జరిగాయి. తిరుపతిలో శ్రీ నారాయణ చినజియ్యరుస్వామివారు శాంతి యజ్ఞాన్ని చాలా పెద్దయెత్తున నిర్వహించారు. హైదరాబాదు దూరదర్శన్ దాదాపు 200 క్రొత్త టి.వి. సీరియల్స్ ప్రసారానికై అనుమతినిచ్చింది. ప్రస్తుతం 15 ఛానెల్స్‌లో టి.వి.ప్రసారాలు వస్తున్నాయి. అన్నట్లు మరో ఐదునెలల తరువాత ఇండియాలో సెల్యులర్ టెలిఫోను సౌకర్యం కల్పింపబడుతున్నది.

శ్రీ కె.వి.రమణాచారిగారు సాంస్కృతిక వ్యవహారాలశాఖ నూతన డైరెక్టరుగా (మళ్ళీ) నియుక్తులైనారు. కమాలుద్దీన్ అహమ్మద్ రాష్ట్ర కాంగ్రెసు నూతన అధ్యక్షపదవి చేబట్టారు. హైదరాబాదునగరం నిర్మింపబడి 400 సంవత్సరాలు అయిన సందర్భంగా ఒక ఉత్సవం నిర్వహించారు. నిజాం నవాబుల రాజప్రాసాదాలు టిక్కెట్టు కొని చూసే సౌకర్యం కల్పించారు. హాస్యనటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ పోలీసు ఉన్నతాధికారి ఆర్. ప్రభాకరరావు, తెలుగుదేశం నాయకుడు రఘుమారెడ్డి ఎన్నికలకు పదివారాలముందు కాంగ్రెసుపార్టీలో చేరారు. బెంగుళూరు దూరదర్శన్‌కేంద్రంనుండి ఉర్దూవార్తలు ప్రసారం చేయడాన్ని రాజకీయప్రయోజనంతో చేసినచర్యగా భావించి స్థానిక కన్నడరచయితల సంఘం వ్యతిరేకించారు. ఈ ఆంధోళనలో జరిగిన పోలీసుకాల్పులలో ఇరవైమంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. (అనాదిగా ఆంధోలనలలో అమాయకులే బలౌతారు. నాయకులెప్పుడూ సురక్షితమే!) ఇంత జరిగాక బెంగుళూరుటి.వి. ఉర్దూ వార్తాప్రసారాలు తాత్కాలికంగా మార్చింది.

హిరోషిమాలో జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో భారతీయజట్లు పాల్గొని ఓ మోస్తరు విజయాలు సాధించాయి. చైనా, జపాన్‌లు అగ్రశ్రేణిలో ఉండటం ఆశ్చర్యకరం! భారతీయవస్త్రాల ఎగుమతిపై అమెరికా పాక్షికంగా తన ఆంక్షలను తొలగించింది. ఉత్తరప్రదేశ్‌లో ప్రత్యేకరాష్ట్రం ఉత్తరఖండ్ కావాలనే ఆంధోళన శిఖరస్థాయికి చేరుకుంది. ఆ రాష్ట్రరాజకీయాలు త్వరలో పెద్దమలుపు తిరుగబోతున్నాయి. క్రిస్టమస్‌నాటికి అక్కడి మూలాయంసింగ్ ప్రభుత్వం పడిపోవచ్చునని రాజనీతిజ్ఞుల అంచనా. ఎన్.టి.రామారావుగారు తన రాజకీయ అస్తిత్వంకోసం 'ప్రజాగర్జన', ' ప్రజాగాండ్రింపు' సదస్సులను పెద్దయెత్తున నిర్వహించారు. రాష్ట్రంలో ఎనిమిదిసీట్లు మాత్రమే ఉన్న బి.జె.పి. ఈసారి మొత్తం 294 స్థానాలకు పోటీచేయడం ఒకవిశేషం. ఈ ఉత్తరం వ్రాస్తున్న సమయంలో ఒక రాజనీతిజ్ఞునితో మాట్లాడడం జరిగింది. ఆయన అంచనా ప్రకారం తెలుగుదేశం నూరు సీట్లు, కాంగ్రెసు 130 సీట్లు, ఇండిపెండెంట్లు ఇతర పార్టీలు కలిసి తక్కిన అరవైనాలుగు సీట్లు గెలుచుకుంటారని చెప్పాడు. చూద్దాం! ఈ జోస్యం ఎంతవరకు ఫలిస్తుందో!! వివరాలు మళ్ళీ..... అందాకా సెలవు.

– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి,
25 అక్టోబరు 1994.

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

BHAVATH SAI ENTERPRISES
30 Marigold Lane • Marlboro • NJ 07746
Phone/Fax (908) 308-1709

**For All Your Saree Needs**
Marriages/Occasions/Latest Designs
Kanjeevaram, Mysore, Kosa Silks,
Kalakshetra, Venkatagiri, Faturu, Etc.

**For Sumeet Asia Kitchen Machine**
110V, 3 Year Warranty
Grinder, Blender, Food Processor
A Must For Every Indian Kitchen
Idly, Dosa, Vada, Chutney & More

**For Tortilla Chef** 110V Chapathi Machine
Quick, Clean & Perfect Chapathis
Roti, Puri, Batura, Alu Paratha, Etc.
**Wholesale/Retail/Mail Orders Welcome**

# మెఱుపులు: ప్రభుత్వము

వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

అవి స్వాతంత్ర్య భారతదేశం పొలిమేరలలో చిందులు వేస్తున్న రోజులు. అప్పటికే ఆంధ్రా యూనివర్శిటీలో ఉపన్యాస కవిగా పనిచేయటం మొదలు పెట్టాను. నా తోడి మిత్రులతో తఱచుగా ఆర్థిక, రాజకీయ విషయాలను చర్చించుతూ ఉండేవాణ్ణి. ఎన్నో ఏండ్లుగా దైన్యంలో ఉన్న మన దౌర్భాగ్యుల కన్నింటికి బ్రిటిష్ వారే కారణం అన్న ఊహ చాలామంది ప్రజలలో పాతుకు పోయింది. ప్రభుత్వం కనుక మన చేతిలోకి వస్తే– అంటే భారతీయుల చేతికి– అన్ని కష్టాలు ఇట్టే తొలగి పోగలవన్న నమ్మకం, ఆశ బహుళంగా వ్యాపించి ఉంది. చాలామంది నిరక్షరాస్యులున్నారు; ఎందఱికో నివసించటానికి ఇళ్ళు లేవు; ప్రజల ఆరోగ్యం జీవన పరిమాణము తక్కువ మట్టములో ఉన్నాయి; నిరుద్యోగుల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉన్నది. వీటి అన్నింటికి మందు ఏమంటే, మా చర్చల తుదుని 'ప్రభుత్వం' అన్న సమాధానం పైకురుకుతూ ఉండేది. మాలో తెలివిగల ఒక గణిత శాస్త్ర విద్యార్థి 'ఇవన్నీ ఒక్క ప్రభుత్వమే చేయగలదు, చేయాలి.' అని వక్కాణించేవారు.

1949 లో నేను లండన్ స్కూల్ ఆఫ్ ఇకనామిక్సుకు వెళ్ళాను. మా ప్రొఫెసరు సర్ ఆర్నాల్డ్ ప్లాంటుతో మాట్లాడుతూ ఒక సందర్భంలో ఇలాంటి అభివృద్ధి సంబంధమైన సమస్యలను, అవి తీర్చటంలో ప్రభుత్వానికి గల బాధ్యతను గుఱించి చర్చ మొదలు పెట్టాను. ఆయన చిరునవ్వు నవ్వి 'ప్రభుత్వమంటే ఎవరు?' అన్నారు.

అది ఎంత నిగూఢమాన ప్రశ్నయో క్రమంగా నాకు అవగాహనం కావచ్చింది. మనం వ్యక్తగతంగా చేయలేనివి ప్రభుత్వం ఎలా చేయగలదు? ఒక ప్రధాన కారణం, మనకు ప్రతి ఒక్కరికి లేని అధికారం ప్రభుత్వానికి చట్ట సమ్మతంగా ఉంది. అందు వలన ఏ కార్యమైనా చేయ వలెనంటే ప్రభుత్వం నిశ్చయించి ఒనగూర్చ వచ్చును. ఉదాహరణకు, ప్రక్క పొలంలో నుయ్యి త్రవ్వించటం మనకు సాధ్యం కాదు, ప్రక్కవాడు అంగీకరిస్తే తప్ప. కాని అందులో పంటకాలువ కూడా త్రవ్వించటానికి వీలుంది, ప్రభుత్వం తలుచుకుంటే.

ఇలాటి పెద్ద పనులు చేయాలంటే ఎంతో పెట్టుబడి కావాలి. అదియే ఒక్క వ్యక్తి పెట్టలేక పోవచ్చును. వ్యక్తులు కొందఱు కలిసి కంపెనీగా చేరి ఆకార్యాలను నిర్వహించ వచ్చును గాని, అవి బాగా లాభదాయకంగా ఉంటేనే వారు చేస్తారు. లాభం ఎక్కువగా లేని కార్యక్రమాలలో వారు జోక్యం కల్గించుకొనరు. కలరా వగైరా యింజక్షనులు దొరికే వసతులను ఏర్పాటు చేయటం ఒక ఉదాహరణ. దేశ రక్షణకోసం కావలసిన ఉత్పత్తుల కోసం ఏర్పాట్లు చేయటం మఱొక ఉదాహరణ. అంతర్జాతీయ స్థాయిలో చూస్తే, మలేరియా మందుల మీద పరిశోధన పెద్ద పెద్ద కంపెనీలే తగ్గిస్తున్నాయి, ఎందుకంటే మలేరియా తగ్గుతున్నది, వారికి లాభాలు వచ్చేటంతగా ఆ మందులకు గిరాకీ ఉండదు అని. అలాంటి పరిశోధనకు ప్రోత్సాహమీయాలంటే ప్రైవేటు వ్యక్తులు కాక, ప్రభుత్వం పూనుకోవాలి.

ఇవన్నీ ప్రభుత్వం ఎలా చేయగల్గుతుంది అంటే, మనకు వ్యక్తిగతంగా లేని ధన సేకరణ శక్తి ప్రభుత్వానికి ఉన్నది. ఏటేట వున్న పన్నులు విధిస్తుంది; అవసరమైనప్పుడు భారీ యెత్తున ఋణాలు లేవనెత్తుతుంది; మఱీ తప్పని సరి అయితే ప్రైవేటు ఆస్తులను ఆక్రమణ చేసుకుంటుంది. ఏదో కొంత ధర చెల్లించియో, లేక అదీ చేయకుండానో, వెనుక బడ్డ దేశాలన్నింటిలోను ప్రభుత్వం అభివృద్ధి ప్రేరకమైన పెద్ద పెద్ద పరిశ్రమములను నెలకొల్పటం మనం గమనిస్తుతున్నాము కదా.

అయితే, మన మొదటి ప్రశ్న తిరిగి తల ఎత్తుతుంది. ప్రభుత్వమంటే ఎవరు అని? ఒక మాటలో సమాధానం, 'మనం' అని. ఏ కార్యం ప్రారంభించటంలోనైనా, తగిన వ్యయం నిర్ణయించటంలోనైనా, నిర్వహించటంలోనైనా, 'ప్రభుత్వం' పేరిట చేసేది ఎవరు? 'మనం' అంటే, మన మందఱము కలిసి ఏ విధమైన ప్రభుత్వాన్ని నెలకొల్పుతామో, దాని మీద ఆధారపడి వుంటుంది, ప్రభుత్వం ఏ పనులు ఎంత స్థాయిలో చేయగలదు, అన్నది.

అంటే, ప్రభుత్వం చేసే కార్యాలను నిర్ణయించటం కేవలం ప్రభుత్వం చేతిలో పెట్టుకొన్న అధికారం మాత్రమే కాదు. మనం ప్రభుత్వానికి 'అనుమతించే' అధికారం. ఈ అనుమతిని సూచించే విధానాలు మార్గాలు అనేకం ఉన్నాయి రాజ్యాంగ పూర్వకంగా. ఆ చట్టానికి అనుగుణంగా మనం నెలకొల్పే ప్రభుత్వ వర్గం మీద ఆధారపడి ఉంటుంది. మనం కావలెనని ఆశపడే పనులు ప్రభుత్వం సవ్యంగా చేస్తున్నదా లేదా, అన్నది. అందుకే లోక విదితమైన సామెత ఒకటున్నది. 'మనకు తగిన ప్రభుత్వం మనకు దక్కుతుంది.' ప్రభుత్వం చేతిలో పెట్టుకున్న వ్యక్తులను, పార్టీలను విమర్శించేవారు ఈ సూక్తిలో గల అంతరార్థం బాగా అవగాహన చేసికొనటం మంచిది.

ప్రభుత్వమంటే చివరికు 'మనమే' నన్న నిజం మఱొకమార్గంలో కూడ మనకు గోచరమవుతుంది. ప్రభుత్వం ఏపని అయినా చేయగలదా, ఎన్ని పనులైనా చేయగలదా, మేర లేనంత పరిమాణంలో చేయగలదా, అన్న ప్రశ్నలు పరిశీలించుదాం. ద్రవ్యం సేకరించగల శక్తి ఎంతవరకు తనకున్నదో అంతకు మించి ప్రభుత్వం కూడా ఏమి చేయలేదు. పన్నులు ఎంత వఱకు విధించ గలదో, ఋణాలు ఎంతగా సేకరించగలదో ఇవి చాల ప్రధానమైన అంశాలు. ప్రభుత్వం ఇది చేయాలి, అది చేయాలి అంటూ మ్రోగే 'మనం' తెలుసుకో వలసిందే మంటే, వాటి అన్నింటికి వలసిన ధనం 'మనం' సమర్పించ గలమా, వాటికి చేయవలసిన ఋణాలు 'మనం' భరించ గలమా అని. ఈ రోజులలో పరాయి దేశాలనుండి, ప్రపంచ బ్యాంకు నుండి అప్పులు ఎక్కువగా దొరుకుతున్నాయి, మనకేం ఎన్ని పనులైనా చేయగలదుగదా ప్రభుత్వం అ తేలిక ఊహను మనం లోనుకాకూడదదు. ఎందుకంటే 'ఱేపు' అవన్నీ 'మన' మీదనే దిగ జారతాయి. అవి చెల్లించటంలో మనం పరి పరి విధాల కష్టాలు భరించవలసి వస్తుంది. ఈ సందర్భంలో అర్థం చేసికొనవలసిన అంశం ఏ మంటే, ప్రభుత్వం ప్రతిది చేయగలదు అన్న భావానికి నిజమైన తాత్పర్యం 'మనం' అవన్నీ భరించగలము, అని. ఈ భావం ప్రజలందఱిలోన నెలకొంటేనే కాని, ప్రభుత్వం ఎంత వఱకు చేయగలదో, ఏ స్థాయిని మించి చేయలేదో మనం తెలుసుకో లేము. అలా తెలిసికొన నంత కాలం మనం ప్రభుత్వానికి వేఱు అయినట్లు, ప్రభుత్వం ప్రతిది చేయవలసి ఉండికూడ ఎందుకో చేయటం లేదు, అని తప్పు ఆలోచనలకు లోనవుతాము.

ప్రస్తుతం చాలా దేశాలలో చెలరేగుతున్న ఒక ఆర్థిక విషయం ఈ సందర్భంలో పరిశీలించుదాం. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటు రంగానికి మార్చటంలోను, నష్టాలకు లోనయిన వ్యాపార సంస్థలను మూసి వేయటంలోను, ఒక దారుణమైన ఫలితం కలుగుతున్నది, ముఖ్యంగా వెనక పడ్డ దేశాలలో ఎందఱో కార్మికులు నిరుద్యోగులవుతున్నారు. ఎందుకంటే, ఆ సంస్థలు లాభవంతంగా పని చేయవలనంటే ఇప్పుడు

# నా నెంబరు ఇంజనుకి కట్టేశారు

**వెంకటరావు పెంట, Mahwah, NJ**

ఇది కథ కాదు, కట్టు కథ అసలేకాదు. యథార్థంగా రాజమండ్రిలో జరిగిన సంఘటన.

అదిగో అది గోదావరి రైల్వే స్టేషను. 1941 సం. మే నెల, 29వ తేది. ఆనాడు మాకు 1941 మార్చిలో జరిగిన S.S.L.C. పరీక్ష ఫలితాలు తెలిసే రోజని ముందుగానే తెలిసింది. నాతో పాటు S.S. L.C. పరీక్షలకు హాజరయిన కొందరు సహచరుల (class-mates) తో కలిసి గోదావరి రైల్వే స్టేషనుకు వెళ్ళేము పరీక్షా ఫలితములకొరకు.

ఆ రోజులలో గోదావరి స్టేషనులోకూడా మద్రాసు–హౌరా మెయిల్సు ఆగేవి. వార్తా విశేషాలు, పరీక్షా ఫలితాలు ప్రకటించే దిన పత్రికలు మద్రాసు మెయిల్లో వస్తాయి.

మేము స్టేషను ప్లాటుఫారం మీదకు వెళ్ళే సరికి మద్రాసు మెయిలు అప్పుడే గోదావరి బ్రిడ్జిమీద సైటయింది. మేమంతా మా పరీక్ష ఫలితాలకొరకు చాలా ఆదుర్దాగా చూస్తున్నాము. ఇంతలో రైలు బ్రిడ్జి దాటి హోము సిగ్నలు కూడా దాటిపోయింది. గోదావరి స్టేషను ప్లాటు ఫారం ప్రవేశించింది. ఇంజను మీద ఎదురుగా W.B.5028 అనే నెంబరు ముందుగా దర్శనమయింది (W.B. = West Birmingham). అప్పట్లో రైల్వే ఇంజనులను కూడా ఇంగ్లండు నుండి దిగుమతి చేసుకొనే వాళ్ళము. చిత్తరంజన్ రైల్వే ఇంజనుల కర్మాగారం అప్పటికి తయారు కాలేదు.

నా సహచరులలో (class-mates)లో ఒకని, S.S.L.C. Public Examination Register Number కూడా ఆ మద్రాసు–హౌరా మెయిలు ఇంజను మీద ఉన్న 5028 నంబరేసుమా accidental గా. మేము ఆ ఇంజను మీద ఉన్న నంబరు చూచి ఆ నంబరుగల సహచరుని ఒరేయ్, ఇంజను మీదే నీ నెంబరు కనపిస్తూందిరా, నీవు చాలా అదృష్టవంతుడవు, అని మేము పేపరు చూచుటకు ముందుగానే అతగాడికి ఎడ్వాన్సు అభినందనలు తెలిపేశాము.

ఇంతలో మెయిలు గోదావరి స్టేషనులో ఆగింది. ఆ రోజులలో దిన వార్తా పత్రికల (daily newspapers) లో ముఖ్యమైనది గూడా మద్రాసుమెయిలు పేపరే. అన్ని దిన పత్రికలలోను మా రిజల్ట్సు ప్రకటించబడ్డాయి. దురదృష్ట వశాత్తు మా సహచరుని నెంబరు 5028 ఏ పేపరులోను కలబడలేదు. అతగాడి నెంబరు రైలు ఇంజను మీద మాత్రమే ఆ రోజున కనబడింది. మా సహచరులలో చాలామంది గూడ ఉత్తీర్ణులు కాలేదు. S.S.L.C. పరీక్షలో ఆ రోజుల్లో ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత పొందుట చాలా కష్టం. 1940వ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం పరీక్షా ఫలితాలు మొదటి లిస్టుకాక మరి వారం, పది రోజుల్లో supplemental list కూడా ప్రకటితమయ్యేది. ఈ లిస్టు లో వున్న వార్కి కొన్ని grace marks కలుపగా ఉత్తీర్ణులైన విద్యార్థులు. 1941 సం. నుండి ఇటువంటి supplemental list రద్దు పరచబడుటచే, ఈ 5028 గల సహచరునకు చివరకు నిరాశే మిగిలింది. మిగతా fail అయిన విద్యార్థులు ఏమి పట్టించుకో లేదు గాని, ఇతడు హెచ్చు శ్రద్ధగా చదువుచూ, క్లాసులో ప్రతి సబ్జెక్టులో Ist marks తెచ్చుకున్నవాళ్ళలో ఒకడవుటచే తన నెంబరు పేపర్‌లో కనబడక పోవడంతో, 'నా నెంబరు ఇంజనుకు కట్టేశారు...నా నెంరు ఇంజనుకు కట్టేశారు...' అని పదే పదేసార్లు పెద్దగా గొంతుతో రైల్వే స్టేషను అంతటా పరిగెత్తసాగాడు. మేమంతా వాడు ఏ గోదావరిలోనో, ఏ రైలుక్రిందో పడతాడని భయ కంపితులమయి, అతనిని మేము గట్టిగా పట్టుకొని, ఓదార్చి, ధైర్యం చేకూర్చి అతని ఇంటికి చేర్చాము.

# మెఱుపులు: ప్రభుత్వము (పూర్వపేజీనుండి)

న్నంతమంది పనివాండ్రు నియుక్తులై ఉండవనెనని అందరు కోరుతున్నారు. ప్రభుత్వాలు కూడా దరిదాపు అన్ని దేశాలలో అవి కల్పిస్తాము అని ఘోషిస్తున్నాయి. అయితే ఆ ఘోషలు సంపూర్ణంగా ఆచరణలో పెట్టగలవా? పెట్టక తప్పదని ' మనం' ప్రజలం ఆ క్రోశిస్తున్నాం, నిజమే. ఆ పథకాలకు, తుట్టతుదకు ఎంతో ధనం కావాలి. అంత ధనం ప్రభుత్వం దగ్గఱ ఉన్నదా? 'లేదు' అని సమాధానం చెప్పటానికి ఎక్కువ విచారణకు అవసరం లేదు. ప్రభుత్వానికి వలసినంతగా ఉపాధి కల్గించ కలిగింది, చివరకు 'మనమే', 'మనం' పన్నులెక్కువ ఈయాలి. వ్యాపార సంస్థలు 'ఉద్యోగ' విషయమైన పన్నులు ఏదో పేరున ఎక్కువగా చెల్లించాలి. అప్పుడు వారు అమ్మే వస్తువుల ధరలు పెరుగుతాయి అవి 'మనం' కొలుగోలుదారులుగా భరించాలి. నిరుద్యోగులు లాభం అంతగా వెంటనే పొందని వృత్తులలో స్వయం వ్యాపారాలుగా అయేందుకు కావలసిన పెట్టుబడి మొదలగు సహాయాలు ప్రభుత్వం లేదా బ్యాంకులు చేయాలి. ఇందలి కష్ట నష్టాలు చిట్ట చివరకు 'మనం' డిపాజిటర్లుగా భరించవలసి ఉంటుంది.

ఈ విధంగా బరువైన విధానాలన్నీ, కార్యాలన్నీ ప్రభుత్వం చేయాలి అని, అవి నిర్వహించని ప్రభుత్వం తన విద్యుక్త ధర్మాన్ని తప్పుతున్నదని, వాదించటం 'నాసికాగ్రం' మించని వివేకం అవుతుంది.

ఈ చర్చను ఒక్క చుఱుకైన మెఱుపుతో ముగిస్తాను. తను చేయగల పరిధిలో సరియైన కార్యక్రమాలను ప్రభుత్వం చేస్తున్నదా? ప్రభుత్వం చేత అలా చేయించగల సామర్థ్యం ఎవరికి ఉంది? తిరిగి 'మనకే'. మన వోటును ఎలా ఉపయోగించుతామో, దాని మీద ఆధారపడి ఉంటుంది, మన ప్రభుత్వం ఏవిధంగా ఏ కార్యాలు చేస్తున్నది.

వోట్లు ఎలా వేయబడతాయి, అన్న ప్రశ్నకు వివిధ దేశాలలో వివిధ రీతుల సమాధానాలు ఉంటాయి. అవి నా తలకు మించిన రహస్యాలు.

## మనో ప్రాశస్త్యం

ప॥ మనసే మల్లెలహారం
మనసే విశ్వవిహారం
మనసే ధ్యానం – మనసే గానం
మనసే మమతల మణిహారం....॥మనసే॥

చ॥ మనసే వసంతకోయిల గీతం
మనసే గ్రీష్మప్రతాప కిరీటం
మనసే వేదం – మనసే నాదం
మనసే మనిషికి సాక్ష్యం....॥మనసే॥

చ॥ మనసే వర్షాగమ సంగీతం
మనసే సుప్రభాత హిమపాతం
మనసే వేగం – మనసే రాగం
మనసే మనిషికి మాధుర్యం....॥మనసే॥


చ॥ మనసే శిష్ట పురోగమలాసం
మనసే దుష్టతిరోగమపాశం
మనసే సత్యం – మనసే నిత్యం
మనసే జీవన సత్కావ్యం....॥మనసే॥

– శేషం సుప్రసన్నాచార్యులు
*Husnabad, AP*

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**
**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# అందం

– జి.శ్రీదేవి

ఆ నగరంలో బాగా పలుకుబడి కలిగిన ధనికుల్లో రాజారావు ఒకడు. ఇంపోర్ట్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ బిజినెస్‌లో లక్షలు గడించాడు. లక్షలతో పాటు ఆ పలుకుబడీ వచ్చింది. అయినా ఇంట్లో సుఖంగా వుండలేకపోతున్నాడు. అందుకు కారణం అతని భార్యే. అతను అంత అందగాడు కాదు, ఆమె చాలా అందగత్తె. ఆ గర్వం ఆమె కుండబట్టే అతను ఇంట్లో సుఖంగా వుండలేకపోతున్నాడు.

ఆ రోజు–

రాజారావు ఆఫీసులో వుండగా–

అతని టేబుల్ మీదున్న వివిధ రంగుల టెలిఫోన్లలో తెల్ల రంగుది మ్రోగింది. శాంతికి చిహ్నంగా తెలుపురంగు టెలిఫోన్ ఇంటికి కేటాయించాడతను.

రిసీవర్ ఎత్తి తన సహజమైన తగ్గు స్వరంతో "ఏమిటి వనజా?" అనడిగాడు.

"టిక్కెట్టు దొరికిందా?"

ఆమె ఢిల్లీ వెళ్తోంది అఖిల భారత మహిళా సమాఖ్య మీటింగులకు.

"ఇందాకే ఫోన్ చేసి చెప్పానుగా– సాయంత్రం ఫ్లయిట్‌లో దొరకలేదని! సెక్రటరీ ఆ ప్రయత్నం మీదే వున్నాడు. కనీసం రాత్రి ఫ్లయిట్‌లోనైనా సంపాదిద్దామని–"

"మీ సెక్రటరీ వల్ల అవుతుందో లేదో తెలుసుకుందామని ఫోన్ చేశాను."

"మీకు అసలు చేతనవుతుందా?" అనే హేళన స్ఫురించింది ఆమె మాటల్లో.

"ఏమో, ట్రై చేస్తున్నాడు. దొరకగానే ఫోన్ చేస్తాను. సరేనా?"

"సరే– చూద్దాం"

* * *

మళ్ళీ తెల్లఫోన్ మ్రోగింది. రాజారావు రిసీవర్ ఎత్తాడు.

"చూడండి– ఇప్పుడు టైం మూడు గంటలైంది. అంటే మూడు గంటల్నుంచీ మీ సెక్రటరీ ట్రై చేస్తూనే వున్నాడన్నమాట! దొరికిందా టిక్కెట్టు– కనీసం నైట్ ఫ్లయిట్‌లో నైనా?"

టిక్కెట్టు దొరికితే తనే ఫోన్ చేసి చెప్పేవాడు. ఈ లోపల ఎందుకింత తొందరపడుతోంది అని విసుగొచ్చింది రాజారావుకు.

"అరగంట క్రితం చెప్పాడు కష్టంగా వుందని. ఢిల్లీలో అపోజిషన్ పార్టీల వాళ్ళ మీటింగేదో వుందట– అందుకని ట్రావెల్ ఏజెన్సీల వాళ్ళెవరూ హెల్ప్ చేయలేకపోతున్నారట. వనజా! నీ మీటింగ్ ఎల్లుండి కదా– పోనీ రేపెళ్ళకూడదూ?"

"ఒకరోజు ముందుగా వెళ్లదలుచుకున్నాను. ఈసారి మా సమాఖ్య ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ముందుగా వెళ్తే కొందరు మెంబర్లను కలుసుకోవచ్చు. నన్ను సపోర్టు చెయ్యమని అడగొచ్చు. అదంతా మీ కెందుకులెండి– నా పాట్లు నేను పడతాను. ఇంతకూ– టిక్కెట్టు తెప్పించగలరా లేరా? – లేక– నేనే ట్రై చేసుకునేదా?"

"నువ్వా?!"

"ఏం– నాకు చేతకాదనా అంత ఆశ్చర్యపోతున్నారు?"

"అహా– ఏం లేదు. ఎప్పుడూ ఇటువంటి పనులు నువ్వు చేసుకోలేదు కదాని–"

"ఏం చేస్తాను మరి– మీకు చేతకానప్పుడు! నేనే–"

"వనజా– నీకు తెలుసు నా కెంత పలుకుబడి వుందో ఈ వూళ్ళో. నాకే దొరకనప్పుడు– నువ్వు"

"అదా మీ అనుమానం! అయితే వినండి. నాకు వ్యక్తిత్వం వుంది, పలుకుబడీ వుంది. కేవలం మిసెస్ రాజారావు గానే కాదు– ఇతరత్రా సంఘంలో నాకు ఓ స్థానం, ప్రత్యేకత–"

రాజారావుకి కోపం వచ్చింది విసుగుతోపాటు. "ఓ.కే. నో ఆర్గ్యుమెంట్స్ ప్లీజ్! నువ్వు ట్రై చెయ్యి– చూద్దాం– అంతగా రెండూ వస్తే ఒకటి కేన్సిల్ చేసుకోవచ్చు" అనేసి ఫోన్ పెట్టేశాడు.

* * *

వనజాక్షి కౌంటర్ దగ్గరకెళ్ళింది.

కూలింగ్ గ్లాసెస్ తీస్తూ, "గుడ్‌మార్నింగ్ సార్" అంది.

కౌంటర్ వెనుకనున్న ఓ బట్టతలాయన తలెత్తి చూశాడు. ఏభై ఏళ్ళుంటాయి ఆయనకు. లావుగా వున్నాడు.

"ఎస్– ప్లీజ్?" అడిగాడాయన కళ్ళింత చేసుకుని చూస్తూ.

తన వేనిటీ బాగ్‌ను కౌంటర్ మీద పెట్టి చిన్నగా నవ్వాక మాట్లాడసాగింది వనజాక్షి...

* * *

తెల్ల ఫోన్ మ్రోగగానే రాజారావు రిసీవర్ అందుకున్నాడు.

"మీ సెక్రటరీ ఏమంటున్నాడు?" వెక్కిరింత మాటల్లో కొట్టొచ్చినట్లుంది.

రాజారావుకి చాలా కోపం వచ్చింది.

"ఏమీ అనడం లేదు. ఏం?"

"పాపం– ఇంక ట్రై చెయ్యవద్దని చెప్పండి. మీరూ శ్రమ పడకండి. టిక్కెట్టు కోసం–" అంటూ వికటంగా నవ్వింది.

"టిక్కెట్టు దొరికిందా?"

"ఎందుకంతాశ్చర్యం? మిసెస్ రాజారావుగా కాదు. మిసెస్ వనజాక్షి పేరుమీదే దొరికింది. రాత్రే నా ప్రయాణం–"

"లంచం ఎంతిచ్చావు?"

"ఆ ఖర్మ నాకేం పట్టలేదు."

"మరి– ఎట్లా–"

"మామూలుగానే కౌంటర్ ఆఫీసర్‌తో మాట్లాడాను. టిక్కెట్టు తెచ్చుకొన్నాను. ఏం– మీరు చేయలేని పని నేను చేసేస్తే అసూయగా వుందా?"

"డోంట్ బి సిల్లీ! ఓ.కే. గుడ్‌లక్" ఫోన్ పెట్టేశాడు రాజారావు ఎర్రబడిన మొహంతో.

ఇది జరిగిన పదేళ్ళకు–

వనజాక్షి బొంబాయి వెళ్ళాల్సిన పనొచ్చింది.

రిజర్వేషన్ కౌంటర్ దగ్గరకెళ్ళింది.

కూలింగ్ గ్లాసెస్ తీస్తూ, "గుడ్ మార్నింగ్" అంది.

కౌంటర్ వెనుకనున్న యువకుడు తలెత్తి చూశాడు. పాతికేళ్ళుంటాయి అతనికి. స్మార్ట్‌గా వున్నాడు.

"యస్– మేడమ్?" అడిగాడతను కళ్ళు చిట్లించి చూస్తూ.

తన వేనిటీ బాగ్‌ను కౌంటర్ మీద పెట్టి, చిన్నగా నవ్వాక మాట్లాడసాగింది వనజాక్షి.

"నేను అర్జెంటుగా బొంబాయి వెళ్ళాలి. మా విమెన్స్ వెల్‌ఫేర్ ఫెడరేషన్ మీటింగులున్నాయి. ఒక టిక్కెట్టు కావాలి ఈవినింగ్ ఫ్లయిట్‌కు–"

అతను చిన్నగా నవ్వి, భుజాలెగరేసి "సారీ మేడమ్! ఐ కెనాట్ హెల్ప్. అన్నీ బుక్కైపోయాయి" అన్నాడు.

"ఎలాగైనా చూడండి– ఒక్క టిక్కెట్టు– ప్లీజ్" వనజాక్షి అతని మొహంలోకే చూస్తూ అడిగింది.

అతను మరోసారి భుజాలెగరేశాడు. "సారీ– నైట్ ఫ్లయిట్ కూడా ఖాళీలు లేవు. పైగా– రిజర్వేషన్లు ఏవీ కేన్సిల్ అయ్యే బాపతు కూడా కావు. పోనీ వెయిటింగ్ లిస్టులోనైనా ట్రై చేద్దామంటే!"

వనజాక్షి మరో అయిదు నిముషాలపాటు అక్కడే వుంది బ్రతిమాలుతూ. చివరకు అతను విసుగ్గా "సారీ" అనేసి మరో ప్రక్కకు తిరిగాడు.

ఆమె దిగులుగా వెనుదిరిగింది. ఇల్లు చేరుకున్నాక–

అద్దం ముందు కూర్చుంది. మరోసారి మేకప్ చేసుకొని కనీసం క్లబ్‌కైనా వెళ్దామని, అద్దంలో చూసుకుంది తనను.

చాలాసేపు చూసుకుంది తనను తానే పరీక్షగా, క్లబ్బు విషయమే మరచిపోయి.

* * *

ఆ రోజు నుంచీ రాజారావు ఇంట్లో కూడా సుఖంగా వుండగలుగుతున్నాడు.

# గలగలా గోదారి

శ్రీరమణ

## మామ్మగారంటే మామ్మగారండీ

"ఎవరదీ వాగన్నేనా. ఏరా మరీ వల్లపూసవై పోయావు. అలా పెరట్లోకి రారా" అన్నారు మామ్మ గారు.

"ఎందుకండీ శానా పనుందండీ. ఆకుమళ్ళు పెరువుకెళ్ళాల" అన్నాడు వాగన్న పెరటివైపు వస్తూనే.

"ఏడిశావులే. సుబ్బరాజడిగితే మామ్మగారు పిలిచారని చెప్పు. అదిగో ఆ గుండిగలో నీళ్ళు ఆ అరటి మొక్కలకి, ఆ రామబాణాల మొక్కకి, ఆ నిమ్మ చెట్టుకి పోసి, మళ్ళీ దాన్నిండా నీళ్ళు తోడు."

"అయ్యబాబోయ్ పనుందండీ."

"చెప్పిన పని చెయ్యరా సచ్చినాడ. మినపరొట్టె పెడతాను" అన్నారు మామ్మగారు, వంటిట్లోకి వెడుతూ.

"ఏటోనండీ రొట్టెట్టడానికీ, నీళ్ళు తోడ్డానికీ సంబంధవేటండీ"

"తిన్నది అరగొద్దురా గాడిదా."

"ఏటోనండీ" అంటూ చిటికెలో ఆ పని పూర్తి చేసి, అరిటాకుకోసి, నూతి పళ్ళెంమీద కూచున్నాడు వాగన్న.

అర్ధాకంత మినపరొట్టె, అందుకు తగ్గ ఆవకాయ, బెల్లంముక్క ఆ ఆకులో వేసారు మామ్మగారు. వాడు దాన్ని పరిపూర్ణంగా ఆరగించాడు మామ్మగారి తిట్ల రూపంలో వున్న దీవెనలను ఆప్యాయంగా నంజుకుంటూ.

మామ్మగారి దినచర్యలో అదొక భాగం. ఒకరికి పెట్టకుండా తినలేదు ఆవిడ. ఎంత కమ్మగా పెట్టేవారో అంత కమ్మగానూ తిట్టేవారావిడ. ఆవిడ తిట్లను ఆ వూరంతా దీవెనలుగానే భావించేది. ఆవిడ చేతివంట రుచి చూడని ప్రాణి ఆ వూళ్ళో లేదన్నది పచ్చి నిజంరా అబ్బాయ్.

"మామ్మగారేం చేసేవారూ" అంటే, ఆవిడేం చెయ్యాలిరా. తనకున్నది నలుగురికీ కమ్మగా వండి పెడుతూ, ఆ వూరంతటికీ కన్నతల్లిలా వుండడమే ఆవిడ చెయ్యగలిగింది. బొడ్డూడని పసివెధవ దగ్గర్నుంచి, బొద్దుదాకా నడుం వంగిపోయిన ప్రాణి వరకూ ఆవిడ మామ్మగారే. ఆవిడ పేరేమిటో ఆ వూరు మర్చిపోయిందిరా. ఆవిడ్ని మటుకు మామ్మ గారిగానే గుర్తుంచుకుంది, గౌరవించింది. లంకంత ఇల్లు, పెద్దలు మిగిల్చిన మడిచెక్క, ఆవిడ జీవనానికి ఢోకాలేకుండా జేసాయి. కొడుకు పట్నంలో ఉద్యోగం చేస్తున్నాడు. "అక్కడొక్కర్తివి ఎందుకమ్మా" అంటే, "ఎనిమిదో ఏట ఈ గడ్డ మీద కాలెట్టాను. అయిదు పుష్కరాలు గడిచిపోయాయి. ఈ చెరువులో నీళ్ళనీ, గుళ్ళో రామలింగణ్ణీ వదిలి రాలేనురా. అన్నిటి కన్నా నేను వచ్చేస్తే ఈ వూరంతా తల్లిలేని పిల్లలయి పోతార్రా అబ్బాయ్. వచ్చి చూసిపోతూ వుంటాలే. అంతేకాని, ఆ రొదలో వుండలేనురా" అనేవార్రా ఆవిడ.

ఆ వూరు ఆవిడ వూపిరి. ఆ వూరు ఆవిడ జీవితం. ఆ వూరే ఆవిడకి కాలక్షేపం. పురుడొచ్చినా, పెళ్ళి పేరంటమైనా, పరామర్శించాలన్నా మామ్మ గారు వుండాల్సిందే. మంచీ సెబ్బరా చెప్పాల్సిందే. ఏ కార్యానికైనా సరే, ఏ కూర వండాలో, ఏ పిండి వంట చెయ్యాలో, ఎంతెంత చెయ్యాలో మామ్మగారే చెప్పాలి. పెళ్ళికూతురికి చెయ్యవలసిన అలంకరణ దగ్గర్నుంచి, శోభనం గది తీర్చిదిద్దాల్సిన తీరు వరకు మామ్మగారు వుండాల్సిందే. ఆవిడెక్కడుంటే అక్కడే సందడి. ఒక విషయమూ, ఒక కబురా ఆవిడ దగ్గరుంటే కాలం ఎలా గడిచేదో తెలిసేది కాదురా. ఎంత ధాటిగా తిట్టేవారో, అంత కమ్మగానూ ఫక్కుమని నవ్వేవారురా. కడుపునిండా ఎలా పెట్టేవారో, అంత ఇదిగానూ నోటినిండా పలకరించే వారురా అబ్బాయ్.



ఆవూరు, ఏ అరదేశి పరదేశి వచ్చినా మామ్మ గారింట విస్తరి వేసి, ఆ ఆదరణను గుండెనిండుగా అనుభవించి, ఆ అనుభూతిని తరువాతి తరం వారికి పదిలంగా అందించేవారురా

"మ్మామ్మగారండీ ఆకలేత్తాందండీ" అని ఎవరైనా అడగడం ఆలశ్యం. ఆ అడిగినవాడు ఎవరన్నది ఆవిడకు అప్రస్తుతం. వాడి కులంతోగానీ, వాడి హోదాతో గానీ, గుణగణాలతో గానీ, సమయాసమ యాలతో కానీ, ఆవిడకి నిమిత్తం లేదు. వాడు అన్నార్తుడు అదొక్కటే ఆవిడకి తెలిసిన విషయం."

"పిచ్చినాయన ఆకలేస్తోందిరా. అలా కూచో. అరగంటలో పెడతాను. అంధాకా ఈ మజ్జిగ దాహం పుచ్చుకో" అంటూ శేరు ప్రయాణంలో వున్న కంచుగ్లాసుతో గ్లాసుడు మజ్జిగా ఇచ్చేవారు. ఆ మజ్జిగెలా వుండేదనీ, చిక్కగా నవనీతంలా వుండేది. ఆ మజ్జిగని పుచ్చుకుని, ఆ రుచిని సదరు వ్యక్తి ఆసాంతం అనుభవించేలోగా భోజనం తయారయ్యేది.

వండడానికి సరుకులింట్లో వున్నాయా లేదా అన్నది ఆవిడకి పట్టేది కాదు. ఇంట్లో వుంటే, ఆ వున్నది వండి పెట్టేవారు. లేకపోతే ఆ క్షణంలో ఆవిడకెవరిమీద అనుగ్రహం కలిగితే వారింటికి వెళ్ళేవారు. "ఒరేయ్ ఆకలంటూ వచ్చాడురా పిచ్చి సన్యాసి" అనేవారు. అని, తిన్నగా వంటగదిలోకి వెళ్ళి కావలసిన సరంజామా తీసుకుని, పెరటి గుమ్మం నుంచి వంటింట్లోకి ప్రవేశించి, ఆ వస్తువులతో కమ్మగా వండిపెట్టి ఆ వచ్చిన శాస్త్రి ఆకలి తీర్చి పంపేవారు. ఆవిడ్రా మామ్మగారంటే.

పెద్దింటివాళ్ళు కూడా మామ్మగార్నడిగి కూర తెమ్మనమనో, పులుసు పట్టమ్మనో పురమాయించేవారు. ఆవిడ ఇంటి తలుపులు ఎప్పుడూ తెరుచుకునే వుండేవిరా. సింహద్వారం దగ్గర తలపెట్టుకుని పడుకునే వారావిడ. తలుపులు వేసే అవసరం ఎప్పుడూ కలగలేదావిడకి. ఆవిడ పడుకుని వున్నా, కూచుని వున్నా, పనిచేసుకుంటువున్నా చుట్టూ ఆడపిల్లలు, అమ్మలక్కలు గుమిగూడి వుండేవారు. ఆ ఇల్లు ఎప్పుడూ నిర్మానుష్యంగా వుండేది కాదురా. అలా గుమిగూడిన వాళ్ళందరూ ముగ్గులు నేర్చుకుంటూనో, అల్లికలల్లుతూనో, అప్పడాలు వత్తుతూనో, పిళ్ళు విసురుకుంటూనో వుండేవారు. ఏ పని చేస్తున్నా అందరూ ఏదో ఒక పాట పాడాల్సిందే. సీతా కళ్యాణమో, సీతమ్మ సమర్తో, గొల్లసుద్దులో, రాసక్రీడలో, అంపకాల పాటలో ఒకటేమిటి అలా సాగిపోతూ వుండాల్సిందే. ఏడాదికోసారి, ఓ నెల రోజులుండడం కోసమని కొడుకు దగ్గరకెళ్ళేవారు మామ్మగారు. ఆ నెల రోజులూ, ఆ వూరంతటికీ నీరసం ఆవహించి వుండేది. "మామ్మగారండీ వచ్చేయండీ. కావాలంటే అబ్బాయిగోర్ని కూడా వచ్చేయ్యమనండీ" అంటూ వుత్తరాల మీద వుత్తరాలు వచ్చేవి. ఆవిడ్ని ఆపడం ఆ కొడుక్కి బ్రహ్మప్రళయమయ్యేదిరా అబ్బాయ్.

ఓ సారేమయిందుకున్నావ్. ఎవడో దూరపుచుట్టం. కర్మిష్ఠి, నిత్యాగ్నిహోత్రుడు. ఏదో పనిమీద వున్న వూరు విడిచి వెళ్ళవలసివచ్చింది. అరపూటలో వచ్చేస్తాననుకున్న వ్యక్తి, మూడు రోజులుండిపోవలసి వచ్చింది. వెళ్ళినచోట తగిన వసతి లేకపోవడంవల్ల విస్తరి వెయ్యడం కుదరలేదు. ఆవురావురుమంటూ ఇంటిదారి పట్టాడు. మామ్మగారి వూరు చేరేసరికి అపరాహ్ణం సమీపించసాగింది. మూడు రోజుల్నించి జీవుడు శోషించి వున్న కారణంగా అడుగు తీసి అడుగు వెయ్యడం కష్టమే అయ్యింది. ఆ సమయంలో మామ్మగారు గుర్తుకు రావడం జరిగిందిరా. ఎకాఎకిన లేని సత్తువ తెచ్చుకుని మామ్మగారి గుమ్మం చేరాడు.

"ఏవిరా అబ్బాయ్ అలా వున్నావు" అనడిగారు మామ్మగారు.

"మామ్మ మూడు రోజులయింది జీవుడు కడగట్టి. కాస్త ప్రాణం పొయ్యి తల్లీ" అన్నాడు.

"పిచ్చి సన్యాసీ. అలా చెరువు కెళ్ళి, ఆ మూడు మునకలూ వేసి, ఆ రామలింగడినెత్తిమీద కాసిని నీళ్ళు జల్లి రారా అబ్బాయ్. కొదవ నేజూసుకుంటాలే" అన్నార్రా మామ్మగారు.

ఆ జీవుడటు వెళ్ళగానే, ఇటు వంట ప్రయత్నంలో పడ్డారావిడ. ఏమంత బ్రహ్మాండమైన వంటనీ, ఒక్క మనిషికాయె. అలా అడ్డెడు బియ్యం వార్చి, పెడపొయ్యి మీద తవ్వెడు కందిపప్పు వుడుకుతూ వుండగా, వీసెడు వంకాయలకు అల్లం, పచ్చిమిర్చి జోడించి కూర వుడకేసి, పెద్దరాచ్చిప్పడు పులుసు ఆనపకాయ ముక్కలు, చిలకడ దుంపలతో మేళవించి కిందకి దింపారు. అటకెక్కి ఎండావకాయ రెండు పూర్తికాయలు వూటతో సహా తీసి వుంచి, పెద్ద రాజుగారింటికి మనిషిని తరిమి పెద్ద సత్తప్పాలాడు మీగడ పెరుగు, భేషైన నెయ్యి ఒక శేరు సిద్ధం చేసారు. ఆ ఆధరవులన్నీ ఆ మనషదు ఆరగించి, కడిగిన పళ్ళెంలా అరిటాకు వదిలేసాడు. ఆ పిదప రెండత్తాలు అమృతపాణి అరటిపళ్ళు పంటికిందకి వేసుకున్నాడు.

"పిచ్చి సన్యాసి, ఆకలి తీరిందిరా" అనడిగిన మామ్మగారితో "చాలు మామ్మా. ఎక్కువైతే నడవడం కష్టం" అన్నాడురా ఆ జీవుడు తృప్తిగా.

"ఏం తిన్నావు రా. పిట్ట తిండీ నువ్వూను. అయినా, ఏ వంత నడకరా పట్టుమని పదికోసులు కూడా లేదాయె. అలానడుం వాల్చు. రెండు మినపరొట్లు వేసి పెడతాము. కళ తప్పి వున్నావు. కాస్త త్రాణొస్తుంది" అంటూ అప్పటికప్పుడు శేరు మినపప్పు నానబోసి, రొట్లు కాల్చి, అందులోకి తేనె పాకం, ఆవకాయ పిండి వేసి పెట్టారు.

అదిరా మామ్మగారి ఆదరణ.

అలా ఎన్నని చెప్పనురా విశేషాలు. ఆవిడ చేతి భోజనం చేసాక, పూచిక పుల్లలా వున్న వాళ్ళైనా మదించిన పోట్లగిత్తలా చిక్కబట్టాల్సిందే. ఆ వూరంతా ఒక పెద్ద విస్తరయితే, ఆ విస్తరినిండా వండి పెట్టగలిగే అన్నపూర్ణమ్మ తల్లిరా ఆవిడ. ఆవిడకి తెలిసి, ఆ చుట్టప్రక్కలెవరూ ఆకలికి బాధపడలేదు. కలిగిన వాడూ, కలగని వాడూ కూడా ఆవిడ ఆదరణను ఒకలానే అనుభవించారురా.

అటువంటి మామ్మగారు కూడా కాలానికి లొంగక తప్పలేదురా అబ్బాయ్. ఆ స్వర్గంలో దేవతల్ని కూడా మామ్మగారి పులుసు తాలూకు గుభాళింపు చవులూరేలా చేసిందేమో.

ఆ పన్నెండు రోజులు వూరు వూరంతా మైల పట్టిందిరా. "మామ్మగారండీ మా కాకలేత్తే అన్నమెవరెడతారండీ" అనే ఏడుపు తప్ప మరో శబ్దం వినిపించలేదురా అబ్బాయ్.

పన్నెండో రోజున జరిగిన సంతర్పణ, ఆఫర్కా చరిత్రలో మరుపురాని ఘట్టంరా అబ్బాయ్. వారా వీరా అని కాక, వూరంతా ఒక్కటై మామ్మగారికి సంతృప్తి కలిగేలా ఆరగించిందిరా. ఏ రోడ్డుమీద చూసినా పరచిన విస్తళ్ళే, వాటిముందు భక్తిగా, దుఃఖాన్ని అణిచిపెట్టుకుని ఆ తల్లి ప్రసాదాన్ని స్వీకరిస్తున్న పిల్లరేరా. పాటి మీద మనుషులే కాదు, పరమ ఛాందసులే కాదు, పెద్దరాజుగారే కాదు, ఏ ఒక్కడూ కూడా మామ్మగారి ప్రసాదాన్ని తినకుండా వుండలేదురా తండ్రీ. ఆ వూరి వాళ్ళే కాదురా. ఆ వూరుమీంచి ఆ రోజు వెళ్ళిన ఏ జీవీ కూడా మామ్మగారి ప్రసాదం అందుకోకుండానె వెళ్ళ లేదురా అబ్బాయ్.

**ఆ మామ్మగారు పోయారు. ఆ ఆదరణా పోయిందిరా. కాలంరా అబ్బాయ్... కాలం......**

## జీవనది

– నందిని సిధారెడ్డి

సాయంత్రం  
తన బంగారు రెక్కలారుస్తూ  
మా కిటికీ సలాకల పక్కన వేలాడుతున్న  
వీధి లైటు మీద వాలింది

హఠాత్తుగా ఒక నది  
రెండు భుజాల మీద రెండు తోటల్ని  
మోసుకొని  
మా యింటి తలుపు తట్టింది  
నది కదా  
నన్ను చూసీ చూడగానే  
ప్రవాహ హాసంతో పలకరించి  
అరణ్య హృదయంతో ఆలింగనం చేసుకుంది

జల స్పర్శతో  
ప్రాణం లేచి వచ్చి  
నా మేను పులకాంకిత పృథ్వి అవుతుంటే  
నది – నా ఎదురుగా ఆసీనమైంది  
నవ్వుతూ ఆసీనమైన నది  
ఒక తోట గేటు తెరిచి  
రంగు రంగుల పకుల్నీ  
పాడవాటి తరువుల్నీ పరిచయం చేసింది

మిన్నకుండి పోయానేమో...  
మిన్నంటే కొమ్మలూపి  
రకరకాల పూలన్నీ  
నా టీపాయ్ మీద పరిచి ఏరుకొమ్మంది  
ఏ పువ్వుని ఏరుకోనూ?  
అన్ని పువ్వులూ అందంగా, ఆకర్షణగానే వున్నాయి  
ధరించటానికి ధైర్యమేదీ?

నా భయ సంకోచాలు  
నేనధిరోహించలేని పర్వత శిఖరాలు  
ఏది ముట్టుకుంటే ఏమవుతుందో...  
నది నన్ను చూసి నర్మంగా నవ్వింది  
రాలిపోయిన పక్షి ఈకల్నీ  
వాడిపోయిన పూల రేకుల్నీ  
ఏకరువు పెట్టి  
నది గంభీర ఝర్ఝర జలదమైంది  
తడిమి చూసుకునే సరికి నా ఒళ్ళంతా తడిసి  
పోయి వుంది

విత్తు పై పొర పగిలినట్లు  
నేను సొంతం రెండుగా పగిలిపోయాను  
తరుణాంకుర హస్తంతో  
పూలను దోసిట్లోకి తీసుకున్నాను  
అంతే!  
నది అంతర్ధానమైంది

## CALL INDIA NOW !0.59¢/MINUTE TO ANY NUMBER

**0.59¢/MINUTE (WEEKENDS) 0.59¢/MINUTE**

- Do you call India mostly weekends ?
- Do you pay more than $125.00 more or less/month on India calls ?
- Are you paying more than 0.59¢/Minute to India ?

Hai! No Need to change your current carrier!
Hai! No telephone required and 6 second billing

>>>>>>>>If the answer is **YES !** <<<<<<<

This is the right time for you to call us and learn how you can save money on India calls with our **SURESAVER** Pre paid calling card. For More details,

PLEASE CALL: **Srinivas Polavarapu at : 201-882-9083**

## MEDICAL COLLEGE SEATS

### ADMISSIONS ARE OPEN !!!!!

Admissions are open for the 6 (SIX) year BS/MD program in KHATMANDU/NEPAL

(BS/MD DEGREE WILL BE AWARDED BY KHATMANDU UNIVERSITY, NEPAL on successful completion of the program.)

**ACADEMIC CRITERIA:** In India : 10+2(Intermediate) In USA : High School

Please call : **Srinivas Polavarapu at : 201-882-9083**

## OWN YOUR OWN BUSINESS

**If you have the interest in business and money to invest, at the same time when you don't have the time to look after or experience to run, our expertise will help you manage your business. Please give us a call to find out more details about lines available with us and about our "CONTRACT CAPITAL MANAGEMENT SERVICES". If you are not ready to invest, you can give us dollars againest our Indian Rupees or Properties in India.**

**Estd.1988**


**PACIFIC CONTRACTS, INC.**

Manufacturers, Importers/Exporters, Wholesale Distributors
434 Ridgedale Ave #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

నెలనెలా నాటక పథకం క్రింద మన తెలుగు కళా సమితి ఇరవై ఒక్క నెలల పాటు (మొదటి ప్రదర్శనకు మన ట్రస్టీ శ్రీనివాస రావు గారు విరాళమిచ్చారు) వంశీ వారు మొదట త్యాగరాయగాన సభలో, ఇప్పుడు రవీంద్రభారతిలోనూ నిర్వహిస్తున్న నాటకాలకు నెలకు 2000 రూపాయల విరాళాలివ్వడం మీకు విదితమే. ఈ ప్రణాళికను ఎన్నో సంవత్సరాలపాటు కొనసాగించాలన్న అభిప్రాయం కూడా ఉన్నట్లు మీకు విదితమే. అయితే మీ సహాయసహకారాలు, విరాళాలు కావాలి. అలాగే ఒక్క హైదరాబాదులోనే కాకుండా మిగతా నగరాలలో కూడా వీటిని ఏర్పాటు చేయవచ్చును. మీరు ఏ ప్రదేశాలలో ఈ పథకాన్ని కావలెననుకుంటే అక్కడ ఏర్పాటుచేయడానికి, తె.క. స. మరియు వంశీ సిద్ధమే. పౌరాణిక నాటకాలను కూడా ఏర్పాటుచేయవచ్చును. తెలుగు కళలను పోషించడం మన సమితి ప్రధానోద్దేశ్యం.

## Monthly Dramas

| | | |
|---|---|---|
| Feb. 28, 1993 | Valayam | Social |
| Mar. 28, 1993 | Tea kappulo Thuphanu | Social |
| Apr. 28, 1993 | Kamayanam | Social |
| May 30, 1993 | Sreekrishna Tulaabhaaram | Mythological |
| Jun 27, 1993 | Dongala Bandi` | Social |
| Jul 25, 1993 | Trivarnapathaakam | Social |
| Aug 29, 1993 | Sakkubai | Mythological |
| Sep 26, 1993 | Dyva Saasanam | Social |
| Oct 31,1993 | Narthanasaala | Mythological |
| Nov 28, 1993 | Sandhya Chaaya | Social |
| Dec 26, 1993 | Natanaalayam | Social |
| Jan 24, 1994 | Srikrishna Raayabharam | Mythological |
| Feb 25, 1994 | Srinivasa Kalyanam | Mythological |
| Mar 18, 1994 | Sri Ramaanjaneya Yuddham | Mythological |
| Apr 27, 1994 | Srikrishna Raayabhaaram | Mythological |
| May 8, 1994 | Comedy Skits by TV Artistes | Social |
| Jun 26, 1994 | Aswatthaama Hathaha | Social |
| Jul 17, 1994 | Padukaa Pattaabhishekam | Mythological |
| Aug 28, 1994 | Geethopadesam | Mythological |
| Sept 21, 1994 | Karna,Harischandra, Mayasabha Mythological Skits | |




ఇలాగే వంశీ థియేటర్స్ ఇంటర్నేషనల్, ఉషా కిడాంబి ఫౌండేషన్, న్యూజెర్సీ, శాంతి ఫౌండేషన్, చికాగో కలిసి నిర్వర్తిస్తున్న శాస్త్రీయ సంగీత కచ్చేరీలు, పారితోషికం నెలకు 2000 రూపాయలు.

| | | |
|---|---|---|
| Sept 1, 1993 | Hyderabad Sisters | Vocal |
| Oct 9, 1993 | Malathi Padmanaabha Rao | Vocal |
| Nov 9, 1993 | Hyderabad Brothers | Vocal |
| Dec 25, 1993 | Siva Prasad | Whistle |
| Jan 31, 1994 | Kalluri Muralikrishna | Vocal |
| Feb 8, 1994 | Prema Ramamurthy | Vocal |
| Jun 11, 1994 | KBK Mohana Raju & Party | Vocal |
| Aug 13, 1994 | Venumadhav | Vocal |
| Sep 14, 1994 | C. Kampleswara Rao | Vocal |

పైవిధంగా నాటకాలను, సంగీత కార్యక్రమాలకు ప్రోత్సహించండి. దాతలు ఏదైనా ఒకనెల కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయవచ్చును. తమ విరాళాలను తెలుగు కళా సమితి ద్వారానో లేక వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ పేర, 2-1-527 5, నల్లకుంట, హైదరాబాదు - 500 044 కు పంపవచ్చును.

ఏమోయ్ ఆనందం, నువ్వెప్పుడూ నవ్వుతూ కనిపిస్తావ్ - నిన్ను చూడటమే సంతోషంగా ఉంటుంది.

'అంతేనండి - పుట్టినవాడు తనపేరు సార్థకం చేసుకుంటే, జన్మధన్యమవుతుందని ఆ మధ్య ఒక పత్రికలో చదివానండి.'

—కె ఉమామహేశ్వరరావు, గెడ్డలుప్పి

Reddy Marriage Bureau

MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY

CALL NOW (908)7555123

WHY ?

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123

# హర విలాసము

నాట్యశాస్త్రార్థ సంపన్నం,
హరవిలాసం అద్భుతమ్
కూచిపూడీ ప్రసార్యేతం,
దృశ్యకావ్యం మహత్తరమ్

శ్రీ పప్పు వేణుగోపాలరావు,
నృత్యాక్షరి, *26 Aug, 1994 - Pittsburgh*

గుత్తునా ముత్యాల సరమున
హర విలాసపు మధురగాథను
కూచిపూడీ నృత్యనాటిక
చూచితిని మొన్నన్

చూచితిని డెటరాయిట్[1]ందున
చూచితిని కలమజూ[2]లోనూ
చూచెదను మా నగరమందున
పెద ఉతకపాడున్[3]

------ • ------ • ------

ప్రజాపతి యగు దక్షుడొక్కడు
ప్రజాహితమగు యాగమొక్కటి
చేయబూనెను, పిలువనంపెను,
సురుల, భూసురులన్

కలహముల లోకకళ్యాణము
చేయు నారద సురమునీంద్రుడు
దక్షు గర్వము మాపుజేయగ
యోచనను జేసెన్

దేవతానీకమును, మునులను,
నర్తకుల, భూసురోత్తములను
పిలిచె దక్షుడు; అల్లు, కూతుని,
పిలువలేదకటా!

అల్లుడగు ఆ మహాదేవుని
భార్య దాక్షాయణి; మహాసతి,
పుట్టినింటికి పోవనెంచెను,
తల్లి జూచుటకై

శివుడు భార్యను నివారించెను,
పిలువకుండగ పోవరాదనె,

1 *Detroit, Michigan* - *10 Sep '94*
2 *Kalamazoo, Michigan* -*11 Sep '94*
3 *Washington, DC* - *18 Nov '94*

వినదు; పుట్టింటిపై ప్రేమను,
సతి పయనమయ్యెన్

దక్షుడామెను ఆదరించక
మహాదేవుని తూలనాడెను
ఒక్క క్షణమట నుండనొల్లక
సతి చితిని సమసెన్

శివుడు సతి మృతి విని తపించెను
ప్రళయతాండవ నృత్యమాడెను
అవని కదులగ, నభము మెఱయగ,
జంతుసంతతి బెదరిపోవగ,
దిక్కులన్నీ పిక్కటిల్లగ,
సృష్టి అంతమునాన్

శివుడు తాండవ నృత్యమాడెను
జటాజూటపు శిఖ పెకల్చెను
వీరభద్రుని సృష్టి చేసెను
దక్షు శిక్షించన్

సతి వియోగపు అతి మనోవ్యథ
తా భరింపగలేక నభవుడు
హిమాచలముల మహాతపమున
మగ్నుడై మెలగెన్

హిమాచలపతి కూతురై సతి
పార్వతీ నామమున బరగుచు
బాలయై అతిలోక సుందరి,
హేలగా నుండెన్

పార్వతీ పరమేశ్వరుల సం
యోగ ఫలమున తారకా సం
హార మగునని తలచి ఇంద్రుడు
మన్మథుని పంపెన్

తపము చేసెడి శివునిపై పా
ర్వతికి ప్రేముడి అంకురించెను
అహర్నిశలును అతని చెంతను
సేవ తా జరపున్

మన్మథుని కుసుమాస్త్రములచే
తపోభంగము చెంది శివు డా
గ్రహించెను; వానిని దహించెను,
ఫాలనేత్రాగ్నిన్

ఆమె ప్రేమ ప్రగాఢతను తా
పరీక్షింపగ శివుడు వటువై
గేలి చేసెను; పార్వతీ సతి
మనము చెదురదుగా!

శివుడు నిజరూపమున ఎదుటను
నిలువ పార్వతి సంతసించెను,
సిగ్గుపడె, నచ్చెరువు పడెనిక
నిలువకయె పోయెన్

పార్వతీ పరిణయమ్మునకై
సకల జనములు సంతసంబున
నేల నూడ్చిరి, నీళ్లు జల్లిరి,
పసుపు దంచిరి, ముగ్గులేసిరి,
వాకిళుల తోరణాల్ గట్టిరి
నగర వీధులలో

పార్వతిని పెళ్ళికూతురుగా
అలంకరణము లెన్ని చేసిరి!
నగలు తొడగిరి, పునుగు పూసిరి,
పట్టు బట్టలు కట్టబెట్టిరి
ఇష్టసఖులంతన్

పార్వతిని పెళ్ళికూతురుగా
కాళులకు పారాణితోనూ
చేతులకు గోరంటరంగూ
నుదుట తిలకము, ఎదను పులకలు
అమ్మ జూడవలెన్

కొత్త పెళ్ళి కుమార్తెవలె ఆ
నిత్య ముత్తయిదువ కనంబడె
సర్వమంగళ, జగజ్జనని, త్రి
భువనసుందరిగా!

దేవతానీకములు, మునులును,
నర్తకులు, భూసురోత్తములును,
ప్రమథగణములు ప్రశంసించిరి
పెళ్ళి పెద్దలుగా

------ • ------ • ------

పిల్లలమఱ్ఱి శివరామకృష్ణ, మేరీలాండ్


## Send Flowers to Hyderabad in India

**Do you want to express your Love, Well wishes, etc., to your dear ones in Hyderabad?**

**We are glad to offer this service starting at just $19.99. You can send Flower bouquets, Cakes, Fruit baskets, etc through us.**

**The Service Include:**

* **Delivery of fresh flowers bouquet, etc to your dear ones on date specified by you.**
* **Discount rates for occasions like New Year, Deewali, Dushera, etc .....**
* **100% customer satisfaction guarenteed. Complete refund if you are not satisfied.**

**How To Order:**

* **To place an order, please call us at (317)453-3872. If no answer, leave a message.**
* **Make sure that your order reaches us atleast 4 days in advance.**
* **Payment is in the form of personal checks made out to "Mahesh Bagade".**
* **If you have access to email, you can send queries to "bz340@po.cwru.edu".**

**Our Address:**

* **Heart To Heart Services :: 420, Rainbow Circle :: Kokomo, IN 46902 :: (317)453-3872**

## సాహిత్యమూ, సంగీతమూ

కూచిపూడి అకాడమీ వారి నృత్య నాటికలు దృశ్యకావ్యాలుగా రాణించటానికి, సత్యంగారి కోరియోగ్రఫీ, సంగీతరావుగారి సంగీతమూ, భుజంగ రాయశర్మగారి సాహిత్యమూ ముఖ్య కారణాలు. "*హృదయవాది శర్మగారు పలుకందిస్తే, నాట్యవేది సత్యంగారు గలగల పద మంజీరాలు కదిలిస్తే, సార్థక నాములు సంగీతరావుగారి వీణ ఝుమ్మని నినదిస్తే - రంగస్థలంమీద అది ఒక దృశ్యస్వర్గం*" అని ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారన్నారు[1].

శర్మగారు అకాడమీకని చాలా నాటికలు[2] రాసారు. ఈ నాటికలలో పాటలు ఒక ప్రత్యేకమైన స్థానాన్ని ఆక్రమించుకుంటాయి. ప్రస్తుతం ఈ దేశంలో వీరు ప్రదర్శిస్తున్న మూడు నృత్యనాటికలలో, నాకు బాగా నచ్చినవి, హృదయాన్ని హత్తుకుపోయేవి రెండు పాటలు: హరవిలాసంలోని తరుణసఖీ, ప్రణయశిఖీ[3], రామాయణం లోని ఎవరే ఓ యమ్మా, అన్న పాటలు. మాష్టరుగారి అనుమతితో, ఆ రెండో పాట ఇక్కడ ఉదాహరిస్తున్నాను. సీతాదేవి తన చెల్లెళ్ళతో కలిసి ఒక సన్నివేశంలో పాడిన పాట ఇది. పట్టు చీర మీద జరీలాగా, ఈ పాటలోని ఇమేజరీని చూడండి!

బేహాగ్ రాగము

ఎంత వెన్నెల ఈ రేయి,
ఏమి చేసుకుందమే
ఇంత హాయి గుండెలెటు భరించునే
గాలి నా ఒడలెల్ల తనదిగా నిమురునే
వింత గిలిగింతగా, సుఖముగా,...

ఆనందభైరవి రాగము

ఎవరే, ఆర వేసేరమ్మా,
ఏటి ఇసుకపై వెండి చీరలూ
ఎవరే, ఓరగ విసిరేరమ్మా,
ఏటి అలలపై వెలుగుల వలలూ

ఎవరే ఓ యమ్మా, ఎవరే ఓ యమ్మా,
వెన్నెల్లో, వెన్నెల్లో,... ।ఎవరే।

ఎవరే, అల్లన చల్లేరమ్మా,
ఊరువాడలా వజ్రాలధూళీ
ఎవరే, చల్లగ వీచేరమ్మా,
ఇళ్ళ బయళ్ళ తెల్లని గాలీ ।ఎవరే।

ఎవరే, వింతగ వేసేరమ్మా
ఇళ్ళకు మంచి ముత్యాల వెల్లా
ఎవరే, కుమ్మరించేరమ్మా
ఇలపై గుమ్మ పాలవెల్లువా ।ఎవరే।

ఎవరే, విసురుగ కురిసేరమ్మా
ఎడతెరిపి లేని కర్పూర వానా
చినుకు చినుకుగా, తుంపరగా,
జల్లు జల్లుగా, కుండపోతగా ।ఎవరే।

"*శ్రీ యస్వీ బలమైన ప్రతిభతో, ఉపజ్ఞతో రచనచేసి స్థిరంగా నిలబడగలిగిన యశస్విగాని, డప్పులతో, మెప్పుల చప్పుళ్ళతో ఎగసి కనబడే ప్రసిద్ధులు కారు.*" - *ఇ. హ. శాస్త్రి కూచిపూడి నృత్యరూపకములు, 1986*

సంగీతరావుగారి గురించి చెప్పగల సామర్థ్యం నాకు లేదు. ఒక త్యాగరాజ కృతిలో, సంగీతజ్ఞానము, భక్తి వినా, సన్మార్గత కలదే, అని ఉంటుంది. అంటే అవిలేకపోతే దుర్మార్గుడని కదా! భక్తి ఉందో లేదో పెరుమాళ్ళకెరుక. ఆ మొదటిది నాలో పూజ్యం. కనక, ఆయన గురించి నేను చెప్పటమా?

ఈ మధ్య ఈ కార్యక్రమాలు చూస్తున్నప్పుడు ప్రోగ్రాములు అయిపోయినాక, స్టేజి మీదకెళ్ళి వీలున్నవాళ్ళతో మాట్లాడుతున్న సందర్భంలో చొరవ చేసుకుని సంగీత రావుగారితోనూ మాట్లాడాను. ఆ అల్ప పరిచయంలో, ఆయన చెప్పిన రెండు మాటలు మనవి చేస్తాను.

"అనుభూతితో కూడిన పాటలకు జనరల్‌గా హిందూస్తానీ రాగాలూ, ధర్మాన్ని నిర్దేశించే, శాసించే పాటలకు కర్ణాటక రాగాలూ ఎక్కువగా వాడతాను. హరవిలాసంలోని తరుణసఖీ, అన్న పాటను బిలాస్‌ఖానీ తోడిలో కూర్చాను." తన తండ్రి తాన్‌సేన్ మరణించగా, బిలాస్‌ఖాన్ తన విలాపాన్ని ఈ ప్రత్యేకమైన తోడి రాగంలో ఆలపించాడట! అందుకని దీన్ని బిలాస్‌ఖానీ తోడి అంటారు.

సంగీతరావుగారూ, ఇలాగే, ఇంతకుముందెక్కడో పిక్కిన మాట. తాన్‌సేన్ కూడా తోడి రాగాలాపనలో ప్రసిద్ధుడు కదా! ఆయన తోడికి, మియాఁ కీ తోడీ అని పేరుంది కదా!

------ • ------ • ------

పిల్లలమఱ్ఱి శివరామకృష్ణ, మేరీలాండ్

1 కూచిపూడి నృత్యరూపకములు, స్వధర్మ స్వారాజ్య సంఘము, 1986
2 కృష్ణపారిజాతము, శకుంతల, చండాలిక, రుక్మిణీకళ్యాణము, హరవిలాసము, రామాయణము, మేనకా విశ్వామిత్ర, శ్రీనివాస కళ్యాణము. ఇంకా కొన్ని ఉండవచ్చును.
3 పాటలో ఒక చరణం మచ్చుకు:
నా తోడువు, నా నీడవు,
నాలో నిండిన దానవు,
నా ఊర్పువు, నా ఊహవు,
నాలో మండెడి దానవు

# Senior Citizens Council Formed

EDISON, New Jersey: Mayor George A. Spadoro and the Edison Township Division of Senior Citizen Services have announced the formation of the Indo-American Council of Senior Citizens of Edison, a news release from the senior citizens division said last week.

The release also noted that the new organization is the result of a cooperative effort of Purushottam Karra of Edison and David C. Sheehan, Supervisor of the Division of Senior Citizens Services.

"The Indo-American community in Edison has made great contributions to the rich and diverse heritage of the municipality. The formation of Indo-American Council of Senior Citizens of Edison is further evidence of our cooperative efforts and of the civic commitment of the elders to their community," Spadoro said.

The mission of the division is to provide a comprehensive program of educational, recreational, cultural, and health services to the senior citizens in the municipality.

According to Sheehan the council for senior citizens "will be of invaluable assistance to the division in addressing the needs and challenges facing the elderly."

President of the council Purushottam Karra said that an inaugural meeting of the council will be held September 16 at the Chowpatty Restaurant in Oak Tree Road at 2:00 p.m. He also said that dignitaries from the community and from government have been invited to attend the first formal meeting of the new group.

For further information call P. Karra at (908) 548-4095 or the Division of Senior Citizen Services at (908) 248-7345.

# Kuchipudi - Siddhendra Yogi to Vempati Chinna Satyam

By
KALPALATHIKA
(A disciple of Dr. Vempati Chinna Satyam, now on a tour of U.S.A)

Dance is one of the primeval languages in the world. It is one the earliest breakthroughs in the art of communication for even before man invented language, he used gestures to communicate his thoughts and needs. There are two very distinct, clear and parallel streams of dance since time immemorial. They are dance which was performed in the temples and dance which was performed in the royal courts and palaces. The artists belonging to the first category go by the name of Devadasis, while those belonging to the latter were popularly called the Rajanarthakis. Though both these forms received patronage and encouragement, unfortunately, they were also subject to feudalistic abuse. This in course of time led to the degeneration of values and a degradation of the repertoire.

It was at this time, around the fourteenth century AD, Siddhendra Yogi propagated the Kuchipudi style of dance in the Divi Taluk of Krishna District in Andhra Pradesh. Until then, Kuchipudi was performed by a group of dancers depicting mythological episodes in a rustic style. They performed mostly in the temples of South India and were known as the Kuchipudi Bhagavathulu. Dance was their only source of living. Siddhendra Yogi brought Kuchipudi into a definite format and authored the famous dance play Bhamakalapam, which features Satybhama, the most captivating heroine of Kuchipudi who has the qualities of all the eight kinds of heroines or the Ashtavidhanayikas as described in the Natya Shastra. Siddhendra limited his training exclusively to the male Brahmin inhabitants of the Kuchipudi village. The women were not initiated into the training for a number of reasons. As the Kuchipudi Bhagavathulu led a nomadic style of life, it was not possible for a women to be part of the troupe. For instance, a family of dancers were to perform a dance drama. the brother portrays the hero and the sister, the heroine. The amorous scenes in the play would not have come out with quite the same effect as it would if they were played by unrelated persons. Consisting only of dance dramas, the female characters were also played by men.

It is said that as the four Vedas were inaccessible to the lower caste, shudras, Natya Veda as the Panchama Veda was created and is open to one and all, irrespective of caste and creed. One of the oldest available treatise on dance is Bharatha Muni's Natya Shastra, dating back to the third century BC Though there is evidence of earlier writers on dance, Bharatha's Natya Shastra is the only book which serves as guide and council to all the classical dance styles of India. Every single movement of the eyes, eyebrows, lips, hands, legs etc. has been explained in detail by Bharatha.

Though the basics for all the classical dance forms are the same, there are certain characteristics which give each its individual character and flavor. Kuchipudi has certain conspicuous features which sets it apart from the other styles. One of the foremost and prominent characteristic features is its dance drama style. It originally consisted solely of dance dramas, propagating the Madhura Bhakthi and even the social values and norms. It was exclusively male-oriented too. Only the male Brahmans practiced and performed as explained earlier. One outstanding personality who is acclaimed the world over for his vivid portrayal of Satyabhama is Vempati Venkata Narayana Shastry. Yet another distinctive feature is the Patra Pravesa Daruvu, self-introduction of a character on stage. The artist introduces himself, extols his virtues and talents. Lekha, or the letter writing is also a very distinct feature. Here the heroine pours out her pangs of separation and intense love she has for her beloved in a letter. Dance with the feet settled on the rim of brass plate and weaving intricate rhythmic patterns belongs to Kuchipudi.

Till the 1930's, this sacred tradition was handed down from father to son and was religiously and scrupulously followed. There was a need for a revival and renewal in this ancient and valuable tradition. It was provided by Vedantam Lakshmi Narayana Shastry, an authority in this priceless art, who introduced women to this art form and gave it the much needed impetus. He is also behind the emergence of Kuchipudi as a solo style. He added more vividity to this divine art causing it to dazzle and outshine when it stood in comparison with his kindred styles. His student Dr. Vempati Chinna Satyam, propagated and popularized this contemporary change. He not only followed his Guru's footsteps but added more luster to it. He brought Kuchipudi completely within the boundaries of Natya Shastra and gave it a more refined and classical finish. Dr. Vempati Chinna Satyam has broadened its scope, widened its horizons, heightened its glory and enriched its repertoire. Thus he gave it a wholly new appearance. He introduced a wide range of Kowthams, Jayadeva's Ashtapadis, Kshetrayya's Padams, Sabapati's Jawalis, compositions of Leelasukha, Adi Sankara, Kalidasa etc. His experiments and innovations in choreography have opened many doors. His subtle way of expression using symbolic settings and refined movements in dance has won worldwide acclaim. Gone were the days when men portrayed even the female roles. Vempati's ballets show a complete cycle of tradition with women not only performing but also adorning male roles. Credit goes to Dr. Vempati for the international recognition and respect Kuchipudi enjoys today.

Notable contributions made to this pristine art form by other luminaries are large and wide. Vempati Venkata Narayana Shastry is an exquisite jewel adorning the crown of Kuchipudi. Chinta Adi Narayana, Chinta Radha Krishna Murthy, Tadepalli Perayya Shastry, Vedantam Chalapathi, Vedantam Raghavayya, Vedantam Satyanarayana Sarma, Radha and Raja Reddy, Sobha Naidu and Bala are a few of the countless gems who sparkle and add to the dazzle of Kuchipudi.

Some in the art field are of the opinion that by introducing new concepts and changes, Kuchipudi has been deprived of pristine purity. But change is inherent and requisite in all fields, more so in art. Art is a flowing river. It is a perennial stream with fresh water flowing continuously. It should not be regarded as a stagnant pool of water which may seem fresh today, but if preserved and kept in tact, stinks in course of time ,

Old customs giveth place to new order
lest one good custom should corrupt the world.

## MATRIMONIALS...NOVEMBER 1994

**F94086701:** Parents invite correspondence for their daughter 5'5", 24 yrs, MD doiing residency in NY, US raised, very fair, beautiful from Telugu Brahmin, tall, 24-30 yrs, nonsomoker, with bio-data and returnable photo or contact 513-984-6572.

**M94084801:** Correspondence invitef for Arya Vysya, 29, 5'10", Ph.D. Electrical Engineer from educated Telugu girls. No bars (802) 879-4154 .

**M94084901:** Andhra Brahmin Medical Graduate, working as Army Medical Officer in India, 27 yrs, 5'5", invites alliance from a graduate brahmin girl, 20-25 yrs, US Cit. Contact (601) 992-0484(CST) after 6 PM.

**M94105002:** Andhra Vaidiki Brahmin Engr.,39yrs, 5'5" at USA seeks non-Harithasa fair, good looking, postgraduate brahmin girls, Green Card/Student/Working. Pl.w.r.t Seetha Devi, 10-3-294/1,Humayun Nagar, Hyderabad - 500 028,A.P

******************************

Address for Correspondence: 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

******************************

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to continue the ad for three times in a batch a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request the members not to insert on behalf of not-immediate family. Please request them to become members.**

******************************

**Coding: 1st ltr. M or F. Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No. of times appeared.**

******************************

## కొండవాగు ఏమన్నది ?

కొండవాగు ఏమన్నది
గుండెసాచి పొమ్మన్నది
మడమలు పగిలినగానీ
నడక ఆపవద్దన్నది.

చెట్లు ప్రతిఘటిస్తున్నా
శిలలు ఉరిమిచూస్తున్నా
నురగల జెండాలెత్తి
తరలి తరలి పొమ్మన్నది.

కురిసే పిడుగులలోన
కరిచే చలిలోనైనా
సంకల్పమె కవచంగా
సాగిసాగి పొమ్మన్నది.

తనకు పరిధి విధించినా
తన గుండెను మథించినా
పదుగురుకీ కాంతిసుధలు
పంచిపెట్టమని అన్నది.

ఏ ఒడిలో జనించినా
ఏ కడలిని లయించినా
బ్రతికినన్ని నాళ్లు పురో
గతిని మరవ వద్దన్నది.

సినారె

## The Mountain stream's Message

What is the mountain stream's message?
Be brave and keep your courage.

The achilles might be aching
You don't ever quit walking


Trees might be protesting
Rocks might be detesting
Raise foam like a flag
Keep going without any lag

Thunders may be frightening
Winter chills may be biting
But proceed with all your valor
With determination as your armor

Your freedom might be curtailed
Your heart might be churned
Bestow the human race
With scintillating radiance

Wherever you are born
Whatever be the destination
One thing you always remember
For progress you work forever

Translation to Dr. C. Narayana Reddy's poem "Kondavagu Emannadi ?" by Seshu Sarma)
GA



## Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam

[Welfare Committee (Regd. No. 1603/94), Kapra Municipality - RangaReddy District, A.P.]

*Office Address:* H. No. 5-12-1, Mangapuram Colony, Meerpet, Moula Ali, Hyderabad 500 040, A.P., INDIA.

*Phone:* 622093 (PP), 622456, 620769, 624127.

### APPEAL

With the blessings of His Holiness Jagadguru Sankaracharya of Kanchi Kamakoti Peetam, Sri Sri Sri Jayendra Saraswati Swamiji and Sri Sri Sri Vijayendra Saraswati Swamiji, devotees residing in Meerpet and Mallapuram within the municipal limits of KAPRA have taken up on hand the renovation and construction of temples for lord Mallikharjuna Swami, Ganapathi, Subrahmanya Swami, Ayyappa Swami, Bhramarambha and Kanyaka Parameswari along with a beautiful Kalyana Mandapam, Veda Patasala etc., on the hillock, "KAILASAGIRI" which is near the Andhra Pradesh housing board colony, Moula Ali. The devotees have formed "Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam Committee" with Sri Bandura Raja Reddy (Ex. Chairman, Kapra Municipality) as patron, Sri GangiReddy Venkata Rama Reddy as Chairman and 27 members. Many religious leaders who visited this Kailasagiri were attracted by the scenic surroundings and the serene atmosphere and felt this will one day become a pilgrimage center and will attract countless devotees. They advised that the temple complex should be completed at the earliest for which Sri Kanchi Kama Koti Peetadhipathulu have given their divine blessings. This magnificent task involves heavy expenditure and can take shape only with the help and cooperation of distinguished personalities in different walks of life like business, industry, Government Service etc. We appeal to benevolent public to kindly contribute their mite and make this project a grand success. This not only helps to preserve and nourish our ancient Bharatiya spiritual culture but also be a beacon light to the generations for leading a happy, spiritual and peaceful life. The donors will be honored as **"Maha Rajadhi Raja Poshakulu"** for the donation of worth Rs. 50,000/- and above; **"Maha Raja Poshakulu"** for Rs. 25,000/- and above; **"Rajadhi Raja Poshakulu"** for an amount of Rs. 15,000/- and above; **"Raja Poshakulu"** for devotees donating Rs. 5000/- and above. The names of such donors are permanently installed in Temple Complex. If any devotee is willing to construct a single temple of their choice costing about Rs. 2,50,000 to 3,00,000/- or the common mantapam covering the temples of Sri Mallikharjuna, Sri Bhramarambha and Sri Ganapathi costing about Rs. 5,00,000/- such a temple or mantapam will be built in the name of the devotee or his/her family members. May we once again request you to be a partner in this spiritual venture and thereby receive the blessings of the supreme Lord for everlasting happiness. The cheque or Demand Draft may be sent to the office address, duly crossed in favor of **"Sri Kailasagiri Mallikharjuna Swami Devasthanam Welfare Committee"**, payable at State Bank of Hyderabad, Moula Ali Branch, Hyderabad.

*Yours in service of the Lord,*
*Devasthanam Committee Members.*

**Chairman:** G. Venkata Rama Reddy
**Gen. Secretary:** V. V. Rama Murthy



## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

(908) 396-4860
(908) 530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

# కళ్యాణ కింకిణి

— పురాణం సీత

పెళ్ళిళ్ళన్నీ 'హెవెన్'లో జరుగుతాయి అనేవారు. హెవెన్ కంటూ వెళ్ళాక పెళ్ళెందుకు? అని నాకో డవుటు! మనవాళ్ళకి పెళ్ళిసరదా ఎంత లేకపోతే ఆకాశమంత పందిరేసి, భూదేవంత అరుగేసి పెళ్ళి చేస్తాం అనేవాళ్ళు. అరుగులంటే జ్ఞాపకం వచ్చింది పెరుగు మనిషి వచ్చి పెరుగుతట్ట దింపుకునేది, కూరగాయలమ్మి కూరల తట్ట దింపుకునేది, గాజుల మలారం వచ్చి గాజుల మూట దింపుకునేది అరుగులమీదే కదా! ఆర్ట్ ఫిలిం తీద్దావన్నా యిప్పుడు కట్టే యిళ్ళకు సోకాల్డ్ అరుగులే లేవు. పూర్వం పల్లెటూళ్ళలో అరుగుల మీద సాయిబు కుట్టు మిషనో, శెట్టి చిల్లర దుకాణమో, ఓల్డ్‌స్మిత్ గారి గోల్డ్‌స్మిత్ షాపో, కూరల కొట్లో వుంటూవుండేవి. పండితులుండే వీథిలో ప్రతి అరుగూ ఒక సరస్వతీ పీఠం. మగాళ్ళంతా పన్లకు వెళ్ళాక అంగనామణులు పిల్లల్నాడిస్తూ లోకాభి రామాయణం చెప్పకునేది యీ అరుగులమీదే. అరుగుల మీద చీట్లాట ఎల్లరెరిగినదే. ఇళ్ళలో ఏ శుభం జరిగినా అరుగులు అలకాల్సిందే, ముగ్గులెట్టాలిసిందే! అరుగుల మీద ఆట్టే ఘోషాలేని ఆడంగులు పచ్చీసో, గవ్వలాటో, వైకుంఠపాళీయో ఆడుకునేవారు. కొంతమంది అమ్మాయిలు అరుగుల మీద గచ్చకాయలు, చింతపిక్కలాట ఆడుకునేవాళ్ళు. వీథిలో గుమ్మం ముందు పందిరేసి పెళ్ళి చేసినపుడు అరుగులన్నీ పెళ్ళి కళతో కలకల్లాడిపోయేవి. ఇరుగు పొరుగిళ్ళలో పెళ్ళివారికి విడిది ఏర్పాటుచేసేవారు. ముత్యాల పల్లకి, పల్లకి ముందు సన్నాయి మేళం, పల్లకి వెనుక పట్టుచీరలు పట్టు పరికిణీలు రంగురంగుల దుస్తులతో బంధుబలగమంతా నడిచివెళ్తాంటే, రాత్రిళ్ళయితే పెట్రొమాక్స్ దీపాలతో దీపకాలంకారం నడిచివెళ్తున్నట్లుండేది. ఇప్పుడంతా తీన్‌తార్‌గా వుంది. పెళ్ళికొడుకు మొక్కుబడిగా చొక్కా మీద జంధ్యం వేసుకుంటున్నాడు. పెళ్ళి విందులో బూరెలు లేవు, పులిహోర లేదు, ముక్కల పులుసు సంగతి సరేసరి. లడ్డు చేస్తే చేస్తున్నారు లేకపోతే అది కూడా అవుటాఫ్ ఫేషన్. క్విక్ సినిమాలో రీలు తర్వాత రీలు వచ్చినట్లు — ముందు విజిటబుల్ బిర్యానీ, అందులోకి వుల్లిపాయ పెరుగు, బంగాళాదుంపతో చేసిన గరిట జారు మసాలా కూరతో ప్రారంభం. కాని, పప్పు ఎప్పుడు కలుపుకోవాలో ఆలోచించేలోగా సాంబారొక వైపు నుంచి, రసం మరొకవైపు నుంచి వచ్చేస్తాయ్. కూర ఎప్పుడు కలుపుకోవాలో తెలీక తటపటాయించేలోపలే విస్తరికో అరిటి పండు, ఆ వెనువెంటనే విష్ణుమూర్తి వెనకాల లచ్చిందేవిలా కిళ్లీల బుట్ట దాన్ని ఫాలో అవుతూ 'కర్డ్ - కర్డ్' అని కర్డ్ వాడొచ్చేస్తాడు. పావుగంట తాపీగా భోంచేద్దావనుకున్నవాడు ముచ్చటగా మూడు నిమిషాల్లో తిండి ముగించి విస్తరిముందు నుంచి లేచిపోవాల్సిందే.

'రైస్ కొంచెం యిటు పట్రండి, రైస్ రైస్' అని అరుస్తారు గాని అన్నం పట్రండీ అనరు. మీకు క్రీ అండి మీకు క్రీ అండి అని అంటాడు గాని సర్వేశ్వరుడు 'వంకాయ కూర' అని నోరారా అనడు. ఇంగ్లీషు మన విస్తరాకు మీద పెత్తనం ఎలా చేస్తున్నదో చూడండి. వడ్డనలో కూడా యిక్కడ 'వాటర'ండీ అంటాడు. నీళ్ళనడం నామోషీ. ఈ మధ్యలో వీడియో వాడికి భోజనం పోజులివ్వాల్సిన పరిస్థితి. పూర్వం భోజనాల దగ్గర గొంతెత్తి పద్యాలు, శ్లోకాలు చదివేవారు శ్రావ్యంగా. ఇప్పుడు ఛానల్ మ్యూజిక్ టేప్సులోంచి కొంచెం కొంచెం వొదుల్తున్నారు. మునుపు పంక్తి అంతా తిన్నాక విస్తళ్ళ దగ్గర్నుంచి అంతా లేచేవారు. లేచేటప్పుడు 'భోజనకాలే గోవిందనామస్మరణ, గోవిందా, గోవిందా' అని లేచేవారు. ఆడవాళ్ళ బంతిలో వేళాకోళపు పాటలు పాడేవారు. ఇప్పుడు నాజూకులు షోకులు ఎక్కువయాయ్ కాని భోజన మర్యాదలు, ఆప్యాయతలూ అంతరించిపోయాయి. విధాయకమైన వేడుకలా గాక తంతు అంతా ఒక మొక్కుబడిగా మారిపోయింది.

ఇప్పుడు కల్యాణ మంటపాలు వెలిశాయి. పెళ్ళిళ్ళ సీజన్లో అన్నీ ముందే బుక్కయిపోయి ఎక్కడా ఖాళీ దొరకదంటే దొరకదు. ఒక్కొక్కప్పుడు చాలాచోట్ల పైనో పెళ్ళి, క్రిందో పెళ్ళి జరుగుతూ వుంటుంది. ఒక పెళ్ళికొచ్చిన వాళ్ళు మరొక పెళ్ళిలో వెళ్ళి భోంచేసే ప్రమాదం వుంది. బాజాల మోతలో ఒకరికివ్వవలసిన ప్రెజెంటు మరొకరికిచ్చేసి నాలిక్కరుచుకునే అవస్థ కూడా వుంది.

కల్యాణ మంటపం బుక్ చేసుకోగానే కబుర్లు వెళ్ళిపోతాయి. అక్కడ్నుంచి పెళ్ళి చేసేచోటు అలంకరించే వాళ్ళు, కిళ్లీల వాళ్ళు, బల్బుల తోరణాల వాళ్ళు యిలా తండోపతండాలుగా వచ్చేస్తారు. ఈ బల్బుల తోరణాల్లో పెళ్లి కొడుకు పెళ్ళికూతురి పేర్లు 'శాంత వెడ్స్ రామ' అనో 'కాంతా వెడ్స్ సురేష్' అనో వెలిగే అక్షర దీపమాల వలన లాభం ఏవిటంటే మనం సరైన చోటుకి వచ్చామా లేదా అనేది తేలిపోతుంది.

ఈ కల్యాణ మండపాలని ఆశ్రయించుకుని కొంతమంది పనివాళ్ళు బతుకుతూ వుంటారు. వాళ్ళు పెళ్ళి టైములో ఎక్కడా కనపడరు. భోజనాలప్పుడు కనిపిస్తారు. మళ్ళీ మంటపం కాళీచేసేప్పుడు తయారవుతారు ఫీజులు గుంజడానికి. స్విచ్ బోర్డ్ పాడు చేశారనీ, ఫ్యూజులు పోయాయని, వైరింగ్ కాలిపోయిందనీ యిలా మనకు తెలియకుండా అంతవరకు పాడయిపోయిన వాటికి రిపేరీకి మంటపం గుమాస్తా డబ్బు గుంజుతాడు. కల్యాణ మంటపం చుట్టుపక్కల పెళ్ళి భోజనాలకు సిద్ధంగా కొంతమంది వుంటారు. వీళ్ళంతా భోజనాల దగ్గర దూరిపోయి భోజనాలు చేసేసి జారుకుంటారు. ఎవరి తరఫో తెలీక నోరు మూసుకుంటారు ఆడపెళ్ళివారు. సందట్లో సడేమియా అని కొందరు పెళ్ళికొడుక్కి పెళ్ళికూతురికి బహుమతులు చదివించేప్పుడు పక్కన జేరి చేతిలోవి అంది పుచ్చుగుని జాగ్రత్త చేస్తున్నట్లు నటిస్తూ అట్నుంచి అటే కవర్లు మాయం చేస్తారు. పెళ్ళివారి విడిదిలో చేతి సంచులు, హ్యాండ్ బాగ్‌లు, చిన్నచిన్న బ్రీఫ్‌కేసులు, ఖరీదైన చీరలు, జాకెట్లు పోతూవుంటాయి. ఒకొక్కప్పుడు గాజులు, గొలుసులు, నెక్లెస్‌లు కూడా అశ్రద్ధగా బాత్ రూముల్లోను గదిలో బల్లలమీద పెట్టి మర్చిపోతే— వాటి పని గోవిందా అయిపోతుంది. మన పెళ్ళిళ్ళలో సహజంగా కొంత కనఫ్యూజన్, కొంత అయోమయం, కొంత హడావిడి గోల వుంటూవుంటాయ్. ఎంత జాగ్రత్తగా వుండాలనుకున్నా వుండలేకుండా పోతాం. ఇంటిదొంగని ఈశ్వరుడైనా పట్టలేడని అంటారిటువంటి అప్పుడే. మగవాళ్ళు ఏ వన్నా పోతే ఆడవాళ్ళని తెలివితక్కువ వాళ్ళని నిందిస్తారు. మగవాళ్ళు పర్సో రిస్టువాచీయో పారేస్తే వాళ్ళని ఆడాళ్ళు వెర్రిబాగులోళ్ళ కింద జమకడ్తారు. దొంగ దొరకనంతవరకు ఎప్పుడూ తెలివైనవాడే.

పెళ్ళిచేయించే బ్రాహ్మడిమీద పెళ్ళి స్పీడు ఆధారపడి వుంటుంది. కొంతమంది ఎంత స్లోగా చాదస్తంగా చేయిస్తే అంత బాగా శ్రద్ధగా చేయించినట్లు అనుకుంటారు. మరికొంతమంది బ్రాహ్మలు జెట్ స్పీడులో చేయించేసి అరె ఎంత చప్పన అయిపోయింది అన్నట్లు అనిపించేస్తారు. పెళ్ళికి ముందో భోజనం పెళ్ళయాక ఓ భోజనం అని యిప్పుడు రెండు భోజనాల్తో పెళ్ళి అయిందనిపించేస్తారు. మరీ మోడ్రన్స్ ఒక్క భోజనంతో గట్టెక్కిపోతారు. కూతురి పెళ్ళి సలక్షణంగా చేసినవాడి మొగం ఒలింపిక్స్‌లో మారథాన్ రేసు నెగ్గినవాడి మొహంలా ధగధగలాడిపోతూ వుంటుంది. పెళ్ళి అయి భోజనాలు అప్పగింతలూ అవీ అయి ఎక్కడివాళ్ళక్కడికి సర్దుకోగానే, అతలా కుతలం అయిపోయిన ఆడపెళ్ళివారిలో ముఖ్యులు ఎక్కడ పడితే అక్కడ తలగడ దుప్పటి చాప మంచం అనేవి వున్నా లేకపోయినా పడిపడి నిద్రపోతూ వుంటారు.

ఇక పెళ్ళిళ్ళలో కార్ల ఫార్స్- ఎన్ని కారులున్నా ఎవరో ఒకరు అవి వేసుకుపోతూవుంటారు. తీరా ముఖ్యమైన వాళ్ళని దిగబెట్టాలంటే కారు దొరకదు. ఒకవేళ కార్లు వున్నా డ్రయివర్లు అక్కడ కనిపించరు. పెళ్ళిళ్ళలో కారూ డ్రయివరూ ఒకేచోట వుండడం ఎంతో అదృష్టవంతులకి గాని లభ్యం కాదు. ఎక్కడికి వెళ్ళావ్ అంటే 'యిక్కడే వున్నానండీ' అంటాడు. లేకపోతే పెళ్ళికొడుకుగారి ఫ్రెండ్స్ తీసికెళ్ళారండీ అంటాడు. గప్‌చుప్! డ్రయివర్స్ ఆర్ డ్రయివర్స్— అది అంతే!

## అభ్యుదయం

ఎత్తండీ! మువ్వన్నెల జెండా
ఎత్తు ఎత్తు ఆకాశంనిండా
అందరమొకటై సంబరపడితే
కొత్తవెలుగు భారతావని నిండా

ఎత్తండీ!

నువ్వూనేను తేడాపోయి
ఒకరికి ఒకరుతోడైపోయి
అందరి వందేమాతరగీతం
అంబరవీధిని మారుమ్రోగగా

ఎత్తండీ!

ఇల్లు ఇల్లొక దీపం వెలిగి
ఊరే ఇల్లను భావం పెరిగి
కొద్దీగొప్పా భేదం తరిగి
కన్నులపండుగ నింగి నిండగా

ఎత్తండీ!

ప్రతివ్యక్తీ సమిష్టిశక్తిగా
ప్రతిశక్తీ దేశభక్తిగా
ప్రగతిపథంలో పరుగులెత్తగా
అభ్యుదయం మనదేశం నిండా

ఎత్తండీ!

— దూసి ధర్మారావు
*Sringavarapukota, AP*

# మర్కటాలూ-మిణుగురులూ

మళ్ళీ చెప్పిన కథలు

— రావి కొండలరావు

శీతాకాలం. అందులో కాకుల్దారని కారడవి. అందులో సూర్యాస్తమయం దాటి చీకటి కమ్ముకుంటున్న సమయం. ఇహ చెప్పాలా-చలి మొదలైంది. గాలికి చెట్లు కూడా గడగడలాడుతూ వుంటే, చలికి జంతువులు గజగజలాడుతున్నాయి. వెచ్చవెచ్చని కలుగుల్లోకి కొన్ని జంతువులు, వేడి వేడి కౌగిళ్లలోకి కొన్ని మృగాలూ పారిపోతున్నాయి. కుటుంబ నియంత్రణ బాధ, ప్రయాసాలేని రెండు మూడు కోతి కుటుంబాలు ఓ చెట్టుకింద దగ్గర దగ్గరగా కూచుని 'హిహిహి' అని చలికి వణుకుతూ వుంటే, తుప్పతప్పన గాల్లో తేల్తూ, గెంతుతూ మిణుకు మిణుకుమనే



తారల్లాగా ఆడుతూ పాడుతూ కొన్ని మిణుగురు పురుగులు కనిపించాయి. "గురూ గురూ! చూడు గురూ మిణుగురు!" అంది ఓ చిన్న కోతి అంత నోరు వేసుకుని. గురు కోతి చూసింది. డిస్కో లైట్ల తోరణంలా జిగ్ జిగ్ వెలిగిపోతూ కులాసాగా ఎగురుతున్న ఆ పురుగుల్ని చూడగానే, గురుకోతికో ఆలోచన వచ్చింది. "నా ఆత్మీయులైన మర్కట కుటుంబీకులారా! నా మాట వినండి. ఈ మిణుగురులను చూశారా! వాటి వెనక దీపం పెట్టాడు దేవుడు. దీపం అంటే వెలుగు. వెలుగు అంటే మంట. మంట వుంటే చలికాచుకోవచ్చు. కనక మనం జాగర్తగా ఆ పురుగుల్ని పట్టుకుని మన మధ్యన వేసుకుని చిక్కగా కూచున్నామూ అంటే వెచ్చగా వుంటుంది. అంచేత మనం అంతా వాటిని పట్టుకోడానికి ముందుకాచుక్కూచుందాం, తర్వాత వాటితో కాచుక్కూచుందాం" అంది. 'కూచుందాం అంటే కూచుందాం' అన్నాయి తక్కిన కోతులు - ఊరేగింపుల్లో నాయకుడి మాట పట్టుకుని చెయ్యెత్తి అరిచే ప్రజల్లాగా.

"తక్కిన కోతుల్లారా! నెమ్మదిగా పిల్లుల్లాగా అడుగులు వేస్తూ నాతో రండి. నేను 'వూ' అనగానే పులుల్లాగా ఆ పురుగుల మీద పడి పట్టుకోండి" అన్నాడు నాయకుడు. కోతి మూకంతా అతని వెనక పడింది శపథాలు చేసి ఆశలు చూపించే రాజకీయ నాయకుడి వెనకపడిన ప్రజా సందోహంలా. "లాలాలా" అని లంగాలు పైకెత్తి మెరిపిస్తూ మురిపిస్తూ పాడుకుంటున్న మిణుగురుల్ని కోతిమూక చుట్టుముట్టి, నాయకుడు 'వూ' అనగానే ఆ కీటకాల మీద పడి చేతికందినన్ని పట్టుకుంది- కిచ కిచమని బ్రహ్మానందపడిపోతూ. పట్టుకున్న పురుగులన్నింటినీ ఓ చిన్న కోతి సాయంతో ఓ చిన్న గోతిలో వేసి నరుల పూర్వీకులయిన వానరులు చుట్టూ కూచున్నారు. "మిణుగురులూ! సణిగారా చంపేస్తాం! కదిలారా కాల్చేస్తాం! పారిపోడానికి ప్రయత్నించారా పేల్చేస్తాం! కనక, కదలకుండా వచ్చినట్టు పడి వుండండి. మీ వేడిని మాకు తగలనిచ్చి మా చలిని తగలబెట్టండి" అన్నాడు నాయక మర్కటం.

కోతిమూక మధ్య గోతిలో దిగబడ్డ మిణుగురులన్నీ భయపడి చలికి వణికినట్టు వణకసాగాయి. "ఆ వణుకుడు, గొణుగుడూ ఆపి మీ వెలుగు మాకు ప్రసరించండి" అంది పెద్ద కోతి. మిణుగురులు వెలుగుతూ వుంటే మర్కటాలన్నీ భోగిమంట కాచుకుంటున్న పిల్లల్లాగా చేతులు రాసుకుంటూ "ఊహూ హూ, ఆహాహా" అంటున్నాయి ఆనందంగా.

ఆ విధంగా కింద కపి సమ్మేళనం జరుగుతూ వుండగా, పైన చెట్టు మీద గూడు కట్టుకుని కాపురం వుంటున్న ఓ చిట్టి పిట్ట ఆ గంద్రగోళానికి వాకిట్లోకొచ్చి తొంగిచూసి, సమ్మేళన కారణమైన కపితా వస్తువును గ్రహించి కిలకిలా గలగలా పకాపకా నవ్వింది. ఆ నవ్వుకి మర్కటాలన్నీ తలలు పైకెత్తి చూశాయి. "ఎవరు నువ్వు? ఎందుకా నవ్వు? ఎవర్ని చూసి?" అని గసిరినట్టు అడిగాడు కపిరాజు. "మీ కపిత్వానికి నవ్వుకుంటున్నాను" అంది పిట్ట. ఆ మాటకి మర్కటాలన్నీ ముఖం ముఖం చూసుకున్నాయి అర్థం కాక.

"పిచ్చి కోతుల్లారా! మీరు మూర్ఖులు" అంది పక్షి. ఆ మాట వినగానే ఒక యువ వానరం లేచి నిలబడి- "నోర్ముయ్. మమ్మల్ని కోతులు అని సంబోధిస్తావా! పైగా పిచ్చి కోతులంటావా! జాగర్త. తలచుకున్నాం అంటే నీ పక్షి జాతినీ, నీ ఉనికికి ఆధారమైన వృక్షజాతినీ సమూలంగా నాశనం చేస్తాం" అంది మొహం మరింత ఎర్రబడేలా చూస్తూ.

"మిమ్మల్ని కోతులంటే మీకు కోపం ఎందుకు? మీరు కోతులు కారా?" అంది పిట్ట అమాయకంగా.

"అదిగో మళ్లీ! మేం కోతులం అయితే కావచ్చు గాని, మమ్మల్ని అలా పిలవడం మేం అంగీకరించం. నరులకన్నా ఓ అక్షరం ఎక్కువ చదువుకున్న వానరులం. మమ్మల్ని వానరులు అను - లేదా మర్కటాలు అను. అంతేగాని, పిచ్చిపిచ్చిగా 'కోతులు' అని కూసి మమ్మల్ని అవమానించావంటే, నీ చెట్టు కింద గోతులు తీస్తాం" అంది మరో యువ వానరం ఆవేశంతో ఊగిపోతూ.

పిట్ట నవ్వింది. "ఏదయితేనేం వానరులూ! అలాగే పిలుస్తాను. దాని కోసం అనవసరంగా ఆర్భాటాలు, అలజడి ఆరంభించి, బోర్డులు రాసి ఊరేగింపులు మొదలెట్టి, వన నాశనం, జంతు నాశనం చెయ్యకండి. ఇంతకీ నే చెప్పొచ్చేదేమిటంటే - మీకు ఇంతింత బుర్రలున్నాయిగాని, మెదళ్లు లేవు. మిణుగురు పురుగుల్ని చేర్చుకుని ఎవరైనా చలి కాచుకుంటారా! చీకట్లో మెరుస్తున్నట్టు కనిపిస్తుంది గాని, అది మెరుపు కాదు. ఆ మెరుపుకి వేడి వుండదు. మీరు చలి కాచుకుందాం అని పాపం మిణుగురుల్ని పట్టుకుని వాటితో కాచుకోడం చూసి నవ్వాను" అంది పిట్ట.

"అంటే నువ్వేదో అన్నీ తెలిసినదానివీ, మేము మూర్ఖులమూనా? ముక్కు దగ్గర పెట్టుకుని మాట్లాడు. లేకుంటే నీ జాతిని సమూలంగా నాశనం చేస్తాం" అన్నాడు నాయక వానరుడు.

"ఐతే మీ ఇష్టం. ఆ పురుగులకి వేడి [illegible]ని, వాటితో చలి కాచుకోరనీ [illegible]. అనవసరంగా హాయిగా తిరుగుతున్న ఆ పురుగుల్ని హింసించకుండా విడిచిపెట్టేయండి. అదే నా వినతి" అని పిట్ట గూటికి వెనుతిరగబోతూ వుంటే అప్పటికే నెమ్మదిగా చెట్టెక్కి వెనకాలే పొంచి వున్న ఓ కోతి ఛట్టున ఆ పిట్టని అందుకుంది. పిట్ట గిలగిల్లాడింది. ఆ గిలగిల శబ్దానికి గూటిలో వున్న పిల్ల పిట్టలన్నీ గాభరాపడి, గోల గోల పెట్టాయి.

"ఏం కూశావే పక్షీ! మమ్మల్ని కోతులంటావా! మాకు నీతులు చెప్తావా! మా వానర జాతి తలచుకుంటే నీ పిట్ట జాతికి నీడలేకుండా చెయ్యగలం" అని గొంతు నులిమింది. పిట్ట కుయ్యోమంది. మరికొన్ని యువ వానరాలు ఆవేశంతో ఊగిపోతూ, చెట్టెక్కి గూట్లో వున్న పిల్లల్ని బయటికి లాగాయి. పిల్లలన్నీ కీచుకీచుమని పెనుగులాడాయి. తల్లి పిట్ట పిల్ల భిక్ష పెట్టమనీ కావాలంటే తనని చంపమనీ వేడుకుంది. చెట్టు కొమ్మల


మీద అక్కడా అక్కడా చేరిన కొన్ని కోతులు "అబ్బ! త్యాగబుద్ధి! తల్లి ప్రేమ" అని హేళన చేసి వెక్కిరించాయి. వాళ్లలో వయసు మీరిన ఓ కోతిపెద్ద- "ఏమిట్రా మీ ఎగతాళీ, గోలానూ. ఆ పిట్టముండ నెందుకలా బాధపెడతార్రా. ఏదో దానికి తెలిసిన విషయం చెప్పి, సలహా ఇచ్చింది. ఇష్టం వుంటే వినండి లేకపోతే లేదు. అంతేగాని, దాని ప్రాణం తీస్తారెందుకూ పాపం!" అని సర్ది చెప్పబోయింది. "నువ్వు నోర్మూసుకుని మూల కూచోవే పండుకోతీ! నువ్వా మాకు చెప్పేది! మనల్ని హీనంగా మాట్లాడి మన దారికి అడ్డొచ్చిన ఈ పిట్ట పీనుగుని మట్టు బెట్టాల్సిందే" అంది ఇంకో యువ వానరం.

"అవును మట్టుబెట్టాల్సిందే" అన్నాయి తక్కిన వానరాలు చేతులు పైకి విసురుతూ 'కోరస్'లో. ఆలోగా కొన్ని కోతులు పిట్ట గూడు పీకి పారేశాయి. కొన్ని ఆ కొమ్మనే విరిచి విసిరేశాయి. కొన్ని పిట్టమీద, పిల్లల మీదా విరుచుకుపడ్డాయి. "చంపండి! పక్షి జాతిని చంపండి!" అని ఆవేశపరులు అరుస్తున్నారు. వృద్ధ మర్కటం వాళ్ల మధ్యకు వెళ్ళి వారించబోయింది. 'తప్పు-నేరం-పాపం' అని హితబోధ చెయ్యబోయింది.

"లే అడ్డం! నీ ముసలి సలహాలు, ముసలి కబుర్లూ మాకేం చెప్పకు. నీ లాంటివాళ్లుండబట్టే మన బతుకు ఇలా వుంది. పో అవతలకి! ఏమైనా సరే, ఈ పక్షిని చంపవలసిందే!" అని "పక్షిజాతీ! నశించాలి" అని అరుస్తూ కోతులన్నీ మీదపడ్డాయి.

ముసలి వానరం "వద్దు! ఆగండి! నా మాట వినండి" అని అడ్డం పడతే, దాన్ని తోసి, తొక్కి, మీద నుంచి నడిచి, చంపేశాయి!

పండుకోతి చావుతో కోతి మూకలో అలజడి రేగింది. దానికి సంబంధించిన బంధువులు కొందరు, తక్కిన కోతుల మీద తిరుగుబాటు చేశాయి. ఈ అల్లరిలో తల్లిపిట్ట మెల్లిగా తప్పించుకుని పిల్లల్ని తీసుకుని ... ఎక్కడికో ఎగిరిపోయింది. అంతకుముందే మిణుగురులన్నీ ఎగిరిపోయి అడవి విడిచి పారిపోయాయి. కోతిజాతి, కోతిజాతీ కొట్టుకుంది. కొన్ని కోతులు చచ్చాయి. కొన్ని చావుబతుకుల్లో వున్నాయి. కొన్ని తీవ్ర గాయాలతో మూల పడ్డాయి. అలా అర్ధరాత్రివేళ అరణ్యమంతా ఆవేశాలు, అల్లర్లతో గుప్పుమంది! ●





## LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

**(908) 821-0873**

**3084 Highway 27**
**Kendall Park, NJ 08824**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

BURGdORFF
REALTORS

**TRIVENI GURIKAR, CRS, GRI**
SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990
EVENINGS: (201) 335-0118

176 ROUTE 46 ■ DENVILLE, NJ 07834
(201) 625-9300 Fax: (201) 625-8255

తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

## TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents


**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.




NRI deposits in India touched US $8.5 billion.

## THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.




US $4200 million raised from Indian Capital Market in '91- '92.




Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.




State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.
Name: ______________________
Address: ______________________
______________________
Tel: ______________ Fax: ______________
**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**
NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

## BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94

## ప్రహ్వ మానసము

ఈనాడు నామనసు పారాడు పాపవలె,
ఆరాటములు మరచి ఆనందవాటిలో
తారాటులాడుచూ పురివిప్పిఆడినది,
మొమాటములు విడచి ఎలుగెత్తి పాడినది.

సౌభాగ్యసంపత్తి ఊహలో విహరింప,
మధురానుభూతితో, మనసు చిగురింప,
ఎందుకో నాలోన ఇంత పులకింత!
ఏనాడు పొందని వింత గిలిగింత !

తెఱతొలగిపోయి, చెఱవిడుపు కలిగి,
వఱవడిగ, వాసిగా, వైనతేయముగా
వికసితవిలాసమై వినువీధి విహరించె
నామనోవిహగము, నవ్యనభసంగమము!

స్వేఛ్ఛా సమీరాలలో పయనాలు;
ఇఛ్ఛాప్రశాఖాలపై కవనాలు!
ఉఛ్ఛ్రరసఉన్నత ఆశయసిద్ధికై
మత్సరము మానిన నామనోభ్రమణాలు!

తూములూరి వరప్రసాద్
కొలంబస్, ఒహాయో

## ఉత్తరాలు

డా. రఘునాథ్‌గారూ,

మీరు నా గేయాలూ, విశాఖవీచికలూ ప్రచురిస్తున్నందుకు సర్వదా కృతజ్ఞుడిని.

తెలుగుజ్యోతి ముఖచిత్రం నుండి, వ్యాసాలు, రచనలు ఎంపికవరకు మీరు తీసుకుంటున్న శ్రద్ధ, పత్రికను విలక్షణంగానూ నిత్యనూతనంగానూ పాఠకులకు అందిస్తున్నది. తమ స్థాయిని మరచిపోయి, సినీతారల అశ్లీల ముఖచిత్రాలతో వెలువడుతున్న వ్యాపారాత్మక సాహిత్య పత్రికలతో, తమ అభిరుచినీ, ఔన్నత్యాన్నీ కూడా మరచిపోతున్న తెలుగుపాఠకులకు 'తెలుగు జ్యోతి' కళాత్మక ముఖచిత్రాలు ఒక గొప్ప రిలీఫ్. గ్రీష్మతాపంలో వానచినుకుల్లాగా. నెలనెలా మీ సంపాదకీయాలు కొత్తతరాలవారికి మన సంస్కృతి, కళలపట్లగల బాధ్యతను గుర్తుచేస్తూ, రమ్యమైన శైలిలో సందేశాలను అందిస్తున్నతీరు అభినందనీయం.

— దూసి ధర్మారావు
*Sringavaraputkota, AP*

# అక్కినేనికి లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు

'విలేఖరి'


భారతీయ చలనచిత్ర పరిశ్రమలో 50 సంవత్సరాలకు పైగా తన నటనద్వారా ప్రేక్షకులను అలరించటమేకాకుండా, మానవతావాదిగా ఎన్నో సంక్షేమకార్యక్రమాలకు దోహదంచేసి, ఎన్నో విశ్వవిద్యాలయాలలో స్కాలర్‌షిప్‌లను స్థాపించి, భారత ప్రభుత్వంచే అత్యున్నతమైనా దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ పొందిన పద్మభూషణ్ డా॥ అక్కినేని నాగేశ్వరరావుకు, వాషింగ్టన్‌లో అక్టోబరు 22వ తేదీన మేరీలాండ్ రాష్ట్రంలోని జింఖానాక్లబ్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో, Council of Asian Indian Associations వారు, 'Lifetime Achievement Award' బహూకరించారు. సంఘపు అధ్యక్షులు డా॥ ఎన్. కోషి సామ్యూల్ ఈ అవార్డును బహూకరిస్తూ డా॥ అక్కినేని 'మానవతావాదిగా, జాతీయ సమైక్యతను చాటే ఎన్నో పాత్రలకు జీవంపోసిన మహానటులుగా, 1964లో అమెరికా ప్రభుత్వంచే ఆహ్వానింపబడిన తొలి తెలుగునటుడుగా ఆయన అభివర్ణించారు.

అక్కినేని గ్లోబల్ ఫెలిసిటేషన్ కమిటీ నిర్వహిస్తున్న సత్కారాలలో పాల్గొనటానికి డా॥ అక్కినేని అక్టోబరు 22వ వాషింగ్టన్ డి.సి. చేరుకున్నారు. అదేరోజు సాయంత్రం Civic Reception Committee ఏర్పాటుచేసిన సత్కారసభలో ఆయన పాల్గొన్నారు. డా॥ ప్రసాద్ వై. రావు సమావేశాన్ని జయప్రదంగా నిర్వహించారు. డా॥ అక్కినేనిని ' అభినయ కళాపరిపూర్ణ' బిరుదుతో సత్కరించారు. వాషింగ్టన్‌కు సంబంధించిన ప్రముఖవ్యక్తులు డా॥ అక్కినేని ప్రతిభావిశేషాలను కొనియాడారు. మొదటినుంచి ఆయన చిత్రాలు చూస్తున్న అభిమానులు డా॥ అక్కినేని తమచేరువుగా వచ్చి పలకరించినందుకు పులకరించిపోయారు. నటసామ్రాట్ వారిలో ఒకరై వారి మనసులను మరోసారి దోచుకున్నారు. తెలుగువారేకాకుండా, తమిళులు, మలయాళీలు, కన్నడిగులు కూడా అక్కినేని సత్కారసభలో పాల్గొనటం ఒక విశేషం. అంతేకాకుండా యువకులు చాలామంది డా॥ అక్కినేనిని చూడటానికి రావడం చూస్తే ఈ మధ్య ఆయన నటించిన సీతారామయ్య మనుమరాలు, బంగారుకుటుంబం వారిని విశేషంగా ఆకట్టుకున్నాయనే చెప్పవచ్చు. కొత్త ఒరవడిని సృష్టించిన ఆయన పాత్రలు ఎందరినో ప్రతిభావితం చేస్తున్నాయనే చెప్పేవిధంగా వాషింగ్టన్ సభ జరిగింది.

ఆనాటిసభలో నటులు శ్రీ మురళీమోహన్, నిర్మాత వెంకట్ అక్కినేని, శ్రీ వంశీ రామరాజుగారు కూడా పాల్గొన్నారు.

అంతకుముందు అక్టోబరు 21వ తేదీ సాయంత్రం పిట్స్‌బర్గ్ వేంకటేశ్వరదేవాలయం ఆడిటోరియంలో జరిగిన డా॥అక్కినేని సత్కారసభను డా॥హేమాకుమార్, డా॥ గుత్తి వరప్రసాదరావు నిర్వహించారు. అక్కినేనితో జరిగిన ఇష్టాగోష్ఠి కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, తమ అభిమాననటునితో ముఖాముఖి మాట్లాడే అవకాశం లభించినందుకు ఎంతో సంతోషించారు.

డా॥ అక్కినేని కృతజ్ఞతలను తెలుపుతూ తనింతటివాడు కావటానికి 50 సంవత్సరాలు నటించటానికి చిత్రపరిశ్రమలో ఎంతోమంది దోహదం చేశారని, వారందరికీ ఎంతో ఋణపడివుంటానని అన్నారు.



# కడుపు తీపి

"అవ్వా, అమ్మ పిలుస్తోంది యింటికి పోదాం రా" అంటూ చెయ్యి పట్టుకు లాగుతూ పిలుస్తున్న మనవడి వంక కోపంగా చూసింది ఆదెమ్మ.

"మీ అమ్మ కాడికి పోయి చెప్పరో, అవ్వ పచ్చిందని."

"పిల కాయలతో ఏం మాటలయ్యి? ఇప్ప డంత విస్తురాలు పడేందుకు నేనేం జేసినా?"

అంత వరకు గోడ చాటున నిలబడి పిల్లల్తో తల్లిని పిలిపిస్తున్న కవలమ్మ ముందుకు వచ్చింది.

కూతుర్ని చూడగానే "వ్వా" అంటూ ముఖం విసురుగా తిప్పకుంటూ అన్నది ఆదెమ్మ" నువ్వేం జేయలేత్తల్లీ. పేయరాని గోరం నేనే జేసినా. ఏ బిడ్డల నోటికాడ కూడంతా నేనే తింటుండా నంటినిగా. అది చాలదా? నిన్ను ముసల్దాన్ని నేనేడ పడుంటే మీకేం? ఏడ పత్తే మీకేం. పొండి, పోయి మీరంతా సుఖంగా వుండండి."

"నే నట్టనా అన్నా? పిల కాయలకని రవంత తీసి, అదీ ఎవురో తిరెపెం పెట్టింది ఎత్తి పెట్టినా. నసోళ్ళు! ఆళ్ళకి మనం బెట్టక పోతే ఎవురు బెడ్తారు. పెద్దోల్లం మనం అంత మాత్తరం నోరు గాసుకోలేమా అన్నా. నీ ఆళ్ళ దేనన్నా దినమ్మా పలారాలు జేసేంత తెచ్చి నామిదానబోస్తండాడా ఏవన్నావా ఎవురైనా అంత రాల్చినపుడైనా ఆళ్ళ నోట్లో ఎయ్యక మనం దింటామా అన్నా. అంతేగదా. పాల్చాలు. లేసి యింటికి పద. నేనంగటికి పోవాల. పోతండా. నువ్వింటికి నడు" అంటూ వెళ్ళి పోయింది కవలమ్మ. తల్లి ఆగడం చూస్తుంటే ఆమెకీ కోపంగా వుంది." నేసేదంతా జేసి అలిగొచ్చి దేవళంలో కూసోడం జూడు. నలుగురేమను కొంటారన్న గేనమన్నా వుండొద్దూ?

కన్న తల్లికి కూడు బెట్టగుండా యీదిలోకి తరిమిందన్న పేరుకా?"

మనవడూ, మనవరాలూ కూడా కాసేపు పిలిచి పిలిచి వాళ్ళ సావాస కాళ్ళొచ్చి ఆటలకి పిలవడంతో వెళ్ళిపోయారు.

ఆ రామ మందిరంలో అరుగుమీద ఓ పక్కగా ముసగ దీసుకుని కూచుని వున్న ఆదెమ్మకి మాత్రం కడుపూ, గుండె రెండూ మండుతానే వున్నాయి. ఈ తగువు కంతటికీ కారణమైన దృశ్యం మనసులో మెదిలింది.

పక్కింటి సావిత్రమ్మ వాళ్ళ కొడుకు పుట్టిన రోజని పాయసం చేసింది. అందులోంచి కొంచెం ఓ గ్లాసులో పోసి కవలమ్మ కిచ్చింది.

ఇంటిల్లిపాదికీ ఆ గ్లాసుడు పాయసంలో భాగమేం పెడదాంలే అని చిన్న పిల్లలిద్ద అయ్యేదవుతదిలే అని ముక్కాలు గ్లాసుడు రికీ మాత్రం చెరిసగం చేసిద్దామని ఆ గ్లాసు వంటింట్లో మంచినీళ్ళ బిందె దగ్గర మూత పెట్టి వుంచి బయట పని చూసుకోసాగింది కవలమ్మ.

దాహంవేసి వంటింట్లో కెళ్ళిన ఆదెమ్మ ఆదేం దని మూతదీసి చూసేసరికి నోట్లో నీళ్ళూరాయి.



-అద్దేపల్లి సుచిత్రాదేవి

ఓ మంత్రిగారు వేదికమీద ఈవిధంగా ఉపన్యసిస్తున్నారు:

'నేడు దేశంలో నిరుద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉన్నందు వలన, ఆ నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు వచ్చేంతవరకు, దేశం లోని అన్ని విద్యానంస్థలని మూసి వేస్తున్నామని చెప్పడానికి సంతోషిస్తున్నాను.'

—పి చంద్ర శేఖర్, బుచ్చిరెడ్డిపాళెం

మిమ్మల్ని బాగా పరీక్షచేశాను. మీరేమీ దిగులు పడకండి. ఈ జబ్బు వంశపారంపర్యంగా సంక్రమించినది - అన్నాడు డాక్టరుగారు సుదర్శనంతో.

'చల్లటిమాట చెప్పారు. మా బిల్లు మా తాతగారికి పంపించండి-'

—సి ప్రసాదరావు, నిడుబ్రోలు

పాయసం తాగేసి అడుగున మాత్రం కాసింత వుంచి 'ఏమెరుగనట్లు వచ్చి బయట పంచలో తన కుక్కిమంచంలో పడుకుంది.

పిల్లలు తింటానికి ఏదన్నా పెట్టమని రచ్చ చేస్తుండటంతో పాయసం ఇద్దామని గ్లాసు తీసింది కనలమ్మ. అందులో అడుగు భాగా నంటుకుని వున్న పాయసం చూసేసరికి అది తల్లి పనే అయివుంటుందని ఆదెమ్మపై గయ్యి మంది.

"అసు, అసు, గతి లేక కూతురింట్లో పడున్న దిక్కుమాలిన ముసలి ముండవని యిన్నేసి మాటలంటుందావు. నీ పిస్నతనాన నేను నా కడుపు గట్టుకుని, నోరు సంపుకుని దాసిపెట్టి దాసిపెట్టి నీకు పెట్టిన దాన్ని గాదా. ఆ యిశ్వాస మేనన్నా వుండదా నీకు? పిల కాయలకేం యీ దినం గాక పోతే రేపు దినరా. సచ్చే ముసల్దాన్ని నాకూ కాసింత పెడదామనే దేసుంటదా నీకు! గరిటెడు పాయసం తాగిన దానికే యింత యవ్వారం జేస్తుందావే! రేత్తిరి తిన్న గోగాకు పచ్చడికి కడుపులో మంట పెడతంటే పలన జేస్తదిలే అని రవంత నోట్లో ఏసుకున్నా, ఆ మాత్తరానికే యింత యాగీ? అవ్వ! బిడ్డల్ని నువ్వే కన్నట్టు, యింకెవరూ కననట్టు సస్తుందావే. చస్తే యీ ఎదవ కొంపలో నేనో చనం కూడా వుండ. తిండి లేక సస్తే సచ్చా, నే బోతందా" అని తన చేతికర్ర దీసుకుని నీవు ఎత్తలేక పోయినా విసవిసా నడుస్తూ యింట్లోంచి వచ్చేసింది.

* * * * *

"టంగ్, టంగ్" మని గుడిలో గంట మోగటంతో ఉలిక్కిపడి యీ లోకంలోకి వచ్చింది ఆదెమ్మ.

దేముడికి నైవేద్యం అయింది కాబోలు పూజారి ప్రసాదం పంచుతున్నాడు. ఆ వేళ ప్రత్యేక నైవేద్యం చక్కెర పొంగలి కావడంతో ప్రసాదాలకని చాచే - చేతులు ఎక్కువగానే వున్నాయి గర్భగుడి ముందు. అందులో సగం పిల్ల జనాభానే వున్నారు.

చక్కెర పొంగలి అర చేతుల్లో పెట్టుకుని నవ్వుకుంటూ, అరుచుకుంటూ తింటూ తన ముందు నుంచి పోతున్న పిల్లల్ని చూసి లేని ఓపిక కూడదీసుకుని గబగబా లేచింది ఆదెమ్మ.

ఆ పూజారి ప్రసాదం చేయి చాపితే చేతిలో పెడతాడు, ఆకు చాపితే ఆకులో పెడతాడు. అది తెలుసు ఆదెమ్మకి.

అందుకే చేతికర్ర వూపుకుంటూ గుడి వెనుక భాగానికి వెళ్ళి అక్కడ దిగువగా వున్న బాదం కొమ్మ వైపు కర్ర విసిరింది.

నాలుగయిదు ఆకులు రాలి పడ్డాయి.

తొడిమలనే గుచ్చి చిన్న విస్తరిలా చేసి వగర్చుకుంటూ పూజారి దగ్గర కొచ్చి నిలుచుంది.

"సామీ, పెసాదం"

"ఇది దైవ ప్రసాదం! భోజనం కాదు. ఏకంగా విస్తరే పట్టుకొచ్చావేం?" అడిగాడు పూజారి కాస్త దూరంగా జరుగుతూ.

"ఇంటికాడ పిలకాయలుండారు సామీ, ఆళ్ళకి పెట్టద్దా?" ఆకులు ముందుకు చాపింది.

"సర్లే సర్లే." అంటూ రెండు పిండు గరిటెల పొంగలి ఆమె దోసిట్లో వున్న ఆకుల్లో వేసాడు పూజారి.

అర చేతుల్లో వున్న పొంగలిని ఆనందంగా చూసుకుంటూ పక్కకొచ్చి నిలబడింది ఆదెమ్మ. నోటినిండా నీళ్ళూరాయి. గబుక్కున కాస్త తీసి నోట్లో పెట్టుకోబోయింది.

కూతురు గుర్తు కొచ్చింది. చక్కెర పొంగలి అంటే కనలమ్మకి చాలా యిష్టం. చిన్నప్పటి నుండు ఏ పండుగొచ్చినా అది చేయమని తల్లిని అడిగేది. కానీ కాసింత చక్కెరకే గగనమయ్యేది ఆదెమ్మ సంపాదన.

'ప్చ్. దాని బతుకూ నా బతుకులాగనే అయింది. నేను పెళ్ళయిన ఏడాదికే సంపాదించే మొగుడు పోయి తినీ తినక బతికితే, అది మొగుడుండీ వాడి సంపాదన అంతంత మాత్తరమయి తినీ తినక బతకతాంది. పోనీ పాపం బిడ్డ. దాని నోరెవరు తీపి జేస్తారు?'

'అసలే మద్దేనం అయిందానికి కోపంలో వుండది. ఏందో పాడు వాలిక మాటని సావరు. గబుక్కున ఆ పాయసం నోట్లో పోసుకోకుండా వుండాల్సింది.

పోనీ యీ పొంగలి తీసకపోయి కనలమ్మ చేతిలో ఏస్తా. అది తింటే యీ తీపి నా కడుపులోకి పోయినట్టే'

అనుకుంటూ ఆ చక్కెర పొంగలి వున్న ఆకులను పొట్లం చుట్టి కొంగులో మూటలాగ కట్టుకుని ఓ కొన బొడ్లో దోపుకుని కర్ర వూతంతో మెల్లగా ఇంటిదారి పట్టింది.

ఆమెనంత దూరంలో చూస్తూనే తల వాకిట ఆడుకుంటున్న పిల్లలిద్దరూ "అవ్వొస్తూందమ్మా" అని అరిచారు.

చేటలో గోరు చిక్కుడు కాయలొలుస్తున్న కనలమ్మ తలెత్తి చూసింది.

ఆయాస పడుతూ, కర్ర సాయంతో చిన్నగా నడిచి వస్తున్న తల్లిని చూస్తే జాలేసింది కనలమ్మకి.

'మద్దేనం ఆలక మరిసిపోయినట్టుంది. అమ్మకోప మెక్కడంతే. బుస్సుమన్నట్టే అని తుస్సు మంటాది. ఏందో ముసలి తనాన వాలిక లాగుతుంటే ఏం జేసుద్ది తాగక. పాపం పిస్నతనాన నన్నెట్టా సాకింది? ఎవురెక్కడ ఏం బెట్టినా తెచ్చి సేతిలో ఏసేది. పెళ్ళిళ్ళకి పేరంటాలకి పోయినా ఆళ్ళు బంతిలో పెట్టే లడ్డుండలు, జాంగిరీలు కొంగులో కట్టుకుని నాకే పెట్టేది. వయసు పెరిగే కొద్దీ పసి తనం వచ్చుద్దంటారు. అట్టా అయ్యి యీ మద్దెన నోరు గాసుకోలేకుండా యిప్పుడు ఎవురేం బెద్తారా అని అయి పోయింది.'

తన వంకే చూస్తూ కూచుండిపోయిన కూతురి దగ్గర కొచ్చి నిలబడి కొంగు విప్పింది ఆదెమ్మ.

"ఇగో, దేవళంలో పెసాదం పెట్నారు. సక్కెర పొంగలి. నీ కిష్టంగదా తిను. పిలకాయలకని ఎత్తి పెట్ట మాక. ఆళ్ళకేం సాగులు సాద్దస్తులూ ఏదో తింటూనే వుంటారు. నువ్వు దిను." పిల్లలు ఆడుతూ దూరం పరుగెత్తడం చూసి రహస్యంగా బాదం ఆకుల్లో వున్న పొంగలి తన చేతిలో పెడుతున్న తల్లిని చూస్తుంటే కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి కనలమ్మకి.

"మద్దేనం యీ తీపి కోసమేగా అంత రచ్చ అయింది. నువ్వే దినక పోయినావా?" అనబోయింది కానీ మళ్ళీ 'ఆ రచ్చ గనవం చేయడం ఎందుకులే' అని మానుకుంది. "నే దింటాలే. నువ్వు రవంత ఉసుకో" అంటూ అందులోంచి సగం తీసి పెట్టింది. వద్దన లేకపోయింది ఆదెమ్మ.

"చక్కరవ్వ జాల్లే నాకు" అంటూ అందుకుంది.


చేతిలో వున్న పొంగలిని ఒక్కసారిగా నోటిలో ఏసుకుని తన కుక్కి మంచంలో కూలబడి బోసి దవడలతో చిన్నగా చప్పరించుకుని, చప్పరించుకుని తినసాగింది.

ఇంతలో పరుగెత్తుతూ అటు పోయిన పిల్లలిద్దరూ మళ్ళీ తమ దగ్గరికి పరుగెత్తుకు రావడం చూసి కూతురికి పొంగలి దాచమని సైగ చేస్తూ, తనూ నోరు కదిలించటం ఆపి బుగ్గలు బిగదీసుకుని కూచుంటున్న తల్లిని చూస్తుంటే ఈసారి పకాలున నవ్వొచ్చింది కనలమ్మకి.


"అమ్మ పిచ్చి గాకపోతే బిడ్డలకి పెట్టకుండా యీ పొంగలి నేను నోట్లో ఏసుకోగలనా? నా కోసరమని అడ్నుంచి దాపెట్టుకొచ్చినట్టే నేనూ నా బిడ్డలకి పెట్టుకోనా?"

అనుకుంటూ ఆ పొంగలితో, పిల్లలతో ఇంట్లోకి నడిచింది కనలమ్మ.





'ఆర్టీసీ ప్రస్థానం' సౌజన్యంతో



Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

## NEETHA CORALS

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

SPOUSE: ____________________
(Dr./Mr./Mrs./Ms.) Last First

____________________
Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________________

ADDRESS: ____________________
No. Street

____________________
City State/Zip Code

PHONE: ____________________
Home Office

OCCUPATION: ____________________
Member's Spouse's

**I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)**

SIGNATURE:____________________ DATE:__________

**MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR**
**US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR**
**CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS**

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. **Children above 18, working and living away from home should seek membership separately.**

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by <u>THIRD CLASS BULK MAIL.</u> The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

********************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

# Vegesna Foundation

*sponsors of*

## Vegesna Padmavathi School for Physically Handicapped

6-91, Saroornagar, Hyderabad - 500 035, A.P., India

Phone: 011 91 40 875 884, Fax: 011 91 40 661001


Dear Philanthropist,

Vegesna School for Physically Handicapped, the first NRI project of its kind, established in 1989 with eight students has grown into a multi-activity institution with more than 200 orthopedically handicapped children. Apart from imparting education to the children in English Medium, it also provides mid-day meals, text books, uniforms, vocational training, music, yoga and computer training. In addition, physical therapy, caliper manufacturing and repairing and surgical corrections are provided to the needy children. All the above are provided at free of cost.

At present the school is being housed in a building by paying Rs. 12,000 per month as rent. After several approaches to the Government of India, they are contributing only Rs 1800 p.m. The rest is being met with donations and funds from people like you. However, the Ministry of Welfare, Govt. of India will provide up to 90% of the construction cost of a building provided the land is owned by the institution. Therefore, we have decided to purchase 5 acres of land to house the school, resident halls, physical therapy unit, vocational unit, calipers and artificial limbs unit and a mini-operation theater.

The proposed land is situated in Hyderabad East, near Hayatnagar on the Vijayawada National Highway at 20th kilo meter. The cost of the land is Rs. 100 per square yard To fulfil the above need, we have launched " DONATE A SQUARE YARD SCHEME." We trust that philanthropists like to join the team donating 10 square yards or more for this noble cause. You can donate in the name of yours, your spouse's, parents, grand parents, children and/or any other individual. We will acknowledge your generosity by including your name in a plaque to be installed in the building. You can send your donations in the name of Vegesna Foundation and send it to the above address. Or, you can also send the doantions in the name of TFAS and mail to P.O. Box 11104, New Brunswick, NJ 08906, USA or in the name of TANA Foundation, 140-14 Laburnum Avenue, Flushing, NY 11355.

Thanking you in advance,

Vamsee Ramaraju, Executive Director

అనువాద కథ

తమిళమూలం: ఋషి

అనువాదం: కాసల

నాగభూషణం



"పరిమళా! నిన్న రాఘవన్ వచ్చివెళ్లాడే!" అర్థవంతంగా ప్రారంభించింది అమ్మ.

"ప్రొడ్యూసర్ ఏ.కె.జె. కార్ డ్రయివరేకదూ" నిర్లక్ష్యంగా అడిగింది పరిమళ.

"అవును"

"వాడెప్పుడూ వస్తూండేవాడేగా"

"అవునుగాని ఇప్పటిది విశేషం వుంది. వాళ్లయ్యగారు 'పల్లెటూరి పిల్ల' సినిమా షూటింగ్‌లో నిన్ను చూసిందగ్గర్నుంచి నీ ధ్యానతోటే వున్నారట"

"పాలు నేరానా ... పడక పానగానా... అని పాడుతున్నారని చెప్తావా?"

"ఏంటే గేలిచేస్తున్నావ్? ఆయన తీసే తర్వాతి సినిమాలో నిన్నే హీరోయిన్‌గా బుక్ చెయ్యాలని ఆరాటపడుతున్నారట"

"హు ... తర్వాత?" అంది పరిమళ హేళనగా.

"ఆ విషయమై నీతో డిస్కస్ చెయ్యాలట ఎప్పుడొస్తావని అడిగి తెలుసుకోవడానికే రాఘవని పదే పదే పంపుతున్నారు."

"ఊరుకోమ్మా. ఈ 'డిస్కషన్' అనే మాటకి అర్థం తెలియదూ నాకు? అతనో మెంటల్ కేస్"

"ఏమే ... ఎంతకాలం నువ్విలా జూనియర్ ఆర్టిస్టుగానే వుండాలి? బ్రతికినంతకాలం ఈ పూరిగుడిసేనా? కారు, బంగళాలతో బ్రతకాలని లేదూ?"

"వెళ్లి ఆ మనిషి పక్కలో పడుకుని రమ్మంటావా?"

"ఏంటే ... తల్లిదగ్గరే ఇంత అలక్ష్యంగా మాట్లాడతావ్? అలాంటి వృత్తిలో వుండే నేన్నిన్ను పెంచి పెద్ద చేశాననే సంగతి మరిచిపోవద్దు"

"తల్లి నమ్మంగా మాట్లాడొచ్చు. కూతురు మాత్రం దాన్ని బాహాటంగా నుండబద్దలుకొట్టి నట్టు మాట్లాడకూడదా?"

"కాస్త అడ్జస్టు చేసుకునిపోవడం తప్పా పరిమళ?"

"అమ్మా! నా నటనచూసి నాకు మంచి రోల్ ఇచ్చేవాడు ఇవ్వనీ. లేకుంటే జీవితాంతం ఇలా జూనియర్ ఆర్టిస్టుగానే వుండిపోతాను. నువ్వు పోద్దన్నే ప్రాణం తియ్యకు."

పరిమళ ఇలా అంటుండగానే వెలుపల్నుంచి "చెల్లమ్మా" అనే పిలుపు వినిపించింది. జూనియర్ ఆర్టిస్టు ఏజెంట్ రంగస్వామి చిన్న పిల్లవాడిలా స్వచ్ఛంగా నవ్వాడు.

"రండన్నయ్యా"

"అమ్మా! సేకివాళ షూటింగుంది. నీ టోకెన్ సెల్వి దగ్గరిచ్చాను. ఏడు గంటలకల్లా స్టూడియోకొచ్చేసెయ్"

"అలాగే అన్నయ్యా! ఓ కప్పు కాఫీ తాగి వెళ్లండి"

"ఉండనీనమ్మా. ఆ వృథా ఖర్చొకటి ఎందుకు నీకు"

ఇంచుమించుగా ఇదే సమయానికి -

ప్రముఖ కథానాయిక శాంతాజీ ఇంట్లో ఆవిడ భర్త కాలుగాలిన పిల్లిలాగా అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు.

ఇంతలో ఎర్రని 'డాట్సన్' వచ్చి పోర్టికోలో ఆగింది. అందులో నుండి శాంతాజీ దిగింది.

"శాంతా ఎక్కడికెళ్తాస్తున్నావ్?" కోపంతో మండిపడ్డాడు భర్త.

"షూటింగ్‌కి వెళ్తాస్తున్నాను"

"అబద్ధం చెప్పకు. నిన్న రెండో ఆదివారం"

"ఓ.కె. నేనెక్కడికెళ్లానో నీకు తప్పనిసరిగా చెప్పాలా?"

"నేను నీ మొగుణ్ణి"

"ష్ నా సంపాదన తిని కూచునే మొగుడివి!"

"నువ్వేగా నా ఆఫీసర్ ఉద్యోగానికి రాజీనామా చేయించావ్?"

"అవును. అప్పట్లో నాకో సెక్రటరీ కావలసొచ్చాడు."

"నువ్వు నిన్నరాత్రి మహాబలిపురం గార్డెన్‌లో ప్రొడ్యూసర్ శంకరన్‌తో వున్నట్టు తెలిసింది."

"అవును. అతనితోనే వున్నాను."

"శాంతా. ఈ సినీ ఫీల్డు మనకొద్దు. వదిలేసెయ్. మూటలు మోసి అయినాసరే నేను నిన్ను కాపాడతాను."

"ఏంటి నువ్వు - మూర్ఖుడిలా మాట్లాడుతున్నావ్? నేను హిందీ సినిమాల్లో నటించాలి. కోట్లు కోట్లు సంపాయించి పారిస్‌లో సెటిల్ కావాలి. అందుకనే శంకరన్‌లాంటి బిగ్‌షాట్స్‌కి కంపెనీ ఇస్తున్నాను."

"ఒక ఇల్లాలికి పాతివ్రత్యమే ముఖ్యం."

"హు. పాతివ్రత్యమా ... పనసకాయా ... గెట్ లాస్ట్"

* * *

ఆ రోజు షూటింగ్.

శాంతాజీకోసం యూనిట్ అంతా ఎదురు చూస్తోంది.

పది గంటలకి ఆమె మేకప్‌తో వచ్చింది.

డైరెక్టర్ వినయంగా వచ్చి నిలబడ్డాడు.

"ఏంటండీ సీన్?"

"అదేంటంటే అమ్మా! మీరీ సినిమాలో చెడిపోయిన ఆడవాళ్ల పునర్జీవితంకోసం పాటుపడే 'కణ్ణగి సేవా సంఘం' అధ్యక్షురాలు. ఒక స్త్రీ వ్యభిచార నేరం కింద అరెస్టయి, ఎన్నో బాధలుపడి, ఆఖరికి ఆశ్రయంకోసమై మీ సంఘానికొస్తుంది. అప్పుడు మీరామెకి పాతివ్రత్యం గొప్పతనాన్ని గురించి వివరిస్తారు. అదేనండి సీను. ఇవిగోండి డైలాగులు ...."

"ఇంతకీ ఆ అమ్మాయెవరు?"

"పరిమళా ఇలా రా" పిలిచారు డైరెక్టరు.


పాతివ్రత్య ప్రాముఖ్యం గురించి శాంతాజీ పరిమళకి చెబుతూవున్న దృశ్యాన్ని చిత్రీకరించడం మొదలెట్టింది కెమెరా.

పాఠకులకు దీపావళి శుభాకాంక్షలతో

Wishing the readers a Happy Deepavali

## Answers

1. May 1928 by general electric from Schenectady station 2. Philo T. Transworth and Vadimir K. Zworykin. 3. Franklin D. Roosevelt, 1939. 4. 1953. 5. Early 1950's. 6. Robert Adler in 1956. 7.1870. 8. 250,000 that means one set for every child born in the world. 9. 23. 10. 4, CBS,ABC, NBC and Dumont. 11. Ampex. 12. Mel sater. 13. Satellite Telestar 1 in 1962.14. Normal T.V. screen is made up of 525 individual lines, but High Definition T.V. has 1050.15. 7 Inches. 16. 723 millions. 17. I Love Lucy 18. The Tonight Show from 1954. with Steve Allen as it's host. 19. New York. 20. 1976.




### దెబ్బకి దెబ్బ

కొత్తగా నిర్మాణం చేపట్టిన నిర్మాత దర్శకుడితో యిలా ముచ్చటిస్తున్నాడు.

మన పిక్చర్‌లో విలన్ హీరోయిన్‌ని రేప్ చేస్తాడు కదా! మరి హీరోయిన్ తర్వాత అతడిపై ఏ విధంగా కక్ష తీర్చుకుంటుందో కొస్త చెప్పండి.

దర్శకుడు: ఏముంది! సమయం చూసుకుని తిరిగి హీరోయిన్ విలన్‌ని రేప్ చేస్తుంది. దెబ్బకి దెబ్బ ఎలా వుంది, డైరెక్షన్,

— జి. కిరణ్‌కుమార్


# For Financial Planning
## Contact Sekhar Vemparala

Our mission is to help clients achieve
their financial objectives
-prudently and thoughtfully-
through a long term relationship
with a trusted and
knowledgeable adviser.

Financial plans - Investment Portfolio Analysis
Tax Planning - Estate Planning - Pension Plans
Mutual Funds - Insurance - Life, Health, Disability

Contact Sekhar Vemparala for a complimentary
discussion of your needs

(800) 437-8526
(201) 447-3330

IDS
An American Express company
AMERICAN EXPRESS ®

955 Lincoln Ave
Glen Rock NJ 07452

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents